ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

మూడవ సమావేశము : పదవ రోజు

బుధవారము, 10 అక్టోబరు 1990

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో ఉన్నారు.

రూలు - 317 క్రింద చర్చ : కాకతీయ రైలులో దారుణహత్యాకాండ గురించి

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్) :- అధ్యక్షా, ఈనాడు జరిగిన ఘోరకలి మీరు చూచే ఉంటారు. 60 మందికి పైగా అన్నారు. 60 మంది అయ్యారో, 80 మంది అయ్యారో, 100 మంది అయ్యారో కూడా తెలియని స్థితిలో సజీవంగా అమాయకులు దహించి వేయబడ్డారు. ఒక్క ఆకారం కూడా కనిపించకుండా మసి చేయబడ్డారు అంటే ఏ విధమైన ఘోరకలి జరిగిందో ఒకసారి తమ దృష్టికి నేను తీసుకువస్తున్నాను. ఇంతకంటే ముఖ్యమైనటువంటి విషయం మనకు లేదు. ప్రజల ప్రాణాలకు రక్షణ లేదు. సరిగా వారుఇళ్లకు వెళ్లగలరనే నమ్మకం లేదు. విశ్వాసం లేదు. మరి ప్రభుత్వం వారికి రక్షణ ఇస్తుందనేటటువంటి ధృడ నమ్మకం లేని ఈ పరిస్థితిలో దీని విషయములో పూర్తిగా అందరూ కూడా చర్చించి వారి పట్ల మనము చెప్పవలసింది ఏమిటి, ఈనాడు మనము తీసుకోవలసిన విధానం ఏమిటో కూడా నిర్ణయించవలసిందిగా తమకు నేను మనవి చేస్తున్నాను. ప్రభుత్వ విధానం తెలియజెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :- రాజుగారు, గవర్నమెంట్ స్టేట్‌మెంట్ కాని ఇస్తున్నారా ఈ సందర్భములో...

శాసనసభ వ్యవహారాలా శాఖామంత్రి (శ్రీ కనుమూరి బాపిరాజు) :- నిన్న మాకు ఇన్ఫర్మేషన్ వచ్చింది. అధ్యక్షా... రంగారెడ్డి జిల్లా చెర్లపల్లి అనేటటువంటి గ్రామం దగ్గర జరిగినది.

మిస్టర్ స్పీకర్ :- గవర్నమెంట్ డిటెయిల్డ్‌గా ఏమైనా స్టేట్‌మెంట్ ఇవ్వబోతున్నారా?

Sri K. Bapi Raju :- Because I am also incharge of Ranga Reddy District when it was informed through the Chief Minister, I along with Venkatrama Reddy and Diwakara Reddy, Transport Minister.....కూడా ఉన్నారు. రైల్వేస్ కూడా సంబంధము ఉంది హెల్త్ మినిస్టర్ మేము ముగ్గురం కూడా వెళ్లడం జరిగింది. వెళ్లిన తరువాత...

మిస్టర్ స్పీకర్ :- మీరు అఫీషియల్ స్టేట్‌మెంట్ ఇవ్వబోతున్నారా?

Sri K. Bapi Raju :- Statement will be made separately by the Chief Minister.

మిస్టర్ స్పీకర్ :- క్వశ్చన్ అవర్ అయినాకనా, ఎప్పుడు...

శ్రీ కె బాపిరాజు :- క్వశ్చన్ అవర్ అయిన తరువాత

శ్రీ ఎన్ టి. రామారావు :- అధ్యక్షా, కేవలం ఇది ఏదో స్టేట్‌మెంట్ ఇస్తామంటే కాదు డిటెయిల్డ్ స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ఎంతమంది పోయారో దయచేసి తమరు ఒకసారి ఆలోచించండి చర్చించాలని మనవి చేస్తున్నాను. అందరూ కూడా అడ్‌జరన్‌మెంట్ మోషన్ ఇచ్చారు. అందరి అభిప్రాయాలు చెప్పనివ్వండి. ఒకసారి చర్చించనివ్వమని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ :- పద్ధతి ఏమిటంటే - నోటీసు ఎలా చేసి మిమ్ములను చర్చించనిచ్చి వారితో సమాధానం ఇప్పించడం ఒక పద్ధతి. రెండవది సుమోటోగా గవర్నమెంట్ స్టేట్‌మెంట్ ఇవ్వడం అది ఒక పద్ధతి అదే అడిగాను నేను. స్టేట్‌మెంట్ ఇస్తారట.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి) :- ఇంత ఘోరం జరిగితే ముఖ్యమంత్రిగారు రాలేదు. క్వశ్చన్ అవర్ తరువాత ముఖ్యమంత్రిగారు వస్తారంటే అర్థం లేదు

Sri P. Nageswara Rao (Khammam) :- We have given adjournment motion.

మిస్టర్ స్పీకర్ :- నాకు నోటీసులు వచ్చాయి 304 క్రింద వచ్చాయి. అడ్‌జరన్‌మెంట్‌కు నోటీసులు వచ్చాయి. ఇప్పుడు నేను చూశాను. నేను గవర్నమెంట్‌ను అడుగుతాను మీరు ఏమైనా అఫీషియల్ స్టేట్‌మెంట్ ఇవ్వబోతున్నారా, తక్షణమే ఇస్తారా, తరువాత ఇస్తారా?

Sri D. Srinivas :- On behalf of the Government...

మిస్టర్ స్పీకర్ :- నాకు మొదలు సమాధానం ఇస్తారా, లేదా చెప్పండి.

Sri D. Srinivas :- We will make a statement on the Floor of the House.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :- మీరు నా కంటే సీనియర్ మెంబర్స్, ఆ సైడ్ నుంచి చెపుతూ ఉంటే ఇంటరప్ట్ చేస్తే అది పూర్తి కాదు. Immediately....

Sri D. Srinivas :- Not immediately....

(Interruptions)

Mr. Speaker :- Let him complete.

Sri D. Srinivas :- We will make a detailed statement on the Floor of the House before the adjournment of the House today.

శ్రీ కె. రోశయ్య :- సంఘటన జరిగిందని తెలియగానే ముగ్గురు మంత్రులు వెళ్లి వచ్చారు. అది మాత్రమే చాలదు. Actually, the officers were asked to prepare a statement. అది రాగానే, ఎంత త్వరగా వస్తే -- మేము కూడా త్వరగా తీసుకురమ్మని చెప్పాము. కొంచెం ప్రిలిమినరీ రిపోర్టు అయినా లేకుండా ఊరికే మాట్లాడడం ఉపయోగం లేదని, కాని -- రిపోర్టు ప్రిపేర్ చేయమన్నాము అది రాగానే He will make a statement as you please.

శ్రీ ఎన్.టి. రామారావు :- సుమారుగా 60 మంది పైగా ప్రాణాలు పోయి ఉంటే మరి ముఖ్యమంత్రిగారికి వారి పట్ల ఉన్న శ్రద్ధ ఏమిటి అనేది ఈనాడు రాకపోవడం వల్లనే తెలుస్తోంది. మరి కేవలం ఆఫీసర్స్ ఇస్తారట. ఆఫీసర్స్ వివరాలు చెప్పడం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ఒక మంత్రివర్యులు వెళ్లి తెలుసుకొని వచ్చి, చచ్చిపోయిన వారిపట్ల సానుభూతి లేదు అంటే ఆ స్టేట్‌మెంట్‌లో మాత్రం పెద్దగా వస్తుందని నేను అనుకోను. కాబట్టి అందరిని చర్చించనివ్వండి. చర్చించిన తరువాత వారిని స్టేట్‌మెంట్ ఇవ్వనివ్వండి వారి ఇష్టం వచ్చినట్లు .. అధికారుల మీద నమ్మకం ఉంది కాని హవుస్ మీద నమ్మకం లేదు. అధికారులు ఇస్తారు, స్టేటుమెంట్ దాని మీద వివరాలు చెప్పిన తరువాత స్టేటుమెంట్ చెబుతారని వారు తమ సమక్షములోనే అన్నారు. ఏమిటో ఈ నిర్లప్తత, అసలు అమాయకుల పట్ల ఎందుకు ఈ నిర్లక్ష్యం? పేద ప్రజలను ఎందుకు ఈ విధంగా చూస్తున్నాము మనము?

(Interruptions)

Mr. Speaker :- I would not allow anybody to converse in between. I will take serious action against him, whoever he may be.

శ్రీ పి. నాగేశ్వరరావు :- హైదరాబాదుకు 24 కిలోమీటర్ల దూరములోనే ఈ ఘోరకలి జరిగిపోయింది. రైలు బోగీ ఉగ్రవాదులు తగలబెట్టారని చెపుతున్నారు. ఇంత సీరియస్ మేటర్ మన దగ్గర జరిగితే మనము హవుస్‌ని కొనసాగించడం, ఇతర బిజినెస్‌లోకి వెళ్లడం అన్యాయం. మేము అడజరన్‌మెంట్‌కు ఇచ్చాము, ఆ ఎడ్‌జరన్‌మెంట్ మోషన్‌ను ఎలా చేయలసిందిగా మిమ్ములను ప్రార్థిస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :- మన రాజధాని నగరానికి అత్యంత సమీపములో ఉగ్రవాదులనేటువంటి వారు రైలు బోగీలో చేరి పెట్రోలు వేసి అత్యంత దారుణంగా చేయడం వల్ల 100 మంది మరణించడం అందుకు ఈ తీవ్రమైన సంఘటన జరిగినప్పుడు

దాని మీద చర్చించకుండా, దాని మీద ఏదీ లేకుండా మనము బిజినెస్‌లోకి పోవడం సరయినది కాదని నా అభిప్రాయం. నును మా పార్టీ వైపు నుంచి నా ఆవేదన వెలిబుచ్చుతున్నాను. దీని మీద చర్చ జరగాలని తమరిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :- ఈనాడు జరిగినది అత్యంత దారుణమైన సంఘటన. మరి ఈ సంఘటనకు ముందు, గత రెండు రోజుల నుంచి మొన్న కానివ్వండి, ఈ వేళ కానివ్వండి బంద్ కాల్స్ ఉన్నాయి. ఏంటీ రిజర్వేషనిస్తు కాని, ప్రో రిజర్వేషనిస్తు కాని. బంద్ కాల్స్ ముందు ప్రికాషనరీ స్టెప్స్ తీసుకోవాలి పోలీసులు...

మిస్టర్ స్పీకర్ :- మీరు ఈ పాయింట్ చెప్పండి. సబ్జక్ట్ చెప్పకండి. స్టేట్‌మెంట్ ఇస్తాము అన్నారు గవర్నమెంట్ తరుపున. దానికి మీరు ఎగ్రీ అవుతారా. కాదో చెప్పండి?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- స్టేట్‌మెంట్ అసలు ప్రభుత్వపరంగా రావలసింది జరిగిన ఘోర సంఘటన గురించి. బంద్ కాల్స్ ఆల్‌రెడి ఇచ్చారు. పోలీసు ప్రొటెక్షన్ ఉండవలసింది. స్టేట్‌మెంట్ ప్రభుత్వం నుంచి రావాలనే చెపుతున్నాను. మొత్తం భారతదేశములోనే - బెల్చిలో సంఘటన జరిగితే దాదాపు 28 మంది కాలి చనిపోయారు. ఈ సంఘటనలో ఎంతో మంది...

మిస్టర్ స్పీకర్ :- ప్రొసీజర్ మీద మీరు కాన్‌సెన్‌ట్రేట్ చేసి మీరు ఏదయినా సజెషన్ చేస్తే చేయండి. The simple fact is the moment the Government get official report, they are prepared to make a statement. రామారావుగారు ఏమంటున్నారంటే హౌస్ ప్రొసీడింగ్స్ ఎఫ్టర్న్ చేసి దీనిమీదే చర్చించాలంటున్నారు.

8.40 ఉ॥

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- మేము కూడా ఎఫ్టర్నమెంట్ మోషన్ నోటీసు ఇచ్చాం. కేవలం స్టేట్‌మెంట్ చేయడమే కాదు, తప్పకుండా దీనిపై చర్చ జరగాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ (నరసంపేట):- అధ్యక్షా, ఇది ఒక అసాధారణమైన పరిస్థితి. ఇంత తీవ్రమైన సంఘటన జరిగినప్పుడు మంత్రిగారి స్టేట్‌మెంట్ కోసం కాలయాపన చేయడం అనవసరం. సరాసరిగా దీని గురించి చర్చించడమే కాకుండా సభను వాయిదా వేయవలసిన అవసరం కూడా ఉంది. ఇది తీవ్రమైన సంఘటన కాబట్టి శాసనసభ వైపు నుంచి ఎలాంటి స్పందన లేకుంటే ప్రజలు మనను అపహాస్యం పాలు చేస్తారు ; మనను క్షమించరు. అందువల్ల మిగతా కార్యకలాపాలను ఆపు చేసి దీని గురించి చర్చించాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- (శ్రీ ఎన్ రాఘవరెడ్డిగారిని ఉద్దేశించి) ప్రొసీజర్ విషయమే మాట్లాడండి, మెరిట్‌లోకి పోవద్దు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :- అధ్యక్షా, మంత్రిగారు దీనిపై స్టేట్‌మెంట్ ఇస్తామంటున్నారు. అయితే స్టేట్‌మెంట్ ఇస్తే-స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత చర్చకు

అవకాశం లేదని చెప్పే అవకాశం ఉంది. అందువల్ల ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌పై చర్చ జరగాలి. ఎందుకంటే జరగరాని దుర్ఘటన ఒకటి రాష్ట్రంలో జరిగిపోయింది. రైలులో ప్రయాణిస్తున్న ఏ పాపం ఎరుగని వారిని అతి దుర్మార్గంగా దహనం చేస్తే ఈ సంఘటన గురించి చర్చించకుండా వేరే బిజినెస్ చేస్తామనే పరిస్థితి ఉండకూడదు. ఇది కేవలం స్టేట్‌మెంట్‌తో సరిపోదు. అందువల్ల ఈ సంఘటన గురించి చర్చించి మరణించిన వారి పట్ల సానుభూతితో సభను వాయిదా వేయవలసిన అవసరం ఉందని కూడా మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :- అధ్యక్షా, మానవత్వం లేకుండా నిర్దాక్షిణ్యంగా తీవ్రవాదులు రైలు బోగీకి నిప్పు అంటించారు. అందువల్ల దీనిపై చర్చ జరగడమే కాకుండా శాసనసభలో తీర్మానం కూడా చేయవలసిన అవసరం ఉంది. ఈ దుర్ఘటనలో 70, 80 మంది దాకా మరణించారు. అందువల్ల సభను వాయిదావే ఈ దర్ఘటన గురించి చర్చించకుంటే, ఒక తీర్మానం చేయకుంటే ప్రజలు మనను క్షమించరు కాబట్టి మిగతా కార్యక్రమాలు ప్రక్కకు పెట్టి దీని గురించి చర్చించాలని కోరుతున్నాను.

మహమ్మద్ రజబ్ అలి (సుజాతానగర్):- అధ్యక్షా, సజీవమైన దహనం జరిగింది. ఆ ప్రాంతం మనకు అతి సమీపంలోనే ఉంది. అలాంటప్పుడు ఆ సంఘటన గురించి చర్చించకపోతే ప్రజానీకం మనను అపహాస్యంగా చూస్తారు. ఇది తీవ్రమైన సంఘటన. ఇది భారతదేశంలోనే పెద్ద ఎత్తున కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన సజీవ దహనకాండ. కాబట్టి దీన్ని వదిలివేసి ఇతర విషయాల గురించి చర్చించకూడదు. మానవత్వం, సంస్కారం కలిగిన దేశంలో జరిగిన ఈ మారణ హోమాన్ని తీవ్రంగా పరిగణించవలసిన అవసరం ఉంది. కాబట్టి మిగతా కార్యక్రమాలను ప్రక్కకు పెట్టి ఈ దుర్ఘటన గురించి చర్చిస్తే మన సభకు గౌరవప్రతిష్టలు వుంటాయని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర రావు (నూజీవీడు) :- అధ్యక్షా, ఇది ఘోరమైన సంఘటన. దీని గురించి చర్చించాలంటే ఏ రూల్స్‌లోను ఇమడదు. దీనిని మనం చర్చ చేయవలసిన అవసరం ఉంది. ప్రతిపక్షాలవారు దీనిపై చర్చ జరగాలంటున్నారు. చర్చ జరిపేందుకు అభ్యంతరం అక్కరలేదు. కాని మనకు కొంత ఇన్‌ఫర్మేషన్ వుండవలసిన అవసరం ఉంది. కేవలం పేపర్లో వచ్చిన సమాచారం ఆధారంగా మాట్లాడితే మనకు ఇబ్బంది వుంటుంది. మంత్రిగారు పావుగంటలోనో, అరగంటలోనో కొంత సమాచారం తెప్పిస్తామన్నారు. కాబట్టి ఆ సమాచారాన్ని ఆధారం చేసుకొని చర్చ చేస్తే ప్రూట్‌ఫుల్‌గా మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. We cannot be indifferent from the facts.

Mr. Speaker :- Please wait, How can we?

శ్రీ టి. పురుషోత్తమ్‌రావు (వరంగల్):- అధ్యక్షా, ఇది అసాధారణమైన, నికృష్టమైన చర్య. ఈ విషయం మనముందు వుండగా ఇతర విషయాల గురించి చర్చించడం సమంజసం కాదు, న్యాయం కాదు. ఇది మానవత్వానికి సంబంధించిన విషయం. ఇది ఊహాతీతమైన, దిగ్భ్రాంతి కలిగించే సంఘటన కాబట్టి దీనిపై చర్చ జరగాలి. మీరు

సమాచారం ఎలా తెప్పిస్తారో కాని దీనిపై వెంటనే మనం తీవ్రంగా స్పందించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- అధ్యక్షా, ఈ సంఘటన నిన్న సాయంత్రం ఆరున్నర గంటలకు జరిగింది. నిన్న రాత్రి 8 1/2 వరకు అసెంబ్లీ జరిగితే ప్రభుత్వం దీని గురించి చెప్పలేకుండా వుంది.

మిస్టర్ స్పీకర్ :- ప్రొసీజర్ గురించి చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ఇది చాలా తీవ్రమైన సంఘటన, ముఖ్యమంత్రి గారు ఊరిలోనే ఉన్నారు. ఆయన కూడా రాలేదు. అందుకు తీవ్రంగా నిరసన తెలియజేస్తున్నాను. 60 మంది సజీవదహనం అయిన తరువాత మనం ఇక్కడ కూర్చుని వేరే బిజినెస్ చేసుకొంటే ప్రజలు మనల్ని క్షమించరు. తక్షణమే ఈ దుర్ఘటనపై చర్చించాలి.

మిస్టర్ స్పీకర్ :- వేరే బిజినెస్ ప్రక్కకు పెట్టి దీని గురించి చర్చిద్దామా లేక క్వశ్చన్ అవర్ అయిపోయాక చర్చిద్దామా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- నా సలహా ఏమిటంటే వేరే బిజినెస్‌ను వాయిదా వేసి ఈ సంఘటన గురించి చర్చించాలి. ఇక మరణించిన వారి పట్ల సానుభూతితో ఒక తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టాలి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల) :- అధ్యక్షా, ఇది అత్యంత ప్రమాదకరమైన, దారుణమైన దుర్ఘటన. ఏది ఏమైనా ఈ రోజు ఈ సంఘటన గురించి చర్చించకుండా వేరే కార్యక్రమాలు చేపడితే ఈ సమస్యను మనం చిన్నచూపు చూసినట్టు అవుతుంది. అందువల్ల తక్షణం దీని గురించి చర్చించాలి. మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చేదాకా ఆగవలసిన అవసరం లేదు. ఈ ఘంఘటన గురించి ఆల్-ఇండియా రేడియోలో ఒక రకంగా వచ్చింది. ప్రాంతీయ వార్తలలో ఒక రకంగా వచ్చింది. ఇది యాంటీ-రిజర్వేషనిస్ట్స్ చేసినా, నక్సలేట్లు చేసినా, ఎవరు చేసినా ఖండించాలి. దీని గురించి వెంటనే చర్చించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, తమరు కూడా చూసే ఉంటారు. వివిధ దినపత్రికలలో వివిధ అంకెలు వచ్చాయి. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన, దీనిపట్ల ప్రభుత్వం వైపు నుంచి మా ఆవేదనను వ్యక్తం చేస్తున్నాను. దీని గురించి చర్చ జరపడానికి మేము అభ్యంతర పెట్టడంలేదు, ఆహ్వానిస్తున్నాం కూడా. అయితే టి.వి.లో ఒకరకంగా, రేడియోలో ఒకరకంగా, పత్రికలలో ఒక రకంగా వార్తలు వచ్చాయి కాబట్టి బేసికల్‌గా కొంత సమాచారం వుంటే బాగుంటుంది....

(అంతరాయం)

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- ఆసుపత్రిలో ఒకేరకంగా వున్నారు.

మిస్టర్ స్పీకర్ :- వారు చెప్పేది విందాం. ఎందుకు డిస్టర్బ్ చేస్తున్నారు? మీ కోరిక నెరవేరాలంటే మీరు ఆర్డర్‌లో వుంటే తప్ప అది సాధ్యం కాదు. వారికి చెప్పే హక్కు ఉంది. మీకు ఆపే అధికారం లేదు.

శ్రీ కె. విద్యాధరరావు :- వారికి చెప్పే హక్కు ఉంది. మేము కాదనడం లేదు. కేవలం ఇక్కడ నుంచి 24 కిలోమీటర్ల దూరంలో ఈ సంఘటన జరిగింది.

మిస్టర్ స్పీకర్ :- మీరు కొద్దిగా ఓపిక పట్టండి. నేను అందర్ని అడుగుతున్నాను కదా?

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, మీరు ఏ పద్ధతి ఉచితమని అనిపిస్తే ఆ పద్ధతిని అనుసరించండి, మాకు అభ్యంతరం లేదు. అయితే కొంత సమయం తరువాత పూర్తి సమాచారం వస్తుందని నేను చెప్పలేను, కాని బేసిక్‌గా కొంత సమాచారం వచ్చినా దానిని ఆధారం చేసుకొని చర్చిద్దాం. సమస్యను అర్థం చేసుకోకుండా ఆవేదనా, ఆందోళనా చెందితే ఉపయోగం లేదు. మాకు కూడా ఆవేదన, ఆందోళన ఉంది. వారికంటే హెచ్చుగా ఉంది. చనిపోయినవారు పేదవారు, భాగ్యవంతులు, ఆ కులం వారు, ఈ కులంవారు అని లేదు. వారంతా దురదృష్టవశాత్తూ జరిగిన సంఘటనలో చనిపోయారు. అందువల్ల క్వశ్చన్ అవర్ అయిపోయాక అప్పుడు అందజేసిన సమాచారాన్ని ఆధారం చేసుకొని చర్చచేద్దాము లేక క్వశ్చన్ అవర్‌ను ప్రక్కకు పెట్టి సమాచారం లేకపోయినా చర్చకు అనుమతించడం బాగుంటుందని తమరు అనుకొంటే అలా అయినా మాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వం దగ్గర సమాచారం వున్నప్పటికి దానిని దాచిపెడితే తప్పు. సమాచారం లేనప్పుడు సమాచారం సేకరించాలి. సమాచారం సేకరించడానికి వ్యవధి కావాలని మాత్రమే తమకు మనవి చేస్తున్నాను.

Mr. Speaker :- One suggestion from the Chair. I put two alternatives before you. నెంబర్ వన్ ఏమిటంటే క్వశ్చన్ అవర్ పూర్తిఅయ్యేలోగా వారు సమాచారం తెప్పించుకొని రెడీగా ఉంటారు, క్వశ్చన్ అవర్‌కాగానే డిస్కస్ చేద్దాం. ఇక రెండవది ఏమిటంటే అలాకాకుండా ఇప్పుడే డిస్కషన్ స్టార్ట్ చేద్దామా అనేది.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- మీకు పూర్తి అధికారం ఉంది. డిస్కషన్ స్టార్ట్ చేయండి.

8.50 ఉ॥ మిస్టర్ స్పీకర్ :- డిస్కషన్ అయ్యేవరకు గంట అవుతుంది. ఈ లోగా సమాచారం వస్తుంది.. అడిగి చెప్పుతారా?

శ్రీ కె. బాపిరాజు :- తమ డిసిక్రెషన్‌కు పూర్తిగా వదిలిపెడుతున్నాము. ఇందులో అనుమానం ఏమీ లేదు. ఐ డోంట్ వాంట్ టు ప్రావోక్ ఎనిబడి కాని మీరు ఆగమంటె ఆగి కూర్చున్నాము. అపొజిషన్ లీడర్ గారు మాట్లాడినప్పుడు - నిన్న జరిగిన సంఘటనకు. ఏ పార్టీ అని కాదు ప్రతి మానవుడు స్పందించివలసిన విషయం. పెద్దలు ఆ రకంగా మాట్లాడడం - I clearly and categorically mentioned that at the instance of the Chief Minister's direction.... చూసి వచ్చామని చెప్పాము. ఎవరు చెప్పనక్కరలేకుండా వివరాలు

అడిగాము. లీడర్ ఆఫ్‌ది అపొజిషన్, ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు లేరు అనే దానికి పొలిటికల్‌గా అంటారని నును ఊహించలేదు. ఒకటి, వారు మాట్లాడేటప్పుడు ఊరుకున్నాము. వారు చెప్పేది వినాలని కూర్చున్నాము. లా అండ్ ఆర్డర్, సైక్లోన్, డ్రౌట్ మీద డిస్కషన్ జరిగింది. అటువంటి పరిస్థితుల్లో ఆయన లేకపోయినా, ఆయనకు ఇంటరెస్టు లేదని భావించడం లేదు. వి నోది సీరియస్‌నెస్. దయచేసి...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- ఏమి మాట్లాడతారండీ ?...

మిస్టర్ స్పీకర్ :- లేవగానే మాట్లాడే హక్కు గౌరవ ప్రతిపక్ష నాయకునికి, గౌరవనీయ లీడర్ ఆఫ్‌ది హౌసుకు తప్ప ఎవరికి లేదు. పర్మిషన్ ఇచ్చాకనే మాట్లాడాలి. దీనిపై నేను సీరియస్‌గా ఉన్నాను. నిన్న ప్రకటించాను. ఇప్పుడు ప్రకటిస్తున్నాను. మార్షిమం. చేయి చూపించడం, లేచి నిలబడడంగాని చేయాలి, మీ అంతట మీరు మాట్లాడితే సభ నడవదు. ఆ ప్రివిలేజ్ వారిద్దరికే ఉన్నది. ఆ ప్రివిలేజ్‌ను అందరు వాడుకోకండి . I am warning all of you.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు) :- క్వశ్చన్ అవర్‌కుపోతే న్యాయం కాదని నా ఉద్దేశ్యం. ఎందుకంటే, ఇది అతిదారుణమైన సంఘటన. ఎవరు కడా సహించలేని సంఘటన. దీనికి వెంటనే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏక్షన్ చేయవలసిన పరిస్థితి ఉన్నది. Scene of the offence is in the railway compartment which is under the purview of the Central Government and the Railway Department. రైల్వే బోర్డు, గవర్నమెంటు ఆఫ్ ఇండియా, స్టేటు గవర్నమెంటు చూస్తూ ఊరుకోవడానికి వీలులేదు. Both the State Government and Central Government should act immediately and take immediate action. It needs immediate attention of this Assembly. మనం ఇంకా క్వశ్చన్ అవర్‌కు పోతే ప్రజలు క్షమించరు అని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- నాకు అందిన నోటీసెస్‌లో కొన్ని 304లు ఉన్నాయి. కొన్ని అడ్జర్నమెంటు మోషన్స్ ఉన్నాయి. పలువురు గౌరవసభ్యులు, ప్రతిపక్ష నాయకుడు, మంత్రుల అభిప్రాయాలు కూడా విన్నాము. సీరియస్‌నెస్‌ను బట్టి హౌస్ యొక్క అభిప్రాయాన్ని బట్టి దీనిపైన, ఇంకే ప్రొసీడింగ్సు కాకముందు, రెగ్యులర్ ఎజెండా తీసుకోకముందు దీనిపై చర్చ జరుగుతుంది. చర్చలు సమాప్తి అయ్యేవరకు ప్రభుత్వపరంగా హోం మినిష్టరుగారూ కావలసిన డేటాను తెప్పించే ప్రయత్నం చేయండి. వీలైనంత డిటెల్స్‌తో కూడిన స్టేట్‌మెంట్ ఇస్తే ఈ సమస్య తేలిపోతుంది. ఉపన్యాసంలో ఈ సమస్యపైన మాట్లాడాలి. ఒకరిపై ఒకరు నేరాలు మోపకుండా, ఉద్రిక్తతలకు పోకుండా ఉంటే చాలా బాగుంటుంది. చాలా సీరియస్ వ్యవహారం. బాధాకరమైన భాషలో ఉంటేనే బాగుంటుందని మీ అందరితో కోరుతూ, శ్రీ ఎన్.టి. రామారావు యీ సమస్యపైన ప్రప్రథమంగా మాట్లాడాలని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు :- ముఖ్యమంత్రిగారు శాసనసభకు రాకపోవడం శోచనీయం. ఎంత నిర్లక్ష్యం - ఈ నిర్లక్ష వైఖరి ప్రభుత్వం చూపడం వల్లనే ఇటువంటి సంఘటనలు రాష్ట్రంలో జరుగుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ :- శ్రీ ఓంకార్‌గారు నిలబడ్డారు - తమకు పర్మిషన్ ఇవ్వలేదు - మీరు మాట్లాడడం మొదలుపెట్టారు విద్యాధరరావు గారు. రూల్సు ప్రకారం ఎవరిని అయినా తప్పకుండా నమన్ చేయవచ్చు అనే రూల్సు చూపిస్తే నేను వెనక్కుపోను. జంకను. ఎంతవరకు అయితే ప్రభుత్వం తరపునుంచి ఒక మంత్రి ఉంటారో, వారిని పిలిచే అధికారం ఉన్నదని సూచించండి, నేను పిలిలిస్తాను. అది లేనప్పుడు రోజూ అదే సమస్యను లేవదీయకుండా.. ప్లేజ్ గో స్ట్రయిట్ టు డిస్కషన్ అన్ దిస్ ఇష్యూ.

శ్రీ కె. విద్యాధరరావు :- అయాం ఆన్ పాయింటు ఆఫ్ సబ్‌మిషన్ సార్..

శ్రీ పి. నాగేశ్వరరావు :- వన్ సజెషన్ సార్..

శ్రీ కె. విద్యాధరరావు :- రూల్సును సస్పెండు చేసి ముఖ్యమంత్రి గారిని పిలిపించవచ్చు. ఇదివరకు పిలిపించిన సందర్భాలు ఉన్నాయి. దేర్ ఆర్ కన్వెన్షన్స్....

Mr. Speaker :- In view of the opinion expressed by the Hon'ble Members .....

(Interruptions)

Please sit down. In view of the opinion expressed by the Hon'ble Members and in view of the Notice received by me under Rule 317, I am suspending the entire business of to-day and I will take, as a priority, the unfortunate incident that took place. Debate will start on this. I now request Sri N.T. Rama Rao garu to start the debate.

శ్రీ పి. నాగేశ్వరరావు :- వన్ సజెషన్ సార్..

శ్రీ ఎం. ఓంకార్ :- చర్చ అవసరమైన అవసరం లేదు.

శ్రీ ఎన్.టి. రామారావు :- అధ్యక్షా, ఈనాడు అతి దురదృష్టకరమైన వాతావరణంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నదని యీ ఒక్క ఘటన వల్ల కాదు. అనేక ఘటనలవల్ల అనేక సందర్భాల వల్ల మనకు విదితము అవుతున్నటువంటి సత్యంగా నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఇక్కడ, ఇంత ముఖ్యమైన సమస్య - ప్రజలకు జరిగినటువంటి దారుణమైన హింసాకాండను గురించి చర్చిస్తున్నప్పుడు మన లెజిస్లేచరు నాయకులు, ఆయన రాకపోవడం- ఆయన తనకుతానుగా, స్వయంగా ఇటువంటి చర్చను ప్రారంభించి, సానుభూతితో కూడిన విధానంతో మనయొక్క సభను వాయిదావేయడం అది ఎంతో సమంజసంగా ఉంటుంది. కాని కేవలం మానవులయొక్క ప్రాణాలను కట్టబెట్టడం కాదు, ప్రజలు అంటే ఓట్లు ఇచ్చినప్పుడే ప్రజలు కాని తరువాత ప్రజలు కారనే నిర్లక్ష్య భావంతో చూడడం అది ప్రజాస్వామ్యం పట్ల మనకు ఉన్నటువంటి అశ్రద్ధ భావమేనని నేను సవినయంగా మనవి

చేస్తున్నాను. ఇదివరకు తమకు తెలుసు - తమరు అపాజిషన్ బెంచెస్‌లో ఉన్నప్పుడు ఏదైనా ముఖ్యమైన సమస్యవచ్చినప్పుడు నన్ను సభకు తప్పకుండా రమ్మని ఆహ్వానించడం జరిగింది. వచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఇది అతి ముఖ్యమైన సమస్య ఇంతకు మించిన సమస్య మనకు లేదు. అసెంబ్లీ అంటే అంత గౌరవం. అసెంబ్లీ చర్చకు వస్తునటువంటి అంశం ఎప్పుడూ మనం చూస్తున్నాం. ముఖ్యంగా ఇది మన దగ్గర జరుగుతున్నటువంటి హింసాకాండ, దారుణమైన సంఘటన, హత్య జరిగింది, కేవలం ఇది కాదు. ఎక్కడ చూసినా దారుణాలు, బందులు, హింసాకాండ అంటె, యీ విధంగా ప్రజలు ఎక్కడికక్కడే జీవితాలను గుప్పిట్లో పెట్టుకుని బ్రతుకుతున్నారు అంటే, మాకు, మీకు, అందరికి ప్రభుత్వం ఇచ్చే హామీ ఏమిటి? వారికి ఇచ్చే రక్షణ ఏమిటి? ఏ విధమైన పద్ధతిలో లా అండ్ ఆర్డర్ యీనాడు అనుమతించబడుతుంది అనేది క్షుణ్ణంగా ఆలోచించవలసిందిగా మీకు మనవి చేస్తున్నాను. ఈనాడు, ముఖ్యంగా తెలుసు - నిన్న బందు, మొన్న బందు, ఈ రోజు బందు, ఎన్ని రోజులు బందులు జరుగుతున్నాయో తెలియని స్థితిలో ఉంది. ఇదివరకు జరిగిన విషయం కూడా మీకు తెలుసు - గరుగుబిల్లి, విజయనగరం జిల్లాలో పోలీసు వారి సమక్షంలో సుమారు ఏడుగురు దారుణంగా హత్య చేయబడ్డారంటే ప్రతిమల్లాగా పోలీసు డిపార్టుమెంటు వారు చూస్తూ ఉన్నారు. రక్షక భటులు, రక్షణ కల్పిస్తారనే భావంతో ప్రజలు ఉన్నారు. సరైన భద్రత ప్రజలకు ఇవ్వలేకపోయారు. విఫలం అయినారు అంటే ఏ విధమైన విధానంలో ఈ రాష్ట్రం ఉంది? రాష్ట్ర పరిపాలనుంది అనేది గుర్తించాలని మీకు నేను సవినయంగా మనవి చేస్తున్నాను. కాబట్టి ఈనాడు ముఖ్యంగా జరిగిన విధానం పట్ల నేనుమనవి చేస్తున్నాను. అత్యంత శ్రద్ధతో, భక్తితో మానవత్వ హృదయంతో మనం దీనిని చర్చించవలసిన విషయం ఉంది. సుమారు సాయంత్రం గం. 6.30 ప్రాంతం ఘట్‌కేశ్వర్ సమీపంలోని పాగులగూడా రైల్వే క్రాసింగ్ వద్ద ఇది జరిగింది అంటే, ఏ విధంగా పట్టపగలు ఇంత దారుణం జరిగిందో? ఏ విధంగా రైల్వే పోలీసు, మిగతా వారు రక్షణ చర్యలు తీసుకున్నారు? ఎందుకు బయటకు రాలేకపోయారు? అగ్ని ప్రమాదం నుంచి ఒక్కరు కూడా ఎందుకు తప్పించుకోలేకపోయారు? ఎందుకు నామరూపాలు లేకుండా భస్మరాసిగా మాడిపోయారు? ఇవన్నీ కూడా తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇది అత్యంత దారుణమైన విషయం. రైలు ప్రయాణంలో నమ్మకం లేదు. రోడ్డు మీద ప్రయాణం చేసేటప్పుడు నమ్మకం లేదు. మన జవితాల మీద మనకే నమ్మకం లేదు. ఈ రకమైన పద్ధతిలో మనం బ్రతుకుతున్నాము. ఏ అమాయకులు ప్రాణాలు పోగొట్టుకున్నారో, ఎవరు ఈ దుర్బల, దుర్మరణానికి పాత్రులైనారో, మా పార్టీ తరుపున వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి, సంతాపాలను వ్యక్తం చేస్తున్నాను. ఇప్పుడే ఒక గౌరవ సభ్యులు చెప్పారు. ఎవరి వల్ల జరిగినా, ఎవరి అశ్రద్ధ వల్ల జరిగినా, ప్రభుత్వ వైఫల్యంగా అంగీకరించక తప్పదు. జరిగింది, జరిగినప్పటికీ, ఈ నాడయినా, కరుణా హృదయంతో ఎక్స్‌గ్రేషియాను ఇచ్చి, సానుభూతితో వారి కుటుంబ సభ్యులకు శోకనివృత్తి చెయ్యడం ధర్మం అని మనవి చేస్తున్నాను. ఇప్పుడే గౌరవ సభ్యులు అన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ బాధ్యత ఉంది అన్నారు. నేను కూడా తగిన శ్రద్ధ తీసుకుని, దీని విషయంలో నేను వెళ్లినప్పుడు జరిగిన దారుణం గురించి చెప్పి, మృతుల కుటుంబాల పట్ల వ్యవహరించే విధానంలో ప్రయత్నిస్తాను అని సవినయంగా మనవి చేస్తున్నాను. నాకే అవకాశం ఇచ్చిన తమకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

9.00 ఉ॥

శ్రీ పి. వెంకటరావు :- అధ్యక్షా, ఇది దురదృష్టవశాత్తు జరిగింది కాని మరొకటి కాదు. కావాలని ఎవరినో సాధించడానికి, ఏదో ఒక వ్యవస్థను సాధించడానికి ఒక రకమైన కోపంతో, కొద్దిమంది వ్యక్తులు చేసిన దుర్మార్గం ఇది. ఈ మాట చెప్పడానికి కొందరు వెనుకాడవచ్చును. ఎవరు అనేది తెలియకపోయినా కూడా, ఈ సమాజంలో గల పరిస్థితులను సవాలు చేసే శక్తులు ఈ పనులకు పూనుకోవడం ఈ దేశంలో జరుగుతోంది. ఒక్కొక్క చోట ఒక్కొక్క వర్గం ఈ చర్యలను చేస్తూనే వస్తున్నారు. ఈ విషయంలో నేను, ఈ సభ రాజకీయ నాయకులకు నిలయం కనుక మనవి చేసేదేమంటే, ఆ శక్తుల ఆలోచన ముందు, వారి చర్యల ముందు మనం ఓడిపోతున్నాము. తలవంచుతున్నాము. మనం వెన్నెముక లేకుండా ప్రవర్తిస్తున్నాము. మనం దిగజారిపోతున్నాము. దీనివల్ల ఈ శక్తులు అప్పర్‌హ్యాండ్ తీసుకోవడం వల్ల ఈ దేశంలో ఈ సంఘటనలు జరుగుతున్నాయి అని మనం మొదట తెలుసుకోవాలి. అది తెలుసుకోకుండా ఈ ప్రభుత్వం కాని, కేంద్ర ప్రభుత్వం కాని ఏ చర్యలూ తీసుకోలేదు. ఏ ప్రభుత్వమయినా కాని, రైలులో ప్రయాణం చేసే ప్రతి వాడికీ ఒక పోలీసును పెట్టి నడిపించడానికి అవకాశం లేదు. ఏ దేశంలో కూడా సాధ్యం కాదు. ముఖ్యంగా ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున రైల్వే ట్రాక్స్ ఎక్కడా లేవు. ఇన్ని లక్షల జనాన్ని చేరవేసే రైల్వేలు ఎక్కడా లేవు. ప్రపంచంలో పెద్దఎత్తున రైల్వేలు గల దేశం మనది ఒకటే. ఇటువంటి దేశంలో ఇంత వరకూ కూడా ఈ రైల్వే వ్యవస్థ మర్యాదగానే ఉందంటే ప్రజలు సహకరించడమే ఇందుకు కారణం. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. కరపత్రాలు వేశారని పేపర్లలో వచ్చింది. కరపత్రాలు వేసినంత మాత్రాన నక్సలైట్స్ అనే కన్‌క్లూషన్‌కి రావడం సరికాదు. దీని వెనుక ఉన్న శక్తులను ప్రభుత్వ యంత్రాంగం ద్వారా తెలుసుకుని, తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఇక ఎక్స్‌గ్రేషియా విషయం. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలసి సరైన నిర్ణయం తీసుకోవాలి. ఇటువంటివి పునరావృతం కాకుండా అడ్మినిస్ట్రేటివ్ స్టెప్స్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు :- అధ్యక్షా, అత్యంత విషాదకరమైన ఈ సంఘటన హైదరాబాదుకు 24 కిలో మీటర్ల దూరంలోనే జరిగింది. సుమారు 15 గంటల కాలం గడచిపోయింది. సాయంత్రం 6.45 ప్రాంతంలో జరిగిందని పత్రికల వార్తల ద్వారా తెలిసింది. మంత్రులు వెళ్లి వచ్చామన్నారు. కొందరు పేషెంట్స్ చావు బ్రతుకుల మధ్య గాంధీ హాస్పటల్‌లో ఉన్నారు. వారి ద్వారా సమాచారం ప్రభుత్వానికి ఉండి ఉండవలసింది. అక్కడకు వెళ్లిన తరువాత, లేకపోతే హాస్పటల్‌కి వెళ్లిన తరువాత సగం కాలిన వారు, ఇతర విధాల ఇబ్బంది పడుతున్న వారి నుంచి, తెలుసుకుని ఇన్‌ఫర్మేషన్ ఇచ్చి ఉండాలి. దురదృష్టవశాత్తు ప్రభుత్వం దీనికి సిద్ధంగా లేదు. అన్యధా భావించకపోతే, మేము అడిగింది కూడా అదే. ఇటువంటి సందర్భాలలో ముఖ్యమంత్రి గారు ఉంటే మంచిది అన్నాము. కానీ తప్పకుండా వారిని రప్పించాలి, రూల్స్ అని కాదు. సాంప్రదాయంగా వస్తుంది. ఇటువంటి వాటికి ఉపయోగిస్తుంది అని చెబుతున్నాను. అందుకే కోరాము. వస్తున్నారని చెబుతున్నారు. మంచిదే. అందరికీ సంబంధించిన అంశం. ఇది. ఈ రాష్ట్రంలో ఇటువంటి చర్యలు భవిష్యత్తులో జరగకుండా ఉండడానికి మనందరం కలసి. మనందరి తలకాయలు కలసి ఆలోచిస్తే తప్ప పరిష్కారం జరగదు. ముందు కండొలెన్స్

రిజల్యూషన్ చైర్ తరపున మూవ్ చేస్తే మంచిది. మా ప్రతిపాదన పెడుతున్నాను. తరువాత ఈ సంఘటన మీద నిరసన ఈ సభ ద్వారా వ్యక్తం చేయాలి. దీనిని ఖండించాలి. అరమరికలు లేకుండా ఖండించాలని నా కోరిక. ఈ సంఘటన జరిగిన తీరు చూస్తే, ఏదో యాక్సిడెంట్‌గా దాడి చేసి, భయపెట్టాలనే అభిప్రాయంతో చేసింది కాదు అని తెలుస్తుంది. తలుపులు మూసి వేశారని, అన్ని వైపుల కిటికీలు మూసివేశారనీ, తరువాత పెట్రోలు పోసి, అగ్గిపుల్ల గీసారని, చావలనేతప్ప, మరొకరకంగా ఎస్‌కేప్ కావడానికి అవకాశం లేకుండా, శాడిస్టు టైప్‌లో ఈ సంఘటన జరిగిందని అర్థం అవుతోంది. ఇది చేసిందెవరు? కరపత్రాలను బట్టి ఉగ్రవాదులంటున్నారు. ఉగ్రవాదులేనా? కాదా? ఇంకా ఎవరయినా ఉన్నారా? ఎట్లా సాధ్యమయింది? క్రాసింగ్ వద్ద లైన్‌మెన్ డెఫినెట్‌గా ఉంటారు. వారి నుంచి సమాచారం సేకరించే ఆలోచన చేస్తున్నారా? రైలు స్లో చేసినప్పుడు దిగిపోయారన్నారు. లైన్‌మెన్ నుండి సమాచారం తీసుకున్నారా. ప్రయాణాలలో భద్రత లేని పరిస్థితి ఉంది. దేనిలో ప్రయాణం చేస్తే భద్రత ఉంటుంది అనేది చెప్పలేము. బస్సులలో లేదు. రైళ్లలో లేదు. విమానాలలో కూడా లేదు. వాటిని హైజాక్ చేశారు. యాక్సిడెంట్స్‌కు గురి అవుతున్నాయి. ట్రైన్‌లో సరదాగా కాలక్షేపం చేస్తూ, సాయంత్రం టైములో ప్రయాణం చేస్తుంటే ఇటువంటి దురదృష్టకర సంఘటన జరగడం, అందులోనూ హైదరాబాదుకు సమీపంలోనే జరగడం దారుణం. ఏదో రకంగా బండ్లు తరచుగా జరుగుతున్నాయి. రిజర్వేషన్స్‌కు అనుకూలంగానో, ప్రతికూలంగానో, ఎక్‌స్ట్రిమిస్టులు పిలిచారనో, ఏదోరకంగా బండ్లు జరుగుతున్నాయి. ఈ సంఘటన అత్యంత జుగుప్సాకరంగా, గవర్నమెంటు యొక్క వైఫల్యంగా కనిపిస్తోంది. కాస్త జాగ్రత్తలు తీసుకుని ఉండవలసింది. ఎక్కడ ఏం జరుగుతోంది. వల్‌నరబుల్ పాయింట్స్ ఏమిటి, అనేది ఆలోచించి ఉండవలసింది. ఆ రకమైన చర్యలు తీసుకుంటే, ఇటువంటివి నివారించే అవకాశం ఉండేది. ఏదేమయినా మీ ద్వారా మనవి చేస్తున్నాను. 60 మందికి పైగా మరణించారు మన ప్రక్కనే. కండొలెన్స్ మెసేజ్ ఇవ్వాలి. కండొలెన్స్ మోషన్ ప్రపోజ్ చేస్తున్నాను. అట్లాగే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి, నా సంతాపాన్ని మృతుల కుటుంబాలకు తెలియచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

9.10 ఉ॥ శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్) :- అధ్యక్షా, ఈ జరిగిన సంఘటన చాలా హృదయ విదారకమయిన సంఘటన. రాత్రి ఆ వార్త తెలియగానే దేవాదాయ శాఖమంత్రి గారూ, గృహనిర్మాణ శాఖా మంత్రి గారూ, విద్యాశాఖ మంత్రిగారూ, మేమూ ఆ సంఘటన జరిగిన స్థలానికి వెళ్లడం జరిగింది. ఆ డబ్బాలలో చిక్కుకుపోయిన మృతదేహాలను చూస్తుంటే మనసు తరుక్కుపోయింది. ఆ డబ్బా దర్వాజాలు బందు చేసి పెట్రోలు చల్లి ఈ విధంగా చేయడం జరిగింది. అక్కడ తెలుసుకున్న వార్తలను బట్టి ఎక్స్‌ట్రిమిస్టులు అని అన్నా, లేకపోతే రిజర్వేషన్సుకు సంబంధించి కాని ఏది ఏమయినప్పటికీ ఆ సంఘటన మాత్రం జరగరానిది. ఇంత జరిగినా కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకూ కూడా బాధ్యత కలిగిన మంత్రి ఎవరూ కూడా ఆ స్థలానికి రాకపోవడం చాలా విచారకరమయిన విషయం. ఇప్పుడు ప్రతిపక్షనాయకులు అన్నారు. ముఖ్యమంత్రిగారు లేరూ అని. రాత్రి 3.30 గంటల వరకూ ఎప్పటికప్పుడు విషయాలు తెలుసుకుంటూ మమ్ములను

పురమాయించి పంపించారు. గాంధీ హాస్పిటల్‌కు పోవడం ఆ ఏర్పాట్లన్నీ చేసుకోవడం జరిగింది. ఏది ఏమయినప్పటికి రైలులో జరిగింది కాబట్టి...

మిస్టర్ స్పీకర్ :- మీరు సంఘటన చూచి వచ్చారు కదా. రైలులో చైన్ లాగేది అన్నది ఉంటుంది. చైన్ లాగలేదా? కొన్ని పేపర్లలో రన్నింగ్ ట్రైన్ నుంచి దూకారని ఉంది. కొన్ని పేపర్లలో డోర్ క్లోజ్ చేసి కాల్చిపోయారని ఉంది. ఆ డీటెయిల్స్ మీరు సభ ముందు ఉంచండి. వాటి గురించి మీరేమయినా చెప్పగలరా?

శ్రీ ఎం. కోదండరెడ్డి :- లాక్ చేయడం మాత్రం జరిగింది. దర్వాజాలు బంద్ చేసి నిప్పు అంటించారని, తరువాత పరుగెత్తుకు పోయారని కూడా చెప్పడం జరిగింది. ఆ సంఘటన రైల్వేకు సంబంధించిన సంఘటన. దీనికి కేంద్ర ప్రభుత్వం స్పందించవలసిన అవసరం ఉంది. గతంలో తుఫాను వచ్చినప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బాధ్యత గల ముఖ్యమంత్రిగారు ఆ రోజు నాచారంలో బిజీగా ఉన్న పంగతి ఇప్పుడు తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- కాంట్రవర్సీలోకి పోకండి. డీటెయిల్స్ చెప్పండి. మీరు స్పాట్‌కి వెళ్లిన సభ్యులలో ఒకరు You enlighten us what the real situation was. Don't go into any controversy.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- అక్కడ జరిగిన సంఘటన నేను తమరితో మనవి చేసున్నాను. చాలా హృదయవిదారకమయినది. దీనికి కేంద్ర ప్రభుత్వం స్పందించవలసిన అవసరం ఉంది. కేంద్రానికి ఒకవేళ ఇప్పటికీ సమాచారం తెలియనట్లయితే ఇక్కడున్న ప్రతిపక్ష నాయకులు సమాచారం చేర్చి ఎవరినయినా పిలిపించి తగిన ఏర్పాట్లు తీసుకోవాలి. దీనిలో అశ్రద్ధ చేయడం జరిగింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, రాజధానికి అత్యంత సమీపంలో జరిగినటువంటి ఈ సంఘటన ప్రతి మనిషినీ కలచి వేస్తున్నది. పత్రికలలో వచ్చిన వార్తలను చూస్తే మానసపు ముద్దలను తరిగి కుప్పగా పోసిన పరిస్థితి. అత్యంత సమీపంలో 24 కి.మీ దూరంలో ఉన్న పరిస్థితి. నిన్నగాక మొన్న మూడు రోజుల నాడు శాంతిభద్రతలపైన చర్చ జరిగింది. ఆ సందర్భంలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ శాంతి భద్రతలు చాలా సజావుగా ఉన్నాయని చెప్పారు ఇది అందరూ కూడా మానవత్వంతో ఆలోచించవలసిన సమస్య. ముఖ్యమంత్రి గారు రాజధానిలో లేకపోతే వేరే విషయం. రాజధానిలో ఉండి కూడా ఇంత దారుణమయిన సంఘటన జరిగి ఉన్న దశలో ఆయన స్వయంగా శాసనసభకు హాజరై దుర్ఘటన తెలిపి సానుభూతిని తెలుపవలసిన బాధ్యత ఉంది. ఇది బాధ్యత నుంచి తప్పించుకోవడం అవుతుంది. సభకు రావలసిన బాధ్యత ఉంది. ఎంత ఇబ్బంది ఉన్నా, రాత్రి తెల్లవార్లూ ఉన్నారా, లేదా అన్న ప్రశ్న కాదు. తమరి ద్వారా మనవి చేసేది శాంతి భద్రతలు అన్నవి 10 మాసాలుగా రాష్ట్రంలో రోజు రోజుకూ క్షీణిస్తున్న పరిస్థితి ఉంది అని ప్రతిపక్ష నాయకులు నెత్తిన నోరు పెట్టుకుని ఈ శాసనసభలో చెప్పినా కాని

నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ఎన్ని మర్డర్స్ జరిగితే, ఎన్ని హత్యలు జరిగితే, ఎన్ని దౌర్జన్యాలు జరిగితే, ఎన్ని కొంపలు కూలితే. ఎన్ని లూటీలు జరిగితే శాంతిభద్రతలు సజావుగా ఉన్నట్లు? సీలింగ్ ఎక్కడా అని చెబితే మేము అర్థం చేసుకుంటాము. ఇంత దారుణమయిన ఘటన రాజధానికి సమీపంలో జరిగింది. ప్రభుత్వానికి ఏమీ పట్టినట్లు లేదని, నేను ఈ సందర్భంలో చెప్పక తప్పదు. అందుకని ఈ విషయంలో నిర్వ్యాజంగా మానవత్వమున్న ప్రతి మనిషీ ఖండించవలసిన అవసరం ఉంది.అందరూ దీనితో ఏకీభవిస్తారు. దానిలో మినహాయింపు లేదు. ఇప్పటికయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి మీద వీరూ, వీరి మీద వారూ చెప్పుకోవడం కాదు. మన ముంది వాకిట్లో ఉన్న దానికి మనం ఏం చేస్తున్నామూ అని పరిశీలన చేసుకోవలసిన అవసరం ఉంది. అందుకని మనవి చేసేది ఇది మానవత్వం లేని, దారుణమయిన, పాశవికమయిన దశ. ఎప్పుడో ఒకనాడు నాజీల గురించి పత్రికలలో చదివాము. నాజీలకు మించిన చర్య. ఇలాంటి వారికి పౌరసత్వ హక్కులు కట్టబెట్టాలా? ఇలాంటి దుర్మార్గులకు, ఇలాంటి రాక్షస కృత్యాలు, చేసేవాళ్ళకు ఎందుకు కట్టబెట్టాలి. అందుకని ఈ దుర్మార్గమైన చర్యలను మా పార్టీ ఖండిస్తున్నది. అదే విధంగా ప్రభుత్వం ఇప్పటికయినా దానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దారుణంగా ఇలాంటి ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు నేను మా పార్టీ తరుపున హృదయపూర్వక సంతాప సందేశాలను తెలియజేస్తూ వారికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చే విషయం పరిశీలించాలనీ, కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలనీ, ఇది కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉందని కనుక ఈ రాష్ట్ర ప్రభుత్వం అంటే ఇంతకంటే బాధ్యతా రహితమయిన ప్రభుత్వం ఇంకొకటి ఉండదు. ఏదయినా బాధ్యత ఉంది అనుకుంటే తగిన చర్యలు తీసుకోండి. ఏ చర్యలూ తీసుకోకపోతే రోజు రోజుకూ ఇవి పెరిగిపోతాయి. నిన్నగాక మొన్న జరిగింది. ఇవ్వాళ కూడా బంద్ ఉంది. అందుకని ముంది వాకిట్లో జరుగుతున్న పరిస్థితులు ప్రభుత్వానికి అవగాహన లేని విషయం, బాధ్యతా రహితమయిన ప్రభుత్వవైఖరిని ఖండిస్తున్నాను. ఈ చర్చ అయిన తరువాత వాళ్లసంతాపసూచకంగా సభను వాయిదా వేయమని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- చాలా మంది సభ్యులు చేతులు లేపుతున్నారు. అందరికి అవకాశం ఇస్తాను. లీడర్స్‌ను ఓవర్‌టేక్ చేసే ప్రయత్నం చేయకండి.

శ్రీ జలగం ప్రసాదరావు (పత్తుపల్లి) :- అధ్యక్షా, ఈ సంఘటన మీద తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాను. వారి కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అని కాకుండా ఈ సంఘటనలో దృఢంగా మనం వెంటనే చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. ఇవ్వాళ నక్సలైట్లు ఏవో పాంప్‌లెట్సు పంచినంత మాత్రాన వారే చేసారని అనుకోవడం కూడా లేదు. దీని మీద సరయిన విచారణ వేసి, ఇది ఎవరు చేసారనేది కూడా తెలుసుకోవలసిన అవసరం ఉంది. మీకు తెలుసు ఈ రోజు బంద్‌కు కూడా వారి సహకారం జనతాదళ్ పార్టీ కోరింది.

మిస్టర్ స్పీకర్ :- రాజకీయాలలోకి పోకండి. సంఘటన మీద గవర్నమెంటు నుంచి కరక్టు స్టేటమెంట్ వస్తుంది. వాకు పని పెట్టకండి.

శ్రీ జలగం ప్రసాదరావు :- నో సర్. ఈ సంఘటనలు పలు చోట్ల జరిగినప్పుడు కానీ. మరి ఈ రోజు హైదరాబదుకి దగ్గరలో ఈ సంఘటన జరిగినప్పుడు కానీ ఈ పరిస్థితి ఎంత తీవ్రంగా ఉన్నదో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇది రైల్వే శాఖకు సంబంధించినది కాబట్టి సెంట్రల్ గవర్నమెంట్ అనో, లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం అనో వీరి మీద వారూ, వారి మీద వీరూ పెట్టకుండా వెంటనే పకడ్‌బందీగా చర్యలు తీసుకుని రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కాపాడవలసిన బాధ్యత మన అందరి మీదా ఉంది. ప్రతిపక్షాలు కానీ, మనం కానీ వెంటనే చర్య తీసుకుని రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడవలసిన అవసరం ఉంది. అధ్యక్షా తమకు తెలుసు గత కొద్ది రోజులుగా ఎక్కడ చూసినా అరాచక శక్తులు ఎక్కువ ఉన్న మాట వాస్తవం. ఎవరు చేసినా సరే ఖండించవలసిన అవసరం ఉంది. వీరి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుతున్నాను. ఈ సంఘటన పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత ఉంది. రహదారులలో పోయే పరిస్థితి కూడా లేకుండా, సెక్యూరిటీ లేక చాలా అధ్వాన్నంగా ఉంది. దీని మీద కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ సంఘటన ఖచ్చితంగా ఎవరు చేసారన్నది అత్యంత ఉన్నతస్థాయిలో విచారణ జరపవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ఈ సంఘటన మా పార్టీ తీవ్రంగా ఖండిస్తూ మృతులయిన వారికి కుటంబాలకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. గాయాలతో కొట్టుమిట్లాడుతున్న వారికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈనాడు మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు అవకాశం ఇచ్చి మొత్తం ప్రొసీడింగ్స్ అన్నీ వాయిదా వేసి ఈ చర్చకు అనుమతించినందుకు మీరు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక ప్రత్యేక పరిస్థితిలో మీరు అవకాశం ఇచ్చారు. అదే విధంగా ఉదారంగా సమయం కూడా సభ్యులకు ఇవ్వాలని కోరుతున్నాను.

9.20 ఉ॥ నిన్న జరిగిన సంఘటనల పూర్వాపరాలు ఏమయినప్పటికి నిన్న సాయంత్రం ఘటకేశ్వర్‌కు రెండు కిలో మీటర్ల దూరములో వెనుక నుంచి వున్న రెండవ కంపార్ట్‌మెంట్‌లోకి 20, 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులు వచ్చి కొన్ని కరపత్రాలు వెదజల్లారని, వారంతా నక్సల్‌వాదులని కొన్ని పత్రికలలో స్పష్టంగా ఉంది. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులముగా వారి సిద్ధాంతానికి కట్టుబడి మేము ఈ సంఘటనను పూర్తిగా ఖండిస్తున్నామని ఈ శాసనసభలో చెప్పడానికి నేను వెనుకంజ వేయడం లేదు. ఇలాంటి ధోరణిని నిర్ద్వందంగా ఖండించకపోతే ఇలాంటి పరిస్థితులు పునరావృతం అయ్యే ప్రమాదం వుందని మనవి చేస్తున్నాను. ఈ కాల్పులకు ఎవరు కారకులు అనేది చెప్పలేకపోయినా మన దగ్గర వున్న సమాచారం ప్రకారం నక్సల్ వాదులు వచ్చి కరపత్రాలు పంచి, ప్రయాణీకులతో "వచ్చే స్టేషన్‌లో మీరు దిగిపొండి. మీరు దిగిన తరువాతనే ఈ కంపార్ట్‌మెంట్‌ను తగులబెడతామని వారు చెప్పినట్లుగా తెలిసింది. వారి మాటలు విన్న తరువాత ప్రయాణీకులు ధీమాగా కూర్చున్న తరువాత ఆ కంపార్ట్‌మెంట్ తలుపులన్నీ మూసివేసి ఒక తలుపు మాత్రం తెరచి వుంచి అప్పుడే ఆ కంపార్ట్‌మెంట్‌లో పెట్రోలు పోసి, అగ్గిపుల్ల గీచి నిప్పు పెట్టడం జరిగింది. ఇప్పుడు జరుగుతున్న ఈ చర్యలు, యాక్సిడెంట్ ఏ విధంగా జరిగిందీ, ఎంత మంది చనిపోయారు, ఎంత మంది హాస్పిటల్స్‌లో చనిపోవడానికి సిద్ధంగా వున్నారు, ఎక్స్‌గ్రేషియా ఎంత ఇవ్వాలనే

విషయాలను మాత్రం చర్చించడం సమంజసం కాదు. రైల్వే డిపార్ట్‌మెంట్ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యం క్రింద వుంది కాని ఇది రైల్వే యాక్సిడెంట్ కాదు. గత 10 మాసాలుగా ఉగ్రవాదులు కానీ, ఇతర శక్తులు కానీ విశృంఖలంగా సంఘటనలు కల్పిస్తున్న పరిస్థితులలో భాగంగా ఈ సంఘటన జరిగింది. గత రెండు రోజులుగా యాంటీ రిజర్వేషన్ పేరుతో బంద్ జరిగింది. ఒక పిల్లవాడు ఆత్మహత్య చేసుకొన్నాడు. ఈ రోజు ప్రో రిజర్వేషన్ పేరుతో బంద్ జరుగుతున్నది. చనిపోయిన పిల్లవాని ఫ్యూనరల్ సందర్భంలో విధ్వంసకాండ జరిగింది. ఈనాడు ప్రో రిజర్వేషన్ పేరుతో జరిపే బంద్ ప్రారంభం కాకముందే ఈ సంఘటన జరిగింది. ఈ సంఘటనపై ఇక్కడ చర్చ జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రిగారు ఇక్కడ లేరు. మేము అనేక సందర్భాలలో చెప్పాము. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు. ఉగ్రవాదుల విశృంఖల చర్యలను కంట్రోల్ చేయలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. దీనికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిగారు స్వీకరించాలి. వారు ఒక్క క్షణం కూడా పదవిలో కొనసాగడానికి వీలు లేదని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, వారు పదవిలో కొనసాగాలని మీ ఉద్దేశ్యం కావచ్చు. కానీ నన్ను ఎవరు ఆపలేరు. నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

Mr. Speaker :- Let there be no such an atmosphere.

Sri Ch. Vidyasagar Rao :- Sir, there should be some results to prevent such incidents. 20, 25 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వాళ్లు ఇవాళ ఇలాంటి నేరాలు చేసే అవకాశం కలిగిస్తే ప్రమాదకరంగా వుంటుంది. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు వెంటనే ఇక్కడకు వచ్చి వారే స్వయంగా స్టేట్‌మెంట్ యివ్వాలని కోరుతున్నాను. ఇదివరలో రైల్వే యాక్సిడెంట్ జరిగినప్పుడు అప్పటి ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రిగారు రాజీనామా చేశారు. మన రాష్ట్రంలో జరిగిన ఇట్టి దారుణమైన సంఘటనకు బాధ్యత వహించి ముఖ్యమంత్రిగారు తమ పదవిని త్యాగం చేయాలని కోరుతున్నాను.

(బెల్)

అధ్యక్షా, ఈ సంఘటన గురించి చర్చ జరగాలని మేము ఇచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను మీరు అంగీకరించి సమయం ఇచ్చి కూడా, మరల మాకు వివరంగా మాట్లాడే అవకాశం యివ్వకుండా ఆపడం దారుణంగా వుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :- అందరికంటే మీకు ఎక్కువ అవకాశం ఇచ్చాను. మీరు వివరంగా మాట్లాడి కూడా చివరకు ఈ బాంబు ఎందుకు వేస్తారు? మీకు ఎక్కువగానే అవకాశం యిచ్చాను.

శ్రీ పి. కృష్ణమూర్తి (బందరు) :- ఈ సంఘటన హృదయాన్ని కదిలించే సంఘటన. మిత్రులు చెప్పిన వాటితో నేను కూడా భాగం పంచుకొంటున్నాను. ఇటువంటి అరాచకానికి కొందరు రాజకీయవేత్తలే కారణమేమో అని నా ఆవేదన, ఆందోళన. నేను దీనికి సిగ్గుపడుతూ విచారిస్తున్నాను. దీనిని సీరియస్ యాక్షన్‌గా తీసుకోవాలి. లేకపోతే రాష్ట్రంలో శాంతి భద్రతలను కంట్రోల్ చేయలేము. ఇవాళ ఈ ఇన్సిడెంట్ జరిగింది. ఆ ట్రెయిన్‌లో

మనలో ఎవరి బంధువులు వున్నారో, ఎవరి ఆప్తులు వున్నారో ఇంతవరకు తెలియదు. మనలను చూడడానికి మన ఇండ్లకు వస్తున్నారో, లేకపోతే ఏ పరిస్థితుల్లో వెడుతున్నారో తెలియదు. దీనిని లైట్‌గా తీసుకోవడం, లేకపోతే మీటింగ్ పరంగా మాట్లాడదామని తీసుకోవడం కాదు. ఇవాళ ఈ విషయం మాట్లాడుతూవుంటే నాకంటి వెంట నీరు వస్తూ వున్నది. సీరియస్ యాక్షన్ తీసుకోకపోతే ఈ దుండగాలు ఆగవు. నేను నా మిత్రులకు, సహచరులకు అప్పీల్ చేసేది ఏమిటంటే ప్రతిదీ రాజకీయం చేయవద్దు. ఒక ప్రక్క ప్రో రిజర్వేషనిస్టులు, యాంటీ రిజర్వేషనిస్టులు, మరొక ప్రక్క నక్సలైట్స్ లేకపోతే ఇంకో సంగతని రాజకీయ పోరాటాలతో ఏ మాత్రం అవకాశం ఇచ్చినా మన ప్రయాణం ఎక్కడికో, మన గమ్యం ఎక్కడికో, మనం ఏ పర్పస్ కొరకు ఎన్నుకోబడ్డామో దానికి తాత్పర్యం లేకుండాపోతున్నదని నేను ఆందోళన చెందుతున్నాను. దీని మీద ముఖ్యమంత్రి గారి రాజీనామాను, లేకపోతే వి.పి. సింగ్ గారి రాజీనామాను కోరడం సమంజసం అయినది కాదు. ముఖ్యమంత్రిగారు ఏమయినా కలగంటారా, లేకపోతే వి.పి. సింగ్ గారు కలగంటారా? 10 సంవత్సరాల నుంచి దారిదోపిడీలు బస్సులలో జరుగుతున్నాయి. మరి ఆ నాటి ముఖ్యమంత్రి ఏమన్నా కలగన్నారా? నా మిత్రులు, సహచరులయిన వెంకటేశ్వరరావుగారి తండ్రిని దారుణంగా హత్య చేస్తే డిటెక్ట్ చేయలేకపోయాము. జరుగుతూనే వుంటాయి. కాబట్టి ఎక్స్‌గ్రేషియా విషయంలో సరైన చర్య తీసుకోవాలి. అలాగే ఇప్పుడు మనం చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపించి సరైన యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే ముద్దాయిలను వెంటనే పట్టుకోవాలని కోరుతూ. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

9.30 శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :- అధ్యక్షా, నిజంగా యీ సంఘటన చాలా దురదృష్టకర
ఉ॥ మైనటువంటి సంఘటన. మానవాళికే తలవంపులుగా వుండే సంఘటన అని చెబితే కూడా అందులో అతిశయోక్తి ఏమీ లేదు. అందుకని నేను నా తరపున, నా పార్టీ తరపున యీ సంఘటన పట్ల పూర్తిగా నా నిరసనను తెలుపుతూ ఖండిస్తున్నాను. మీకు తెలుసు. రెండు రోజుల క్రితము ఇదే సభలో లా అండ్ ఆర్డర్ గురించి కూడా మనము చర్చ చేసుకున్నాము. ఆ చర్చల సమయంలో అనేక మంది సభ్యులు అనేక రకాల అభిప్రాయాలను వెలిబుచ్చడం జరిగింది. ఈ సంఘటన సాయంత్రం 6 గంటల తరువాత హైదరాబాదు పట్టణానికి సమీపములో పోగులగూడ అనే క్రాసింగు వద్ద జరిగింది. ఆ సాయంత్రం సమయములో అంత పెద్ద సంఘటన జరిగింది. కొంత మంది రైల్లో జొరబడి రన్నింగ్ ట్రైన్‌లో పెట్రోలు పోసి దానిని కాల్చి వేయడం అంటే మనం ఎంతవరకు ప్రయాణీకులకు గాని, రాష్ట్రములో వుండే జనానికి గాని, దేశములో వుండే జనానికి గాని రక్షణ కల్పిస్తున్నామనే విషయము చాలా ముఖ్యమైనటువంటిదని మనవి చేస్తున్నాను. దినదినానికి లా అండ్ ఆర్డరు క్షీణించిపోతున్నదని చెబితే కూడ అందులో అతిశయోక్తి లేదు. కేవలం రాష్ట్రములోనే కాదు - మొన్న కూడా చెప్పాను - యీ లా అండ్ ఆర్డరు ప్రాబ్లం మన రాష్ట్రములో క్షీణిస్తున్నదనేది కాదు. యావత్తు దేశములో కూడ దినదినము క్షీణిస్తున్నదని. ఇది గమనించిన తరువాత మనందరము చాలా విచారించవలసిన అవసరం వుంది. దానికి ప్రభుత్వముతో పాటు మనందరము కూడా కారకులు అని మొన్న మనవి చేశాను. మనము కూడ లా అండ్ ఆర్డరును కాపాడడం కొరకు

మన సహకారాన్ని ప్రజల తరుపున అందించడానికి ఎప్పటివరకు అయితే ముందుకు రామో అంతవరకు కేవలం ప్రభత్వమో లేకపోతే పోలీసు వారో యీ లా అండ్ ఆర్డరును కాపాడి దేశాన్ని అంతా రక్షించాలంటే అది సాధ్యం అయ్యే పని కాదు. ఈ బాధ్యత కొంత ప్రజల మీద కూడా వుందని మనం గుర్తించాలి. అంత పెద్ద రైల్లో అంత మంది వెడుతున్నప్పుడు ఒక బోగీకి నిప్పు అంటించి దుండగులు పారిపోతూ వుంటే అందరు చూస్తూ వూరుకున్నారు. అంతేగాకుండా యీ రోజు ఎన్నో సంఘటనలను చూస్తున్నాము గ్రామాలలో కూడ. బంధిపోటు దొంగలు వచ్చి గ్రామములో నాలుగు యిండ్లు దోచుకొని పోతూ వుంటే వూరంతా చూస్తూ వుంటారు. కాని వారిని పట్టుకోవడానికి ఎవరు ప్రయత్నం చేయడం లేదు. అంటే ప్రభుత్వం పైన ఎలాంటి బాధ్యత లేదని మొత్తం ప్రజల మీదే వుందని నా అభిప్రాయం కాదు. ఆ వాతావరణం సృష్టించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఎఫిషియన్సీని పెంచవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈ రోజు ఏదో సంఘటన జరిగితే ఎవరైనా ఆ సంఘటన గురించి చెబితే మళ్లీ అతను బ్రతికి వుండే అవకాశం లేని పరిస్థితి ఏర్పడింది యీ రాష్ట్రములో అంటే ఎవరైతే ప్రభుత్వముతో సహకరించాలని ముందుకు వస్తే కూడ అతనికి రక్షణ లేకుండా పోతే ఎట్లా లా అండ్ ఆర్డరు కాపాడగలుగుతామనే విషయం చాలా ముఖ్యమైనటువంటిది. దాని గురించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఏది ఏమైనప్పటకి పొరపాట్లు జరిగాయి. ఇది చాలా పెద్ద పొరపాటు. పొరపాటే కాదు, కేవలం నిర్లక్ష్యం అన్నా కూడా తప్పులేదు. కేవలం ఒక రాష్ట్ర ప్రభుత్వానిదే కాదు, కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కూడా యిందులో వుందని చెప్పడానికినేను వెనుదీయడం లేదు. రైళ్లలో వెళ్లే ప్రయాణీకులకు, ప్రజలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత రైల్వే డిపార్టుమెంటు మీద చాలా వరకు వుంది.వారు కూడా విస్మరిస్తున్నారని కొన్ని సందర్భాలలో అనుమానం కలుగుతున్నది. ప్రయాణీకులకు రక్షణ లేకుండా పోతున్నది. ఏది ఏమైనా యీ సంఘటన గురించి క్రుణ్ణంగా విచారించి ఎక్కడ లోపం జరిగింది, ఎక్కడ లోపాలు జరుగుతున్నాయి, ఎక్కడ ప్రయాణీకులకు రక్షణ కల్పించలేకపోతున్నాము, ఎక్కడ లా అండ్ ఆర్డర్‌లో ఫేయిల్ అవుతున్నామనే విషయాలను బాగా అర్థం చేసుకొని ముందు యిలాంటివి జరగకుండా ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తూ, యీ సందర్భంగా చనిపోయిన వారికి, వారి కుటుంబాల వారికి నా తరపున మా పార్టీ తరపున సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు :- అధ్యక్షా, ఏమి మాట్లాడాలో అర్థం కానటువంటి పరిస్థితి మన కండ్ల ముందు వుంది. విషాదకరమైనటువంటి సంఘటన, రాక్షసత్వాన్ని ప్రేరేపించే సంఘటన, అమానుషమైనటువంటి సంఘటన, ఈ సంఘటన ఎందుకు జరిగింది, దీని వెనుకాల పూర్వాపరాల ఏమిటీ అంటే ఊహకు అందనటువంటి పరిస్థితి. మన కండ్ల ముందు సంఘటన జరిగింది. ఈ సంఘటన, రాజకీయ పతనానికి సమాజపరమైన పరిణామాలలో జరుగుతున్నటువంటి విచ్ఛినకర పరిస్థితులకు నగ్నంగా మన కండ్ల ముందున్న ఉదాహరణ. ఇది నిన్న, నేడో, రేపో, మాపో గాకుండా దాని పూర్వాపరాలను చాలా జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం వుంది. బహుముఖ సమస్యలలో పూర్తిగా క్లిష్టమైనటువంటి వాతావరణములో అసలు ఒక మందుపాతన పైన సమాజం వుందా అవే

మాట మన కండ్ల ముందున్న సంఘటన. నీవా, నేనా అని యిక్కడ విమర్శించుకోవడములో బహుశ : ఏమైనా పరిష్కారం లభిస్తుందా అంటే అగమ్యగోచరమైనటువంటి పరిస్థితిలోకి పోతాము. కాని దానికి పరిష్కారం మాత్రము లభించదని మనవి చేస్తున్నాను. ఈ తరం మీకు తెలుసు. ఇప్పటి వరకు యిది కేవలం ఒక వూరికో రెండు వూర్లకో కాదు. ఈ యువతరం వేయి పడగల్లో విషం కక్కుతున్నది. దానికి కారణాలు ఏమిటీ? ముఖ్యంగా దారిద్ర్యరేఖ క్రింద సమాజములో వున్నటువంటి యువకులు యివాళ ఎటుపోవాలో తోచని అగమ్యగోచరమైనటువంటి పరిస్థితిలో వున్నారు. రాజకీయాలను కూడా వారు ఏవగించుకొని యివాళ పూర్తిగా తిరుగుబాటులో ప్రయాణం చేస్తున్న పరిస్థితి. అది మన ముందున్నప్పుడు దానిని చాలా లోతుగా ఆలోచించవలసిన అవసరం వుంది. సమాజం నిలువునా రెండుగా చీలిపోయింది. ఒక దిక్కు అధికారము వైపు పరుగెడుతున్నారు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయికే కాదు, జాతీయ స్థాయి వరకు కూడ. బెల్లం ఎక్కడ వుంటే ఈగలు అక్కడ వ్రాలే విధంగా యివాళ రాజకీయ ప్రయాణం జరుగుతున్నది. ఇవాళ పార్టీలు అన్ని కూడ ఆ విషయం గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. ఇవాళ అందరు ఒప్పుకోవాలసిన అవసరం వుంది. దాని గురించి ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరం వుంది. ఆ పరిస్థితులలో, రాజకీయాలు పతనం అయిపోయి, విచ్ఛిన్నం అయిపోయి, సమాజం అసలు వుంటుందా వుండదా, భవిష్యత్తు ఏమిటీ అని ఆలోచించే పరిస్థితులలో, వారసత్వ సంక్షోభములో, వృత్తి సంక్షోభములో, ఆర్థిక సంక్షోభములో, సాంప్రదాయ సంక్షోభములో, వృత్తి సంక్షోభములో, ఒక అదుపు తప్పిన యింటిలో ఏ విధంగా పరిస్థితులు వుంటాయో అదే విధంగా యీ రోజు యావత్తు రాష్ట్రమే గాదు, యావత్తు సమాజమే అదుపు తప్పిన పరిస్థితులు అన్‌కంట్రోల్డ్ సిట్యుయేషనులో అన్‌కంట్రోల్డ్ హౌస్‌గా యీ సమాజం వుందని, యివి అన్ని మనము గుర్తించవలసిన అవసరం వుంది. అందుకే, యీ పరిస్థితులు యిట్లా జరుగుతూ వుంటే దీనికి గల కారణం ఏమిటీ? అధ్యక్షా, మీకు తెలుసు. ఇప్పటి వరకు మనము రెండే రెండు విప్లవాలు చూశాము. ఒకటి వ్యవసాయ విప్లవం, ఒకటి పారిశ్రామిక విప్లవం. ఏడెనిమిది వేల సంవత్సరాల వ్యవసాయ విప్లవం తరువాత పారిశ్రామిక విప్లవములో వచ్చినటువంటి పరిస్థితి -కేవలం వంద, రెండు వందల సంవత్సరాలలో, 40, 50 సంవత్సరాలలో, యీ 10,20 సంవత్సరాలలో వూహించనటువంటి విచ్ఛినకర పరిస్థితులు ప్రపంచ వ్యాపితంగా జరుగుతున్నాయి. ప్రపంచ వ్యాపితంగా జరిగే సంఘటనలలో యిదొక సంఘటన అని మనము దృష్టిలో వుంచుకోవలసిన అవసరం వుంది. దీనిలో ఎక్కడ అరాచకాన్ని గాని యీ రోజు వున్న అనార్కీని గాని ఎంతవరకు అదపు చేశామనే విషయము - దీనిని - యింకా విశ్లేషించవలసిన పరిస్థితి వుందని మనవి చేస్తున్నాను: ఎవరు చేశారు అనే విషయము కూడా ఏమిటీ అని వెనుకా ముందు ఆలోచించే పరిస్థితులలో యీవాళ రాష్ట్ర ప్రభుత్వం మా ప్రభుత్వం కావచ్చు. ప్రతిపక్ష ప్రభుత్వం కావచ్చు. కేంద్ర ప్రభుత్వం కావచ్చు నిన్న గాకమొన్న కేంద్ర ప్రభుత్వంలో వున్నవారు - నిన్న ఆంధ్రజ్యోతిలో చూశాను - ఒక ప్రక్క నక్సలైట్సును మండల కమిషన్ పక్షాన వాడుకోడానికి బజార్లో త్రిప్పడానికి. వారు తుపాకులు పట్టుకొని ఒక ప్రక్క పోరాటం చేస్తూ వుంటే వారిని ఢిల్లీకి రండి, బజార్లోకి రండి మమ్ములను రక్షించండి అని చెబుతూ, మరొక వైపు యీ రోజు వారిని బజార్లో పెట్టినటువంటి

పరిస్థితి, రాజకీయ స్వార్థం. అధికారపక్షములో యిక్కడ, అక్కడ, ఎక్కడ అనే పరిస్థితి కాదు - యివాళ రాజకీయాలు చెడిపోయినవి, కుళ్లుపట్టిపోయినవి, దాని ఫలితం యివాళ మన పిల్లలు బజార్లో చస్తే ఎదుర్కోలేని పరిస్థితి ఉందని మనవి చేస్తున్నాను. ఈ సంఘటనలో చనిపోయిన వారికి సంతాపాన్ని వ్యక్తపరుస్తూ, వారి ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ యీ దుస్సంఘటనను వర్ణించడానికి మాటలు చాలవని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

9.40 చనిపోయిన వారి కుటుంబాలకు నేను సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, చనిపోయిన వారి
ఉ॥ ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ఈ దుస్సంఘటనను వర్ణించడానికి మాటలు లేవని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

شری محمد امان اللہ خان (چندرائن گٹہ) :- جناب اسپیکر صاحب گھٹکیسر جو شہر حیدرآباد سے ۲۰ کیلومیٹر کے فاصلہ پر واقع ہے۔ وہاں پر ریل کے دو بوگیوں پر پٹرول ڈال کر مسافرین کو جلا دیا گیا ہے۔ یہ بڑے افسوس کی بات ہے اس پر یہاں یہ بحث ہو رہی ہے کہ ریلوے ڈپارٹمنٹ اسکی حفاظت کرتا تھا۔ ریل کی حفاظت کرنا سنٹرل گورنمنٹ کا کام ہے اسٹیٹ کا کام نہیں ہے۔ یہاں پر اصل سوال یہ ہے کہ ہمارے نوجوان بچے دہشت کی طرف کیوں جا رہے ہیں انکے ذہنوں میں یہ چیز کیوں پیدا ہو رہی ہے۔ ہمیں اس پر غور کرنا چاہیئے۔ جب کبھی کسی کو بھی اقتدار ملتا ہے غریبوں کیلئے کچھ نہیں کرتے۔ ہندوستان آزاد ہو کر بھی ۴۵ سال کا عرصہ ہو چکا لیکن مسائل جوں کے توں برقرار ہیں۔ اگر واقعی یہ کام نکسلائیٹ کر رہے ہیں تو میں اسکی مذمت کرتا ہوں جو معصوم مسافرین کی جانیں اس حادثہ میں گئی ہیں اس غم میں ہم بھی برابر کے شریک ہیں۔ لیکن اس کا حل ہم سمجھتے ہیں کہ صرف مرکزی حکومت سے مسٹر وی پی سنگھ کا استعفیٰ اور اسٹیٹ میں یہاں کے چیف منسٹر مسٹر چنا ریڈی صاحب کے استعفیٰ سے حل ہو جائیگا۔ اس سے کوئی مسئلہ حل ہونے والا نہیں ہے۔ یہ صرف ڈاکٹر چنا ریڈی صاحب اس مسئلہ کو حل کرنیوالے نہیں ہیں۔ بلکہ یہ مسئلہ بنیادی طور پر نوجوانوں کے ذہنوں میں جڑ کیوں پکڑ رہا ہے وہ لوگ مارنے مرنے پر کیوں اتر آئے ہیں۔ وہ کیوں تشدد پر اتر آئے ہیں۔ ہمیں اس مسئلہ پر غور کرنا چاہیئے اور اسکا کوئی حل نکالنا چاہیئے۔ ملک کے اندر کئی نئے نئے مسائل پیدا ہو رہے

ہیں ۔ ایک جماعت میں ۲ طالبعلم ایک ہی بنچ پر بیٹھتے تھے اب یہی نوجوان ایک دوسرے کے خون کے پیاسے ہورہے ہیں۔ بعض جل رہے ہیں۔ بعض کو جلا رہے ہیں ۔ ریاستی حکومت اور مرکزی حکومت کو چاہیئے کہ جو بھی لوگ مرگئے ہیں ان کو ایکس گریشیا دیں اور جو لوگ زخمی ہوگئے ہیں ان کو فوری طور پر میڈیکل ایڈ دینے کی ضرورت ہے ۔ یہ ریاستی حکومت کی ذمہ داری ہے ۔ معصوم لوگوں کی جانیں جن لوگوں کی گئی ہیں ان کے خاندانوں کو

کم سے کم ایک ایک لاکھ روپیئے ایکس گریشیا دینا چاہیئے پہلے کچھ انٹریم ریلیف دیں لیکن اس کے حل کیلئے پورے پارٹیوں کو چاہیئے کہ اس پر غور کریں ۔ یہ نہ سوچئے کہ ہم اقتدار میں ہیں اور وہ اپوزیشن ۔ یہ نہ سوچئے کہ ہم اپوزیشن میں ہیں ۔ صرف اقتدار پر تنقید کرنے سے کوئی مسئلہ حل ہونے والا نہیں ہے ۔ بلکہ انسانی بنیادوں پر اس ملک کو اچھا بنانے کیلئے سوچنا چاہیئے ۔ تاکہ آنیوالے نوجوان دہشت پسندی چھوڑ کر ایک اچھی زندگی گذاریں ۔ ان کی فلاح و بہبودی کیلئے حکومت جو بھی اقدامات کریگی ہماری پارٹی اسکی تائید کریگی ۔ مرنے والے افراد خاندان کے ساتھ ہم بھی ان کے سوگ میں برابر کے شریک ہیں ۔ ایوان کی ساری روداد کو روک کر اس مسئلہ کو اہمیت دیکر آپ نے بحث کرنیکی اجازت دی ہے ہم شکر گذار ہیں ۔

శ్రీ ఎ. వీరప్ప (నల్లమడ) :-అధ్యక్షా, ఈ సంఘటన మనం చూడకపోయినా పేపర్లలో వచ్చినటువంటి దారుణమైన విషయాన్ని చూడడానికి చాలా హృదయవిదారకంగా ఉంది. మానవత్వానికి సమాధి కట్టే రోజులు వచ్చాయా అనేటటువంటిదిగా ఉంది. నగర శివార్లలో అయితేనేమి, నగర చుట్టుప్రక్కలనైతే నేమి, నగరంలో నైతేనేమి తిరగడానికి కూడా అవకాశం లేని పరిస్థితులు వస్తున్నాయి. నిన్న మేము కారులలో పోయేటప్పుడు ఈ ఉద్యమకారుల నుంచి తప్పించుకొని పోవడానికి చాలా ఇబ్బంది పడవలసి వచ్చింది. మనం ఇటువంటి దారుణ పరిస్థితులలో ఉన్నాము. మానత్వం మరచిపోయినట్లు ప్రవర్తిస్తున్నారు. ఇది ఎక్కడికి దారితీస్తుందో తెలియని పరిస్థితిగా ఉంది. మనం చాలా ప్రమాదకరమైన పరిస్థితులలో

ఉన్నామని దీనినిబట్టి అర్థం అవుతున్నది. పేపర్లు చూస్తే ఎన్నో సంఘటనలు కనిపిస్తున్నాయి. నక్సలైట్లు నలుగురుని కిడ్నాప్ చేయడం జరిగింది. ఢిల్లీలో ఒక విద్యార్థిని సజీవదహనం చేయడం జరిగింది. ఈ దారుణమైన పరిస్థితులలో ఎవరిది తప్ప, ఏమి చేయాలి అని తెలియని పరిస్థితులలో ఉన్నాము. ఈ శాంతిభద్రతలను ఎలాగ కాపాడాలి, ఏమి చర్యలు తీసుకోవాలి. మనం ఎట్లాగ ఈ పరిస్థితుల నుంచి బైట పడాలనే విషయాల గురించి తీవ్రంగా ఆలోచించవలసిన సమయం ఆసన్నమైంది. ఈ తరుణంలో ఉద్యమకారుల గురించి కానీ, ఎవరిగురించి కాని మాట్లాడడానికి వీలులేని పరిస్థితులలో ఉన్నాము. ఎవరు మద్దతు ఇస్తున్నారు, ఎట్లాగ ఇస్తున్నారు, ఎక్కడ ఇస్తున్నారు అనే విషయాలు కూడా దీనిలో ఇమిడి ఉన్నాయి. దీనిలో రాజకీయ పార్టీలు కూడా ఉన్నాయా అనే విషయం మనం ఆలోచించాలి. ఏమైనా కాని మానవత్వాన్ని మరచిపోకుండా అన్ని రాజకీయ పార్టీల వారు ఇటువంటి సంఘటనలు జరగకుండా ఆపుచేయాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం చర్యలు తీసుకొని కనీసం హైదరాబాద్ నగరంలో, దాని చుట్టుప్రక్కల ఏరియాలలో ఇబ్బందులు లేకుండా తిరుగుటకు అవకాశం కల్పించి శాంతిభద్రతలు కాపాడాలని మనవి చేస్తున్నాను. జరిగిన సంఘటనకు నా విచారాన్ని వ్యక్తం చేస్తూ చనిపోయిన వారి కుటుంబాలకు నా సంతాపాన్ని ప్రకటిస్తున్నాను. చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్కువ ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వారిని ఆదుకోవాలని, వారికి సరైన ట్రీట్‌మెంటు ఇవ్వాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :- అధ్యక్షా, ఇది మాటలలో వర్ణించడానికి వీలులేనటువంటి అతి దారుణమైన సంఘటన. ప్రధానంగా వరంగల్ - సికింద్రాబాద్‌ల మధ్య ఉద్యోగస్తులు కాని ఇతర వృత్తుల వారు కాని వ్యాపారస్తులు కాని ఇతర ప్రజానీకం యొక్క సౌకర్యార్థం వేయబడినటువంటి లోకల్ ట్రెయిను ఇది. దీనిలో 45 మంది చనిపోయారు. 40 మందికి పైగా గాయపడ్డారు, ఇంకా వాస్తవ లెక్కలు మనకు తెలియలేదు. బహుశా మనుషులను ఇంటిలోకి తోలి నిప్పు పెట్టడం ఎలాగ జరుగుతుందో అంతకన్నా ఇంకా కిరాతకంగా జరిగినటువంటి దారుణ సంఘటన ఇది. ఇది యాక్సిడెంటు కాదు. యాక్సిడెంటు అయితే మామూలుగా మనమంతా ఒక సంతాపాన్ని తెలియజేసి పోయేవాళ్లం. ఇది ఒక ఆర్గనైజ్డ్ గ్యాంగ్, ఒక నక్సలైట్లు ముఠా చేసినటువంటి అత్యంత దారుణమైనటువంటి సంఘటన. ఈ సంఘటన ప్రభుత్వం యొక్క విధానాల ఫలితంగా వచ్చినటువంటిది. నిన్న కాక మొన్న జరిగినటువంటి శాంతిభద్రతల చర్చల సందర్భంలో ప్రభుత్వం త్రివిధ విధానాలను ప్రవేశపెట్టి సత్ఫలితాలు వస్తున్నాయని ప్రకటించుకున్నారు. ఆత్మవిమర్శ చేసుకోవలసిన సమయం ఆసన్నమైనది. మీరే ఆలోచించండి. త్రివిధ విధానాల యొక్క ఫలితమే ఇది. ఇది సత్ఫలితంగా భావిస్తే ఇంకా ఎన్ని వేలమంది చావాలో మీరు చెప్పండి. ఒక విధంగా చెప్పాలంటే నక్సలైట్సుతో మిలాఖత్ అయి సాగించినటువంటి ఈ దుర్మార్గ పాలసీలు నిత్యం జరుగుతున్నటువంటి హింసల పరంపర యొక్క పరాకాష్టయే ఈనాడు జరిగినటువంటి సంఘటన. అంతకు తప్ప ఇది మరేమి కాదు. ఇటువంటి సంఘటన ఏదో యాదృచ్ఛికంగా జరిగినటువంటిది లేక మామూలుగా ఒక **బిజల్యూషను చేసి పోయేటటువంటిది** కాదు. ప్రభుత్వం చాలా తీవ్రంగా స్పందించవలసి

ఉంటుంది. వాస్తవం చెప్పాలంటే నిన్న శాసనసభ జరుగుతున్న సమయంలోనే మాకు ఈ
9.50 సమాచారం అందించవలసి ఉంది. ప్రభుత్వానికి అంత వ్యవధి ఉంది. అంతేకాదు.
ఉ॥ కనీసం ముఖ్యమంత్రి గారు తనంతట తాను తమకు ఫోన్ చేసి అయినా ఈ అత్యంత
దారుణమైన సంఘటన మీద ఈ వేళ మనం సభను వాయిదా చేసి చర్చించవలసి ఉంటుంది. పోనీ నేను కొంచెము వెనుకా ముందు వచ్చినప్పటికి అయినా సాగించమని విన్నవించుకోవలసింది. కాని రోము నగరం తగలబడుతూ ఉంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించుకుంటున్నట్లుగా ఉంటూ చివరకు ఈ రోజున ఈ పరిస్థితిని ఇంత దారునంగా తీసుకొని రావడం అనేది ఏ విధంగా చూసినప్పటికి బాధాకరమైనది. నేను ఎంతో బాధపడుతున్నాను. ప్రజలకు యిప్పుడు సమస్య ఉత్పన్నమైంది. ప్రజలు రైళ్లల్లో ప్రయాణము చేయాలన్నా. బస్సులలో ప్రయాణము చేయలన్నా, లేదు బజారులో తిరగాలన్నా భయపడుతున్నారు. వారు యిండ్లలోనే ఉండే పరిస్థితులు లేవు నక్సలైట్లు, ఈ ప్రభుత్వము మిలాఖత్ అయి చేసుకున్న ఒప్పందాల యొక్క పరాకాష్టయే యిది. చెన్నారెడ్డి గారి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారంలో ఉంటే నైతిక హక్కు లేదు. తమరే వాస్తవానికి స్వచ్ఛంధంగా దిగవలసి ఉంది.

మిస్టర్ స్పీకర్ :- సబ్జెక్ట్ మీద మాట్లాడండి.

శ్రీ యం. ఓంకార్ :- ఈ నక్సలైట్ల పార్టీలను నిషేధించాలి. ఫ్రంట్ ఆర్గనైజేషను నిషేధించి వీరి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలి. వీరు చేస్తున్న కార్యక్రమాలకు రిజర్వేషన్లు ముడిపెడుతున్నారు. ఆ విధముగా సమస్యను డైవర్ట్ చేస్తున్నారు. చనిపోయిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించుతూ కాలిపోయిన వారికి అవసరమైన మందులు. అవసరమైన సహాయం అందించాలి. భవిష్యత్తులో యిటువంటివి జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రజలకు రాజకీయ నాయకులకు, కార్యకర్తలకు ప్రయాణము చేసే అవకాశము కల్పించి వారికి విశ్వాసం కల్పించాలి. ప్రవేశపెట్టినటువంటి తీర్మానాన్ని ఆమోదిస్తూ తమరు సమయం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వీరన్న (మహబూబ్‌నగర్) :- అధ్యక్షా, నిన్న సాయంత్రము జరిగినటువంటి ఈ దుర్ఘటన గురించి విచారిస్తున్నాను. యిటువంటి మహాదారుణమైన కార్యక్రమాలు చేస్తున్న వారి పట్ల ప్రజాస్వామికమైన మన దేశంలో యిటువంటి ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యక్రమాలకు పూనుకున్న వారి మీద అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. మరణించిన కుటుంబాల వారికి సంతాపం తెలుపుతూ, వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుతున్నాను. అసలు విషయాన్ని ఆలోచించాలి, రాష్ట్రములోను. దేశములోను ఉద్యమం పేరిట అల్లకల్లోలం సృష్టించడం అంటే యువకులలో నైరాశ్యములో వలన జరిగిందని మన అందరికి నిదితమే. కాని వారిపరంగా ఎవరి మీదనోనెట్టివేయడం అనేది అంత వివేకం కాదని భావిస్తున్నాను. ఈనాడు ఏ చర్యలు తీసుకోకపోవడం వలన యువకులు నైరాశ్యంలో చేస్తున్నారనే సంగతి మన అందరికి తెలుసు. పోతూ పోతూ అహింసా సూత్రాలను పాటించకుండా హింసాయుతమైన కార్యక్రమాలు వారు చేపడుతూ ఉంటే ఆ విషయాన్ని ఎవరి మీదనో నెట్టి వేయడం అనేది ఈనాడు అధికారంలో ఉన్న వారి మీద నెట్టివేయడం వారి పని

అయినట్లయితే అట్లా జరగడానికి వీలు లేదనే నగ్నసత్యాన్ని తెలుసుకోవాలని కోరుతున్నాను. కేవలం ఎక్కడైనా ఒక దుర్ఘటన జరిగితే ఒక వైపు రిజర్వేషనుకు అనుకూలంగాను ఒక వైపు రిజర్వేషనుకు వ్యతిరేకంగా చేస్తున్నటువంటి దురదృష్టకరమైన సంఘటనలను బట్టి వారి చర్యలను మౌళికంగా ప్రజల మనోగత భావాలను అర్థము చేసుకొనకుండా కేవలం జరిగిన సంఘటలను దృష్టిలో పెట్టుకుని అంతవరకే అసెంబ్లీలో మాట్లాడుకుంటూ పోతే అది సరియైన మార్గము కాదని నేను మనవి చేస్తున్నాను. 100 నెలల నుంచి నేను అసెంబ్లీలో చూస్తున్నాను. సంఘానికి వ్యతిరేకంగా ఏది జరిగిన దానిని పార్టీల పరంగా తీసుకుని మాట్లాడుతున్నారే తప్ప దానిని అందరూ యిక్కడ ఖండించడంలేదు. అదే విధంగా జరుగుతూ ఉంటే అందరూ కలిసి ఖండించాలి. ఈ దేశం, ఈ రాష్ట్రం ఎందుకు తగుబడిపోతున్నదనే ఆలోచన చేయకుండా ఒకరితో యింకొకరు తలపడి ధూషించుకోవడం జరుగుతున్నది. ప్రభుత్వం చాలా ధైర్యంగా యిటువంటి కార్యక్రమాలను రూపుమాపడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసి ఒక త్రాటి మీదకు తీసుకుని రావడానికి ప్రయత్నం చేస్తూ ఉంటే -- దేశాన్ని భయభ్రాంతులను చేసే కార్యక్రమాలను చేపడుతున్నపుడు ప్రభుత్వము వారు చేస్తున్నటువంటి కార్యక్రమాలను ఎప్రిసియేట్ చేయడానికి బదులు వారిని ధూషించడం జరుగుతున్నది. వీరందరిని ఒక త్రాటిపైకి తీసుకొనిరావడానికి తతిమా వారు చేస్తున్న ప్రయత్నాలు ఏమీ కనిపించడం లేదు. అనాడు మేము ఉద్యమాలు నడిపినాము, అహింసాయుత మార్గంలోనే నడిపినాము. ఆనాడు ప్రభుత్వపరంగా హింసాయుతంగా జరిగినవి. ఈనాడు జరుగుతున్న ఉద్యమాలు చాలా బాధాకరంగా ఉంటున్నవి. ప్రజాస్వామ్యంలో నమ్మకమున్న వారము యిటువంటి కార్యక్రమాలకు సాల్యూషను గుర్తించి ప్రభుత్వానికి చేయూతనివ్వాలి. వీటిని ప్రభుత్వం ద్వారా రూపుమాపడానికి ప్రయత్నం చేద్దాము. ప్రభుత్వం అటువంటి వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు) :- అధ్యక్షా, నిన్నటి రోజున జరిగినటువంటి దారుణమైన మారణకాండ గురించి అందరు గౌరవసభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నాను. ఎంతమంది చనిపోయారో తెలియదు. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నాను. యిటువంటి ఘోరాలు, యిటువంటి పరిస్థితులు జరుగుతున్నాయి. వాటికి కారణాలు ఏమిటో ఆలోచించవలసిన సమయం ఆసన్నమైంది. రాష్ట్రము ఎక్కడకు పోతున్నది. దేశం ఎక్కడకు పోతున్నది పునరాలోచన చేసి యిటువంటి దుర్మార్గాలు అరికట్టే దానికి ప్రభుత్వము కృత నిశ్చయంతో ముందుకు రావలసి ఉంది. యిప్పటికి ప్రభుత్వము ఎంతో చేయవలసి ఉంది. ప్రభుత్వము వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ చనిపోయిన కుటుంబాలకు దివియఫ్ తరుపున సానుభూతిని ప్రకటించుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్.వి. కృష్ణయ్య :- రాత్రి జరిగిన దుర్ఘటన మానవత్వానికి సవాలు లాంటిది. ఈ దుర్ఘటన గురించి నేను చాలా తీవ్రంగా ఖండిస్తున్నాను. ఏ రూపములో చేసినా, రిజర్వేషను అనుకూలురు చేసినా, రిజర్వేషను వ్యతిరేకులు చేసినా మండల కమిషను వ్యతిరేకించి [illegible] చేసినా, ఏ రూపములో ఎవరు చేసినా యిది చాలా తీవ్రమైన చర్య. దీనిని

సంపూర్ణంగా నూటికి నూరు పాళ్లు ఖండిస్తున్నాను. నిన్న సాయంత్రం 6-45 ని.లకు ఈ దుర్ఘటన జరిగితే యిప్పటివరకు పత్రికలలో గాని, రేడియోలో గాని కేంద్ర ప్రభుత్వము గాని, రాష్ట్ర ప్రభుత్వము గాని స్పందించలేదంటే ప్రజల మీద ఎంత బాధ్యత ఉందో చనిపోయిన వారి పట్ల వీరికి ఎంత సానుభూతి ఉన్నదో మనకు అర్థము అవుతున్నది. వారి వారి రాజకీయాలే తప్ప ఈ దుర్ఘటన పట్ల ఎవరూ స్పందించలేదని అర్థము అవుతున్నది. వాస్తవంగా ఈ ఘటన విషయం చూసినట్లయితే చాలా తీవ్రమైన ఘటనగా గోచరిస్తున్నది. దీనిని అరమరికలు లేకుండా అందరూ ఖండించవలసినదే. అక్కడ జరిగిన దుర్ఘటనలో ఆ మంటల్లో శవాలు మాడి ముద్దయి మాంసపు ముద్దలు ఉన్నాయి. నేనే యిదివరలో ఈ అసెంబ్లీలో జీరో అవర్‌లో ఒక విషయం ప్రస్తావన చేసాను. ఈనాడు పత్రికకలలో వచ్చింది కూడాను. తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడకు 20 కిలో మీటర్లు దూరములో ఒక గ్రామములో 50 మంది హరిజనుల యిండ్లు తగులబెడితే సుమారు 1000 మంది హరిజనులు, కాకినాడకు, సామర్లకోటలకు వచ్చి తల దాచుకుంటున్నారు. 4,6 తేదీలలో జరిగినది భూస్వాములు వారి మీద దాడులు చేశారు. వారు హరిజనులను, గిరిజనులను లేకుండా చేస్తున్నారు. యిటువంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయి. ఈ సంఘటనలన్నీ ప్రభుత్వము దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వము స్పందించాలని, చీఫ్ మినిష్టరు గారు అసెంబ్లీకి వచ్చినందులకు సంతోషం వ్యక్తము చేస్తూ, నేను నా పార్టీ తరుపున సానుభూతి తెలియచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- నిన్న సాయంత్రము జరిగిన సంఘటన చాలా తీవ్రమైన సంఘటన. చరిత్రలో కనీ వినీ ఎరుగని సంఘటన యిది. పెట్రోలు పోస్తూ ఉంటే వారంతో చూశారు. "మీరు దిగిన తరువాత" అని చెప్పి అట్లా కాకుండా పెట్రోలు పోసి కాల్చడం వలన యిది జరిగింది. కాల్చిన తరువాత అక్కడ మాడిపోయిన మాంసపు ముద్దలు, పుర్రెలు, ఎముకలు మిగిలినవి. మానవతా దృష్టిలో దీనిని ఖండించి తీరవలసిందే. దానిని మేమందరం ఖండిస్తున్నాము. అయితే ఈ సందర్భంగా కొన్ని విషయాలను మాత్రం మీరు ఆలోచించాలి. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత లా అండ్ ఆర్డర్ ఏ విధంగా వుంది అనే దానికి ఇదొక తార్కాణము. ఈ రోజు రాష్ట్రములో యాంటి రిజర్వేషనిస్ట్స్. ష్టయిక్ గత 2 రోజుల నుండి జరుగుచున్నది. ఈ రోజు ప్రో రిజర్వేషనిస్ట్స్ హైదరాబాదులో బంద్ కాల్ ఇచ్చారు. ఆ సందర్భంగా ఈ సంఘటన జరిగింది. అంతేకాదు, సికిందరాబాదు నుండి ట్రెయిన్ అక్కడకు పోయినప్పుడు 24 కి.మీ. దూరంలో నిన్న సాయంత్రం 6.43 గంటలకు ఈ సంఘటన జరిగింది. నిన్న రాత్రి 8.45 గంటలకు మనము అసెంబ్లీలో వున్నాము. కనీసం ఈ ప్రభుత్వము ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకొని అసెంబ్లీకి తెలియజేకపోయింది. ఘోరంగా విఫలమయింది ఈ ప్రభుత్వం. ఈ రోజున మనమిక్కడ ఉదయం 8.30గంటలకు సమావేశమయ్యాము. ఇప్పటికి 14 గంటలు అయ్యింది. ప్రభుత్వమే ముందుకు వచ్చి, ఈ సంఘటన ఈ విధంగా జరిగిందని దాని పర్యవసరాల గురించి స్టేట్‌మెంట్ ఇవ్వవలసి వుంది. ప్రతిపక్షాలన్నీ పట్టుపట్టిన తరువాత దీని మీద స్టేట్‌మెంట్ ఇవ్వడం, ఇక్కడ డిస్కషన్‌కు ఎలా చేయడం అనేది జరిగింది. దీనివల్ల లా అండ్ ఆర్డర్ ఏవిధంగా పూర్తిగా ఫెయిల్ అయిందీ. ఏ విధంగా శాంతి భద్రతలు కనుమరుగయ్యాఓ, ఆలోచన చేయాలని కోరుతున్నాను. మంత్రులందరూ పేపరులో వచ్చిన

స్టేట్‌మెంట్‌లు చూచుకుని రావడం తప్ప, పోలీసు ఇన్‌ఫర్మేషన్ గాని, అధికారుల ఇన్‌ఫర్మేషన్ గాని తీసుకొని రావడం లేదు. నేను ఇదివరకే చెప్పాను. దీన్ని తీవ్రంగా పరిగణించవలసిన అవసరం ఉంది. రాత్రి 3 గంటల వరకు మేలుకొన్నానని ముఖ్యమంత్రి గారు అన్నారు. చాలా సంతోషం. 3 గంటల వరకు మేలుకొన్న ముఖ్యమంత్రి గారు జరిగిన ఈ సంఘటన దగ్గరకు పోవడం గాని, ఆసుపత్రిలో బాధితులను చూచి పరామర్శించడం గాని జరగలేదంటే సిగ్గుచేటని మనవి చేస్తున్నాను. ఇప్పుడు కూడా అసెంబ్లీ 8.30 గంటలకు సమావేశమైంది. ముఖ్యమంత్రి గారు 9.30 గంటలకు వచ్చారు. అంటే దీన్ని బట్టి అర్థమవుతుంది: ఇది తీవ్రమైన సంఘటనగా

ఇంటరప్షన్స్

నేను ఆవేదనతో చెబుతున్నాను. నిన్న అంతే మేము పేపరులో చూశాము

Mr. Speaker :- It is a sad event. Speak in a sad language. Do not provoke others, please.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- ఈ సంఘటనను మేము ఖండిచడమే కాకుండా, రాబోయే రోజులలో పునరావృతం కాకుండా, జాగ్రత్త తీసుకోవలసిన బాధ్యత ఈ హౌస్‌పైన, ప్రభుత్వముపైన వుంది. కనీసము ఈ ప్రభుత్వము ఇటువంటి సంఘటనలో స్పందించలేదంటే, యాంటీ ఫీలింగ్స్ వస్తే, సోషల్ ఎలిమెంట్స్ విజృంభించి, రేపు లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం క్రియేట్ అయ్యే ప్రమాదముంది. నిన్ననో మొన్ననో పేపరులో చూశాము. ముఖ్యమంత్రి గారు ఏదో 60-70 ఎం.ఎల్.ఏ.లను చూస్తామని అంటున్నారు. మాకేమీ అబ్జెక్షన్ లేదు. వారి రాజకీయలు వారు చూసుకొంటున్నారు. డిసిడెంట్స్ ఫ్యాక్ట్స్ అని అంటున్నారు. దీనిలో లా అండ్ ఆర్డర్‌ను మరచి పోకూడదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. ఈ రోజు వారి వారి రాజకీయ స్వప్రయోజనాల కోసము రాష్ట్రములో ఏమి జరుగుతున్నదో ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకోవడం లేదు. ప్రభుత్వ పాలన స్థంభించిపోయింది. ఈ రోజు కర్నాటకలో సుమారు 40 మంది కమ్యూనల్ టెన్షన్‌లో చనిపోయారు అనే నెపంతో ముఖ్యమంత్రి గారిని మార్చినారు. అది వారి పార్టీ విషయమనుకోండి. అయితే ఈ సందర్భంగా ఇక్కడ ఇంత దారుణంగా లా అండ్ ఆర్డర్‌ను కంట్రోల్ చేయడంలో విఫలమైంది. ఈ ప్రభుత్వము ఏమి చేస్తున్నదనే బాధతో ఆవేదనతో చేబుతున్నాను.

Mr. Speaker :- Come to the subject. Do not create problem for me. It is a very serious matter. Be serious.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- శాంతి భద్రతలను కాపాడడంలో రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ లేదు. మనమంతా రాష్ట్రములో లా అండ్ ఆర్డర్ లేదని 24 గంటల ముందే ఈ హౌస్‌లో డిస్కస్ చేశాము. ఆ రోజు మేమంతా ఆవేదన చెందాము. ఈ రోజు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ 1965లో జాన్ కెన్నడి హత్య, ప్రీవియస్ ప్రభుత్వములో నీరుకొండ లేకపోతే-యింకో ఇన్సిడెంట్ చెప్పిన ముఖ్యమంత్రి గారు దీనిపైన ఏమి చర్యలు తీసుకొన్నారు? ఇది మా ఆవేదన. మీరు శాంతి భద్రతలను కాపాడితే సరి లేకపోతే ఈ ప్రభుత్వములో ముఖ్యంగా దెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా కొనసాగడానికి నైతిక హక్కు లేదు. ముఖ్యమంత్రి గారు దీనిక

నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని మా పార్టీవైపు నుండి డిమాండ్ చేస్తున్నాను. ఈ సంఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు నా సానుభూతిని తెలియజేస్తూ, చనిపోయిన వారి కుటుంబాల వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఆసుపత్రిలో వున్న ఆరుగురికి సీరియస్‌గా వుందని అంటున్నారు.

(ఇంటరప్షన్స్)

వారికి మెడికల్ సదుపాయాలను కల్పుగజేయాలని కోరుతున్నాను.

శ్రీ సి.వి.శేషారెడ్డి (సర్వేపల్లి):- అధ్యక్షా, ఇది దారుణమైన పాశవిక చర్య. మానవత్వాన్ని మంటగలిపే చర్య. పాశవిక చర్య. ఆటవిక చర్య. రాక్షసత్వముతో కూడుకొన్న చర్య. ఈ చర్యను రాజకీయాలకు ఉపయోగించడం శోచనీయంగా వుందని మనవి చేస్తున్నాను. ఈ సంఘటన సంభవించినప్పుడు, ఈ తీరును పరిశీలన చేసినప్పుడు, ప్రజాస్వామ్యము మీద విశ్వాసమున్న ప్రతి పార్టీ కూడా లేక మానవత్వము మీద విలువవున్న ప్రతి రాజకీయ పార్టీ కూడా, ఇటువంటివి పునరావృతం కాకుండా ఆలోచన చేయవలసిన సమయం ఆసన్నమైందని మనవి చేస్తున్నాను. దేశములో నేడున్న పరిస్థితిలో ముఖ్యంగా ఉత్తర భారతములో రిజర్వేషన్, యాంటీ రిజర్వేషన్ ఉద్యమాలు ప్రారంభమయి, రోజు రోజుకు మన రాష్ట్రములో కూడా ప్రవేశించిన సంగతి అందరకు తెలుసు. ఈ రేగిన పాశవిక చర్యలను ఏ విధంగా కంట్రోల్ చేయాలి అనేది మరచిపోయి, రాజకీయ పార్టీల నాయకులు ఒకరి మీద వొకరు. బురద చల్లుకోవడం శోచనీయమని మనవి చేస్తున్నానను. రాజకీయాల జోలికి పోవడం లేదు. ఎవరినైన నిందలు వేయడం లేదు. ఈ ఆటవిక చర్యలను -- నేను రిజర్వేషన్ వైపు వెళ్లడం లేదు. రాజకీయాల జోలికి పోవడం లేదు. ఎవరినైన నిందలు వేయటం లేద. ఈ ఆటవిక చర్యలను లోతుగా పరిశీలన చేసి, వీటికి ఎవరు బాధ్యులో కనుగొనవలసిన అవసరం ఆసన్నమైంది. రాష్ట్ర ప్రభుత్వము శ్రద్ధ తీసుకొని, దోషులను శిక్షించవలెను. రాష్ట్రములో సుఖశాంతులను ప్రసాదించవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వముపై, కేంద్ర ప్రభుత్వముపై వుంది. ఈ రెండు ప్రభుత్వాలు ప్రతిస్పందించి వెంటనే యాక్షన్‌లోకి రావలెనని మనవి చేస్తూ, చనిపోయిన వారి కుటుంబాల వారికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, చనిపోయిన వారి ఆత్మలకు శాంతి ప్రసాదించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ మహ్మద్ రజబ్ అలి :- అధ్యక్షా, ఈ ఘటకేస్కర్‌లో జరిగిన ఘోరకలి ఈ మానవ ప్రపంచములో ముఖ్యంగా మన హైదరాబాదులో ఇంత పెద్ద ఘటన జరగ లేదు. నాకు తెలిసినంతవరకు బిఫోర్ పోలీసు యాక్షన్ ఇన్ బిట్వీన్ దోర్నకల్ కె. సముద్రం మధ్యలో ఒక ట్రెయిన్ యాక్సిడెంటు జరిగితే ఒక ఇంజినీరు మాత్రమే పోయారు కానీ. ఇంత పెద్ద నష్టము జరగలేదు. 42 సంవత్సరాల క్రిందటి మాట చెబుతున్నాను. ఇపుడు ఈ విషయాన్ని చూస్తూ వుంటే చాలా గందరగోళాన్ని కలిగిస్తున్నది. శనివారం లా అండ్ ఆర్డర్‌పై ఇక్కడ డిస్కషన్ జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా కూర్చున్నారు. అయ్యా ఈ రాష్ట్రములో కుట్రలు. తిరుగుబాట్లు ఇంకా అనేక సమస్యలు జరుగుచున్నాయి. గవర్నమెంటు మెకానిజం ఎలర్ట్‌గా వుందో లేదో అనేక ఆరోపణలు చేసే దానికి ముందుగా నేను వ్యక్తము చేసే అభిప్రాయాల

యొక్క ఆంతర్యాన్ని స్వీకరించి, రాష్ట్రములో శాంతి భద్రతలను కాపాడవలసిందిగా మనవి చేశాము. నైజాం కాలంలో తమరికి తెలియనిది కాదు, నేరాలను ఎవరయినా చేస్తే, 5 నిముషాలలో పోలీసులు మద్రాసులో పట్టుకొనే వారు. దొంగని ఆ మారుమూల ప్రాంతాలలో
10.10 ఉన్నది ఇత్తేహాద్ ముసల్మాన్ అని చెప్పి తమరికి తెలియనిది కాదు. ఇంత పెద్ద పెద్ద
ఉ॥ దోపిడీలు, కుహనా రాజకీయాలు కుట్ర వ్యవహారాలు జరుగుతూ ఉంటే గవర్నమెంటు నాన్-విజిలెంటుగా ఉన్నందకు నేను తీవ్రమైనటువంటి నిరసన తెలియజేస్తున్నాను. రెండవది ఏమిటంటే ముఖ్యమంత్రి గారిని నేను సూటిగా అన్నాను. మీరు ప్రయోగాలు చాల చేస్తున్నారు, అందువల్ల వచ్చినటువంటి ప్రోగ్రెస్ ఏమిటో నాకు మాత్రం తెలియదండి అని. మీరు లేరు ఇందాకా ఛైరులో. అది ఎంత వరకు వచ్చింది మీరు స్వంత బెరా మీటరుని పెట్టి మీరు చూసుకోవలసినటువంటి అవసరం ఉందండి. ప్రజలు గుడ్డిగా లేరు. రాష్ట్రాన్ని, దేశాన్ని చూస్తున్నారు. వారు చెప్పినటువంటి భాష్యాన్ని కూడా నేను విన్నాను. కాశ్మీరు విషయం చెప్పారు. మిగిలినటువంటి ప్రాంతాలు అన్నిటిని కూడా చెప్పారు. అస్సామని చెప్పారు, పంజాబని చెప్పారు. కాని ఎత్తుగడల రీత్యా వ్యూహం రీత్యా ఈ రాష్ట్రాన్ని కంట్రోలు చేస్తాను. అన్నటువంటి అత్మస్థయిర్యము వారికి ఉన్నందుకు అది ఉండకూడదని చెప్పి నేను అనడం లేదు, గాని శృతిమించి రాగాన పడుతున్నది ఈ శాంతి భద్రతల సమస్య. అధ్యక్షా, ఇంత పెద్ద సంఘటన జరిగిన తరువాత, వాస్తవంగా 10, 12 గంటలు అయింది. పోనీ ఈ విషయంలో గవర్నమెంటు స్వయంగా స్పందించివలసినటువంటి అవసరం ఉంది, స్పందించలేదు, సరికదా కనీసం వారు స్వతంత్రించి ఇనిషియేటివ్ తీసుకుని తమ ద్వారా ఇక్కడ మమ్మల్ని అందరిని ఎన్‌లైటెన్ చేసి, ఇదుగో ఇది జరిగింది. దీనిమీద ఆందోళన అవసరం లేదు అనేటటువంటి ఓదార్పు చర్యలలో కూడా విఫలం కావలసినటువంటి అవసరం ఏమి ఉంది? ఇక దీనిపై ప్రాధ్దున ఎంతో ఆవేదనతో మేము చెప్పినది ఏమిటంటే అసలు ఈ కార్యకలాపాలు అన్ని ఆపు చేయకపోతే, కనీసం ప్రజలలో ఉన్నటువంటి ఉరకలు వేస్తున్నటువంటి ఆవేదనలు, తిరుగుబాటు తత్వాలు, కుట్రలు అవి అన్ని కూడ ప్రవాహం అయి మనందరిని కూడ నెట్టుకపోతాయి అనే వుద్దేశంతో మేము ఎంతో ఆవేదనతో తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేశాము. అందుకని ఈ ఆవేదనలో ఆంతర్యాన్ని ప్రభుత్వం గ్రహించవలసిందిగా కోరుచున్నాను. దానికి సెంట్రల్ గవర్నమెంటా, స్టేటు గవర్నమెంటా ఎక్కడ ఏది జరిగినా కూడా వారు ఏమి చేస్తారు, ఇంత క్రితము కర్నాటకలో జరిగింది, మద్రాసులో జరిగింది అని కాదు, ఇది రైల్వే ఏక్సిడెంటు కాదు, ఇది వాంటెడ్‌గా పథకము ప్రకారముగా ప్రీప్లానుతో చేసినటువంటి ఒక పెద్ద తిరుగుబాటు వ్యవహారం. ఈ తిరుగుబాటు స్టేటు గవర్నమెంటుకు వ్యతిరేకంగానా, లేకపోతే సెంట్రల్ గవర్నమెంటుకి వ్యతిరేకంగానా లేకపోతే అది ఇదా అనేదానికి మేము పోయినట్లయితే అసలు లోతుకు పోయినటువంటి పద్ధతులు ఉంటాయి. కాలయాపన జరుగుతుంది. మీరు నాన్ విజిలెంటుగా ఉంటే ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడలేరు అధ్యక్షా. దీనిని ఏ రకంగా అయినా మనం కాపాడవలసిన అవసరం ఉంది. ప్రజల ధన మాన ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత ముఖ్యమంత్రిగారిపైన ఉన్నది. నేను ముఖ్యమంత్రి గారికి చెప్పాను ఆ రోజు లా అండ్ ఆర్డర్‌ను ఏ రకంగా అయినా కాపాడవలసినటువంటి గురుతర బాధ్యత మీ భుజస్కంధాలపైన

ఉంది, మీరు దానిని షెల్టరు చేయండి అట్లా చేయకపోయినట్లయితే ఇది నష్టము పాలు అయిపోతుందనేటువంటి కాషన్ ఇచ్చి ఆదివారం, సోమవారం మాత్రమే ఆగింది. ఈ వేళ మంగళవారము నాడు ఘటన జరిగింది. రెండు రోజుల వ్యవధిలో, మేము ఇచ్చినటువంటి ఈ ఇండికేషన్‌ని కాస్త లోతుపాతులతో అర్థము చేసుకుంటే చాలు. కాని చెప్పేటువంటి మాటలు అన్ని గాలికిపోతున్నాయి. గాలి వాళ్ళు చెబుతున్నారు అనుకుంటెమేము చెప్పగలగిన స్థితిలో లేము. గవర్నమెంటు చాలా బాధ్యతాయుతంగా దీనిని అర్థము చేసుకోవాలి. చెప్పేటటువంటి విషయాలు చాలా అతి తీవ్రంగా వెళ్లిపోతున్నాయి. అది ఎక్కడ ఏమి చేయాలో దానికి కోసం అన్ని గ్రవుండు వర్క్ు జరుగుతూ ఉన్నాయి. దీన్ని గమనంలో ఉంచుకొని చేయవలసిందిగా తమ ద్వారా చెబుతూ మృతుల పట్ల నా సంతాపాన్ని తెలియజేస్తూ వున్నాను. వారికి ఎక్స్‌గ్రేషియా ఉదారంగా సెంట్రల్ గవర్నమెంటు, స్టేటు గవర్నమెంట్ కూడ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇప్పుడు గాయపడి, కాలి, నకనకలాడిపోతూ ఉన్నారు. హాహాకారాల తోటి. వారికి మెడికల్ ఎయిడ్ ఇచ్చి ప్రత్యేకమైన శ్రద్ధ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని చెబుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భోనగిరి):- అధ్యక్షా, రాష్ట్ర రాజధానికి అతి సమీపంలో అతి ఘోర సంఘటన జరగడం చాలా విచారించదగ్గ విషయం. మానవత్వం గల ప్రతి మనిషి హృదయం కూడా చలించక తప్పదు. అధ్యక్షా.. ఈ సంఘటనలో సుమారు 50 మంది మరణించారు. ఒక 50 మంది వరకు గాయాలు తగిలాయని కూడా చెప్పడం జరిగింది. ఈ సంఘటనకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన జరిగిందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే మూడు రోజుల నుంచి, మీకు తెలుసు; ఒకవైపు ఏంటి రిజర్వేషను వారు అయితేనేమి మరొక వైపు ప్రో రిజర్వేషను వారు అయితేనేమి, బందు కాల్ ఇవ్వడం ఆ బందు కాల్ ఇచ్చిన సందర్భంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆస్తులకు రక్షణ ఇవ్వవలసిన బాధ్యత, అదే విధంగా ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంటుంది. మరి వాళ్లు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంవల్లనే ఈ సంఘటన జరిగింది కాబట్టి ఈ జరిగిన సంఘటనకి నైతిక బాధ్యత వహించి ముఖ్యమంత్రి పదవికి వారు రాజినామా చేయాలని కూడా మేము డిమాండు చేస్తున్నాము. ఎందుకంటే మీరు ఏదో రాజినామా చేస్తే మా పార్టీకి పదవి వస్తుందని కాదు. మీరు ఐదు సంవత్సరాలు ఉండండి. మీరు తప్పితే మీ పార్టీలో ఇంకెవరో వస్తారు. మీ మంచి చెడ్డలు అన్ని కూడ ప్రజలకు ఇంకా 5 సంవత్సరాలు తెలియజేయవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఈ సంఘటనని మా పార్టీపరంగా ఖండిస్తున్నాము. అదే విధంగా ఎప్పటికప్పుడు ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు గత మూడు రోజుల క్రితము శాంతిభద్రతల విషయానికి వచ్చినప్పుడు చర్చించిన సందర్భంలో మరి వారికి వారే సర్టిఫికెట్టులు ఇచ్చుకున్నారు. రోజు రోజుకు దొంగతనాలు, దోపిడీలు, హత్యలు, మానభంగాలు దౌర్జన్యకాండలు ఇలాంటి దహన కాండలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు, రోజు రోజుకు క్షీణించిపోతున్నాయి. ఒకవైపు నుంచి ప్రతిపక్షాలు ఈ విషయంలో డిమాండ్ చేస్తున్నప్పటికి నిజంగా వాళ్ల పార్టీ వాళ్లు

వారికి సర్టిఫికెట్ ఇవ్వనప్పటికి స్వతహాగా ముఖ్యమంత్రి గారే వారికి వారు సర్టిఫికెట్ ఇచ్చుకున్నారు. అయ్యా, రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగా ఉన్నాయి అని రాష్ట్రము శాంతి నిలయముగా ఉన్నది అని సర్టిఫికెట్ ఇచ్చుకున్నారు. మరి ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని చెప్పి మేము ఎప్పటికప్పుడు చెబుతున్నాము, అయినా ఈ ప్రభుత్వము ఏ మాత్రము స్పందించడం లేదు. కాబట్టి ఈ సంఘటనలు పునరావృతం కావడం జరుగుచున్నది అదే విధంగా నిన్న జరిగిన సంఘటన చూసినట్లయితే రాష్ట్ర రాజధానికి 24 కిలో మీటర్లు ఉన్నది. జరిగి 14 గంటలు అవుతున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వపరంగా స్టేటుమెంటు ఇవ్వవలసిన అవసరం ఉన్నది. వారు నిజంగా విషయాలు అన్ని కూడా సభకు తెలియజేయవలసిన అవసరం ఉన్నది. ఈ రోజు 8 1/2 వరకు కూడా ఏమీ తెలియచేయని పరిస్థితి ఉన్నది ఈ ప్రభుత్వానికి అంటే ఈ ప్రభుత్వం జరిగిన సంఘటన మీద ఎంత స్పందిస్తున్నదో ఒకసారి ఆలోచించాలని కూడ ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వము ఏ మాత్రము కూడ శాంతి భద్రతలను గురించి పట్టించుకోవడం లేదు. కేవలం వాళ్ల రాజకీయల కోసం వాళ్ల పదవుల కోసం ముఖ్యమంత్రి పదవి కాపాడుకోవాలని మంత్రిపదవులు, శాసనసభ్యులు ఎట్లా మంత్రులు కావాలనే విషయాలు 2,3 రోజుల నుంచి వాళ్లు చర్చించుకుంటున్నారు, మాట్లాడుకుంటున్నారు తప్ప ఈ విషయాల గురించి ఈ ప్రభుత్వం ఆలోచించడం లేదు. శాంతిభద్రతల విషయానికి వచ్చినప్పుడు ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఈ సందర్భంగా మనవి చేస్తూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నదని కూడ ఈ సందర్భంగా ఈ ప్రభుత్వానికి మనవి చేస్తూ ఈ సందర్భంగా మరణించిన వారికి, గాయపడ్డవారికి కొంత ఎక్స్‌గ్రేషియా ఉచిత వైద్యసదుపాయముల విషయలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఇప్పించాలని మనవి చేస్తూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ జి. చిన్నారెడ్డి (వనపర్తి) :- అధ్యక్షా, నిన్న జరిగినటువంటి సంఘటన ఈ రోజు ఉదయమే న్యూస్ పేపరులో చూశాను. చాలా హృదయ విదారకమైనటువంటి సంఘటన. కళ్లలో నీళ్లు తిరిగినాయి అని చెప్పడానికి కూడ వెనుకాడడం లేదు. ఇలాంటి సంఘటనకి సంబంధం ఉన్నటువంటి వ్యక్తులపైన ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకోవాలని నేను కోరుతున్నాను. దేశ భవిష్యత్తును తీర్చి దిద్దాల్సినటువంటి యువత, ఈనాడు దేశం మొత్తం చూస్తే కొంతమంది ఆత్మహుతికి పాల్పడుతూ ఉన్నారు. దీనికి పాల్పడిన వారు 18, 20 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు అని చెబుతూ ఉన్నారు. ఇటువంటి యువత ఈనాడు విచ్చలవిడిగా ఆయుధాలు ధరించి ఇటువంటి చర్యలు చేస్తూ ఉంటే ఇంకా చూస్తూ ఊరుకోవడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఈనాడు ఎక్స్‌ట్రీమిజాన్ని ఏ ప్రభుత్వం కూడా సహించరాదు; ప్రోత్సహించరాదు. ఉదాహరణకి ఈ రోజు పంజాబు పరిస్థితి చూడండి కాశ్మీరు పరిస్థితి చూడండి. అక్కడ ఉండేటటువంటి ఎక్స్‌ట్రీమిజంను చూస్తూ ఉంటే ఈ రోజు పరిస్థితులు చేయి జారిపోయినాయి. కాబట్టి ఇప్పటికైనా గట్టి చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. అధ్యక్షా కొంతమంది ప్రతిపక్ష పార్టీ సభ్యులు ముఖ్యమంత్రిగారు తమ పదవికి

10.20 రాజీనామా చేయాలని. అధికార పార్టీవారు మన భారత ప్రభుత్వ అధినేత ప్రధానమంత్రి
ఉ॥ వి.పి. సింగ్ గారు రాజీనామా చేయాలని అడిగారు. ఈనాడు మనం అందరము కూడా గట్టి చర్యలు యీ విధంగా జరుగుతున్న సంఘటనల విషయంలో తీసుకోవాలనేది గ్రహించాలి. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం వారు, పోలీసువారు అడిగిన విధంగా జవానులకు. పోలీసులకు కావలసిన ఆయుధాలు అందిస్తున్నారా లేదా అనేది చూడాలి. ఎందుకంటే ఆ సర్దార్ అనే ఆయనను యిక్కడ చంపడం జరిగింది. దానివల్ల హైదరాబాదు పట్టణంలో రిజర్వేషన్స్ విషయంలో కూడా బంద్ జరిగింది. ఈ బందులు సక్సెస్ కావాలని యిలాంటి చర్యలు చేసినపుడు యిటువంటి సంఘటనలు యికముందు జరగకుండా కూడా గ్రహించాలని కోరుతున్నాను. ఇపుడు యీ ప్రయాణంలో మరణించిన వారి కుటుంబాలకు. గాయపడిన వారికి నా సానుభూతి తమ ద్వారా తెలుపుకుంటున్నాను. కుటుంబ సభ్యులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- అధ్యక్షా, హైదరాబాదు నుంచి వరంగల్ వెళ్లే కాకతీయ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేస్తున్న వారిపై తీవ్రవాదులు కరపత్రాలు వేసి వాటిని అంటించి నిర్దాక్షిణ్యంగా మానవత్వము అనేది లేకుండా పెట్టెకు నిప్పు పెట్టారు.. అందులో 70, 80 మంది మరణించి ఉంటారని అంచనా వేశారు. ఇంకా 14 మందికి గాయాలు తగిలాయి. ఆ విధంగా రైలు పెట్టెట్టలో మరణించిన వారిలో స్త్రీలు, పురుషులు కూడా ఉన్నారు. పసిపిల్లలు, వృద్ధులు ఉన్నారు. ఈ విధంగా తీవ్రవాదులు మానవత్వము లేకుండా ప్రయాణీకులను దారుణంగా కాల్చిచంపడం అనేది చాలా దారుణమైన విషయం కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వారు వెంటనే ఎవరైతే దోషులు అవుతారో వారిని కాల్చి చంపాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం దోషులైన వారిపైన అలసత్వము చూపకూడదు. వెంటనే వారిపైన చర్యలు తీసుకోకపోతే యిటువంటివి అన్ని విషయాలు కూడా పునరావృతం కావచ్చును. ఇటువంటి సంఘటనలు జరిగినపుడు తగిన చర్యలు వెంటనే తీసుకునే బాధ్యత యీ రాష్ట్ర ప్రభుత్వం పైన కూడా ఉన్నది. ఇది రాష్ట్ర ప్రభుత్వం యొక్క నైతిక బాధ్యత. రైల్వేలు భారత ప్రభుత్వమునకు సంబంధించినవని రైల్వే బోర్డువారే అన్ని విషయాలు చూసుకోవాలని వారి మీద బాధ్యతను వదలిపెట్టకూడదు. ఎందుకంటే రాష్ట్రంలో ఎన్నో సంఘటనలు యింకా జరుగుతున్నాయి. ఈ విధంగా జరుగుతూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోకుండా ఊరికే ఉంటే ప్రజలు సహించరు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం వారు ప్రయాణీకుల రక్షణ విషయంలో తగు జాగ్రత్త వహించాలి. ఇపుడు యీ రాష్ట్ర శాసనసభ నుంచి మనం ఒక తీర్మానం చేసి పంపవలసి ఉంది. అదేమంటే యిందులో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలియపరచాలి. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి తగు ఆర్థిక సహాయం మృతుల కుటుంబాలకు అందేట్లు చూడాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం వారు కూడా తగు సహాయం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, నిన్న పట్టపగలు హైదరాబాదు, సికింద్రాబాదు పట్టణాలలో ఆఫీసులలో పనిచేసుకొని యింటికి తిరిగిపోయే ప్రయాణీకులను కాకతీయ

ఎక్స్‌ప్రెస్, వరంగల్ పోయే రైలులో తీవ్రవాదులు కొందరు కరపత్రములు రైలు పెట్టెలలో విసిరి ప్రయాణీకులను కాల్చి చంపిన సంఘటన చాలా హృదయ విదారకమైనది. ఎందుకంటే వారు మానవులు. ఎవరినీ ఏ బాధ పెట్టలేదు. వృద్ధులు, పసిపిల్లలు అమాయకులైన వారిని తీవ్రవాదులు అమానుషంగా కాల్చారు. దీనిని రాక్షసకృత్యమే అనాలో లేక వేరే విధంగా అనాలో తెలియడం లేదు. ఎందుకంటే రాక్షసులైతే కేవలం మనుషులను వారికి అవసరమైనపుడు. ఆకలైనపుడు వారి ఆకలి తీర్చుకోవడానికి మాత్రం చంపేవారని అంటారు. కాని యిపుడు యీ తీవ్రవాదులు ఆకలి తీర్చుకోవడానికి కాకుండా కేవలం రాక్షసత్వంతో యీ పనులు చేసారంటే వీరిని ఏమనాలో అర్థం కావడం లేదు. ఇకపోతే అక్కడ చనిపోయినవారి ఫోటోలు పూర్తి ఇన్‌ఫర్‌మేషన్‌తో పేపర్లలో వార్తలు రాత్రికి రాత్రి వచ్చినాయి. కాని రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న అధినేతలకు అప్‌టుడేటు ఇన్‌ఫర్‌మేషన్ లేదని అంటున్నారు. ఇదెక్కడి న్యాయం? అసలు రాష్ట్ర ప్రభుత్వం వారికి సంబంధించిన ఇంటిలిజెన్సువారు ఎవరైనా పనిచేస్తున్నారా లేదా? కనీసం ఇన్‌ఫర్‌మేషన్ కూడా తెలుసుకోలేని పక్షంలో ఇక సహాయక చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తరపు నుంచి బాధ్యతతో ఏమి చేయగలుగుతారు? ఇక్కడ సభలో ముఖ్యమంత్రిగారు మొన్ననే ఒక ప్రకటన చేస్తూ శాంతిభద్రతలు బాగా ఉన్నాయని నక్సలైట్ల విషయంలో తీవ్రంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ప్రకటించిన మరునాడే యీ దుర్ఘటన జరిగిందంటే యీ ప్రభుత్వం అంటే నక్సలైట్లకు ఎంతవరకూ భయం ఉన్నదో తెలుస్తున్నది. ప్రతిపక్షాల వారిని ఎపుడైన వీరి విషయంలో ఏమి చర్యలు తీసుకోవాలి అనే దానికి చర్చలకు పిలిచి మమ్ములను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకున్నారా? ఇప్పుడు మనం ఎన్నో తీర్మానాలు భారత ప్రభుత్వానికి పంపుతున్నాము కాని ఏ తీర్మానం నిలువలేదు. ఆర్.టి.సి. బస్సులను ఆపి ప్రజలను హింసిస్తే

10.30 దిక్కులేదు. బస్సులలో ప్రయాణించే వారు, రైళ్లలో ప్రయాణించే వారికి రక్షణ లేదు.

ఉ॥ ఇది ఎక్కడ దుర్మార్గం, ఎక్కడి అన్యాయమని చెప్పి నేను బాధపడుతున్నాను. అందుకని ఇటువంటి సంఘటనలు జరిగితే. ఈ క్రూరత్వానికి మరి ఏమి పరిహారం ఇస్తే సరిపోతుందంట? పరిహారం - ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి వారిని ఓదార్చితే సరిపోతుందా. ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఈ వేళ ఆ కుటుంబాల యొక్క బిడ్డలకు ఎవరి ఓదార్పు, ఏ విధంగా ఓదారుస్తారు? వారి పరిస్థితి ఏమిటి? ఈ వేళ అందుకని వీరు అక్కడికి పోతే ఎంతమంది చచ్చిపోయారన్నది 40, 60, 70 అనే మీమాంస కాదు. ఆ డబ్బా క్రిక్కిరిసిపోయింది. ఆ డబ్బా రిజర్వేషన్ డబ్బా కాదు. అయినప్పుడు 100 మందికి ఎక్కువగానే పోయి ఉంటారా? 15 మంది మాత్రమే గాయపడ్డారు. తతిమా వారు ఏమయ్యారు. అటువంటి పరిస్థితిలో మిగతా వారు ఎంతమంది చనిపోయారు అన్న లెక్క కూడా లేదు ఈనాటికీ. ప్రభుత్వం వద్ద కూడా లేదు. అందుకని వీరు ఏమి కనుగొన్నారు. వీరు ఏమి సహాయం చేయనున్నారు అనేది ఈ వేళ ప్రధానం ఉన్నది. అందుకని ఈ ఘోరకృత్యం చేసిన ఈ దుర్మార్గం మీద నిరసనగా ఆ కుటుంబా ఆత్మశాంతికి ఈ వేళ ఈ సభను వాయిదా వేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరచి శాంతిభద్రతల సమస్యను సీరియస్‌గా తీసుకొని మొత్తం ప్రతిపక్షాల యొక్క సహకారాన్ని తీసుకొని ముందుకు నడచి ఇకముందు ఏ ఒక ఘటన

జరిగినా మేము బాధ్యత వహిస్తామని చెప్పి ముఖ్యమంత్రిగారు చెప్పాలని నేను అభిప్రాయపడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి) :- అధ్యక్షా, ఈ దారుణమైన సంఘటన తెల్లవారక ముందే భారత ప్రజలకు తెలిసింది రేడియోల ద్వారా, టి.వీ.ల ద్వారా. ప్రజలు ఎక్స్‌పెక్ట్ చేసినది ఏమిటంటే ఇటువంటి పరిస్థితి జరిగినప్పుడు ఈ శాసనసభ సమావేశాలు జరుపుతున్న సందర్భములో దీని స్పందన ఏమిటనేది ప్రజలు భావిస్తున్న విషయం. సభ ప్రారంభమైన తరువాత దీని గురించి చర్చించడం కోసం మరి గౌరవ ముఖ్యమంత్రులు అతి సాధారణంగా పూర్తి ఇన్ఫర్‌మేషన్‌తో రావాలి, చర్చించాలి, ఈ లోపల సభా కార్యక్రమాలను నడుపుదామని వారు భావించి ఉన్నారని నేను ఉద్దేశపడుతున్నాను. ఈ సభ యావన్మందిలో ఒకరు చచ్చిపోయినా ఈ అడ్‌జరన్‌మెంట్ పెట్టాలా అధ్యక్షా, కండోలెన్స్ మీరు మామూలుగా మూవ్ చేస్తారు కదా, వెంటనే సభ వాయిదా పడుతుంది కదా! ఈ ఒక్క ప్రాణానికి - దీనికింత విలువా? అంతమంది చచ్చిపోతే, అది ఏమి చావు, సహజమా, ఏక్సిడెంట్. అదీ ఘోరాతిఘోరంగా పిల్లలు, స్త్రీలు, అందులో జమిందారులు, కడు పేదవారు, కూలివారు అన్ని రకాల వారు - అటువంటి సంఘటన జరిగితే ఒక్క మన సభ్యుడికి ఇచ్చే, ఒక ప్రాణానికి ఇచ్చే గౌరవం విస్మరించి బాధ్యతగల మంత్రులు ఆ భావనతో వ్యవహరిస్తే ఈ ప్రజానీకం మన మీద నమ్మకం ఎలా పెంచుకుంటుందని అడుగుతున్నాను. ఈ సభ జరుగుతుండగా, ఈ సభకు 24 కిలోమీటర్స్ దూరములో మనము ఇక్కడ కూర్చొని వేరే విషయాలు చర్చించుకుంటూ ఉండగానే ఈ ఘటన జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడ రాజధానిలోనే ఉన్నారు. మరి అప్పటి నుంచి తెల్లవారి 3 గంటల వరకు, పాపం వారిని పంపించి, వీరిని పంపించి వారు ఇన్ఫర్మేషన్ బాగానే గేదర్ చేశారని కూడా శెలవిచ్చారు. మరి గౌరవ ముఖ్యమంత్రిగారు, బాధ్యతగల గవర్నమెంటు పూర్తిగా మూడు గంటల వరకు వచ్చిన ఇన్ఫర్‌మేషన్ ఎంతయినా అది పట్టుకొని ఉ. 8.30లకు ఇక్కడికి వచ్చి ఈ విషయంగా ఇదీ పరిస్థితి ఇప్పటివరకు వచ్చిన ఇన్ఫర్‌మేషన్ ఇది, దీని గురించి ఇప్పుడు చర్చించవలసి ఉంది అని డిక్లేర్ చేయవలసిన కనీస బాధ్యత ఈ గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉందా, లేదా అని అడుగుతున్నాను. మరి ఇక్కడ మాట్లాడితేనే ఏమి ప్రమాదం జరుగుతుందో, ఏమి కిడ్‌నేప్స్ చేస్తారో, అక్కడ ఏమి చేస్తారో అని మన సభ్యులకు చాలా మందికి అలాంటి భావం కూడా ఉండవచ్చు. అసలు ఈ గ్యారంటీ ఉందా ప్రభుత్వానికి - కనీసం పూర్తిగా, స్వేచ్ఛగా మాట్లాడే ధైర్యం, సాహసం కూడా మరి కొరవడినాయి అంటే. Only the state administration will be responsible.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :- I won't allow anybody to interrupt this.

శ్రీ డి. శివరామరాజు :- కాబట్టి ఏమిటంటే ప్రజలకు నమ్మకం కలిగించాలి. ఆ నమ్మకాన్ని కోల్పోతే ప్రభుత్వంలో కొనసాగే హక్కులేదు. మీ పార్టీ వారే ఇప్పటిరకు మిమ్ములను నక్సలైట్స్ గురించి అనేక వ్యాఖ్యలు చేశారు. కాని ఇది రోజురోజుకు పెరిగిపోతోంది. మరి ఈ

సంఘటనతో 99 అయిపోయి ఇది నూరవది. దీనికి మీరు న్యాయంగా మీకు మీరే వెంటనే రాజీనామా ఇచ్చి మరొకరికి ఈ రాజ్యాన్ని అప్పగించితే ఇప్పటికైనా ప్రజలకు కాస్త ఉపశమనం కలుగుతుందని తమ ద్వారా మనవి చేస్తూ వారికి ఎంత వీలయితే అంత అటు రైల్వేస్, ఇటు స్టేట్ గవర్నమెంట్ కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ వి. లక్ష్మయ్య (జనగాం) :- గత రాత్రి జరిగిన సంఘటన చాలా విచారకరమైనది. అందులో ప్రత్యేకంగా నా మనసును కలచివేసి నాకు చాలా విచారాన్ని కలిగించింది. ఎందుకంటే గతరాత్రి జరిగిన ఈ సంఘటనలో నా నియోజకవర్గానికి చెందిన మిత్రులు చాలా మంది అదే బోగీలో ఉన్నారు. గతరాత్రి రెండున్నర గంటల ప్రాంతములో గాంధీ హాస్పిటల్‌కు వెళ్లి చూచినప్పుడు అక్కడ కనిపించిన దృశ్యం చాలా హృదయవిదారకంగా కనిపించింది. దాదాపు 14 మంది అనేక గాయాలతోటి, ఫైర్ పూండ్స్‌తోటి హాస్పిటల్‌లో ఉన్నారు. దాదాపు 47 మంది మరి అసలు కనిపించకుండా కేవలం ఎముకలు కనిపించే విధంగా కాలిపోయినట్లుగా రైల్వే అధికారులు తెలియజేసారు. అక్కడికి వచ్చిన అయిదు మృతదేహాలు అసలు గుర్తించలేని పరిస్థితిలో అక్కడ ఉంటే అక్కడి దృశ్యం హృదయవిదారకంగా ఉండీ నా మనసును కలచివేసిందని మనవి చేస్తూ ఆ మృతుల కుటుంబాలకు నా సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను. అదే విధంగా గత మూడు రోజుల నుంచి కూడా బందులు, విధ్వంసకాండలు నగరములో జరుగుతున్నాయి. ఆ పరిస్థితిలో ప్రజలు స్వేచ్ఛగా ఇళ్లకు చేరుతామనే గ్యారంటీ అసలు ఏ మాత్రం లేకుండా పోతున్నదని మనము గుర్తించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే మొన్ననే ఇక్కడ ఎమ్.ఎల్.ఏస్ క్వార్టర్స్‌లో జరిగిన విధ్వంసకాండ తమకు గుర్తు ఉంది. ఈ విధంగా శాంతిభద్రతలు లేకుండా ఉంటే చాలా కష్టం. ఈ పరిస్థితులలో వెంటనే దీని మీద చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. అసెంబ్లీలో కూడా ఎంతోమంది పాస్‌లు లేకుండా రోజూ 200, 250 దాకా వస్తున్నారు. ఇంటిలిజెన్స్ అధికారులు, ప్రభుత్వ సిబ్బంది కూడా వారందరికి సరయిన రక్షణ కల్పించవలసిందిగా కోరుతూ ఈ సందర్భముగా మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, కాంపెన్షేన్ పే చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలని చెబుతూ ముగిస్తున్నాను - జైహింద్.

శ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట) :- అధ్యక్షా, నిన్నరాత్రి చర్లపల్లి - ఘటకేసర్ రైల్వే స్టేషన్స్ మధ్య జరిగిన సంఘటన పంజాబ్, జమ్ము-కాశ్మీర్‌లను దాటినట్లుగా తీవ్రవాదులు దుశ్చర్యలకు మన స్టేట్ అగ్రస్థానం వహిస్తున్నట్లుగా మరి అనిపించింది. చాలా మంది ప్రయాణీకులు వరంగల్లు, హనుమకొండ, భోనగిరిలకు సంబంధించిన వారు. దానిలో చిన్నలు, పెద్దలు, స్త్రీలు అన్నివర్గాలకు సంబంధించిన వారు ఉన్నారు. ఈ సంఘటన వెనుక ఎవరు ఉన్నారు అనేది మనకు చాలా స్పష్టముగా కనిపిస్తోంది. తీవ్రవాదులు కరపత్రాలు పంచారు. ప్రయాణీకులతో వారు నినాదాలు ఇప్పించుకున్నారు. తీవ్రవాదులు అడిగినట్లు నినాదాలు ఇస్తే కనీసం తమ ప్రాణాలు దక్కుతాయన్న ఆశతో, ఆలోచనతో ప్రయాణీకులు భయముతో వారు చెప్పినట్లుగా వ్యవహరించడం కూడా జరిగింది.

10.40 అధ్యక్షా, నిన్న కాకతీయ పాసింజర్ రైలులో జరిగిన యాక్సిడెంటల్‌గా జరిగింది కాదు.
ఉ॥ సడన్‌గా జరిగింది కాదు. ముందే వేసుకున్న ఫలితం ప్రకారం - చాలా కాలంగా వారు ఏదైతే ఆశిస్తున్నారో దానిని సాధించుకొనే పోరాటంలో భాగంగా నిన్న వారు ఈ దుశ్చర్య జరిపారు. వారు ఈ రాష్ట్రంలో అక్రమణను కోరుతున్నారు. వారు బ్యాలెట్ ద్వారా కాకుండా బులెట్‌ద్వారా రాజ్యాధికారం కావాలని కోరుతున్నారు. వారిని ఎదుర్కోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పడానికి నేను వెనుకాడను. వారిని ఎదుర్కొనడానికి త్రిముఖ వ్యూహాన్ని చేపట్టామని, ఇది కేవలం లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం కాదు, సోషియో - ఎకనమిక్ ప్రాబ్లం అని ప్రభుత్వం వారు చెప్పడం జరిగింది. ఆనాడు రకరకాల కామెంట్స్ చేయడం జరిగింది. మేము వారిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈనాడు తీవ్రవాదులు ప్రజాస్వామ్య పార్టీలకు ఒక పెద్ద సవాలుగా పరిణమించారు. They are posing a challenge to the State Government and also to the Centre. తీవ్రవాదం అన్నది ఎంతగా పెరిగిపోయింది అంటే మనం ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా మీ ఉపన్యాసాలతో మాకు లెక్కలేదు. మేము చేసేది మేము చేస్తాము, కావాలంటే మీరేం చేసుకొంటారో చేసుకోండి అన్న ధోరణిల్లో వారు వ్యవహరిస్తున్నారు. అయితే తీవ్రవాదులను ఏ విధంగా ఎదుర్కోవాలన్న సమస్యకు వస్తే ఏదైనా ఒక సంఘటన జరిగినప్పుడు దానిపై చర్చించడం, కేంద్ర ప్రభుత్వం కాని, రాష్ట్ర ప్రభుత్వం కాని ఏదో ఒక చర్య తీసుకొంటామని ప్రకటించడమూ - ఆ తరువాత దాని గురించి మరచిపోవడం జరుగుతోంది. ప్రజాస్వామ్యానికి జరగబోయే ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి అన్ని రాజకీయ పార్టీలు సిద్ధంగా ఉండాలి. లేకపోతే ఎవరికీ రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. త్రిముఖ వ్యూహాన్ని అమలుపరచడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది కాబట్టి అందుకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి గారు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికైనా ప్రజాస్వామ్య పార్టీల, ప్రజాస్వామ్య వాదులు తీవ్రవాదులను ఎదుర్కొని ప్రజలలో నమ్మకం కలుగజేయడానికి ధైర్యంగా వుండాలని మనవి చేస్తున్నాను. ఈ దుస్సంఘటనలో చనిపోయిన కుటుంబాల వారికి సానుభూతి తెలియజేయడమే కాకుండా ప్రభుత్వం ఎక్‌గ్రేషియా చెల్లించాలనీ, అదే విధంగా సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) :- అధ్యక్షా, ఈ దుర్ఘటన గురించి ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎన్.టి. రామారావుగారు, ప్రభుత్వం వైపు నుంచి మంత్రిగారు తమ అభిప్రాయాలను తెలియజేశారు. నేను గత 5,6 సంవత్సరాలుగా అసెంబ్లీలో వున్నాను; అసెంబ్లీలో ఎన్నడూ కూడా అసెంబ్లీలో జరగవలసిన కార్యక్రమాలను ప్రక్కకుపెట్టి ఒక సంఘటన గురించి చర్చించడం జరగలేదు, ఇప్పుడు చర్చిస్తున్నాం అంటే ఇది ఎంతో ప్రాధాన్యత కలిగిన విషయమన్నది నిర్వివాదాంశం. అందువల్ల ఈ దుర్ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొనేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుకు పోలీసు యంత్రాంగం గట్టిగా పనిచేయవలసివుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇలాంటి

అరాచకానికి ఏ వర్గం వారు పాల్పడినా వారిపై కఠిన చర్య తీసుకోవలసిందే. అలాకాకుండా సువొమోటొగా అలాంటివారిపై వున్న కేసులను విత్‌డ్రా చేసుకొంటే క్రెడిబిలిటీ దెబ్బతింటుంది. అందువల్ల పోలీసువారి క్రెడిబిలిటీ దెబ్బతినకుండా, జ్యుడీషియల్ స్క్రూటినీ వుండాలంటే కేసులను సువొమోటొగా విత్‌డ్రా చేసుకోకూడదు. అందువల్ల నేను ముఖ్యమంత్రి గారికి మనవి చేసేది ఏమిటంటే ఏదైనా ఒక దుర్ఘటన జరిగినప్పుడు పోలీసువారు ఏదైనా చర్య తీసుకొంటే దానికి జుడిషియల్ స్క్రూటినీ వుండడం తప్పితే సువొమోటొగా కేసులను విత్‌డ్రా చేసుకోవడం జరగదని చెప్పాలి. ఎందుకంటే ఈ మధ్య అనేక కేసులు విత్‌డ్రా చేసుకోవడం జరుగుతోంది. ఇకపోతే ఇటీవల ఒక పార్ట్‌ట్రస్ట్ స్కూల్ బిల్డింగ్ కూలిపోతే చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించవలసిందని అడిగితే అది సెంట్రల్ గవర్నమెంట్ బిల్డింగ్ కాబట్టి ఎక్స్‌గ్రేషియా సెంట్రల్ గవర్నమెంటే ఇస్తుందని సోషల్ వెల్ఫేర్ మినిస్టరుగారు చెప్పారు. అలాంటి సమాధానాలు చెప్పకుండా సహాయం చేయవలసిన అవసరం ఉంది. ఇది ఎందుకు చెపుతున్నానంటే నిన్న జరిగిన దుర్ఘటన యాక్సిడెంట్ వల్ల జరగలేదు, లా అండ్ ఆర్డర్ పరిస్థితి క్షీణించడం వల్ల జరిగింది కాబట్టి సెంట్రల్ గవర్నమెంట్ మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చినా ఇవ్వకపోయినా ఎక్స్‌గ్రేషియా చెల్లించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుతున్నాను. ఈనాడు ఇలాంటి దుర్ఘటనలు జరగడానికి కారణం పోలీసుల మీద చాలా మటుకు క్రెడిబిలిటీ తగ్గుతున్నది. ఈనాడు ఎవరైనా తప్పుచేస్తే అందుకు తగిన శిక్ష పడడంలేదు. అంతేకాక ఈనాడు చాలామంది గౌరవసభ్యులు చెప్పినట్టు టూమచ్ ఇంటర్‌ఫియరెన్స్ వుండడం వల్ల పోలీసులు తగినవిధంగా చర్యలు తీసుకోలేకపోతున్నారు. అందువల్ల పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్స్ తగ్గించి పోలీసుల క్రెడిబిలిటీని పెంచవలసిన అవసరం ఉంది. ఈనాడు ఫారిన్ కంట్రీస్‌లో కూడా డెమొక్రటిక్ వాల్యూస్ కోసం పోలీసులు ఏదైనా చర్య తీసుకొంటున్నప్పుడు జోక్యం కల్గించుకోవడం తగ్గించివేస్తున్నారు. ఈనాడు ఈ దుర్ఘటనకు బాధ్యులైన నిందితులను పట్టుకొని వారిపై కఠిన చర్య తీసుకోవాలని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టర్ పి.వి. రంగారావు (హనుమకొండ):- అధ్యక్షా, సభా కార్యక్రమాలను మొత్తంగా వాయిదా వేసి ఈ తీవ్రమైన సంఘటనకు స్పందించి చర్చకు అనుమతించిన మీకు, ఢిల్లీ పర్యటనను వాయిదా వేసుకొన్న ముఖ్యమంత్రిగారు, ఈ సంఘటనకు ప్రతిస్పందించిన ప్రతిపక్ష నాయకులు పరిస్థితి తీవ్రతను గుర్తించారనడానికి ఇది నిదర్శనంగా నేను భావిస్తున్నాను. వందమంది దారుణ దహనకాండ - అది ప్రజాస్వామ్య విలువలకు, ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు, శాంతి ప్రియత్వానికి వ్యతిరేకంగా జరిగిన దమనకాండగా నేను భావిస్తున్నాను. ప్రజాస్వామ్య విలువల మీద ఏ మాత్రం నమ్మకం వున్న వాడైనా, చివరకు కొన్ని సిద్ధాంతాల కోసం ఈ దహనకాండ చేశామని చెప్పుకొనే వాళ్లు కూడా ఆ సిద్ధాంతాలకు ఇది ఏ విధంగానూ దోహదకారి కాదు, అమాయకులైన పిల్లలు, స్త్రీలు, వృద్ధులను చంపితే ఏ సిద్ధాంతానికి కూడా బలం చేకూరదన్న నగ్న సత్యాన్ని దేశంలో ఉన్న ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు గుర్తించడం చాలా అవసరం. దురదృష్టవశాత్తు గత కొద్ది సంవత్సరాలుగా సమాజంలో ఏ చిన్న సంఘటన జరిగినా ప్రతిపక్షంలో ఉన్నవారు ప్రభుత్వాన్ని బాధ్యత తీసుకోవలసిందిగా అర్థిస్తూ ముఖ్యమంత్రి గారిని రాజీనామా చేయమనడం, సమాజంలో మరొక వర్గంచే ప్రేరేపించబడి ఒక దుర్ఘటన జరిగితే

కేంద్ర ప్రభుత్వం రాజీనామా చేయాలని మరొక రాజకీయపార్టీ వారు కోరడం అన్నది అంత ప్రశంసనీయమైన పంథా అనిపించుకోదు. ఈ సమాజంలో ఉన్న హింసాత్మక ధోరణుల పట్ల ఒక బలమైన సిద్ధాంతపరమైన ఆలోచనా సరళిని మనం అవలంబించవలసిన సమయం ఆసన్నమైందని నేను భావిస్తున్నాను. ఎక్కడో హైదరాబాదులో దహనకాండ జరిగితే మాకేం పట్టిందని మిగతా రాష్ట్రాల వారు అనుకొంటే, అలాగే రిజర్వేషన్ సమస్య మీద దహనకాండ జరిగేతే మాకేం పట్టిందని ఇంకొక రాజకీయపక్షంవారు అనుకొంటే ఈ దహనకాండ ఇంతటితో ఆగదు. అన్ని రాజకీయ పార్టీలను, మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థనూ దహనం చేసే వరకూ ఈ దహనకాండ ఆగదనే ఒక హెచ్చరికగా నేను భావిస్తున్నాను. ఈ దహనకాండ పట్ల సంయుక్తంగా, సామూహికంగా స్పందించి మిగతా కార్యక్రమాలను ప్రక్కకుపెట్టి ఒక సంతాప తీర్మానాన్ని ఆమోదించి, వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని ప్రకటించి ఈ సభను వాయిదా వేస్తే బాగుంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. రామచంద్రరాజు (ఉండి) :- అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన చాలా దురదృష్టకరం. ముఖ్యంగా, నిన్న 6 గం.లకు యీ సంఘటన జరిగితే యీ రోజు శాసనసభ ప్రారంభం అయ్యే నాటికి కూడా ప్రభుత్వానికి ఇన్‌ఫర్‌మేషన్ రాలేదు. దీన్ని తరువాత చర్చిస్తామని చెప్పడం చాలా దురదృష్టం. మనకు ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత ఇటువంటి సంఘటన జరిగిన పరిస్థితి ఎక్కడా లేదు. బాధ్యత గల ముఖ్యమంత్రిగారు యీ సంఘటన జరిగిన తరువాత ఏమి యాక్షన్ తీసుకున్నారు, ఏమి చేశారు, అనేది ఇంతవరకూ ఇంకా ఇన్‌ఫర్‌మేషన్ రాలేదు అంటున్నారు. మీకు ఒక చిన్న ఉదాహరణ చెప్పుతాను అధ్యక్షా, మా జిల్లాలో ఒక బోట్ కాలువలో పడితే, ఏక్సిడెంట్ అయితే, ఏక్సిడెంట్ అయిన గంటన్నరకే ముఖ్యమంత్రిగారు ఫోన్‌చేసి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, ముఖ్యమంత్రిగా దానికి కావలసిన సహాయం చేయాలని ఇక్కడ నుంచి ఆదేశించడం జరిగింది. మన శాసనసభ ప్రారంభంకాగానే, 24 గంటల క్రితం ఏక్సిడెంటు జరిగితే ఇంత వరకు కూడ ఏ విధమైన పరిస్థితి ఈ ప్రభుత్వం చేయలేని స్థితిలో వుంది. అంటె ఎంత బాధ్యతారహితంగా ప్రవర్తించారో పూర్తిగా అవగాహన చేసుకోవాలి. ఇటువంటి రాక్షసత్వం, సంఘటన జరిగినప్పుడు ఏ విధమైన చర్యలు తీసుకోవాలో ప్రభుత్వ యంత్రాంగం ఏ రకంగా అరికట్టాలో, ఆలోచించాలి ఇప్పటికి అయినా ప్రభుత్వం గుర్తించి శాసనసభలో కూడా రెండు, మూడుసార్లు చర్చించినప్పటికి కూడా దీని మీద స్పందన లేని పరిస్థితిలో - ఇక ముందు అయినా ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని యీ ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. మీరు నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. జనార్దన్ (చెన్నూర్) :- అధ్యక్షా, ఏది అయితేనేమి నిన్న జరిగిన సంఘటన చాలా దురదృష్టకరం. చాలా మంది పెద్దలు అన్ని విషయాలు సభా దృష్టికి తీసుకురావడం జరిగింది. కాని, ముఖ్యంగా మీతో మనవి చేసేది ఏమిటంటె, చనిపోయిన కుటుంబాల వారికి ఎక్స్‌గ్రేషియా ఇస్తే సరిపోతుంది అనే భావం కాదు. ఎవరు అయితే చనిపోయారో వారిని ఐడెంటిపై చేసి వారి కుటుంబాలకు ఏదైన ఉద్యోగం కల్పిస్తే బాగుంటుంది. ఇంకొక విషయం - ఏది అయితే, యీ సంఘటన నక్సలైట్లు చేశారో, పీపుల్స్‌వార్ గ్రూప్ చేసిందని చాలామంది సభ్యులు చెప్పడం అది పత్రికల్లో రావడం చాలా దురదృష్టం. ఏ పార్టీ చేసినా ఎవరు చేసినా గాని దీన్ని పూర్తిగా విచారణ

చేసి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటె, గతంలో నక్సలైట్లుగాని, పీపుల్స్‌వార్ గ్రూప్ గాని అనేక సంఘటనలకు పాల్పడ్డారు. కాని ముఖ్యంగా ఆలోచించవలసినది ఏమిటంటె, గతంలో ఎప్పుడు కూడా వారు కరపత్రాలు పంచినట్లుగా ఎక్కడా కూడా లేదు. వారు ఏదైనా ఇన్‌సిడెంటు చేసినప్పుడు (ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు) అక్కడ ఒక చీటి వుంచడం జరిగేది కాని యీ విధంగా తలుపులు బంధించి పెట్రోలు పోసి తగులపెట్టడం, కరపత్రాలు పంచడం. హింసాత్మక చర్యలు తీసుకున్నట్లు ఎక్కడా లేదు. కాబట్టి, ఇది చూస్తే - ఏదో శక్తులు చేసినట్లుగా కనిపిస్తున్నది. కాబట్టి, కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ డి.యస్.రెడ్యానాయక్ (డోర్నకల్) :- అధ్యక్షా. యీ హృదయ విదారక సంఘటన, యీ ఘోర సంఘటన నిజంగా మానవత్వం ఉన్న ఏ వ్యక్తి అయినా యీ సమాజంలో పూర్తిగా ఖండించవలసిందిగా కోరుతున్నాను. దీనిని నేను గట్టిగా ఖండిస్తున్నాను. ఈ సంఘటన జరగడానికి ముఖ్యకారణం - దేశ ప్రధాని విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ గారు అనడంలో ఎటువంటి సందేహం లేదని నేను చెప్పుతున్నాను. ఎందుకంటే. యీ దేశ ప్రధాని రిజర్వేషన్లకు అనుకూలంగా ఉగ్రవాదుల నంచి మద్దతు సంపాదించడానికి ప్రకటన ఇచ్చిన 24 గంటల లోపల యీ సంఘటన జరిగింది. ఆ ప్రకటనకు ప్రేరేపించబడి యీ తీవ్రవాదులు యీ రోజు 10వ తారీఖున బందు పాటించాలని, దీన్ని ఏదో రిజర్వేషన్లకు అనుకూలంగా నడవాలని - యీ దుస్సంఘటన జరిపారని, కాబట్టి, వీటికి బాధ్యత కేంద్రప్రభుత్వం - నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వహించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మీకు మనవి చేస్తున్నాను. ముఖ్యంగా, అధ్యక్షా ఒక దేశ ప్రధాని యీ రిజర్వేషన్లకు అనుకూలంగా ఉగ్రవాదులతో చర్చలకు దిగే అవసరం వచ్చింది అంటె, ఈ రాజకీయ నాయకుల లక్షణాలు ఎంత దిగజారిపోయాయో మనం యీ రోజు విచారించవలసిన విషయం అనడంలో ఎటువంటి సందేహం లేదు. మీద్వార మన గౌరవ ప్రతిపక్ష నాయకులకు మనవిచేస్తున్నాను ఇటువంటి ఉగ్రవాదులతో చర్చలు జరిపే దేశ ప్రధానికి మద్దతు ఇస్తున్న గౌరవనీయులు శ్రీ ఎన్.టి. రామారావు, వారి మద్దతును ఉపసంహరించుకుంటే సమంజసంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :- కన్‌ఫైన్‌టుది సబ్జెక్ట్...

శ్రీ డి.యస్. రెడ్యానాయక్ :- నేను ఎవరిని అనటం లేదే...ముఖ్యంగా, విమాన ప్రమాదంలో ఒక్కొక్కరికి 2,3 లక్షల రూపాయలు నష్ట పరిహారం ఇచ్చారు. అటువంటి సందర్భంలో రైల్వే బోగికి నిప్పు అంటించటంవల్ల ప్రమాదం జరిగింది కాబట్టి, ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా చనిపోయిన ప్రతి కుటుంబానికి ఒకరికి ఒక ఉద్యోగం ఇవ్వాలని చెప్పుతూ యీ దుస్సంఘటనకు మన సమాజంలో ఉండే అన్ని పార్టీల వారు కూడా గట్టిగా వ్యతిరేకించి, ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మనవి చేస్తున్నాను. వాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట) :- ఈ సంఘటన, కాకతీయ ఎక్స్‌ప్రెస్‌లో సంఘవిద్రోహక శక్తులు పెట్రోల్ పోసితగలపెట్టడం చాలా దారుణ చర్యగా ఖండిస్తున్నాను. ఈ చర్య రాష్ట్ర చరిత్రలో, దేశ చరిత్రలో ఎక్కడా జరగలేదు. సామూహికంగా, ఆ రైలు పెట్టె తలుపులు మూసి పెట్రోలు పోసి తగులపెట్టడం ఎక్కడా జరగలేదు. రాష్ట్ర ప్రజలు యీ సమస్య మీద ముఖ్యమంత్రి గారు ఏమి ప్రకటిస్తారో అని బయట ఎదురు చూస్తున్నారు. ఈనాడు ముఖ్యమంత్రి గారు వారి కింద హోం మినిష్ట్రి ఉంది. లా అండ్ ఆర్డర్‌లో ఎంత ఫెయిల్ అయ్యారో యీ 10 నెలలు - యీ కొద్ది రోజుల్లో యీ లాండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ ఏ విధంగా ఉందో ప్రతిబింబిస్తున్నది అనడానికి యీ ఒక్క సమస్య చాలు. ఉద్యోగాలు చేసుకుంటూ, హైదరాబాదు నుంచి వరంగల్లు జిల్లా పోయే ఉద్యోగస్తులు ఉన్నారు. అనేక మంది బంధువులు కూడా ఉన్నారు. అన్యాయంగా దారుణంగా ఏంటీసోషల్ ఎలిమెంట్సు సామూహికంగా కాల్చడం అంటే - ఒక్క మాటలో చెప్పాలంటే, ఇది ప్రభుత్వ వైఫల్యం - ఈ ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం - ప్రభుత్వం ఏంటీసోషల్ ఎలిమెంట్సుతో పెట్టుకున్న పాలసీ ప్రకారంగానే జరుగుతున్నదని చెప్పుతున్నాను. చనిపోయిన కుటుంబాల వారికి సోషల్ సెక్యూరిటీ, ఎక్స్‌గ్రేషియా, మెడికల్ ఫెసిలిటీస్, అంగవైకల్యం పొందినవారికి ఉద్యోగాలు ఏర్పాటు చేయాలి. ఎలిజిబిలిటి ఉన్నవారికి ఉద్యోగాలు ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. ఎవరు అయితే మారణ హోమానికి బలి అయ్యారో వారికి బాధ్యతాయుతంగా సోషల్ సెక్యూరిటీ కల్పించవలసిందిగా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు నైతిక బాధ్యత వహించి, హోంశాఖ వారి చేతిలో ఉంది కాబట్టి, రెండు చేస్తున్నారు కాబట్టి, ముఖ్యంగా 10 నెలలు కొద్ది రోజులలోనే లా అండ్ ఆర్డర్ విషయంలో విఫలం అయ్యారు కాబట్టి, నైతిక బాధ్యత వహించవలసి ఉంటుంది. సీరియస్‌గా స్పందించి శాసనసభపలో తీర్మానం చేసి అన్ని కార్యక్రమాలను స్టాప్ చేసి డిస్కషన్ చేసుకోవడం జరిగింది. పాలకపక్షం ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, స్పందిస్తే 11.00 బాగుండేది. ప్రజలు సంతోషించేవారు. కానీ ప్రతిపక్షం పట్టుబడితే, స్పీకరు గారు ఉii ఎలవ్ చేసిన తరువాత వచ్చింది. ఎంత వరకూ ప్రభుత్వం స్పందించిందో రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. అట్లా కాకుండా, వారు ఇనిషియేట్ చేసి, తీర్మానం చేసి, చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇప్పించాలి. మరొకసారి ఈ సంఘటన జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలి. దీనికి బాధ్యత వహించి ముఖ్యమంత్రిగారు ఏం సమాధానం చెబుతారో? వారి వైఫల్యం అని ఒప్పుకుంటారో? యంత్రాంగం మీద తోస్తారో, కేంద్ర ప్రభుత్వం మీద తోస్తారో చూడాలి. క్లియర్‌గా వారు చెప్పాలి. ఈ విషయంలో సీరియస్‌గా సమాధానం చెప్పాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. జానకిరాం (ఉదయగిరి) :- అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన గురించి, శాసనసభలో సోదర శాసనసభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలు చూసిన తరువాత నాకు అనిపిస్తోంది. శాసనసభ్యులుగా మనందరం సానుభూతి చూపడమే తప్ప, ప్రత్యామ్నాయం చూపడం లేదని అనిపిస్తోంది. అప్పుడు రాంబాబు గారి మీద దాడి జరిగితే సానుభూతి చూపాము. ఇప్పుడు 60 మంది చనిపోతే సానుభూతి చూపుతున్నాము. సభను వాయిదా కూడా వేస్తాము. ఇటువంటి సమస్యల పరిష్కారానికి మనం ఏమయినా తోడ్పడుతున్నామా అనేది

ఆలోచించాలి. కొందరు ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయాలి అంటున్నారు. వారు రాజనామా చేస్తే ఇటువంటి సంఘటనలు ఉత్పన్నం కావు అని హామీని వారు ఇవ్వగలరా అని నేను అడుగుతున్నాను. ఈ దేశంలో పరిస్థితులను అవగాహన చేసుకున్నప్పుడు. లా అండ్ ఆర్డర్ మెషినరీ మీద రాజకీయ నాయకులు ఎప్పటికప్పుడు ఇంటర్‌ఫెయర్ అవుతూ, ఎం.ఎల్.ఎలు, మంత్రులు, ముఖ్యమంత్రులు వారి యొక్క మొరాలిటీని దెబ్బతీయడం జరుగుతోంది. ముఖ్యంగా లా అండ్ ఆర్డర్ మెషినరీకి ఇండిపెండెంట్ స్టేటస్ ఇచ్చి, ఇటువంటివి జరిగినప్పుడు డి.జి.పినో, ఎస్.పినో రెస్పాన్సిబుల్ చెయ్యవలసిన అవసరం ఉంది. కానీ మనం అటుపంపిచి చెయ్యడం లేదు. లా అండ్ ఆర్డర్‌కు పనికి వచ్చే ఇన్స్‌పెక్టరు ఉంటే ఇంటెలిజెన్సులో వేస్తాము. పొలిటికల్ ప్రిఫెరెన్సును బట్టి మనం చేస్తున్నాము. ఇది మానుకోవాలి. రాజకీయ నాయకులకు, ఇది వరకు ఉన్న ముఖ్యమంత్రులకు, ఉన్న ముఖ్య మంత్రులకు, కాబోయే ముఖ్యమంత్రులకు నా అప్పీల్ ఏమంటే దయచేసి ఎక్స్‌పెరిమెంట్స్ చెయ్యకండి.

(ఇంటరప్షన్స్)

పొలిటికల్ ఎక్స్‌పెరిమెంట్స్ చెయ్యకండి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎక్స్‌ట్రీమిస్టుల గురించి ఎందుకండి ఎక్స్‌పెరిమెంట్లు చెయ్యడం ? ఒకాయన ఆమ్నెస్టీని ప్రకటిస్తాడు. మరొకాయన లిబరల్ పాలసీ ప్రకటిస్తాడు. లా అండ్ ఆర్డర్ మెషినరీతో They are playing with them. We all responsible for the degradation in law & order; both. Opposion and the Ruling Party. ఎక్స్‌గ్రేషియా ఇస్తేనో, వారి పిల్లలకు ఉద్యోగాలు ఇస్తేనో అయిపోదు. ప్రభుత్వం అంటే భయం, భక్తీ ఉండాలి. ఈ ప్రజానీకానికి రెండూ లేవు. భయం. భక్తీ రెండూ కూడా కల్పించలేని స్థితిలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఉన్నాయి. పెట్రోలు పోసుకుని చనిపోతే, ఆ పసికందులను చూసి స్పందించలేని థిక్ స్కిన్‌గా ఈ రాజకీయ నాయకులు ఈ దేశంలో అయిపోయారు. 60 మంది చనిపోతే ఆవేదన చెందలేని దుర్గతి పట్టింది. ఒక ముఖ్యమంత్రి రాజీనామా వల్ల ఈ సమస్య పోదు. లా అండ్ ఆర్డర్‌కు ఇండిపెండెంట్ స్టేటస్ బ్రిటన్‌లో లాగా ఇవ్వాలి. బ్రిటన్ పార్లమెంటులో ఎం.పి. కాని ప్రతిపక్ష నాయకులు కాని ఒక ఎలిగేషన్ చేస్తే, వెంటనే పోలీసు వ్యవస్థ లేకప్ చేస్తుంది. ఇక్కడ అట్లా కాదు. మంత్రికి ముఖ్యమైనవాడయితే మర్డర్స్ చేసినా వాడిని తాకడానికి లేదు మన దేశంలో. ఈ రకమైన పరిస్థితులు పోవాలి. ఒక ఇండిపెండెంటు వ్యవస్థను నిర్వహించండి. ఎఫిషియెంట్ ఆఫీసర్స్‌ని వెయ్యండి. If they fail, punish them. That is the way you should deal with these persons. అంతేకాని ఒక రాజకీయ పార్టీ అధికారానికి వస్తే ఆ ఎస్.ఐ.ని తీసి ఇక్కడ వేయడం, ఇక్కడి ఎస్.ఐ.ని తీసి అక్కడ వేయడం చేసి, చిన్నాభిన్నం చేసి, వారి చేతులు కట్టేసి, మన ఎక్స్‌పెరిమెంట్స్ కోసం ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా వేయడం ఎంత మాత్రం సమంజసం కాదు. దీని వల్ల ఏం చేసినా ఫరవాలేదు. 20 హత్యలు చేస్తే ఆమ్నెస్టీ ప్రతిపాదిస్తుందంటే, బస్సులు తగలబెట్టిన వారిని ఏం చేస్తుంది ఈ ప్రభుత్వం అనే భయం లేదు. చెన్నారెడ్డి గారు చాలా అనుభవం గల వారు. మంచి అడ్మినిస్ట్రేటర్. వారు ఒక సెట్ ఆఫ్ రూల్స్ ప్రతిపాదించాలి. ఈ దేశంలో మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో ఇండిపెండెంట్ లా అండ్ ఆర్డర్ వ్యవస్థను సృష్టించాలి. Efficient Police Officers should be rewarded.

The culprits should be found out. He should be mercilessly beated when he has committed a mistake and deterrent punishment should be given. That is what we have to do. ముఖ్యమంత్రి రాజీనామా చెయ్యాలన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా ఆయనని రాజీనామా చేయ్యమన్నారు. Let us make beginning today. Let us make a fresh begining. కొందరి అడుగుజాడలలో నడుస్తూ, జీ. హుజూర్ అనే వారిని పోలీసు పదవులలో పెట్టడం మంచిది కాదు. నిర్భంధంగా, పార్టీల ప్రమేయం లేకుండా, మనందరం ఆలోచించవలసిన సమస్య వచ్చింది. లేకపోతే ఈ రాష్ట్రం కాదు కదా, ఈ దేశం కాదు కదా, ప్రజాస్వామ్యం చిన్నాభిన్నం అవుతుంది. ఎవరి కంట్రలో ఉండదు. ఎవరూ ఎవరినీ ఆపే పరిస్థితి లేదు.

శ్రీ కె. సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల) :- ఈ దారుణ సంఘటన. దుస్సంఘటన మానవత్వం లేని చర్య. ప్రతి ఒక్కరూ స్పందించి, ఖండించవలసిన విషయం. ఈ దుస్సంఘటన జరిగిన విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సంపూర్ణంగా విఫలం అయినాయని చెప్పడానికి ఎవరూ హెజిటేట్ చేసే పని లేదు. రైల్వే లైన్ మీద పోతున్న రైలు బోగీలో ఈ దారుణం జరగడానికి కేంద్ర ప్రభుత్వం నివారించకపోవడం వరకూ కేంద్ర ప్రభుత్వానికి బాధ్యత ఉంది. అట్లాగే రైల్వే లైను మీద పోతున్న రైలు బోగీలో అక్కడికక్కడే దుండుగులు, దుష్టులు వచ్చి ఈ సంఘటనకు పాల్పడే అవకాశం లేదు. బయట నుంచి వచ్చిన దుర్మార్గులు ఈ సంఘటనకు పాల్పడే అవకాశం ఉంది. ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క పోలీసు శాఖ ఏ మాత్రంగానూ యాంటిసిపేట్ చెయ్యకుండా, ప్రివెన్టివ్ మెజర్స్ తీసుకోకుండా పోయినందువల్ల, ఈ దుస్సంఘటనకు దారితీయడం జరిగింది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి బాధ్యత తీసుకోవాలి. ఇది మానవత్వం లేని సంఘటన. అని ప్రతి వక్తా కూడా వివరిస్తున్నాడు. అసలు మానవుడు అనే వాడు ఈ దేశంలో ఉన్నాడా అని నేను అడుగుతున్నాను. ఉంటే కదా మానవత్వం?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- స్వీపింగ్ రిమార్క్స్ మంచిది కాదు.

శ్రీ కె. సుబ్బారెడ్డి :- ఈ సంఘటన ఇంత దారుణంగా జరగడానికి కారణం అప్పటికప్పుడు జరిగిన విషయం కాదు. సమాజంలో నైతిక విలువలు లోపించినందు వల్ల, రాజకీయ నాయకులలో, రాజకీయ పార్టీలలో, ఈ భారతదేశంలో పరిపాలనా బాధ్యత వహిస్తున్న పెద్దలలో నైతిక విలువలు లేక, ఈ సంఘటన ఈ తీవ్రరూపం దాల్చింది.

11.10 ఉ. ఈనాడే మొదలైన విషయం కాదు. దీనికి ఎంతో చరిత్ర ఉంది. స్వతంత్రం వచ్చిన తరువాత రాజకీయ పార్టీలు, రాజకీయ నాయకులూ, బాధ్యత గల పెద్దలూ రాజకీయ లబ్ధి కోసం కానీ, రాజకీయ కోర్కెలు నెరవేర్చుకోవడం కోసం కానీ ఇతర కారణాలు సాధించుకోవడం కోసం కానీ దౌర్జన్యకర సంఘటనలు ప్రోత్సహిస్తున్నారు. ఇది భారత సమాజంలో ముఖ్యంగా రాజకీయ నాయకులలో, రాజకీయ పార్టీలలో లోపించిన నైతిక విలువల కారణం వల్లనే, మొరల్స్ పోయినందువల్లనే, ఎథిక్స్ పోయినందువల్లనే ఈనాడు

విలువల కారణం వల్లనే, మొరల్స్ పోయినందువల్లనే, ఎథిక్స్ పోయినందువల్లనే ఈనాడు సమాజం ఇంత దురదృష్టకరమయిన సంఘటన చవిచూడవలసి వచ్చింది, అని చెప్పడానికి ఎంతో చింతిస్తున్నాను. ఈనాడు బాధ్యత వహించవలసిన అందరూ ఈ యొక్క సంఘటన వల్ల భారతదేశంలోని ప్రతియొక్క రాజకీయపార్టీ, ప్రతియొక్క రాజకీయ నాయకుడూ, బాధ్యతగల నాయకులందరూ కూడా తలవంచుకోవలసిన సంఘటన. ప్రపంచం ముందు తల ఎత్తుకుని తిరగడానికి కూడా వీలు లేని సమస్య. కనుక నేను ముఖ్యంగా చెప్పేది ఇలాంటి సంఘటనలకు దారితీస్తున్న ప్రవృత్తులను ఎంకరేజ్ చేయడం మన తప్పు. ఇది సమాజంలో ఉన్న తప్పు. ఈ తప్పు గుర్తించి మనం దానిని సవరణ చేయకపోతే ఇంతకంటే దుర్ఘటనలు జరుగుతాయి. దానిని సరిచేయాలి. కనుక బాధ్యత గలవారు ఇలాంటివి ఎంకరేజ్ చేయకుండా మనకై మనమే అందరమూ వాళ్ల కుటుంబాలకు సానుభూతి తెలుపుతాము. ఆత్మశాంతి కలుగజేయాలని అందరమూ అనుకుని నొక్కి వక్కాణిస్తాము. అది కాదు ప్రతి పౌరుడు ప్రతి నాయకుడూ, బాధ్యత కలిగిన ప్రతివారూ మానవత్వంతో తనకు తానే ప్రతిజ్ఞ చేసుకుని ఇలాంటి దుర్ఘటన సంఘటనలను, దౌర్జన్యకర సంఘటనలను, పరిస్థితులను ఎంకరేజ్ చేయను, బాధ్యత వహించను అని ప్రమాణం చేసుకోవాలి. ఇది ముఖ్యంగా రాజకీయ నాయకులూ, రాజకీయ లబ్ధి కోరే వారు చేసుకోవలసిన బాధ్యత అని మీ ముందు నొక్కి వక్కాణిస్తున్నాను. ఇంత దుస్సంఘటన జరిగినా, ఇంత అలజడిగా ఉన్నా ఇటువంటి సందర్భంలో కూడా నిమ్మకు నీరెత్తిన విధంగా ఉందీ అంటే చాలా ఆశ్చర్యంగా ఉంది. మన మీద బాధ్యత ఉంది. ఇంత దుస్సంఘటన జరిగిన తరువాత సభకు వస్తూనే - అందరి కన్నా ముందు సమాచారం అందే అవకాశం ప్రభుత్వానికి ఉంది కాబట్టి సభకు వచ్చిన వెంటనే ప్రభుత్వం వారికి సమాచారం తెలుపవలసిన నైతిక బాధ్యత ఎంతయినా ఉంది. ఎందుకు వెనుకకుపోతున్నారు? సంఘటన జరిగిన తరువాత ప్రతిపక్షాలు పట్టుపట్టి ఈ సమస్యను లేవనెత్తినా కూడా చర్చించడానికి వెనుకాడడం ఎందుకో వాకు అర్థం కావడం లేదు. ప్రతి విషయంలో పోలీసు వాళ్లను నిందించవలసిన పనిలేదు. ప్రభుత్వం వారూ, పెద్దలూ బాధ్యత వహించవలసి ఉంది. కనుక నేను చెప్పేది ఈ చర్చ తరువాత రేపు కూడా ప్రభుత్వం పూర్తి సమాచారం సేకరించిన తరువాత ఆ సమాచారం సభకు ఇవ్వాలనీ, దాని మీద చర్చ జరగాలనీ కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ జి. కుతూహలమ్మ (వేపంజెరి) :- అధ్యక్షా, గత రాత్రి జరిగిన దుర్ఘటన మానవత్వం ఉన్న ప్రతి వ్యక్తి కూడా స్పందించవలసిన అవసరం వుంది. దానిని ఒక తీవ్ర సంఘటనగా తీసుకోవలసిన అవసరం కూడా ఎంతయినా ఉంది. ఈ సంఘటనను అందరూ ఏకకంఠంగా, ఏకగ్రీవంగా ఖండించవలసి ఉంది. ఏకగ్రీవంగా మృతులకు ఆత్మశాంతి కలగాలని కోరుకోవలసిన సందర్భం. ఇప్పుడు ప్రస్తుత సమస్య సత్వర చర్యలు తీసుకుని గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చడం కానీ, మృతుల దేహాలను డిస్‌పోజ్ చేయడంలో కాని చర్యలు తీసుకోవాలి. ఎక్స్‌గ్రేషియా కూడా వెంటనే ప్రకటించి దానిని చెల్లించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఎక్కువ శాతం మహిళలూ, పసిపిల్లలూ మృతిచెందినట్లు తెలుస్తున్నది. మహిళా శాసనసభ్యులమందరమూ, ప్రతిపక్షంలో

ఉండే మహిళలు కూడా కలసి వస్తే - అంతా స్వయంగా వెళ్లి ఆ ప్రదేశం సందర్శించి రావాలని కూడా అనుకున్నాము. మా మహిళల తరుపున మృతుల కుటుంబాలకు మనశ్శాంతి కలుగజేయాలని, చనిపోయిన వారి ఆత్మలకు శాంతి కలుగజేయాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఇటువంటి సంఘటనలు గతంలో కూడా జరిగాయి. వాలంటరీనా, ఇన్‌వాలంటరీనా, యాక్సిడెంటల్‌గా జరిగాయా అన్న మీమాంసతో పని లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి. ఏది జరిగినా కూడా ప్రస్తుతం జరిగిన విషయం మాత్రం అసంతృప్తితో, అసమ్మతితో జరిగిన సంఘటన. ఇవ్వాళ్ల ఉన్నవాళ్లు రాజీనామా చేసినా, మళ్లీ వచ్చిన వాళ్లు రాజీనామా చేసినా, ఇంకొకళ్లు వచ్చినా భవిష్యత్తులో అసంతృప్తి మాత్రం కంటిన్యూ అవుతుంటుంది. అసంతృప్తితో, అసమ్మతితో స్వంతవాళ్లూ, పరాయి వాళ్లూ అన్న విభేదాలు లేకుండా మృతుల కుటుంబాలకు జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకుని వెంటనే తగిన చర్యలు తీసుకుని వారిని ఆదుకోవాలనీ, భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా, జనంలో అసంతృప్తిని పెంచకుండా ఉండేదానికి రాజకీయ పార్టీలు కానీ, మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ కూడ యోచించి ఆలోచించితీసుకోవలసిన నిర్ణయం అని మనవి చేస్తున్నాను. భగవంతుడు వారి ఆత్మలకు శాంతి కలుగజేయాలని మరొకసారి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య :- అధ్యక్షా, నిన్న 6.30 గంటలకు ఘటకేశ్వర్ వద్ద జరిగిన దుస్సంఘటన రాక్షసచర్య, ఆటవిక చర్య, పాశవిక చర్య, మానవత్వం మంటగలిపిన అమానుష చర్య అనీ చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఈ చర్యలో దాదాపు 50 నుంచి 80 మంది చనిపోయారు. 10, 14 మంది ఆసుపత్రిలో ఉన్న విషయం తెలుస్తున్నది. నిన్న 6.30 గంటలకు జరిగింది. ప్రజాస్వామ్య ప్రభుత్వం అనీ, ప్రజా సమస్యలు పరిష్కరించే దానికి అహర్నిశలూ కృషి చేస్తుంది అనుకొన్న ఈ ప్రభుత్వం ఈ రోజు ఇంత సమయం జరిగినప్పటికీ మా దగ్గర దీనికి సంబంధించిన సమాచారం లేదని చెప్పడంలో నిజంగా ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వానికి సరయిన పద్ధతి కాదు. ఈ చర్యలపై వెంటనే అర నిముషం లోపల పరిష్కరించేటువంటి మార్గాన్ని అన్వేషించవలసిన సమయాన్ని వృధా చేస్తూ, 12, 13 గంటలు వృధా చేసామేమో అన్న భావనను వ్యక్తం చేస్తున్నాను. ఈ సంఘటన ఎందుకు జరిగింది. ఎలా జరిగిందీ సంఘటన జరగడానికి కారణాలు ఏమిటీ అన్న మీమాంసలోకి వస్తే ఇప్పుడు ఏదో చెబుతున్నారు. ఇదమిద్ధంగా ఎవరు చేశారూ? ఎట్లా చేశారూ? ఏ విధంగా జరిగిందీ అన్న దానికి ప్రభుత్వం బాధ్యత వహించి చెప్పాలీ కాని ఏదో నోటి మాటతో పత్రికలలో వచ్చిన వార్తలను బట్టి చెప్పడం సరయిన పద్ధతి కాదు. ఈ సందర్భంలో ఇది రిజర్వేషన్ వ్యతిరేకుల చేసారా, రిజర్వేషన్ అనుకూలురు చేసారా, లేదా పీపుల్స్‌వార్ గ్రూప్ చేసారా ఎవరు చేసినా, ఈ అమానుషత్వాన్ని, అరాచకత్వాన్ని, ఇంత దుర్మార్గాన్ని ఖండించడంలో ఎవరూ వెనుకాడవలసిన అవసరం లేదు. ఎవరు చేసినా దేని కొరకు చేస్తున్నారు? ఒకవేళ రిజర్వేషన్ వ్యతిరేకులు చేసారా? అనుకూలురు చేసారా? ఆ విధంగా చేసినందువల్ల వాళ్లకు వచ్చిన లాభం ఏమిటి? వాళ్లు అనుకున్న ఆశయాలు సిద్ధించడం కోసం చేసారా? ఎంత ఆలోచించినా అంతుబట్టకుండా ఉంది. ఇది సమంజసం కాని చర్య. ఈ చర్యను మానవత్వం ఉన్న ఎవరూ కూడా బలపరచవలసిన సందర్భం కాదు. ప్రజాస్వామ్య యుగంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు మెజారిటీ తీసుకుని అధికారంలో

ఉన్న ప్రభుత్వం దానిని గ్రహించవలసిన అవసరం ఉంది. ఇది ప్రతిపక్షం వాళ్లు చెబుతున్నారు కాబట్టి ఈ చెవి నుంచి విని ఆ చెవి నుంచి తీసివేద్దామా అంటే ఆ తరువాత ప్రజలే దానికి పరిష్కారం కనుక్కుంటారు. పరిష్కారం చేస్తారు. అది మర్చిపోకూడదన్న విషయం మా పార్టీ వైపు నుంచీ మనవి చేస్తున్నాను. అయితే దానికి బాధ్యత ఇరు ప్రభుత్వాల వారి మీద ఉంది. అక్కడ ఆర్.పి.ఎఫ్. సంస్థ పనిచేస్తున్నది రైల్వేలో. అది ఏమి చేసింది? పనిచేయని దాని కొరకు ఎవరు బాధ్యత వహించాలి. ఆర్.పి.ఎఫ్. ఎందుకు వైఫల్యం చెందింది? అన్ని విషయాలు క్షుణ్ణంగా పరిశీలించి, పరిశోధించి అజాగ్రత్త వల్ల జరగిన చర్య కనుక వాళ్ల బాధ్యత కూడా ఉంది. కేంద్ర ప్రభుత్వం దీనికి మూల్యం చెల్లించకతప్పదు. ఈ అసెంబ్లీ ద్వారా ఆర్.పి.ఎఫ్. సంస్థ వైఫల్యం కూడా ఎత్తిచూపాలి. ఆర్.పి.ఎఫ్. ఉందని ఈ రాష్ట్ర ప్రభుత్వం వదిలి పెట్టకూడదు. అది సమజంసం కాదు. ఇది జరిగింది రాజధాని నగరానికి 24 కి.మీ దూరంలో. ఈ దుస్సంఘటన అకస్మాత్తుగా జరగలేదు. నిన్నా, మొన్నా ఇక్కడ రిజర్వేషన్ వ్యతిరేకులు, అనుకూలురూ ఉద్యమాలు జరిపారు. దేశం అట్టుడికినట్లు ఉడికిపోతున్న ఈ సమయంలో రాష్ట్రంలో జరుగుతున్న ఈ దుస్సంఘటనలన్నిటికీ మెలకువతో ఉండవలసిన ప్రభుత్వం నిద్రావస్థలో ఉంది.

11.20 ఉ. ఈ ప్రభుత్వం ఏమి చేస్తూ వున్నదనే విషయానికి ఇది తార్కాణం అని చెప్పవచ్చు. ఎందుకంటే ప్రభుత్వానికి ఎక్కడ కూడా చీమ కుట్టినట్లు కూడా లేదు. తడబడే పరిస్థితిలో లేదు. ఎందుకుంటుంది? నేను కాదు, నాతో సహచరులు చాలా మంది చెబుతున్నారు. నేను చెన్నారెడ్డి గారికి క్రొత్త మనిషిని కాను. పాత వాడినే. అయనకు అనుకూలంగా కృషి చేసిన వాడిని. అయినప్పటికిని ఆయనను శాసనసభ్యులు ఎవరయినా కలవాలంటే, 25 రోజులు ఆయన దగ్గర అర్జీ పెట్టుకుని కూర్చున్నా ఆయనను కలువలేని దుస్థితి వున్నది. ఆయనకు ఏమి పరిస్థితులు వున్నవో తెలియదు. శాసనసభ్యులకే ఇలా వుంటే, సమస్యలను పట్టించుకోకపోతే, ప్రభుత్వం నిద్రావస్థలో ఉంటే ప్రజల సంగతి ఏమిటి? అసెంబ్లీ సభ్యులు తిడుతున్నారా, అడుగుతున్నారా అనేది మీ మాంస. అదంతా చర్చించుకోండి. ఆలోచించుకోండి అది వారి బాధ్యత. ఇక్కడ వుండబడే రాష్ట్ర ప్రభుత్వం జరుగుతున్న అరాచకాలను, జరుగుతున్న దుస్సంఘటనలను కనిపెట్టి ప్రభుత్వోద్యోగులను, ప్రభుత్వ అధికారులను కట్టుదిట్టంలో వుంచవలసినది కోల్పోయారా, లేదా అని నేను అడుగుతున్నాను. విఫలం చెందింది. లేకపోతే ఈ దుస్సంఘటన జరిగేది కాదు. మామూలుగా పోతూ వున్న ట్రెయిన్ ఆగడం, ఆ ట్రెయిన్‌లో వాళ్లు ప్రవేశించి పెట్రోల్ పోసి, దిగిపోమ్మని కరపత్రాలు పంచి పెట్టడం ఇలా జరుగుతూ వుంటే ఇది జరగడానికి ఆస్కారం ఈ రాజధాని నగరంలో వున్నది. ఈ ప్రక్కన మబ్బులు కమ్ముకొని వున్నవి. ఈ మబ్బులను తీసి వేయడానికి చర్యలు తీసుకోవలసిన యంత్రాంగం వైఫల్యం చెందిందా, లేదా? అది ఈనాడు వున్న మీమాంస. దీని వలన ఇంత నష్టానికి దారి తీసిందా, లేదా? ఇన్ని కుటుంబాల నల్లపూసలని, ఇన్ని కుటుంబాల యొక్క ప్రాణాలను మంటగలిపిన మన ప్రజాస్వామ్య యుగంలో ప్రభుత్వ అధికారులు కూర్చొని, మనం చూస్తూ ఊరుకున్నామా, లేదా అనే విషయాన్ని కొంచెము బాధ్యతగా ఆలోచించవలసిన అవసరం వున్నది. ఆయన మీద మాకు కోపం లేదు. ఆ ప్రభుత్వం మీద కోపం లేదు. వారు ఏదో రాజీనామా పెట్టడం, పెట్టకపోవడం అనేది వారి నైతికి విలువల మీద

ఆధారపడి వుంటుంది. మమ్ములను నమ్ముకున్న ప్రజలకు జవాబుదారీగా ప్రజా ప్రతినిధులుగా చెప్పవలసిన బాధ్యత వుంది కాబట్టి చెబుతున్నాము. చెప్పినా వినకపోతే రేపు ప్రజలే దీనికి కావలసిన పరిష్కారం కనుగొంటారని మనవి చేస్తున్నాను మృతుల కుటుంబాలకు మా పార్టీ తరుపున హృదయపూర్వకంగా ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ ఆ కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడమే కాదు ఉద్యోగాలు యివ్వవలసిన వాళ్లకు యివ్వాలి. ఎక్స్‌గ్రేషియా విషయంలో రెండు ప్రభుత్వాల బాధ్యత వున్నది కాబట్టి కుటుంబము ఒక్కింటికి 50 వేల రూపాయలకు తగ్గకుండా నష్టపరిహారం యివ్వాలి. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని బాగుచేయడానికి కావలసిన ఏర్పాట్లు చూడాలి. ఉద్యోగులలో ఎఫిషియెన్సీ దెబ్బతీస్తూ వున్నదనే మాట చెప్పారు. ఎఫిషియెన్సీ దెబ్బతీసేది ఎవరనేది హృదయపూర్వకంగా గుండెల మీద చెయ్యి వేసుకొని నిబ్బరంగా చెప్పాలి. అధికార పార్టీ వాళ్లు చేస్తున్నారా పని. అలాంటి వాళ్లకు అవకాశం లేదు. ఒక పోలీసు అధికారి ఒకడిని చంపితే ఎత్తి చూపిస్తున్నాము. వాడి మీద చర్య తీసుకుంటున్నాము. ఎఫిషియెన్సీని దెబ్బ తీయడానికి గతంలో పాలించిన, ఇప్పుడు పాలిస్తున్న అధికార పార్టీ వాళ్లే ఆ చర్యలకు పూనుకుంటున్నారు. అది మానితే తప్ప ఈ మానవత్వం విలువలు వుండవు. ఆ విలువలను కాపాడాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుధీర్‌కుమార్ (మలక్‌పేట్) :- అధ్యక్ష, నిన్న జరిగిన దారుణ సంఘటనను రాష్ట్రంలోని ప్రజలంతా ఖండించక తప్పదు. ముఖ్యంగా నేను ఒక శాసనసభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఈ దారుణ సంఘటనను ఖండిస్తున్నాను. ఈ సంఘటనకు కారణం యాంటీ రిజర్వేషనిస్టా లేకపోతే ప్రో రిజర్వేషనిస్టా, లేకపోతే పీపుల్స్ వార్ గ్రూపా అనే సందేహం మన సభకు ఏర్పడింది గనుక వారి అధికారాన్ని ఉపయోగించుకొని పాలకపక్షానికి సంబంధించిన సభ్యులతోను, ప్రతిపక్షానికి సంబంధించిన సభ్యులతోను కలిపి ఒక ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని వేసి తక్షణమే ఆ కమిటీని సంఘటన జరిగిన స్థలానికి పంపించి విచారణ చేయాలి. దీని వెనుక వున్న వ్యతిరేక శక్తులు ఇవాళ సంఘానికి వ్యతిరేకులే కాదు, దేశానికి వ్యతిరేక శక్తులు. అమాయకులను బలి తీసుకున్న శక్తులు గనుక దీని మీద తక్షణమే ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని వేయాలని అప్పీల్ చేస్తున్నాను. ఇప్పుడు గౌరవ శాసనసభ్యులు మాదాల జానకిరాంగారు మాట్లాడుతూ బాధను వ్యక్తం చేశారు. కేవలం శాసనసభ ఒక రిజల్యూషన్‌ను పాస్ చేసి వూరుకుంటే బాగుండదు. ఇదివరకు గౌరవ శాసనసభ్యుడు. తోటి సోదరుడయిన అంబటి రాంబాబు మీద హత్యా ప్రయత్నం జరిగితే ఏమీ చర్య తీసుకోలేదు. అదే విధంగా దీని మీద కూడా ఎలాంటి చర్య తీసుకోకపోతే ఈ సంఘంలోనే గౌరవం లేకపోవడమే గాకుండా రాష్ట్రంలోని ప్రజలు కూడా నమ్మరు కాబట్టి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని ఎక్స్‌గ్రేషియా విడుదల చేయాలని కోరుతూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, ఈ అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి కె. ప్రతిభాభారతి (ఎచ్చెర్ల) :- అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన చాలా దుస్సంఘటన, దారుణమైన సంఘటన. భయంకరమైన సంఘటన. ఘోరమైన సంఘటన అని

అందరికి తెలిసిన విషయం. ఇంతకు ముందు కొంతమంది గౌరవసభ్యులు మాట్లాడుతూ ఇలాంటి ఇన్సిడెంట్స్ చాలా జరిగాయని చెప్పారు. యాక్సిడెంట్స్ జరిగితే జరిగి వుండవచ్చు కానీ ఇలాంటి దారుణమైన సంఘటన ఎప్పుడు కూడా జరగలేదు. కానీ విచిత్రమేమిటంటే ఇంతకు ముందు గత ప్రభుత్వం వున్నప్పుడు చిన్న, చిన్న ఇన్సిడెంట్స్ జరిగితే వెంటనే అప్పటి ముఖ్యమంత్రి గారు కానీ, మంత్రులు కానీ తక్షణమే వెళ్లి, జరిగిన ఇన్సిడెంట్‌ను చూసి రావడం జరిగేది. కానీ ఇప్పుడు ఒక అట్రాసిటీ జరిగినా, ఒక యాక్సిడెంట్ జరిగినా, ఒక భయంకరమైన సంఘటన జరిగినా ముఖ్యమంత్రిగారిలో అసలు చలనం లేదు. ఇదేమిటో నాకు అర్థం కావడం లేదు. కనీసం అక్కడికి వెళ్లి పరిస్థితులు చూడాలని కూడా అనుకోకపోవడం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ఇంక ఇంతకంటే భయంకరమైన, ఇంతకంటే ఘోరమైన సంఘటన జరుగుతుందా అధ్యక్షా? వారు వెళ్లకపోతే ఎలా? వారు వెళ్లారా? వారికి ఆ మాత్రం కూడా బాధలేదా? అంతమంది చనిపోతే కనీసం వారికి సింపతీ కూడా లేదా? వెళ్లవలసిన రెస్పాన్సిబులిటీ వుందని ముఖ్యమంత్రిగారు ఫీల్ కావడం లేదా? ఈ సంఘటన ఈ రాష్ట్రంలో జరిగింది. గత ప్రభుత్వంలో ఒక చిన్న ఇన్సిడెంట్ పేపర్ లీకేజ్ అయితే అప్పుడున్న ఎడ్యుకేషన్ మినిష్టరు ముద్దు కృష్ణమనాయుడు గారు రాజీనామా యివ్వడం జరిగింది. మేము ముఖ్యమంత్రిని రాజీనామా కోరుకోవడం కాదు అధ్యక్షా. కన్‌సర్న్డ్ మినిష్టర్ రాజీనామా యివ్వాలని తెలియజేస్తూ, ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, మృతుల ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు వెంటనే చర్య తీసుకోవాలని, ఇప్పటికయినా సరే వారు వెళ్లి వారి పరిస్థితి ఏమిటో చూడాలని మనవి చేస్తున్నాను. యాక్సిడెంట్ జరిగిన వారికి సహాయం అందజేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం) :- అధ్యక్షా, నిన్న రాత్రి జరిగిన సంఘటన గురించిన విషాద దృశ్యాలు ఈ రోజు పేపర్లలో చూస్తే చాలా తీవ్ర ఆందోళన కలుగుతున్నది. ఈ రోజే కాదు, గత 30 రోజుల నుంచి కూడా పత్రికలలో చూస్తూ వుంటే దేశంలో ప్రజాస్వామ్యంలో మరీ సంఘ వ్యతిరేకశక్తులు ప్రజలలో లాలెస్‌నెస్‌తో ఎటు పోతున్నామనేది ప్రతి ఒక్కరు కూడా గమనించాలి. శాసనసభ్యులు అన్ని పార్టీల నాయకులకు కూడా నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా. తమరు శాసనసభలోకి ఎవ్వరు రాకూడదని చెప్పి ఆదేశాలు ఇస్తున్నప్పటికి కూడా ఈ రోజు ఎంతో మంది వస్తున్నారంటే మన శాసనసభా ప్రాంగణంలోనే మనం చట్టాన్ని పాటించకుండా వుంటే ఈ రోజు దేశంలో వుండే ప్రజల మీద మనకు ఎంత నైతిక హక్కు వున్నదనేది ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

11.30 ఉ. ఈ రాష్ట్ర ప్రభుత్వమే కాదు, ఏ ప్రభుత్వం అయినా సరే, ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజాస్వామ్యములో నమ్మకం వున్నటటువంటి ప్రజాస్వామ్య పార్టీలు అన్ని కూడ దీనిని ఖండించాలి. ప్రతి ఒక్కరు ఆలోచించాలి తప్ప యీ రోజు ప్రజాస్వామ్యములో రాజ్యాంగరీత్యా ఎన్నిక అయిన ఏ ప్రభుత్వం అయినా సరే అందరు రాజీనామా చేయాలంటే. దానికి అది పరిష్కార మార్గం కాదు. మనందరం కూడ ఆలోచించాలి. నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారిని అభ్యర్థిస్తున్నాను. ప్రతిపక్ష నాయకులందరిని పిలిపించి వారి సలహాలు

తీసుకొని అవసరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. ఆ సంఘటన ఎట్లా జరిగిందనేది ప్రోబ్ చేయండి. దోషులైన వారిపై కఠినాతి కఠినమైనటువంటి చర్యలు తీసుకోకపోతే, ప్రజలలో ఆత్మవిశ్వాసం కల్పించకపోతే యీ రోజు రైళ్లలో, బస్సులలో ప్రయాణం చేయడం కష్టము. ఈ రోజు మీరే కాదు, యింకొక ప్రభుత్వం అయినా సరే రాజీనామాలు చేసుకుంటూపోతే ప్రతి నెలకు ఎన్నికలు వస్తూ వుంటాయన్న మాట. అది కాదు పరిష్కారము. దానికి ఏ విధంగా అయినా పరిష్కార మార్గం ఆలోచించాలి. రాఘవరెడ్డి గారు చెప్పారు, ప్రతిపక్ష నాయకులు చెప్పారు. ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయండి, అందరి సహాయ సహకారాలు తీసుకోండి. ఈ రోజు రాష్ట్రములో శాంతిభద్రతల గురించి ప్రజలలో ఆత్మ విశ్వాసము కల్గించడం గురించి చిత్తశుద్ధితో మనస్ఫూర్తిగా మీరు పని చేయండి. మేమంతా సహాయసహకారాలు యిస్తాము. దీనిని ఎవరు కూడా రాజకీయం చేయడానికి వీలు లేదని యీ సభ ద్వారా ప్రతి ఒక్కరికి మనవి చేస్తున్నాను. లా అండ్ ఆర్డరు అనేది స్టేటు సబ్జెక్ట్. ఈ రోజు ఎంతోమంది చనిపోయారు. వారి తప్పుకాదు. ఇంటెలిజెన్సు వ్యవస్థను పటిష్టం చేయండి. ఇది ఒక కుట్ర. అనుకోకుండా ఒక గంటలో జరిగిన సంఘటన కాదు. ఇది ఒక ప్లాను ప్రకారం జరిగింది. కాబట్టి మీకు ఫీడింగు లేదంటే యింటలిజెన్సు వ్యవస్థలో లోపం వుంది. దానిని పటిష్టం చేయండి. ఇన్ఫర్మేషను తెప్పించుకొని తద్వారా ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు పటిష్టం చేయడానికి అధికార యంత్రాంగాన్ని మొబిలైజ్ చేసి ఎవరైతే దోషులు వున్నారో, వారిని శిక్షించండి. లా అండ్ ఆర్డరు మన సబ్జెక్ట్ గాబట్టి చనిపోయిన వారి విషయములో ఎక్స్‌గ్రేషియా ప్రకటించండి. అధ్యక్షా, మిమ్ములను అభ్యర్థిస్తున్నాను. ఇంత మంది ప్రాణాలు పోయాయి గాబట్టి యివాళ దీనిమీద తీర్మానం చేసి మిగతా బిజినెస్‌ను వాయిదా వేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. యతిరాజారావు (చెన్నూర్) :- అధ్యక్షా, ఈ రోజు మనము యిక్కడ ఒక దారుణమైనటువంటి సంఘటన, పాశవికమైనటువంటి సంఘటన, ఆటవికమైనటువంటి సంఘటన గురించి చర్చిస్తున్నాము. ఎవరు కూడ ఏ పార్టీ కూడ దీనిని నిరసించకుండా వుండ లేదు. మా పార్టీ పెద్దలందరు నిరసించారు. తీవ్రమైనటువంటి నిరసనను తెలియజేశారు. నేను కూడా అదే విధంగా నా నిరసనను తెలియజేస్తున్నాను. జరిగిన సంఘటనకు భారత ప్రధాని వి.పి. సింగ్ గారికి సంబంధం కల్పించి మాట్లాడడం, భారత ప్రధానిగా వి.పి. సింగ్ గారు అధికారములో వున్నారని ఆయన పేరును, అధికారములో లేని యన్.టి.రామారావు గారి పేరు కూడా యీ సభలో రావడం యీ సందర్భంగా రావడం చాలా విచారకరమని మనవి చేస్తున్నాను. జరిగింది హైదరాబాదుకు 24 కిలో మీటర్ల దూరములో అయితే వి.పి. సింగ్ గారికి ఏమి సంబంధం? యన్.టి. రామారావు గారికి ఏమి సంబంధం ? ఇవాళ ఢిల్లీలో ఒక ఆత్మహత్య జరిగితే రాజీవ్ గాంధీ గారు ప్రధానమంత్రిని దిగిపొమ్మంటారు. ఇక్కడ 50 మంది చనిపోతే, దహనకాండకు గురి అయితే ముఖ్యమంత్రి గారిని దిగిపొమ్మనడం న్యాయం కాదంటారా? అది పరిష్కారం కాదు. పరిష్కారం అనుకోవడం లేదు. కాని భారత ప్రధానిగా చేసిన మీ నాయకుడు ఏమి మాట్లాడాడు ? ఒక ఆత్మాహుతికి రాజీవ్ గాంధీ గారు ప్రధానమంత్రి గారిని దిగిపొమ్మనే పరిస్థితి వస్తే, యిటువంటి సంఘటన ఇక్కడ జరిగిన తరువాత మా వారు గాని ప్రతిపక్షాలలో వున్న వారు గాని కోరడములో తప్పు ఏముంది? ఇవాళ మీ త్రిముఖ వ్యూహము పూర్తిగా

నిష్ప్రయోజనం అయిపోయింది. ఫలితం లేకుండా పోయింది, దానికి విలువ లేకుండాపోయింది, దానికి గుర్తింపు లేకుండాపోయింది అని సభాముఖంగా మనవి చేస్తున్నాను. నేను వరంగల్ జిల్లా నివాసిని. అక్కడ జరుగుతున్నటువంటి పరిస్థితులు నాకు బాగా తెలుసు. ఈ సంవత్సరము ఎక్సయిజు ఆక్షను ఏదైతే జరిగిందో దానిలో 26 పర్సంటు లెస్‌కు వచ్చింది. అక్కడ ప్రభుత్వం చేస్తున్నది యీ ప్రభుత్వం కాదని మనవి చేస్తున్నాను. అక్కడ వేరే వారు ప్రభుత్వం చేస్తున్నారు. వారు శాసించినట్లు రాజ్యం జరుగుతున్నది. వారు చెప్పిందే అక్కడ జరుగుతున్నది. దాని పర్యవసానంగా యివాళ యీ దారుణ సంఘటన జరిగిందని మనవి చేస్తున్నాను. ఇవాళ రిజర్వేషనిస్టు బందు పాటిస్తే యాంటీ రిజర్వేషనిస్టు గాని ప్రో-రిజర్వేషనిస్టు గాని బందు చేస్తే, మూడు రోజుల నుండి జరుగుతున్నప్పుడు యీ సందర్భములో పోలీసు శాఖ, ఆ పోలీసు శాఖను నిర్వహిస్తున్న మంత్రి లేకపోతే ముఖ్యమంత్రి గారు గాని ముఖ్యమంత్రి గారికి తీరిక లేక యింకొక మంత్రి గారికి అప్పగించినప్పుడు, వారు గాని చేస్తున్న కార్యక్రమం ఏమిటీ? రైల్వే నుండి ఎస్కార్ట్ కొరకు రైల్వే ప్రొటక్షను ఫోర్స్ వుంది, అది భారత ప్రభుత్వం ఇస్తుంది, మరి మీ ఫోర్సు ఉంది కదా. ఘటకేసర్‌లో ఫోర్స్ ఉంది. చెర్లపల్లిలో ఫోర్స్ వుంది, మౌలాలిలో ఫోర్స్ వుంది, వారు ఏమి చేశారు? కనీసం పాసెంజరు ట్రైన్స్‌కు ఎక్స్‌ప్రెస్ ట్రైన్స్‌కు యీ రెండు మూడు రోజులు ఎస్కార్ట్ యిచ్చి వుంటే యీ ప్రమాదం జరిగి వుండేది కాదని మనవి చేస్తున్నాను. అది న్యాయమైనటువంటి విషయం. ఎన్.టి. రామారావు గారు ప్రతిపక్షనాయకుడు, నేషనల్ ఫ్రంట్ నాయకుడు గాబట్టి నేషనల్ ఫ్రంటు బాధ్యత వహించాలంటే ఏమైనా సంబంధం వుందా? ఊట్టికి స్వర్గానికి సంబంధం వుందా? గోకులాష్టమికి, రంజాన్‌కు సంబంధం వుందంటే ఏమైనా అర్థం వుందా? కాబట్టి అది సరైన వాదం కాదు. ఆ సంఘటనను అందరు ఖండించవలసిందే, ఖండించారు. నిరసించారు. చనిపోయిన వారికి సానుభూతి ప్రకటించారు. ముఖ్యంగా వరంగల్ జిల్లా నివాసులు చాలా నష్టపడ్డారు. వారందరికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి - ఎవరెవరైతే ప్రయాణం చేశారో వారి వారసులకు తెలియజేసి - దాని గురించి న్యాయవిచారణ జరపడం మంచిది. ఎందుకంటే కొంతమంది ప్రో రిజర్వేషనిస్టు అంటున్నారు, కొంతమంది పీపుల్స్‌వార్ గ్రూప్ వారు అంటున్నారు. ఎన్నో రకాల సమాచారము యిస్తున్నారు. పోలీసు వారి ద్వారా ప్రభుత్వానికి యీ రోజు వరకు సమాచారం రాలేదు. దీని మీద జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ఆర్డరు వేయండి లేకపోతే రైల్వే సేఫ్టీ కమిషనరు ద్వారా అయినా ఎంక్వయిరీ వేయించి దోషులను కనుగొని కఠినమైనటువంటి శిక్ష వేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. శేఖర రెడ్డి (ఆళ్లగడ్డ) :- అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన చాలా విచారించదగ్గ విషయం. వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం వుందా లేదా అనే విషయం అందరికి తెలుసు. నాకు తెలిసినంత వరకు కాంగ్రెస్ నాయకులు ఒప్పుకున్నారు - కేవలం నక్సలైట్సు ప్రభుత్వం వుంది. వారు ఏది చెబితే అదే వేదం. పోలీసు యంత్రాంగం కూడా వారికి అనుగుణంగా వుంది. వీరు చేపే పనులను కూడ వారు చేయనివ్వకుండా వున్నారు. ఉండే కేసులను లేకుండా చేశారు. పోలీసు యంత్రాంగం కూడా వారిని ఏమీ చేయలేని పరిస్థితిలో వుంది. పోలీసు అధికారులు

వారి రక్షణే, వారు చూచుకుంటున్నారు; కాని ప్రజల రక్షణ చూడడం లేదనేది అందరికి తెలిసిన విషయమే. అలాగే జిల్లాలో చూస్తే, జిల్లా కలక్టర్లు, ఎస్.పి.లు వున్నా కూడ యీ రోజు ఎలాంటి పదవులు లేని వారు, మా మంత్రులు చెప్పారు, మా నాయకులు చెప్పారు అని దౌర్జన్యంగా పనులు అన్నీ చేయించుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :- సబ్జెక్ట్ పైన చెప్పండి.

శ్రీ బి. శేఖర రెడ్డి :- ముఖ్యంగా నిన్నగాకమొన్న జరిగిన సంఘటన. ఎక్సయిజ్ ఆక్షన్లు జరిగే హాల్‌లో కలక్టరు గారిని, ఎలాంటి పదవి లేనివారు, తిట్టినా కూడా పోలీసు అధికారి అక్కడ వున్నప్పటికీ ఎలాంటి చర్య తీసుకోకుండా వూరుకున్నారు. నిన్న జరిగిన ఆక్షన్‌లో కూడ 30వ తేదీ బ్యాంకింగ్ గ్యారంటీ లేని మండలాలకు అన్నింటికీ రీ-ఆక్షన్ జరిపిస్తామని మంత్రిగారు ఆళ్లగడ్డలో, చాగలమర్రి, గోనుపాడు మండలాలలో తిరిగి వేలం వేయించారు. అలాగే అన్ని మండలాలలో తిరిగి వేలం వేయించగలరా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

11.40 ఉ॥ ప్రభుత్వ యంత్రాంగం ఇలాగ ఉంది. దాని పర్యవసానంగా ఈ రోజున నక్సలైట్సు ఇటువంటి అల్లర్లు చేస్తున్నారు. వారిని అధికారులు అడగడానికి కూడా లేదు కనుక వారు ఇటువంటివన్నీ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు (రాపూర్) :- అధ్యక్షా, ఒకనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు జలియన్‌వాలాబాగ్‌లో హత్యలు జరిపించారంటే అనాడే దేశమంతా కదిలింది. ఆ బ్రిటిష్ సామ్రాజ్యాన్నే సమూలంగా పెళ్లగించి దేశాన్ని దాటించింది. ఈ రోజున పరిస్థితి అది కాదు. మన బిడ్డలు చేస్తున్నారు. దీనికి మూల కారణమైన వ్యవస్థ ఏదో ఒకటి ఉంది. ఆ మూల కారణమైన వ్యవస్థను సమూలంగా మనం సర్వనాశం చేస్తే తప్ప మానవత్వం లేదు, విలువలు లేవు. ధనానికి, మానానికి, ప్రాణానికి ముప్పు వాటిల్లింది. ప్రభుత్వాలకు ముప్పు వాటిల్లుతుంది. ప్రజాస్వామిక వ్యవస్థకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. దానిని గమనించాలి. మన బిడ్డలు కాదు, ఎవరైనా సరే ఇటువంటి దానికి కారకులైన వారిని నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపేటువంటి పరిస్థితి కలుగజేయాలి. వాళ్లలో కూడా ఇటువంటి భీతావహం కలుగజేస్తే తప్ప ఈ జనాన్ని మనం రక్షించుకోలేము. ఈ వ్యవస్థను కాపాడుకోలేము. వీళ్లకు విశ్వాసం కలుగజేయలేము. అందుకని ఏ చర్య తీసుకున్నా సభ అంతా ఏకగ్రీవంగా ఆమోదించాలి. ఈ రోజు జరిగినటువంటి దుర్ఘటన పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను దేనికైనా తయారు కావాలనే పద్ధతులలో పోలీసు వ్యవస్థకే ఒక మార్పు తీసుకొని రావాలనే స్థితిలో మాట్లాడుకున్న తరువాత దీనికి గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇటువంటి దారుణ మారణ సంఘటన జరిగిన దానికి సానుభూతి ప్రకటిస్తూ వారి కుటుంబాలకు సంతాప సందేశాన్ని అందజేయాలని, వారి ఆత్మలకు భగవంతుడు శాంతి కలుగజేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. నరసింహులు (ఆలేరు) :- అధ్యక్షా, నిన్న జరిగినటువంటి సంఘటన చాలా దురదృష్టకరమైనది. ముఖ్యంగా ఆలేరు, భువనగిరి, వరంగల్ మొదలైన ప్రాంతాల నుంచి పేదవారు హైదరాబాద్ వచ్చి పనులు చేసుకొని సాయంత్రం ఇళ్లకు వెళ్లేవారు ఉన్నారు.

బాధ్యులు ఎవరైనదీ ప్రభుత్వమే తేల్చుకోవలసిన అవసరం ఉంది. వారిపైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఎవరైతే చనిపోయారో వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడమే కాకుండా వారికి ఉద్యోగాలు కూడా కల్పించాలని కోరుతున్నాను. దీనిలో ప్రభుత్వానికి ఎంత ఆసక్తి ఉందో ప్రజలు చూస్తున్నారు. ఈ సందర్భంలో నేను ఇంకొక విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ విషయం ఆంధ్రభూమిలో వచ్చింది. తూర్పుగోదావరి జిల్లాలో వేట్లపాలెం అనే గ్రామంలో 48 హరిజన ఇళ్లను కాల్చివేసి ఇప్పటికి సుమారు 6,7 రోజులు అయింది. ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకున్నదో అర్థం కాదు. పోలీసువారు అక్కడికి నామమాత్రంగా వెళ్లి అక్కడ ఎవరైతే భూస్వాములు హరిజనుల ఇళ్లను కాల్చారో వారి ఇళ్లలో ఉండి వారికి రక్షణ ఇస్తున్నారని పత్రికలలో వచ్చింది. ఇది ఎవరూ సహించరానే విషయాన్ని ఈ సందర్భంగా నేను సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అధ్యక్షా, ఈ పేపరును తమకు పంపిస్తున్నాను. (ఆ పేపరును అధ్యక్షులకు అందజేసిరి) కనుక దయచేసి ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. హరిజనులకు రక్షణ కలగజేయవలసిన అవసరం ఉంది. ఈనాడు ఇళ్లు లేకుండా పట్టణాలకు పారిపోయి బ్రతుకుతున్నారు అంటే ఎంత దురదృష్టకరమైన సంఘటన జరిగిందో ఒకసారి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. దాని మీద కఠినచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. హరిజనులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. ఆ సంఘటన యొక్క వివరాలు సభకు తెలియజేయవలసిన అవసరం ఉందని నేను మరొకసారి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ రైలు దుస్సంఘటన విషయంలో కాని హరిజనుల విషయంలో జరిగిన సంఘటనకు సంబంధించి కాని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఓ. ఇంద్రారెడ్డి (చేవెళ్ల) :- అధ్యక్షా, నిన్న సాయంత్రం రంగారెడ్డి జిల్లా ఘటకేశ్వర్ ప్రాంతంలో జరిగినటువంటి సంఘటనను ప్రజాస్వామ్యవాదులందరు, మానవతావాదులందరు తీవ్రంగా ఖండించవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్-ఐ పరిపాలన సుమారు 300 రోజులు పూర్తి చేసుకున్నటువంటి సందర్భాన్ని మూడు మాటలలో చెప్పాలంటే అశాంతి, అభద్రత, అన్యాయం ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నదని చెప్పవలసిన అవసరం ఉంటుంది. నేరప్రవృత్తి కలిగినటువంటి వ్యక్తులను నివారించి చట్టపరమైన చర్యలు తీసుకోవలసిన ప్రభుత్వము యొక్క రాజకీయ జోక్యం వల్ల నేరప్రవృత్తి కలిగినటువంటి వ్యక్తులు స్వైర విహారం చేస్తున్నటువంటి సందర్భాలు కోకొల్లలు. ఈ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థులపై పురికొల్పుతున్నది. నేరప్రవృత్తి కలిగినటువంటి నేరాలు నివారించగలిగిన పోలీసు శాఖను సమాయత్తం చేసి అటువంటి సంఘటనలను అరికట్టే పరిస్థితులలో ఈ ప్రభుత్వం లేదని ఈ మధ్య కాలంలో జరిగినటువంటి సంఘటనలను, నిన్న జరిగినటువంటి సంఘటనను చూస్తే మనకు అర్థం అవుతుంది. రైల్వే శాఖవారు, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వారు వెంటనే ఈ జరిగిన సంఘటనలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులందరికి రైల్వే శాఖలో ఉద్యోగాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఇటువంటి సంఘటనలు జరుగకుండా

నివారించడానికి రైల్వే శాఖవారి ఇంటిలిజెన్సు విభాగాన్ని సమాయత్తం చేయవలసిన అవసరం గురించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ సభను కార్యక్రమంతో ఇప్పుడు వాయిదా వేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :- అధ్యక్షా, నిన్న రాత్రి జరిగినటువంటి దుస్సంఘటన పట్ల గౌరవనీయులైన సభ్యులు తమ ఆవేదన, చనిపోయిన కుటుంబాలకు సానుభూతి తెలియజేసే ఉపన్యాసాలు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ సందర్భంలో తమ సంపూర్ణమైన సానుభూతిని ప్రకటిస్తూ తమ దుఃఖాన్ని ప్రకటిస్తున్నది. ప్రభుత్వానికి వచ్చినటువంటి సమాచారం ప్రకారం ఐదు, ఆరుగురు గుర్తు తెలియని వ్యక్తులు, అన్‌ఐడెంటిఫైడ్ వ్యక్తులు ఆ ట్రెయిన్‌లో చర్లపల్లి స్టేషనులో ఎక్కి కొంతదూరం పోయిన తరువాత ఉన్న డోర్సులో మూడు డోర్సు మూసివేసి ఒక డోర్ మాత్రమే ఉంచి డబ్బాలలో ఉన్నటువంటి పెట్రోలును కంపార్టుమెంటులో చల్లి అంటించి వారందరూ దిగిపోవడం జరిగింది. ఆ ఆరుగురు దిగిపోయారు. ఆ పరిస్థితి నిజంగా ఎంతో అమానుషమైనది. రాజకీయ ప్రయోజనాలకు కాని స్వార్థ వ్యక్తిగత ప్రయోజనాలకు కాని ఏ విధంగా చేసినా ఇంత క్రూరమైన చర్యలు తీసుకున్నందుకు సభవారు తీవ్రంగా నిరసిస్తున్నారు. ప్రజలందరూ బాధపడుతున్నారనే మాట మనం అర్థం చేసుకోవచ్చు. ఈ సందర్భంలో వెంటనే చర్యలు తీసుకొనడానికి తగిన సహాయం చేయడానికి అక్కడికి జిల్లా అధికారులు, అక్కడున్నటువంటి మెడికల్ స్టాఫ్, దగ్గరలో ఉన్నటువంటి స్టేషను నుంచి ఫైర్ ఇంజన్సువారు సైన ఉన్నటువంటి అధికారులు వీరంతా వెళ్లారు. ముగ్గురు మంత్రులు, కొంతమంది పెద్దవారు, ఇతర రాజకీయ పార్టీల వారు అక్కడకు వెళ్లి సమాచారం అంతా తెలుసుకున్నారు. దీనిలో ఎంతమంది చనిపోయారనే విషయంలో వివిధ వార్తలు ఉన్నాయి. మాకు ఖచ్చితంగా తెలిసినంతవరకు 47 మంది మరణించినట్లు సమాచారం ఉంది. పత్రికలలో రకరకాలుగా అంకెలు వచ్చాయి. హాస్పిటలులో చేరినటువంటి వారు 14 మంది. ఆ 14 మందిలో 13 గాంధీ హాస్పిటలులో ఉన్నారు. ఒకరు మాత్రం రైల్వే హాస్పిటలుకు షిఫ్ట్ చేయబడ్డారు. ఈ విధమైన పరిస్థితులలో సహజంగా ఆ కుటుంబాలకు సానుభూతి తెలపడమే కాకుండా సహాయం చేయడం, రైల్వే వారితో సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం తగు సహాయం చేస్తుందనే మాట నేను మనవి చేస్తున్నాను. ఇదివరకు ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు ఎక్కడ ఏ విధంగా సహాయం చేసారో చాలా మంది గౌరవసభ్యులకు అనుభవం ఉంది. మన రాష్ట్రంలో 1988 తిరుపతిలో ఒక బస్‌కు యాక్సిడెంటు జరిగి 20 మంది చనిపోయిన విషయం, ఎల్.బి.నగర్ దగ్గర ఒక బస్ యాక్సిడెంట్ జరిగి 16 మంది చనిపోయిన విషయాలు ఉన్నాయి. అప్పుడు కూడా ఆర్.టి.సి. వారు తగిన సహాయం చేయించారు. ఇదివరకు రైల్వేలో ఒక సంఘటన జరిగిందని ఒక గౌరవసభ్యుడు అన్నారు. నిజానికి చాలా జరిగాయి. 1953లో జనగాం దగ్గర చాలా చిన్న నదిపై ఉన్నటువంటి వంతెన ఆ ఒత్తిడికి తట్టుకోలేక పడిపోయింది. సుమారు 250 మంది ఆనాడు చనిపోయినటువంటి విషయం నాకు బాగా తెలుసు. నేను కూడా పోయి చూసాను.

11.50 ఉ॥ అక్కడ కాలిపోయిన డబ్బాను అందరము చూస్తే ఉద్రిక్త వాతావరణం, చిక్కులు వస్తాయనే ఆలోచనతో ఆ కాలిపోయిన కంపార్టుమెంట్‌ను సికింద్రాబాద్ తీసుకుని వచ్చి అక్కడ ఉంచడం జరిగింది. రైల్వే మినిష్టరు గారు కూడా ఈ రోజు ఉదయం

వచ్చినారు. వారితో యిప్పుడే టెలిఫోనులో మాట్లాడాను. వారు కూడా ఈ విషయాలన్నీ చూసి రాష్ట్ర ప్రభుత్వము చేసినటువంటి వివరాలు అన్నీ తెలుసుకుని దానిపైన తగు చర్యలు తీసుకోవడానికి ఆలోచిస్తున్నారు. యిటువంటి విషయాలు అక్కడ జరిగినప్పుడు అనేకమైన వివరాలు వస్తాయి. ఎవరు చేసినారు, ఎందుకు చేసినారు అనే విషయాలు మన ముందుకు వస్తాయి. చాలామంది సభ్యులు ఎక్స్‌ట్రీమిస్ట్‌లు చేసినారని, ఎవరైనా చేసి ఉండవచ్చునని చెప్పారు. ఎవరు అయినా చేసి దురుద్దేశపూర్వకంగా లా అండ్ ఆర్డరు చెడిపోయిందని చూపించడానికి చేసినారని చెప్పినారు. ఏదిఏమైనా నేను ఒక మాట చెబుతున్నాను -- రైల్వే వారి ఎంక్వైరీతో పాటు -- వారు చేసేది చేస్తూ ఉండగా మేము కూడా ఒక జుడిషియల్ ఎంక్వైరీ వేసి ఆ వివరాలన్నీ సమీక్షించి మూడు నెలలలో రిపోర్టు యివ్వాలనే ఆదేశంతో ఒక జుడిషియల్ ఎంక్వైరీ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తున్నదని మనవి చేస్తున్నాను. ఎవరు చేసినారనే విషయాలు తెలుసుకోవాలి. ప్రభుత్వం పట్టించుకోలేదని కొందరు అన్నారు. వారికి సరియైన సమాచారం లేదు. నిజంగా ప్రతి కంపార్టుమెంట్‌కు రక్షణ యివ్వడం సాధ్యము కాదు. అటువంటి అనుమానం ఉన్నప్పుడు మాత్రం పోలీసు సిబ్బందిని కంపార్టుమెంట్లలో పెట్టి పంపించేవారు. కాని యిక్కడ వారు సాధారణ పాసెంజర్సుగా వచ్చి కంపార్టుమెంట్ ఎక్కి డోర్సు క్లోజ్ చేసి యీ పని చేశారు. కాని దీనికి ముందుగా జాగ్రత్త పడడానికి సాధ్యము కాలేదు. చుట్టుప్రక్కల వారు ఎవరైనా చేశారా అనే విషయాలు పూర్తి వివరాలు రావలసి ఉంది. యిప్పటివరకు జరిగిన వీటి వివరాలు తెలియజేశాను. నేను రాజకీయాల్లోకి పో దలచుకోలేదు. It becomes political fiddling which I do not want to do. I only submit that the Government has done all that is possible and necessary. If anything more to do, we will certainly do it. ఎక్స్‌గ్రేషియాకు సంబంధించిన పేమెంట్ విషయంలో కూడా వారితో సంప్రతించి చనిపోయిన వారి విషయములో అందచేయడం జరుగుతుందని, అదే విధముగా దెబ్బలు తిని అవస్థపడే వారికి కూడా తప్పకుండా ఫెసిలిటీస్ అందచేస్తామని నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, అక్కడ ఒక కరపత్రము ఉంది. ఆ కరపత్రము చూస్తూ ఉంటే రాజకీయాలతో సంబంధం లేకుండా అసాంఘిక శక్తులుగా ఉన్నవారు కొంతమంది గ్రామాలలో జరిగిన హత్యలు దగ్గర ఏ పార్టీ ప్రమేయంతోనో కొన్ని కరపత్రాలు యిచ్చినవి ఉంటాయి. యిక్కడ కూడా ఉంది.. అందులో ఏమని ఉందంటే "రిజర్వేషన్లు బుట్టదాఖలా చేసే పాలకవర్గపు కుట్రలో భాగమే సుప్రీం కోర్టు స్టే ఉత్తర్వు" అని ఉంది. దానిపైన ఆ విధంగా ఉందా? ఈ విధంగా ఉందా? యిక్కడ వ్రాసినారా? ఎవరు వ్రాసినారు, వారు వ్రాసినారు? వీరు వ్రాసినారా అనే విషయాలు ఏవి కూడా నిక్కచ్చిగా చెప్పలేము. యిది కూడా జుడిషియల్ ఎంక్వైరీ ముందు పెడతాము. రిజర్వేషన్ల సందర్భంగా రాష్ట్రములో అక్కడ జరుగుతున్నంతగా దక్షిణాది రాష్ట్రాలలో మేము అవలంబిస్తున్న పద్ధతి వలన రిజర్వేషనులలో యిక్కడ కావలసినంత ఎక్కువగా జరగలేదు. మొన్న దురదృష్టవశాత్తూ - ఆ యువకుడు ఆత్మాహుతి చేసుకున్నాడో అది కూడా అతను ఉత్తర భారతానికి వెళ్లినప్పుడు అక్కడ వారి ప్రేరణతో యిక్కడ మేము చేస్తున్నాము, అక్కడ మీరు ఎవరు చేయడం లేదని అంటే ఆయన కూడా యిక్కడ చేశాడు. యిది చాలా దురదృష్టకరమైన విషయం. కొన్ని బస్సులను కాల్చారు. గత రెండు మూడు

మాసాలుగా శాంతిగా జరుగుతూ ఉంటూ యిది జరిగింది. ట్రైన్ ఏక్సిడెంట్ కూడా రిజర్వేషనుకు సంబంధించిన సమస్యపై చేశారా? ఏ సమస్యపై చేశారు అనే విషయం నేను యిప్పుడు నిక్కచ్చిగా చెప్పలేను. ప్రో రిజర్వేషను వారు చేశారు, ఏంటీ రిజర్వేషను వారు చేశారా? ఈ ఇన్సిడెంట్‌కు ఎవరికి సంబంధం ఉంది అనే మాట సభకు చెప్పడానికి సాధ్యము కాలేదు. అందువలన అధ్యక్షా, ఈ విషయాలన్నీ చెబుతూ గౌరవ సభ్యులు ఏమి చర్యలు తీసుకోవాలని చెప్పినారో, వారు యిచ్చిన సలహాలు, సూచనలు విషయంలో మేము ఆలోచన చేస్తాము. రాష్ట్ర ప్రభుత్వము చేయవలసినదంతా చేస్తూ తగిన సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నాలు చేస్తుందని మనవి చేస్తున్నాను. నేను సంతాప తీర్మానాన్ని తమరి అనుమతితో హౌస్ ముందు పెడుతున్నాను. అసెంబ్లీలోని సభ్యులు అందరిపక్షాన మీ అనుమతితో నేను ఈ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను.

శ్రీ యం. ఓంకార్ :- మీరు జుడిషియల్ ఎంక్వైరీ వేస్తున్నారు. యిది చేసినది ఖచ్చితంగా నక్సలైట్సే. అక్కడ పరిస్థితి ఎలాగు ఉందంటే శాసనసభలో నక్సలైట్లు సాగిస్తున్న ఘోరాలు ఖండించలేని భయానక పరిస్థితిలో పడ్డారు. మా పార్టీ కార్యకర్తలు మా ముందుకు వచ్చి చెప్పడానికి భయపడుతున్నారు. తిరిగే పరిస్థితి లేదు. యిండ్లలో బయటకు తిరిగే పరిస్థితి లేదు. మీరు రాజ్యాన్ని వారికి అప్పగించారు. యిది తీవ్రమైన విషయం..

మిస్టర్ స్పీకర్ :- సభా నాయకుడు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెడతారు.

Sri Ch. Vidyasagar Rao :- Sir, I have got one point..

Mr. Speaker :- Mr. Vidyasagar Rao, దయచేసి కూర్చోండి. చాలా టైము అయింది I have given lot of time with patience.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- క్లారిఫికేషను యివ్వండి.

Mr. Speaker :- We have suspended the business of the House. Please cooperate with me. Every-body wants to speak.

Sri Ch. Vidyasagar Rao :- Sir, only one clarification. Please permit me.

Mr. Speaker :- All right. ఏమిటి మీ క్లారిఫికేషను.

Sri Ch. Vidyasagar Rao :- The State and Central Government have constituted a Committee...

(Interruptions)

You have not given me time even to express my views...

మిస్టర్ స్పీకర్ :- మూడు గంటలు చర్చించిన తర్వాతకూడా మీరు అట్లాగే అంటారేమిటండి?

Sri. Ch. Vidyasagar Rao :- This is unfair on your part. You have taken time to speak, but ultimately you say in the last sentence, "You have not given me time." I am pained. I request the Chief Minister to move the motion.

డా. యం. చెన్నారెడ్డి :- అదే మనవి చేస్తున్నాను. నక్సలైట్లు అనే పదము అనడానికి భయపడుతున్నారని చెబుతున్నారు. ఎంతో గంభీరంగా మాట్లాడినా, ఎంతో పోరాటము చేసిన ఈ మహానుభావుడు ఈ విధంగా మాట్లాడడం సరియైనది కాదని మనవి చేస్తున్నాను. ఈనాడు ఈ సంతాప తీర్మానాన్ని మీ ముందు ప్రవేశపెడుతున్నాను.

"The Andhra Pradesh Legislative Assembly expresses its deep shock over the gruesome and tragic accident of the bogies of the Kakatiya Fast passenger at Charlapalli last evening. The House with profound sorrow and deep regret noted that 47 lives have lost and several passengers have injured. The House unanimously condemns the ghastly act of the miscreants and conveys its condolence to the bereaved families who lost their lives in the tragedy"

Mr. Speaker :- I hope the resolution is adopted. To give respect to the souls, let us rise and observe silence for two minutes.

(All the members stood and observed two minutes silence)

Now the House is adjourned to meet again to-day at **4-00 p.m.**

(The House then adjourned at 12-00 noon to meet again at 4-00 p.m)

సభ తిరిగి సాయంత్రం 4-05 గం॥లకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్షస్థానములో ఉన్నారు)

ప్రకటన :

ప్రశ్నలు - సమాధానములు

Mr. Speaker :- Answer to all S.N.Q. as are deemed to have been laid on the Table of the House.

నెం. 1919

సర్వశ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి ; ఎన్. వరదరాజుల రెడ్డి, బి. నారాయణ రెడ్డి :- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) నల్గొండ. భువనగిరి. సూర్యాపేట డివిజనులలోని డివిజను ఇంజనీర్లు 1987-88, 1988-89 సంవత్సరాలలో ట్రాన్సుఫార్మరును మరమ్మత్తు చేయడంలో రూ. 45 లక్షల మేరకు నిధులను దుర్వినియోగపరిచిన మాట వాస్తవమేనా:

(బి) ఈ విషయమై ఇంతవరకు తీసుకున్న చర్య ఏమిటి:

(సి) ఆ ముగ్గురు డివిజనలు ఇంజనీర్లలో ఒక ఇంజనీరు ఒకే రోజున ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మత్తుల కోసం లక్షల రూపాయల మొత్తాన్ని డ్రా చేసిన మాట కూడా వాస్తవమేనా:

(డి) ఆయనను సూపరింటెండింగ్ ఇంజనీరుగా ప్రమోట్ చేసిన మాట కూడా వాస్తవమేనా?

సమాధానం

(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) లేదండీ.

(డి) నల్గొండ జిల్లాలో డివిజనల్ ఇంజనీర్లుగా పనిచేసిన ఈ ముగ్గురు డివిజనల్ ఇంజనీర్లలో ఒకరు చీఫ్ ఇంజనీరుగాను, మరొకరు సూపరింటెండిగ్ ఇంజనీరుగాను పనిచేస్తున్నారు

నెం. 525.

సర్వశ్రీ పి. అశోక గజపతిరాజు. కె. విద్యాధరరావు, ఎ. మాధవరెడ్డి, వి. చందర్ రావు, ఎం. రఘుమారెడ్డి :- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) రాష్ట్రంలోని యువకులకు ఇతర దేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వాగ్దానం చేస్తూ కొంతమంది వ్యక్తులు, ఉద్యోగాలు పొందగోరే పెక్కు మందిని మోసపుచ్చుతూ. వారి దయనీయ స్థితిని ఆసరాగా తీసుకొని సొమ్ము చేసుకొంటున్న విషయం నిజమేనా:

(బి) అయితే, అటువంటి దోపిడీని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటి?

(ఎ) అవునండి.

(బి) బాధితుల నుండి అందిన నిర్ధిష్ట ఆరోపణలపై కేసులను నమోదు చేయడమవుతున్నది. నిందితులను అరెస్టు చేసి ఛార్జిషీటులను దాఖలు చేయడమవుతున్నది.

నెం. 2380.

సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి, పి. రామయ్య, వి. వెంకటేశ్వరరావు :- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

(ఎ) అనేక గ్రామాలలో గృహ నిర్మాణం నిమిత్తం కొనుగోలు చేసిన పట్టా భూములను గ్రామ కంఠం భూములుగా మార్చలేదనే విషయం నిజమేనా :

(బి) రోడ్లు, భవనాలు, పాఠశాలలు మొదలగు వాటి కోసం స్వాధీనం చేసుకొన్న భూములను గుర్తించడానికి, పట్టాలను రద్దు చేయడానికి సర్వే నిర్వహిస్తారా:

(సి) అయితే, ఆ పనిని ఎప్పుడు చేపట్టి పూర్తి చేస్తారు ?

సమాధానం

(ఎ) అవునండి.

(బి) ప్రత్యేక సర్వే ఏదీ అవసరం లేదు భూసేకరణ నిమిత్తం తయారుచేసిన సర్వే సబ్-డివిజను రికార్డు రెవిన్యూ అకౌంట్లలో అమలుకు సరిపోతుంది. ఆ తరువాత పట్టా భూమి ప్రభుత్వ భూమిగా మారుతుంది.

(సి) పై 'బి' లోని సమాధానం దృష్ట్యా ఈ ప్రశ్నకు తావులేదు.

నెం. 1708-ఎం

సర్వశ్రీ ఎమ్.వి. కృష్ణయ్య, వి. పురుషోత్తంరావ్, ఎం. జానకిరామ్ :- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ అభివృద్ధి సంస్థ "ఎన్‌రిచ్", "మేస్" వంటి సంస్థలను ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థలో విలీనం చేయాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా:

(బి) అయితే, వాటిని ఎప్పుడు విలీనం చేస్తారు ?

సమాధానం

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

నెం. 1724

సర్వశ్రీ ఎస్.వి. కృష్ణారావు, పి. ఇంద్రారెడ్డి, ఎ. మాధవరెడ్డి, జి. ముద్దుకృష్ణమ నాయుడు, సి.హెచ్. రామచంద్రరావు :- దేవాదాయశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

(ఎ) విద్యుత్ సరఫరా అందుబాటులో వున్న గ్రామాల్లో కూడా రాష్ట్రంలోని చాలా దేవాలయాలు విద్యుదీకరింపబడని విషయము వాస్తవమేనా :

(బి) అయినచో అట్టి దేవాలయాలను ప్రభుత్వ ఖర్చుతో విద్యుదీకరణ చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

సమాధానం

(ఎ) అవునండి.

(బి) లేదండి.

నెం. 2443

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :- గౌరవనీయులైన రోడ్లు-భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) ట్రాఫిక్ రద్దీ పెరగడంతో నెల్లూరు దగ్గర పెన్నా నదిపై రెండవ రోడ్డు వంతెనను నిర్మించే ప్రతిపాదనేమైనా వున్నదా :

(బి) అయితే, అది ఎప్పుడు కార్యరూపం ధరిస్తుంది ?

సమాధానం

(ఎ) అవునండి.

(బి) సర్వే, పరిశీలన, భూసేకరణ వంటి పనులు పూర్తయిన తరువాత నెల్లూరు పట్టణంలో బైపాసు రోడ్డుతో పాటు వంతెన నిర్మాణం పనిని కూడా చేపట్టడం జరుగుతుంది. ఆ పనులు ప్రస్తుతం చురుకుగా కొనసాగుతున్నాయి. ఇందుకు సంబంధించి వివరణాత్మకమైన అంచనాను కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన తరువాత ఈ పనిని చేపట్టడం జరుగుతుంది

నెం. 1667.

శ్రీ ఎం.వి. మైసూరా రెడ్డి :- గౌరవనీయులైన ఆర్థిక. విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ?

(ఎ) శాసనసభ, పార్లమెంటు, ముఖ్యమంత్రులను కించపరచే విధంగా ఇంటర్వ్యూయట్ సివిక్స్ - 2వ భాగంలో కొన్ని వ్రాతలు ఉన్నాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందా ;

(బి) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి?

సమాధానం

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

నెం. 1705-డి

సర్వశ్రీ బి. వేదవ్యాస్, జె. రంగనాయకులు, పి. సుధీర్‌కుమార్ :- గౌరవనీయులైన సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

(ఎ) ప్రపంచబ్యాంకు సహాయమున్నట్టి గ్రామీణ స్టోరేజి ప్రాజెక్టు అమలులో పెద్ద ఎత్తున అవినీతికి, సార్వజనిక నిధుల దుర్వినియోగానికి సంబంధించి 29 మంది శాసనసభ్యులు ముఖ్యమంత్రిగారికి, సహకార శాఖ మంత్రిగారికి మెమొరాండాన్ని సమర్పించిన మాట నిజమేనా:

(బి) అయితే అందుకు సంబంధించి తీసుకొన్న చర్య ఏమిటి?

సమాధానం

(ఎ) అవునండి.

(బి) సదరు పనులను చేపట్టడంలో జరిగిన తప్పుడు పనులకు బాధ్యులని కనుగొన్న అధికారులపై నిఘా, అమలు శాఖ డైరెక్టరు జనరలు సిఫారసులననుసరించి ఈ విషయంలో చర్యను ఇప్పటికే ప్రారంభించడమైంది. 1963, ఆంధ్రప్రదేశ్ (సి.సి.ఎ) నియమావళిలోని 19 (2) (ఎ) నియమం క్రింద నియమితులైన విచారణాధికారుల నుండి నివేదికలు అందవలసి వున్నాయి. కొంతమంది అధికారులకు సంబంధించి అవినీతి నిరోధక శాఖకు కూడ రెగ్యులరు విచారణను అప్పగించడం జరిగింది. ఈ నివేదిక కూడ అందవలసి వుంది.

నెం. 2471

సర్వశ్రీ పి. నాగేశ్వరరావు, డి. చినమల్లయ్య, మహ్మద్ రజబ్ అలి, సి. విరల్ రెడ్డి, వి. నారాయణరావు :- గౌరవనీయులైన పాడిపరిశ్రమాభివృద్ధి, "లిడ్‌క్యాప్" శాఖల మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) ఆంధ్రప్రదేశ్‌లో తోళ్ల పరిశ్రమాభివృద్ధి సంస్థ రూ. 2.00 కోట్ల విలువ గల నాసిరకం కానవాస్ గుడ్డను, ఇతర చర్మ సంబంధమైన సరకులను కొనుగోలు చేయడంలో అవకతవకలు, నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపిస్తూ "ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సేవా సంఘం" ముఖ్యమంత్రికి 26-4-1990 తేదీన ఒక మెమొరాండంను సమర్పించిన విషయం వాస్తవమేనా;

(బి) అయితే, ఈ విషయంలో ఏమి చర్య తీసుకొన్నారు;

(సి) లిడ్‌క్యాప్‌లో జరిగిన అవినీతి, నిధుల దుర్వినియోగం, అధికార దుర్వినియోగం, ద్రవ్య దుర్వినియోగం విషయంలో విచారణ జరపడానికి ఏర్పాటయిన సభా సంఘం సిఫారసుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటి?

సమాధానం

(ఎ) ఈ శాఖకు మెమొరాండం అందలేదు. అయితే, 1988-89లో రూ. 3.62 లక్షల విలువలగల 28,773 మీటర్ల కానవాస్ గుడ్డను, 1989-90లో రూ. 1.43 లక్షల విలువ గల 8,940 మీటర్ల కానవాస్ గుడ్డను లిడ్‌క్యాప్ కొనుగోలు చేసింది. 1988-89లో రూ. 5.25 లక్షల విలువచేసే, 1989-90లో రూ. 19.73 లక్షల విలువచేసే చర్మంతో తయారైన వస్తువులను కొనుగోలు చేసింది. ఈ విధంగా కొనుగోలు చేసిన వస్తువుల నాణ్యత విషయానికి సంబంధించి ఫిర్యాదులు ఏమి అందలేదు.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) నిధుల దుర్వినియోగానికి సంబంధించిన కేసుల విషయంలో సభాసంఘం చేసిన సిఫారసులపై లిడ్‌క్యాప్ చర్య తీసుకొంటున్నది. లిడ్‌క్యాప్ ఉద్యోగులు పాల్పడిన రూ. 5.44 లక్షల మొత్తం దుర్వినియోగం నుండి లిడ్‌క్యాప్ సంస్థ ఇంతవరకు రూ. 0.85 లక్షల మొత్తాన్ని వసూలు చేసింది. నిధుల దుర్వినియోగం కేసులను పరిష్కరించి, తదుపరి చర్యలు

తీసుకోవడానికి "లిడ్‌క్యాప్ సంస్థ" అనుభవం గల ఒక రెవిన్యూ అధికారి సేవలను ఇదివరకే కోరింది.

నెం. 2104

శ్రీ టి. రాజేశ్వరరావు :- గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఎక్సైజు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(ఎ) వరంగల్లు జిల్లాలో కోట్లాది రూపాయలు విలువ చేసే గంజాయిని పండిస్తున్న మాట వాస్తవమేనా ;

(బి) అయితే, గత మూడు సంవత్సరాలుగా ఏ మేరకు గంజాయిని స్వాధీనం చేసుకొన్నారు. అందుకు బాధ్యులైన వారిపై తీసుకొన్న చర్య ఏమిటి:

(సి) అక్రమ గంజాయి సాగును నిరోధించడానికి గాను పోలీసు, ఎక్సైజు, రెవిన్యూ అధికారులు తీసుకొంటున్న చర్యల మధ్య సమన్వయం కుదిర్చేందుకు సమగ్ర చట్టాన్ని ఒకదానిని తీసుకువచ్చే ప్రతిపాదనేమైనా వున్నదా ?

సమాధానం

(ఎ) అవునండి.

(బి) వరంగల్లు జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా స్వాధీనం చేసుకొని నాశనం చేసిన గంజాయి పరిమాణం వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

సంవత్సరం	ఎండు గంజాయి (కిలో గ్రాములలో)	స్వాధీనం చేసుకుని నాశనం చేసి గంజాయి మొక్కలు	స్వాధీనం విలువ (రూపాయిలలో)
1987-88	1975	4,66,190	48,59,400
1988-89	1473	9,73,733	98,94,630
1989-90	1501	10,75,373	1,09,03,830
	4949	25,15,296	2,56,57,860

చాలా కేసులలో ఛార్జిషీటులను సంబంధిత న్యాయస్థానాలలో దాఖలు చేశారు. న్యాయస్థానాలలో అవి విచారణలో వున్నాయి.

(సి) లేదండి.

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు వ్రాత పూర్వక సమాధానములు

List of Questions for Written Answers

Custody of Rowdy Sheeters And Anti-Social Elements

207 -

150 Q-**Sri Y.Ramakrishnudu:-** Will the Chief Minister be pleased to state:

Number of rowdisheeters and anti social elements who were taken into custody by the police before the General elections of 1989 in the twin cities as well as in other parts of the State i.e., District-wise.

A-Information furnished as follows:-

		Anti Social elements.	Rowdy Sheeters
1.	Cuddapah Dist.	120	..
2.	East Godavari District	3	6
3.	Kurnool Dist.	6	..
4.	Mahaboob Nagar District	18	..
5.	Nizambad Dist.	27	..
6.	Prakasham Dist.	..	12
7.	Visakhapatnam City	..	4
8.	Hyderabad City		266
	Other Districts.	Nil	Nil

TAKE OVER OF LANDS IN CHALLAPALLI VILLAGE

208 -

934 Q-**Sri S.Satyanarayana Rao:-** Will the Chief Minister be pleased to state:

(a) whether it s a fact that there is an extent of Ac.300-00 of wet land near Challapalli in Challapalli Mandal which is a part of Challapalli Zamindari Celling Land;

(b) whether there is any proposal to allot an extent of ac.100.00 out of Ac.300-00 to Central Agricultural Research Department for Aparala Research Station;

(c) if so, whether the said extent of Ac. 100.00 was handed over to Bhumi Vyvasayakashetram; and

(d) if not, when it will going to be handed over?

A. (a) An extent of Ac. 227 .05 cents was taken possesion in Challapalli (V) from M/s Challapalli Sugars Ltd.

(b) an extent of AC. 77.45 was ordered to be leased out in favour of Andhra Pradesh Agricultural University for establishment of Rice Fallows Pulses Reasearch Station Challaplli.

(c) and (d) The land has not yet been handed over due to non-completion of certain formalities.

REMOVAL OF BAN ON ASSIGNMENTS OF LANDS

209

1899 Q - **Smt. G. Aruna, Sarvasri D. Narasaiah, C. Ramchandra Reddy G. Geddanna, P. Nageswara Rao, C. Vittal Reddy and V. Narayana Rao :-** Will the Cheif Minister be pleased state :

(a) whether it is a fact that the Collector's Conference held on 7th March, 19990 has recommended to lift the ban on assigning the Government lands Which are within 2 K.Ms. of Major Panchayats, Municipalities and from the Local Headquarters of Mandals : and

(b) if so, the action taken by the government thereon?

A: (a) the Collector's Conference has recommended that the ban imposed on assignment of land within 2 K.M.s of Mandal Headquarters should be removed. As regards Municipal twon and Distrcit Head quarters there has been no recommendation.

(b) The Government after consideration of this recommendation issued orders among others lifting the ban imposed on Government lands at Mandal Headquarters and witihin 2 K.Ms from their periphery.

VALIDATION OF UNREGISTERED SALES

210 -

2281 Q - **Sarvasri Ch. Vidyasagar Rao, B. Balreddy, N. Chandrababu Naidu and L.B. Dukku :-** Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that Sri Kothapalli Ramachandra Reddy Pulimamidi Village of Ranga Reddy District managed to validate 17 unregistered sales according to proceedings of Joint Collector No. 84/5400/ 89 dt 11.9.1989;

(b) whether it is a also fact that in the temple records 234 acres of temple land was shown as leased for over 20 years in the name of his son; and

(c) if so, whether the Government director the C.BI. to fil and F.I.R. both for criminal Violations of Land Reforms Laws fraud and cheating?

A.- (a) It has been reported that (17) unregistered sales were validated Under Section 50-B of Andhra Pradesh (T.A) Tenancy and Agricultrural land Act 1950 by the then Tahsildar, Ibrahimpatnam. subsequently the Joint Collector by his order dated 11.9.1989 cancelled the validation of unregistered sales. The affected persons preferred Revision W.P.s before the High Court of Judicature and obtained orders suspending the operation of the orders. passed by the Joint collectors on 11.9.1989 and maintaining Status quo.

(b) the following lands standin the name of Sree Venkateshwara swamy Temple, situated at Pulimamidi (v) as per chowfasala of 1952-53

Sy. No.	Act. Gts
109	17.00
110	17.28
111	15.29
112	14.01
113	14.28
114	18.19
115	19.15
116	88.08
Total :	205.18

It has been reported that it is not correct to say that the temple lands were leased to the son of Sri K. Ramachandra Reddy for a period of 20 years as there is no record.

(c) when the lands are not leased out, this does not arise.

CYCLONE SHELTERS IN VILLAGES

211 -

2320 - Q - **Sri V. Rambhupal Chowdary :-** Will the Chief Minister be pleased to State :

(a) Whether it is a fact that the Government is going to construct Cyclone Shelters in each village in the State; and

(b) if so, the place selected for the same and the time by which they will be completed ?

A:- (a) No Sir.

(b) Does not arise.

EMPLOYEES IN VISAKHAPATNAM STEEL PLANT

212 -

2390 Q - **Sri Paladugu Venkata Rao :-** Will the Chief Minister be pleased to State .

(a) the category - wise number of employees working in Visakhapatnam Steel Plant as on 31-31990.

(b) the number of local people therein both in Technical and non-Technical line;

(c) whether all the displaced persons were provided with employment : and

(d) if so, their number .

A:- (a)

Exectuives	1875
Non-executives	9991
Total :	11,866

(b) Technical 4429

Non-Technical 5496

Total : 9925

(c) No, Sir

(d) No. of displaced persons registered at sub- employment Exchange Viskhapatnam as on 31-3-90 is 12,286

No. of displaced persons Selected as on 31-3-90 4,429

No of displaced persons remain on the Live Register as on 31.3.90 7,857

By 31.7.90, the number of displaced persons employed has arisen to 5007 persons

REGULARISATION OF N.M.RS. IN T.T.D.

213 -

1493 Q - **Sri P. Penchalaiah :-** Will the Minister for Endowments be pleased to state :

(a) whether the Goverment have issued an order last year that there is no need to follow the rule of reservation in case of regularisation of N.M.R.s in Tirumala Tirupati Devastanams; and

(b) if so, the particulars thereof ?

A.- (a) No, Sir,

(b) Does not arise

వచ్చాడా, ఎద్దు మీద వచ్చాడా, మనిషి మీద వచ్చాడా అనేది చెపుతారు. ఆ వచ్చిన ఏడు ఎవరి మీద వచ్చాడో వారంతా దెబ్బ తింటారు, సర్వనాశనము అవుతారు అనేది ఉంది. ఆ ఉన్న పద్ధతి ప్రకారం ఈ ప్రభుత్వం ప్రజల మీద వచ్చిందని ఎందుకంటే ఇది ముఖ్యమంత్రిగారు ప్రమాణం చేసి, మరుసటి రోజు ఢిల్లీకి పోతూ బియ్యం పని పడతాను అన్నారు. సబ్సిడీ తీసేస్తాను అన్నారు. అనుకుంటూ ఢిల్లీకి పోయి మంత్రివర్గములో ఎవరిని పెట్టాలంటూ అడిగిరావడం ఆవేళ మొదలు పెడితే ఈ బియ్యం విషయం ఎట్లా ఊడబీకాలనే ఆలోచన నుంచి ఇప్పటికి ప్రభుత్వం తేరుకోలేదు. రోజూ ఇదే పని. ఆవేశ తీసేస్తాము అన్నారు. తరువాత లేదు లేదు మేము తీసివేయం అన్నారు. తరువాత వచ్చి బోగస్ కార్డ్ అన్నారు. రెండు లక్షల కార్డ్ ఊడబీకేమన్నారు. అవి తీసేసే వరకు వారి సభ్యులలోనే కలకలం బయలు దేరాక అవి లక్ష వరకు పరిమితం అన్నారు. ఆ తరువాత 10 ల క్షల కార్డ్ వరకు రద్దు చేశారు. అప్పటి వరకు సంతృప్తి కాలేదు. 25 శాతం గోధుమలు అన్నారు, ధర పెంచుతాము అన్నారు. ఆఖరుకు ఇవన్నీ చేసి తెనాలి రామలింగని పిల్లిలాగ ఎవరైతే జనం తీసుకొనే వారు ఉన్నారో వారంతట వారే పోయేటట్లుగా చేద్దాము అనే ఆలోచన చేసి పామ్మనలేక పాగపెట్టినట్లు ఈ రోజు దీనివల్ల, ఈ సమస్య వల్ల అసలు ఈ ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం అంటూ ఏమైనా ఉందా అనిపిస్తోంది. మీరు ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసిన తరువాత రోజూ ఎమ్. ఎల్.ఏల సమావేశం ఏర్పాటు చేసి లెజిస్లేచర్ పార్టీ మీటింగులో మీరు చెప్పండి. అని అడగడములో ఏమైనా అర్థం ఉందా? మీరు ఇదివరకు ఓట్లనాడు మీరు ఎన్నికల ప్రణాళికలో ఆమాట చెప్పారు. మళ్ళా చర్చించడానికి వీలు లేదు. రెండవది వారు తెల్లారి మండలాలు రద్దు చేస్తామన్నారు. ఆ తరువాత అసలు పటేల్, పట్వారీ మళ్లా తీసుకు వచ్చి పెడతామన్నారు. అసలు మొత్తం ప్రజా వ్యతిరేకమైనవి తప్ప ప్రజలకు అనుకూలంగా ఒక్కటి కూడా వేయడానికి సిద్ధముగా లేరు. ప్రజలకు అనుకూలమైంది ఒక్కటి ఏమి చేశారో చెప్పమని నేను రోశయ్యగారిని అడుగుతున్నాను. అయ్యా, మీరు నీటి తీరువను మాఫ్ చేస్తాము. తెలుగు దేశం ప్రభుత్వం ఇట్లా చేసింది అనే మాట ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేస్తే నీటితీరువ మాఫీ చేయడం దేవుడెరుగు కాని వాలుగేళ్లది వారు బాకీ పెట్టింది కూడా గోళ్లుడగొట్టి వసూలు చేసే దీనికి మీరు పూను కున్నారు. ఇది ప్రజా వ్యతిరేకమా, లేక ప్రజా అనుకూలమా దయచేసి చెప్పమని అడుగుతున్నాను. అట్లాగే మన రోశయ్యగారు రోజూ చెప్పేవారు - తెలుగు దేశం ప్రభుత్వంలో రోజూ అమావాస్య కాడికి వచ్చింది ఇక చూడండి రోజూ పున్నమి వెలుగు తెస్తామని చెప్పారు. ఈ పౌర్ణమి నిండు పౌర్ణమి ఎప్పుడా అని మేము చూస్తూ ఉంటే ఆ పౌర్ణమి ఏమో కాని ఈ విద్యుచ్ఛక్తిని ప్రైవేటు వారికి ఇచ్చి మా బ్రతుకు మొత్తం చీకటికాడికి తయారు చేశారు ఇప్పుడు. అధ్యక్షా, ప్రైవేటు వారికి కరంటు అప్పచెబితే ప్రజల బ్రతుకే చీకటి అయ్యే ప్రమాదం ఉందని చెప్పి ప్రబుత్వానికి మనవి చేస్తున్నాను ఎందుకంటే వారు చెప్పిన ధరకే కొనుక్కోవలి. ఏ మాత్రం దయాదాక్షిణ్యం వారికి అక్కరలేదు. ఎలక్ట్రిసిటీ బోర్డు వారు ఇస్తాను అన్న ప్రామినెస్ నిర్వహించలేక వారు ప్రైవేటు వారికి అమ్ముకోవలసిన దుర్గతి పడుతుంది. అట్లాగే కొత్తవారికి ఉపాధి కల్పిస్తాము అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి నిజమే అని మేము అనుకుంటే నిన్న కాక మొన్నటి మంత్రి

రామజోగయ్యగారు శెలవిచ్చారు. ఎట్లా అంటే రు. 10 వేల లోపల మాత్రమే మేము గ్యారంటీ అడగము మిగతా వాటికి గ్యారంటీ అడుగుతాము అన్నారు. ఇది ఎట్లా ఉంది అంటే 20 శాతం మేము మార్జిన్ మనీ ఇస్తాము. మిగతా 80 శాతం ఎక్కడయినా తెచ్చుకోండి అంటే ఇది ఎట్లా ఉంది అంటే జట్కాకు - గుర్రం బండికి ముందు పచ్చగడ్డి కట్టి వేలాడదీస్తే అది దొరకుతుందని అందుకుందామని గుర్రం ఉరికి ఉరికి దాని తాడు తెగినట్లుగా ఉంది ఈ నిరుద్యోగుల యొక్క పరిస్థితి. అందుకని వారు ఎంత ఉరికినా అందట్లేదు ఈ 80 శాతం. గ్యారంటీ ఇచ్చే నాధుడు లేడు. ఇది దొరకడం లేదని వారు ఇటువంటి పరిస్థితిలో ఉంటే ఒక వైపున వారు ఇది ఎట్లా పెట్టేదంటే ఇప్పిటికే సుమారు లక్షకు పైన రాష్ట్రములో చిన్న సన్నకారు, అట్లాగే హరిజన, గిరిజన తదితర బలహీన వర్గాల వారికి కరంట్ మంజూరు కాక మరి బావులు ఇచ్చి పంప్స్ ఇచ్చి, ఇలా రకరకాలుగా ఇచ్చిన వారి బ్రతుకు ఎట్లా ఉంది అంటే వారు బ్రతకడానికి ప్రక్కనే ఉన్నటువంటి స్థంభం నుంచి కరంట్ తీసుకుంటే ఇర్రెగ్యులర్ కరంట్ పేరు మీద ఊడబీకేస్తున్నారు. లక్ష మంది పేదలకు ఆరున్న వేలు చొప్పున ఇస్తే తప్ప ఇవ్వం పొమ్మంటున్నారు. మరి అటువంటిది లక్ష మంది ఉపాధి కోల్పోయారు ఆ లక్షమంది కుటుంబాల ఉపాధి పోగొడితే కొత్తగా మీరు ఉపాధి కల్పిస్తామంటే నన్ను ఎట్లా నమ్మమంటారో దయచేసి చెప్పమని సవినయంగా మనవి చేస్తున్నాను. అట్లాగే కనీసం అట్లాంటి పేదవారికి ఈ సంవత్సరం రెగ్యులరైజ్ చేయండి. మీరు జరిమానా రు. 1500 వేస్తే దానిని భరించడమే వారి తాతలు దిగి తద్దినం చేతి వస్తోంది. మోటారు తెచ్చుకోడానికి రు 10 వేలు తల తాకట్టు పెట్టి ఖర్చు పెడితే ఈవేళ వారిని రు. 6,500 తెమ్మంటే ఎక్కడ తెస్తారు? అధ్యక్షా, ఇది కూడా పెద్ద సమస్య అట్లాగే ఇరిగేషన్ కాడికి వస్తే మేము అన్నింటికి - కరంటుకు ఇరిగేషన్‌కు బ్రహ్మాండముగా కేటాయించామని చెప్పారు. కరంటు ప్రైవేటు వారి పాలవుతోంది. అట్లాగే ఇదివరకు కేంద్ర ప్రభుత్వం వారికి అనుమతించలేదు. బొగ్గు ఇవ్వమంటే బొగ్గు కేటాయించలేదు. ఎట్లాంటిది ఇవ్వలేదు. తీరా అవన్నీ ఆలోచన చేసి గేన్ ఇస్తాము. బొగ్గు ఇస్తాము అని చెప్పి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిన తరువాత ప్రైవేటు వారికి ఇవ్వడానికి సిద్ధమయ్యారు. అదే విధంగా ఇక్కడ శ్రీశైలం ఎడమగట్టు కొలువకు రు. 100 కోట్లు బడ్జెట్‌లో చూపించారు. రూ. 5 కోట్లు కేటాయించి అది ఖర్చు పెట్టకండి వాపస్ పంపించండి నాయనా అని చెప్పి ఇన్సెంటివ్స్ ఇచ్చినటువంటి ప్రభుత్వం ఇరిగేషన్ బ్రహ్మాండంగా సాగిస్తున్నామని చెప్పి నన్ను నమ్మమంటే ఎట్లా నమ్మాలో అర్థం కావడం లేదు. అట్లాగే పోచంపాడు ప్రాజెక్టు రెండవ దశకు అన్ని క్లియరెన్సులు వచ్చాయి. ఆనాటి నుంచి ఈనాటి దాకా మెత్తుకుంటున్నాము. రోశయ్య గారికి చెప్పాము. అయ్యా, తెలంగాణాలో కరువు జిల్లాలు ఉన్నాయి. కరువు ప్రాంతాలను దయతో చూడండి అంటే 50 పైసలు కూడా కేటాయించలేదు. మరి ఎక్కడ మీరు పెట్టదలచుకున్నారు ఇరిగేషన్‌కు అదనంగా అని నేను అడుగుతున్నాను. అందుకని ఈ ఇరిగేషన్‌కు కూడా నిన్ననే నాగార్జున సాగర్‌కుడి, ఎడమ కాలవల పరిస్థితి కాలవ చివరకు నీరు అందడం లేదు కనీసం సప్లిమెంటేషన్ స్కీమ్స్ అయినా పూర్తి చేసి చివరిదాకా నీరు అందించండని అడిగాము. ఈవేళ నల్లగొండ జిల్లాలోని మీడియమ్ ప్రాజక్టు, మూసి ప్రాజక్టు ఉంటే ఉన్న తట్టు కొట్టుకు

పోయాయి. ఇప్పుడు ఉన్నకాడికి నీళ్ళు వెళ్ళి పోయాయి మళ్ళీ నీళ్ళు నింపాలి అంటే నింపితే ఆ గేట్లు ఉండవు. మేము నింపము అంటే మరి నింపక పోతే పైరు ఎట్లా అంటే అన్ని ఎకరాలకు ఇవ్వం కొన్ని ఎకరాలకే ఇస్తాము అనేటటువంటి స్థాయిలోకి వచ్చింది ఇటువంటి దుర్దశలో ఉన్నాము.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

4.40 సా॥ ఇక గృహనిర్మాణం విషయానికి వస్తే రోశయ్యగారు చెప్పారు. మేము అన్నీఆపుచేయడం లేదు, కొన్ని మాత్రమే ఆపు చేశామని చెప్పారు. ఏది ఆపుచేయలేదో మాకు తెలియదు కాని అక్కడ మాత్రం అన్నీ ఆపుచేశారు. మేము ప్రత్యక్షంగా చూస్తున్నాం. అందువల్ల మీరు ఏవి ఆపుచేయమన్నారో ఏవి ఆపుచేయవద్దన్నారో వ్రాత పూర్వకంగా మాకు ఇవ్వండి. ' నాదన్న నాకు విట్టు రాజన్న దేవుడో' అంటే అదివరకు కట్టుకొన్న ఇళ్లను కూడా ఆపుచేయండి అంటే ఎంతవరకు న్యాయం? గత ప్రభుత్వం లక్షా 40 వేల ఇళ్ళు కట్టిస్తామంటే మీరు 70 వేల ఇళ్ళు అన్నారు. గతంలో వున్నవారు డబ్బు లేకుండా ఇళ్ళు మంజూరు చేసి ఉండవచ్చు. డబ్బు లేకుండా ఇళ్ళు మంజూరు చేసినందుకు ఆయనను ఒక్కసారికాదు, పది మాటలు అన్నారు. కాని బెనిఫిషరీ అయితే తప్ప చేయలేదు కదా? వాడు పునాది కట్టుకొని గోడలు లేపుకొన్న తరువాత నిర్మాణం ఆపివేయమని చెప్పడంలో అర్థం ఏమిటి? దానికి సంబంధించిన క్లియరెన్స్ ఇన్స్ట్రక్షన్స్ ఏమి ఇచ్చారో మొత్తం సభముందు పెట్టాలని కోరుతున్నాను. తమరు కూడా ప్రభుత్వాన్ని ఇన్సిస్ట్ చేసి సభముందు పెట్టించాలని కోరుతున్నాను. ఇక విద్యా విషయానికి వస్తే ఆ చక్కదనం చూస్తున్నాం. శివాలయం, వైష్ణవాలయం కాడ వున్నాం. ఎందుకంటే పోసుట్లన్నీ ఖాళీగా ఉన్నాయి. ఈవేళ రాజ్యాంగనిత్యా ప్రాథమిక విద్య గరవడం ప్రభుత్వ బాధ్యత 5 -14 సంవత్సరాల మధ్య వయసుగల పిల్లలకు విద్య గరపవలసిన బాధ్యత ఒకవైపు ప్రభుత్వంపై ఉంటే, మరో వైపు బళ్లు, ఖాలీ అవుతున్నాయి. ఎందుకంటే చదువు చెప్పడానికి పంతుళ్లు లేరు, కూర్చునేందుకు బిల్డింగ్ లేదు. అలాంటి పరిస్థితి ఉంది. ఇక ఇద్దరు పంతుళ్ళను ఇచ్చి ఏడు తరగతులను నడపమంటే ఎంతమంది పాసవుతారో మీరే చెప్పండి. అందువల్ల చేతనైనవారు ప్రైవేటు పాఠశాలలకు వెడితే చేతకాని వారు కూలీ చేసుకొనే దిక్కుమాలిన స్థితిలోకి ఈ ప్రభుత్వం నెట్టుతున్నది. కనీసం ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూళ్లలోని పోస్టులనైనా నింపరా? తెలుగు పండితులు లేరు. ఇద్దరు పంతుళ్ళతో ఐదు తరగతులు, ఏడు తరగతులు నడుస్తున్న పాఠశాలలు ఉన్నాయి. అట్లాగే ముగ్గురు నలుగురు పంతుల్లతో నడుస్తున్న హైస్కూల్స్ ఉన్నాయి. అక్కడ చదివితే ఎంత ఘనంగా పాసవుతారో ఆలోచించండి. ఈరోజు పరిస్థితి ఎట్లా ఉందంటే పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రోడునపడి ఉపవాస వ్రాతలు చేసే పరిస్థితి ఉంది. నిన్నూ నన్నూ పట్టుకొని మమ్ములను ఆదుకొనే వారు ఎవరయ్యా అని అడిగే పరిస్థితి ప్రభుత్వం ఎందుకు కల్పించిందో అర్థం కావడం లేదు. ఇక పాఠశాలల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కొట్టుకోంగ కొట్టుకోంగ ఆ ప్రభుత్వం సెలక్ట్ చేయాలని ఆర్డర్ ఇచ్చింది. ఆ ఆర్డర్‌ను మీరు వచ్చి ఆపు చేశారు. అందువల్ల దీనివి గురించి వెంటనే పరిశీలించి పోస్టులను భర్తీ చేసి అప్పర్ ప్రైమరీ స్కూళ్ళలో కేవలం ఇద్దరు, ముగ్గురు ఉపాధ్యాయులు వుండకుండా తగిన సంఖ్యలో ఉపాధ్యాయులు

వుండేట్టు చూడవలసిందిగా మనవి చేస్తున్నాను. ఇకా లా అండ్ ఆర్డర్ పరిస్థితి గురించి చెప్పనే అక్కరలేదు. ప్రాద్దున్నే చర్చించాం. అలాగే రోడ్ల పరిస్థితి చూస్తున్నాం, చర్చలు చేస్తున్నాం - కాని నానాటికి తీసికట్టు నాగం బొట్లు అన్నట్లు ఉందే తప్ప ముందుకు పోయే పరిస్థితి ఏమాత్ర ం లేదు. మావాడు బడికి పోక ముందు బలపం అంటే బడికి పోయాక బప్పం అన్నట్లు వుంది. చదివాకా ఉన్న మతి పోయినట్టు ఉంది. లా అండ్ ఆర్డర్ విషయం తీసుకొంటే ఉదయం చర్చించిన సఘటన ప్రక్కకు పెడితే నిన్న రాత్రి మెదక్ జిల్లాలో ఇద్దరు అధికారులను కిడ్నాప్ చేశారు, దానికి దిక్కూ దివాణం లేదు. అట్లాగే నల్లగొండ జిల్లాలో 8, 10 ఆఫీసులు తగల బెట్టారు. అసలు మా ఇంటి మీదనే దాడి జరిగింది. దానికి దిక్కు లేదు. ఇదేమిటయ్యా అంటే ఇదంతా బందిపోట్ల వల్ల జరిగింది. బందిపోట్లు అట్లానే చేస్తారులే అని పోలీసులు నాకు చెప్పి నన్ను ఊరుకోబెట్టారు. లా అండ్ ఆర్డర్ పరిస్థితి అట్లా ఉంది. చివరికి మంత్రులు ఇళ్లలోకి వచ్చి వెంటపడితే తెలుస్తుందేమో. కేవలం మంత్రుల ఇళ్లు, ముఖ్యమంత్రి ఇల్లు కాపాడుకుంటే సరిపోతుంది అన్న స్థితికి లా అండ్ ఆర్డర్ పరిస్థితి దిగజారింది తప్ప మరొకటి కాదు, నేరస్థులను వదలివేస్తున్నారన్నది స్పష్టంగా కనపడుతున్నది.

ఇక మంచినీటి విషయం తీసుకొంటే మంచినీళ్ళు లేవని గ్రామాలలో ప్రజలు మొత్తుకొంటున్నారు. ఇదివరకు మంజూరైన ఏ. ఆర్. డబ్ల్యు ఎస్. స్కీమ్స్ కొన్ని మాత్రం చేసి కొన్ని నిమ్మళంగా ఉంచండి అని ఆదేశాలు ఇచ్చారు. ఆ రకంగా శాంక్షన్ అయిన వర్క్స్ కూడా తక్కువగా అమలు జరుగుతున్నాయి. నన్ను ఎన్ను కొన్నప్పటినుంచి ఒక్క బోర్ కూడా వేయించలేక పోయానని నన్ను ప్రశ్నోత్తరాల సమయం సందర్భంలో అనేక మంది సభ్యులు చెప్పారు. ఇలాంటి దురవస్థలో మేము ఉన్నాం.

ఇక రోడ్ల సంగతి చెప్పనే అక్కరలేదు. రోజూ చర్చ జరుగుతున్నది. చెప్పిందే చెప్పి ప్రయోజనం లేదు. ఆర్ అండ్ బి రోడ్లకు ఒక స్టాండర్డ్ పంచాయతీ రాజ్ రోడ్లకు మరొక స్టాండర్డా ? పంచాయతీ రాజ్ రోడ్లకు మెయింటెనెన్స్ గ్రాంట్ ఇవ్వరా? మెయింటెనెన్స్ గ్రాంట్ తక్కువ ఇస్తారట. మెయింటెనెన్స్ గ్రాంట్ తక్కువ ఇవ్వడం వల్ల రోడ్లు ట్రాఫిక్ పోవడానికి వీలు లేకుండా ఉన్నాయి. ఇదివరలో ఎన్. ఆర్.ఇపి. ఆర్.ఎల్ ఇ.జి.పి క్రింద సర్దేవారు. ఇప్పుడు అదికూడా లేదు. జవహర్ రోజ్‌గార్ యోజనపేరుతో వారి వారి గ్రామాలలో రోడ్లు వేసుకొంటున్నారు, మిగతా రోడ్స్ విషయం ఎవరూ చూడడం లేదు. ప్రస్థుతం ఇస్తున్న మెయింటెనెన్స్ గ్రాంట్ ఏమూలకూ సరిపోని పరిస్థితి ఉంది. రోడ్లన్నీ ట్రాఫిక్‌వర్తీగా లేని పరిస్థితి ఏర్పడుతోందని మనవి చేస్తున్నాను.

ఇక భూ సంస్కరణ విషయానికి వస్తే రోశయ్యగారు నిన్న సమాధానం చెపుతుంటే నాకు ఆశ్చర్యం వేసింది. ఎందుకంటే వారు సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి చట్టాన్ని మార్చ బోతున్నామని చెప్పారు. నిజంగానే మీరు చట్టంలో మార్పు తేదలచుకొంటే ఇంతవరకూ ఎందుకు చేయలేదు, ఆరు మాసాల గడువు చాలదా? ఇంకా చట్టంల్లో ఎప్పుడు మార్పు తెస్తారు ? 15 రోజుల్లో చేస్తారా అనేది చెపితే సంతోషిస్తాం. ఎందుకంటే ఎప్పుడు శాసన సభ సమావేశాలు అయిపోతే ఇక మీరు పిలిచేది బడ్జెట్ సెషనే. ఇంకో ఆరు నెలలదాకా సమావేశాలు ఏర్పాటు చేయరు.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా. గౌరవనీయులైన పెద్దలు రాఘవరెడ్డిగారు కాంగ్రెస్ ప్రభుత్వానికి భూసంస్కరణలపట్ల ఉన్న చిత్త శుద్ధిని శంకించి వేరేవారితో స్నేహంచేసి ఆరున్నర సంవత్సరాలలో ఏనాడూ ఎమెండుమెంట్ తేనటువంటి వారితో స్నేహం చేసి ఇప్పుడు మామీద పడడం ఏవిధంగా గౌరవ ప్రదంగా వుంటుందో దయచేసి ఆలోచించండి. వి ఆర్ ఎస్యూరింగ్ యూ, తప్పనిసరిగా చేస్తాం. మీ స్నేహితుల మాదిరి కాలయాపన చేయము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఆనాడు రోశయ్యగారు సభలో లేరు కాని మీ అందరికీ తెలుసు మేము సభలో భూ సంస్కరణల గురించి అడగని రోజు లేదు.

శ్రీ కె. రోశయ్య :- మీరు అడగలేదని అనడం లేదు. మీకు భూసంస్కరణల పట్ల స్థిరమైన చిత్తశుద్ధితో కూడిన ఆలోచన లేదని చెప్పే అవివేకిని కాదు. మీకు చిత్త శుద్ధి ఉంది. కాని మీ ఎవరితోనైతే స్నేహం చేశారో ఎవరితోనైతే పొత్తుగా కూర్చున్నారో వారు ఆసలు దాని గురించి ఆలోచించకపోతే - ఆరున్నర ఏళ్లుగా మము అడిగాం అంటారు. ఇప్పుడు కూడా అడుగుతారు, అడగగానే సరిపోతుందా? ఇప్పుడు మమ్మల్ని గట్టిగా మందలిస్తున్నారు. కాని నిన్నటిదాకా అధికారంలో వున్న వాము మీరు ఏది చెబితే అదివినే పరిస్థితి ఉంటే అప్పుడు ఎందుకు చేయించలేకపోయారు ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- 35 ఏళ్ల నుండి మేము అడగ్గా అడగ్గా ఒక చట్టం చేశారు. ఆ చట్టంతో భూస్వాములందరినీ హెచ్చరించారు. ఇసుకాములో నీళ్లు మాయమైనట్లు భూములు మాయమయ్యాయి. ఇసుకాముల్లో నీళ్ళు ఇంకిపోయినట్లు భూములన్నీ కాగితాలలో ఇంకిపోతున్నాయి. అలాంటి భూ సంస్కరణలు మీరు చేశారు. అయినా ఇంకా భూమి మిగిలి ఉంది. ఆరు ఏళ్ళు వేరే ప్రభుత్వం వున్నా మిగిలే ఉంది. మళ్ళీ మీరు వచ్చిన తరువాత కూడా మిగిల ఉంది. మేము అప్పుడు చెప్పాం. ఇప్పుడు చెపుతున్నాం. ఇంకా మీరు చేసేది ఎప్పుడు? భూస్వాములను మిగిలివున్న భూములను కూడా సర్దుకొండి అని చెప్పడమే తప్ప చట్టం చేయదలిస్తే ఇదివరకే ఆకస్మాత్తుగా చేయవలసి ఉండింది. ఇదివరకు మేము కఠినమైన చట్టాలు చేశామని చెప్పారు. వాటి గురించి వేరే చెప్పనక్కరలేదు.

4.50 అట్లాగే, వ్యవసాయం కార్మికులకు సమగ్రమైన ఒక చట్టాన్ని తేండని అంటే సా॥ ఆనాడు నాన్ ఆపీషియల్ తీర్మానాన్ని ఆ ప్రభుత్వం ఉండగా పెడితే ఆ తీర్మానం ఏకగ్రీవంగా చేయబడింది. కేంద్ర ప్రభుత్వం చేస్తే మంచిది. చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం అయినా చేయాలని ఏకగ్రీవంగా పాసు వేసింది. పాసు చేసినా ఆ ప్రభుత్వం చేయలేదు. ఆనాడు మీరందరు ఓటు చేశారు. మీరు వచ్చాక అయినా చేస్తారు అనుకున్నాం. ఇప్పుడు ఏది? ఆ చట్టానికి దిక్కులేదు. దిక్కులేకపోగా పెన్షన్స్ సరిగా రావడం లేదు. అనాథలకు, వితంతువులకు రావలసిన పెన్షన్స్ సక్రమంగా రావడం లేదు. కనీంస 10 మందికి అయినా కొత్తవారికి మీరు ఇచ్చారా చెప్పండి? అటువంటి స్థితి కూడా లేదు. కనీంస మినిమం వేజెస్ అమలు జరపడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించడం లేదనే సంగతి గుర్తించాలని కోరుతున్నాను. అటువంటి అనాథలుగా ఉన్నటువంటి వారిని వదిలి వేస్తున్నారు. అదేవిధంగా

నిరుద్యోగం ఇప్పటికి పోస్టులపై బాన్ పెట్టి ఉంచారు. అది తీసెయ్యండని అడుగుతున్నాము. గీత కార్మికులను / ఈ ప్రభుత్వం మేము పేదల పక్షాన ఉన్నామని పెద్ద ఛాలెంజ్ చేస్తున్నది. గీ తకార్మికులను ఏమి చేశారంటే మీరు వచ్చిన తరువాత - ఆ ప్రభుత్వం ఉండగా పారపాటుగా వారు చేశారంటే నూటికి 90 మంది ఉండాలని, వేరేవారు సొసైటీలో ఉండరాదని ఆ చట్టం చేసింది. మీరు ఏమి చేశారంటె, 6 నెలల్లో అది తీసేసి 40 మంది అవతలి వారు రావచ్చునని చేశారు. ఆర్డర్ వచ్చింది. నేను చూపిస్తాను. 40 మంది గీయనివారు - అయిన ఫరవాలేదు, ఉండవచ్చునని చెప్పారు. ఈ 40 మంది గీసేవారిని జీతాలు ఉంచుకోవడానికి పనకి వస్తారు. తప్ప న్యాయంగా గీత గీసేవారిని ఉద్ధరించడానికి కాదని మనవి చేస్తున్నాను. చెట్లు ఉన్నచోట, గీత కార్మికులు ఉన్నచోట, అది ఏ - గ్రేడు అయినటువంటి చోట సొసైటీ చెట్లు లేని చోల్ల, పైరవీలు జరగిన చోట, ప్రభుత్వాన్ని మెప్పించిన చోట ఇవ్వబడింది. తప్ప ఇంకొకటి జరగలేదు. దాన్నిబట్టి, ఎటుపోతున్నది ? పేదల పక్షానా? పెద్దల పక్షానా? అర్థం చేసుకోవలసి ఉంటుందని మనవి చేస్తున్నాను. అందుకని - మీ పోకడ ఎట్లా ఉందంటె, ప్రజలకు అనుకూలంగా కాదు, వ్యతిరేకంగా, ప్రజలను నష్ట పరిచేదిగా ఉంది. ఒక అంశం ఈ మధ్య కాలంలో జరిగింది. చాలాకాలం ఉంటుంది. అనుకుంటున్నారు. దంచినమ్మకు బుక్కిందే కూలి ' అన్నట్లు ఉంది. ఏదిఏమైనా అవినీతికి ఆలవాలమైంది తప్ప ఏవిధంగా .కూడా ప్రజానుకూలమైన స్థితికి వెళ్ళడం లేదు. ఇప్పటికైనా ఈ పద్ధతులను సవరించుకోవాలి. మీరు, ప్రజలు ఏమైనా గాని. మిమ్మల్ని ఎవరు ఏమి చేస్తారు మొండికేసుకుంటే. ఎవరు అయిన కాస్సేపు అరచి కూర్చుంటారని అనుకుంటున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ప్రజలను మీరు అనుకూలంగా చేసుకోవడం కాదు - పారపాటున తెలుగుదేశం మీద కోపంతో ఓటు వేశారు. ఇప్పుడు ప్రజలు అయ్యో ఎంత పని చేసుకుంటిమనే స్థితికి వచ్చారు. మీరు ఇప్పటికైనా కాస్త ఈ విషయాలను అర్థం చేసుకుని ఈ ప్రజలను కాస్తోకూస్తో కాన్‌ఫిడెన్సులోకి తీసుకోవాలని కోరుతున్నాను. ఏ విధంగా ఉందంటే - మీరు వ్యతిరేకించినవి మళ్ళీ పెట్టారు. ఈ ప్లానింగు బోర్డులు పెట్టారు. లా అండ్ ఆర్డర్ విషయం రేపు చెప్పుతాను. ఎవరు అయిన అరెస్టు అయితే తప్పులు చేస్తే అన్ని కేసులను తీసివేయడం జరుగుతున్నది. విజయవాడలో జరగిన ఘటనల విషయలో అన్నికేసులను తీసివేశారు. కె.బి.ఎన్. సింగును - జడ్జిని తీసివేశారు. ఏ ఊరిలో అయినా తప్పులు చేస్తే అరెస్టు చేస్తే వెంటనే వారిని విడిచి పెట్టండని పోలీసులకు చెప్పితే పోలీసులు భయపడి విడిచిపెడుతున్నారు. ఎంతో మంది అధికారులను ఆరుమాసాలలో ఐఎఎస్, ఐపిఎస్ వారిని ఎన్నిదిక్కులకు ఎన్ని మారులు మార్చారు ? కింది ఆఫీసర్సును కూడా ఎన్ని మాట్లు మార్చారు ఒకసారి లెక్కచెప్పితే తెలుస్తుంది. ఇదివరకు మీరు చెప్పిన విమర్శలకు ఎంత విలువ ఉందో అర్థం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. క్షణక్షణానికి మార్చి ఇష్టం వచ్చిన ఆఫీసర్స్‌ను పెట్టుకుని చేయడం జరుగుతున్నది. ఇవాళ పోలీసు ఆఫీసర్స్ ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఏమి చేస్తే ఏమి పంచాయతీ వస్తుందో అనే స్థితికి వచ్చింది. ఇంకొకటి భూసంస్కరణలు - ఎసైన్‌మెంట్ కమిటీలలో అన్ని పార్టీలను వేయలేదు. శ్రీ డి.కె. సమరసింహారెడ్డిగారు చాతుర్యం రంగరించి దాంట్లో 10 శాతం అక్కడ పెట్టివేసారు. 10 శాతం ఓట్లు సాధించుకున్న పార్టీ అని ఆర్డరు

ఇచ్చారు. కొత్తగా సవరించినట్లు సవరించి మళ్ళీ ఇచ్చింది ఏమిటంటె 10 శాతం గల పార్టీని పంపించాలని సవరణ పంపించారు. గుర్తించబడిన రాజకీయ పార్టీలను కూడా కమిటీలో వేసే విధంగా చూడాలి. మీరు వాచ్చక ఫుడ్ ఎడ్వయిజరీ కమిటీలు పని చేయడం లేదు. ఇదివరకు జిల్లాల నుంచి తెప్పించుకుని చూడండి. అదే విధంగా ఈ ఎస్టైన్‌మెంట్ కమిటీలకు దిక్కు లేదు. భూమి పంచుతున్న విషయం చూస్తే ఆ భూమి కేవలం కాగితాలమీదనే ఉంది. అందుకని ప్రభుత్వానికి చెప్పుతున్నది ఏమిటంటే, మీకు బడ్జెట్ వచ్చే వరకు ఈ పరిస్థితి ఇట్లాగే ఉంటుందా? ఎక్కడ నుంచి 185 కోట్లు తెస్తారు? లోటు ఎట్లా పూడుస్తారు ? మళ్ళీ లోటు ఉన్నదని సేవింగ్సు అని చెప్పారు. ఇది దయచేసి వివరించాలి. స్పష్టంగా - కాస్త సబకు ఎన్‌లైన్ చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చిన మీకు దన్యవాదాల తెలుపుతున్నాను.

శ్రీ సిహెచ్ విద్యా సాగరరావు :- అధ్యక్షా. ఈ సప్లిమెంటరీ ఎస్టిమేట్స్‌లో దీనిపై మాట్లాడక ముందు బడ్జెట్ స్పీచ్‌లో మేము అడిగిన అంశాలకు రిప్లయి ఇస్తూ అప్పుడు రోశయ్యగారు గట్టిగా చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి గురించి గాని, అభివృద్ధి కార్యక్రమాలు ఏవిధంగా చేపట్టగలం, 7 సంవత్సరాల తరువాత మాకు సంక్రమించింది దాని వల్ల మేము ఏమి చేయలేక పోతున్నాము అన్నారు. ఏ విధంగా ముందుకు పోతున్నారో చెప్పలేదు. కనిసం అప్పుడు చెప్పినా, తరువాత రోశయ్యగారిని చూస్తే ధైర్యంగా ఉన్నట్లు కనిపించడం లేదు. 10 మాసాల్లో ప్రభుత్వం అన్ని రంగాల్లో అడుగు అడుగునా అవినీతి వ్యాపించడం. అధికార దుర్వినియోగం జరుగుతున్నది. దీని వల్ల ఏ కార్యక్రమం అయినా నిర్వీర్యం అవుతుంది. ఏదో ప్రజలు ఎన్నుకున్నారు. వారి ఆశలు అడియాసలు చేసి, నమ్మకం కలిగించలేని పరిస్థితి రోశయ్యగారు తెచ్చి పెట్టారు. ఈ ప్రభుత్వం తెచ్చి పెట్టింది. ఈ బడ్జెటు ఫిగర్ చూస్తే ఇందులో చాలా అంశాలు ఉన్నాయి. ప్రధానంగా బడ్జెట్ అంటే, మీకు తెలుసు. 'బడ్జెట్' అనేది ఫ్రెంచ్ భాష నుంచి వచ్చింది.

5.00 సా॥ ఫ్రెంచిలో బడ్జెట్ అంటే లెదర్ సూట్‌కేస్. హవుస్ ఆఫ్ కామన్స్ బడ్జెట్ ప్రెజెంట్ చేసేటప్పుడు అందులో పేపర్స్ తీసుకుని వెడతారు. లెదర్ సూట్‌కేసు ప్లస్ పేపర్స్ కలిపి బడ్జెట్. అధ్యక్షా, పోయిన సారి బడ్జెటులో శాసన సభ్యులందరికీ సూట్‌కేసులిచ్చారు. వాటి ఖరీదెంతో ఇప్పుడు తెలుస్తోంది. అప్పుడు సూట్‌కేసో, బ్రీఫ్ కేసో కానీ. బడ్జెటులో దాని ఖర్చు చేర్చకుండా, రోశయ్యగారు ఎక్కడి నుంచో ఇచ్చారు. అది ఇంక్లూడ్ చేశారు. ఆ మొత్తం రు 2 లక్షలకు పైగా ఉంది. శాంక్షన్ కాకుండానే అప్పుడు ఇచ్చారు. కేవలం అధికార దుర్వినియోగం చేసిపైరవీలు చేసి. చేపినవే ఇందులో చెప్పారు. సి.ఎం. వద్ద ఫైల్సు కట్టలు కట్టలుగా ఉన్నాయి. వా నియోజక వర్గంలో నిర్మాణాత్మక పథకాలకు సంబంధించి ఇచ్చినవి, డిపార్ట్‌మెంటును అడిగితే ఎక్కడున్నాయో కూడా తెలియని పరిస్థితి ఉంది. దాదాపు అయిదారు నెలల నుంచి పడి ఉన్నాయి. బ్రేస్ అవుట్ చేయలేకపోతున్నాను. కాంపెన్‌సేషన్‌కు సంబంధించిన ఫైల్సు మిగతా వ్యక్తిగత ఫైల్సు, అధికారులకు కార్డు వంటివి వదిలేస్తే, పర్సనల్ ఇంట్రెస్ట్ ఫైల్స్, ల్యాండ్ ఎక్విజిషన్‌కు సంబంధించినవి. కోర్టు

జడ్జిమెంట్ వచ్చినవి కోట్ల రూపాయల విలువ గలవి ఉన్నాయి. అవి రాలేదు. గద్వాల కోర్టు జడ్జిమెంటు ఇచ్చి, కాంపెన్‌సేషన్ ఇవ్వమని చెప్పింది. అది మంత్రి రోశయ్యగారి వద్దకు వచ్చింది. శాంక్షన్ చేశారు. మంత్రిగారు కావచ్చు. సి.ఎం. గారు కావచ్చు. మెజారిటీ ఫైల్స్ ఎవరికి కావలసినవి వారు చేసుకున్నారు. సైక్లోను మాత్రం మినహాయించాలి. సామాన్య ప్రజల అవసరాలకు సంబంధించి కానిది. అనుత్పాదక ఎక్స్‌పెండిచర్ చేయవలసి వచ్చింది కనుక పెడుతున్నాము అని ఇందులో స్పష్టంగా చెప్పారు. గత బడ్జెట్‌లో వారు మాట్లాడనిప్పుడు, గత తెలుగుదేశం ప్రభుత్వాన్ని దూషించ వలసి వచ్చినప్పుడు చాలా చక్కగా ఫిజికల్‌గా కూడా ప్రెజెంటేషన్స్ చేసి ఎన్నో భంగిమలలో పరాచికంగా అన్నారు. మండల వ్యవస్థ గురించి మాట్లాడినప్పుడు అసలు మండలాలో కూర్చోడానికి బల్లలు లేవు. బంట్రోతుకు బిళ్లలు లేవు అని విమర్శించారు. గతంలో 7వేల మంది పోలీసులను రిక్రూట్ చేయలేదని, దాని వల్ల లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చిందనీ, పరిష్కారం చెయ్యలేకపోతున్నామనీ, ఈనాడు రిక్రూట్ చేశాము అన్నారు. పోలీసులకు బెల్టు లేదు. బూట్లు లేవు అని వారు వ్యంగంగా అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం తప్పు చేసింది కనుకనే వారు ఓడిపోయారు. ప్రజలు వీరిపై విశ్వాసంతో కాంగ్రెసు ఎన్నుకున్నారు. అప్పటి ప్రభుత్వంలో పోలీసులకు బెల్ట్ లేదు. బూట్లు లేవు. ఈ ప్రభుత్వం నిక్కరు లేని పోలీసులను తెచ్చారు. ఏం చెయ్యబోతున్నారు? ఐ.జి.పి ఆఫీసును రెనొవేట్ చేసి ఎ.సి. చెయ్యడానికి లక్షలు ఖర్చు పెట్టారు. ఒకసారి ఆ ఆఫీసుకువెళ్లి, చూస్తే, చాలా సుందరంగా , బ్రహ్మాండంగా ఉంటుంది. ఇంటరాగేషన్‌కి ఒక ఎక్యూజ్‌ని అక్కడకు తీసుకువెడితే, పోలీసు పెట్టిన టార్చర్‌ను మరచిపోతారు. వృధా ఖర్చును ముఖ్యమంత్రిగారి అమెరికా ఖర్చు గురించి అడిగారు. అందులో దురుద్దేశం లేదు. ప్రభుత్వ పరంగా పెట్టవచ్చును. మిగతా ఇందులో పెట్టిన అంశాలు రాష్ట్రంలో సామాన్య మానవుడికి ప్రగతికి పెట్టింది ఒక్కటి కూడా లేదు. రాఘవరెడ్డి గారు చెప్పారు. రూరల్ వాటర్ సప్లయి స్కీమ్ ఉన్నాయి. గ్రామాలలో టీచర్స్ కావాలి. వాటర్ కావాలి అంటారు. స్కూల్సుకి సంబంధించి ప్రతి మండలంలో ఎడ్యుకేషన్‌కి సంబంధించిన అధికారి, స్టాఫ్ ఎవరికీ జవాబుదారీ లేరు. కూర్చోబెట్టి ఎడ్యుకేషన్ ఆఫీసర్‌కి స్టాఫ్‌కి జీతాలిస్తున్నారు. దాని వల్ల రు. 25 కోట్ల వరకూ నష్టమయింది. మండలాల స్వావలంబనకు నిధులు ఇవ్వడం పోయి, ఇర్రెగ్యులారిటీస్‌ను రెక్టిపై చేసి కోట్ల రూపాయలను పాడుపు చెయ్యాలి అనే ఆలోచన లేదు. మాండలిక వ్యవస్థ ఉంది. చాలా స్కూల్సులో ముఖ్యంగా తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రాకు సంబంధించి గ్రాంట్ -ఇన్-ఎయిడ్ ఇవ్వడం లేదు. తెలంగాణాలో కొన్ని కేసులు నా దృష్టికి వచ్చాయి. చాలా గ్రామాలలో గత 5,10 సంవత్సరాల వరకూ 8వ తరగతి 10 వ తరగతి వరకూ అప్‌గ్రేడ్ చేశారు. వీటికి 5 సంవత్సరాలలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇచ్చి స్టాఫ్‌ని, టీచింగ్ స్టాఫ్‌ని ఇవ్వాలి. అంతవరకూ ఒక కండీషన్ పెట్టారు, గ్రాంట్ ఇన్ -ఎయిడ్ ఇచ్చే వరకూ, గ్రామ కమిటీ టీచర్లని వేసుకోవాలి. 5 సంవత్సరాలకు గ్రామ సర్పంచ్ మారితే, క్రొత్త సర్పంచ్ వచ్చి, టోవ్‌అప్ చేసి, డబ్బు జమచేసి, 10వ తరగతి వరకూ టీచర్లని పెట్టి పరిస్థితి లేదు. కనుక 10వ తరగతి వరకూ ఒక్కటీచర్ కూడా లేరు. 7వ తరగతి చెప్పవలసి వచ్చిన విద్యార్థులకు 7వ తరగతి ఫెయిల్ అయిన వారున్నారు. 10వ తరగతి వారికి 8వ తరగతి

చదువుకున్న వారు టీచింగ్ చేసున్నారు. ఇవి రిపోర్ట్. డైరెక్టర్ ఆప్ ఎడ్యుకేషన్ వద్ద గల రిపోర్టులు. అటువంటి ఫైల్స్ పంపారు. ఎన్నోసార్లు ముఖ్యమంత్రి గారికి చెప్పాము. వెంటనే గ్రాంట్ -ఇన్-ఎయడ్ ఇచ్చి.విద్యార్థుల బాధలను తీర్చాలన్నాము. ఒక్క స్కూలుకి కూడా ఇవ్వలేదు. గత 10 సంవత్సరాలుగా మారుమూల గ్రామాలలో చదువుకుంటున్న విద్యార్థుల జీవితాలను సర్వనాశనం చేసే విధంగా ప్రవర్తిస్తున్నారు. బడ్జెటులో ఒక్క అంశం కూడా ఇందుకు సంబంధించి లేదు.

నీటి సమస్య.. రక్షిత మంచినీటి పథకాలున్నాయి. కేవలం రు. 25 కోట్లే బడ్జెటులో పెట్టారు ఇప్పుడున్న ఆన్‌గోయింగ్ స్కీములు పూర్తి కావాలంటే కనీసం రు. 200 కోట్లు కావాలి. కేంద్రం నుంచి వచ్చేది లేదు. ప్రాజెక్టెడ్ వాటర్ స్కీములు, ఇదివరకు ఉన్నవి ఒక్కటి కూడా పూర్తి చెయ్యలేదు. గతంలో చెప్పాము. అదే బడ్జెటుతో ఇన్ని గ్రామాలకు ఇస్తాము, అన్ని గ్రామలకు ఇస్తాము అని చెప్పడం అదే అంకెలు పెట్టి, చెంగారెడ్డి గారు పదే పదే చెప్పడం. ముఖ్యమంత్రిగారు చెప్పడం జరుగుతోందే కానీ గ్రామాలకు అదనంగా ఒక్క నయాపైస కూడా ఇవ్వలేదు. మొత్తం గ్రామీణ ప్రాంతాలలో రూరల్ వాటర్ సప్లయి స్కీమ్స్ అయ్యే పరిస్థితి లేదు. పంచాయతీ రాజ్ శాఖలో రోడ్స్ కానీ మిగతా కార్యక్రమాలు కానీ కాంట్రాక్టు ఇంజనీర్లు చేసినంత త్వరంగా, రూరల్ వాటర్ సప్లయి స్కీమ్స్ చేయడం లేదు. ఏ ఒక్క గ్రామంలో అయినా పి. డబ్ల్యు స్కీము పూర్తి కావాలంటే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చేది కాకుండా, అదనంగా గ్రామస్థులు కలసి కాంట్రాక్టరు లాస్ అయితే ఆ రు. 20 వేలో ఎంతో ఇచ్చి ఇంటింటికి నల్లాలు పెట్టుకుందాము అనుకుంటే తప్ప, గ్రామాలలో పి. డబ్ల్యు స్కీములు పూర్తి కావు. కారణం ఏమంటే రూరల్ వాటర్ సప్లయి రేట్లు. పంచాయతీ రాజ్ వారు రోడ్లకు ఇచ్చే రేట్లకు చాలా తేడా ఉంది. పంచాయతీ రాజ్ ఆర్ అండ్ బి మిగతా చీఫ్ ఇంజనీర్లు సమావేశం అవుతారు. స్టాండర్డ్ షెడ్యూలు రేట్లు ఫిక్స్ చేయడానికి సమావేశం అవుతారు. ప్రాక్టికల్‌గా మారుమూల గ్రామలకు ఈ స్కీములు చెయ్యలేక పోతున్నారు. రేట్లు ఎక్కువ చెయ్యాలి అనే అంశం ఏ అధికారి కూడా ప్రభుత్వ దృష్టికి తేడు. ఫలితంగా ప్రభుత్వం పెంచదు. దాని వల్ల గవర్నమెంటు శాంక్షన్ చేసిన డబ్బు కూడా ఖర్చు చెయ్యలేని పరిస్థితి ఉంది. ఈ స్కీములో పూర్తి చెయ్యడానికి, గ్రామాలకు మంచి నీరు సరఫరా చెయ్యడానికి ఒక్క స్టెప్ కూడా తీసుకోలేదు. ఇందులో దాని గురించి ఒక్క మాట కూడా లేదు.

కల్యాణ మండపాల నిర్మాణం : అప్పటి ముఖ్యమంత్రి రామారావుగారు చాలా ఉత్సాహంగా మంజూరు చేశారు. కొన్ని పెద్ద పెద్ద పాత పాత తాలూకాలలో కల్యాణ మండపాల ప్రారంభోత్సవానికి గ్రామ ప్రజలు డబ్బు కట్టారు. రు. 75 వేలు లేదా రు. 1.10 లక్షల మ్యాచింగ్ గ్రాంట్‌గా తిరుమల తిరుపతి దేవస్థానం మంజూరు చేసింది. రిజల్యూషన్ పాస్ చేశారు. ఫౌండేషన్ వేశారు., గత ప్రభుత్వంలో రామారావుగారో, చంద్రబాబునాయుడు, ముద్దుకృష్ణమ నాయుడో వారి గ్రామాలలో కల్యాణ మండపాలు కట్టుకున్నారు అనే దురాలోచనతో అనేశారు. మేము ఎండోమెంట్స్‌ని అడిగితే చెయ్యడం లేదు. బ్యాన్ చేశారు. ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు కట్టడానికి వీలు లేదని అన్నారు. అని చెబుతున్నారు. కామన్ గుడ్ ఫండ్ నుంచి

తీసుకుంటాము. టి.టి.డి. కట్టడానికి వీలు లేదు అని అన్నారు. రిజల్యూషన్ పాస్ అయిన తరువాత, ఫౌండేషన్ వేసిన తరువాత మొత్తం రాష్ట్రంలో కల్యాణ మండపాల నిర్మాణం ఆపేశారు.

5.10 సా॥ గత 10 నెలల నుంచి ముఖ్యమంత్రి గారికి ఎన్నోసార్లు వినతి చేసుకున్నాం. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఎట్లా ఇచ్చారు? ఇది మంచి పద్ధతి కాదు. ఇది వెరిఫై చేయండి. ఎక్కడయితే ఎక్స్‌పెండిచర్ బుక్ అయిందో అది అయిపోయింది. మేము రు. 15 వేలు ఫౌండేషన్‌కు ఖర్చు పెట్టాము అన్నారు. Already you have started the work but inspite of that, you have immediately stopped it. కల్యాణ మండపాలు అన్నీ ఆపేసారు. ఎప్పుడో అంతం అయిపోతే మళ్లీ మొన్న ఏదో క్యాబినెట్‌లో ఏదో ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. ఏమి నిర్ణయం తీసుకున్నది కూడా పత్రికా ముఖంగా స్పష్టం కాలేదు. దానిని రోశయ్య గారు స్పష్టం చేయాలని కోరుతున్నాను.

అన్నిటికన్నా ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ల్యాండ్ రిఫారమ్స్, నీటి తీరువా, అప్పుల మాఫీ పాస్ బుక్‌లు కానీ ఈ 4 అంశాలూ గత 10 మాసాలలో రెండు మూడు సార్లు ప్రతిపక్ష నాయకులతో ముఖ్యమంత్రి గారూ, సమర సింహారెడ్డి గారూ సమావేశం జరిపారు. కానీ భూ సంస్కరణల గూర్చి ఎక్కడా కూడా ఈ ప్రభుత్వం పరిష్కారం చేయలేదు. గత ప్రభుత్వం ఏమీ సాధించలేక పోయిందని మీరు అన్నారు. ఈనాడు నైన్త్ షెడ్యూల్‌లో ఇన్‌క్లూడ్ చేసారు. నైన్త్ షెడ్యూల్‌లో ఉంది కాబట్టి రాష్ట్రంలో ఉన్న పరిస్థితి బట్టి మీరు ల్యాండ్ రీఫారమ్స్ యాక్ట్‌కు సవరణ తీసుకురావచ్చు. మీకు ఏ ప్రతి బంధకమూ లేదు. మీరు ఇష్టం వచ్చినట్లు చట్టానికి సవరణ తీసుకు వచ్చి, మొత్తం ఉన్న సర్‌ప్లస్ ల్యాండ్‌ను తీసుకోవచ్చు. అంతే కాకుండా మిగతా భూమికి కూడా కాంపెన్సేషన్ ప్రొవిజన్ ఏదయినా పెట్టి ఈ భూ సంస్కరణలు ఈ రాష్ట్రంలో చక్కగా అమలు చేసే అవకాశం మీకు కలిగింది. ఒక్కసారీ సమావేశం పెట్టలేదు. చట్టం ఏవిధంగా అమలు చేయాలీ. సవరణ ఏ విధంగా చేయాలీ, ఎక్కడ ఆదేశాలు తీసుకోవాలి అన్న విషయాలకు లా డిపార్టుమెంటు ఏమి చేస్తున్నది? మంత్రి గారు ఏం చేస్తున్నారు ? ఈ 10 మాసాల్లో ఎందుకు తీసుకు రాలేదు ? అందరూ కూర్చుని ఎందుకు ఆలోచించలేదు.

పాస్‌బుక్స్ త్వరగా ఇప్పిస్తామూ అన్నారు. రు. 30 కోట్లు ఖర్చు పెట్టారు. ఇంత ఖర్చు పెట్టి పాస్ బుక్‌లు చేసిన తరువాత గత ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారి ఫోటో ఆ పాస్‌బుక్‌లో ఉందని చెప్పి, ఆ ఫోటోను మళ్ళీ ఊడబీకలేమని చెప్పి, ఈ పాస్‌బుక్‌లు ఇవ్వడానికి వీలు లేదని మీరు అలస్యం చేస్తున్నారు. సర్వేచేయడం కోసం కొంత స్టాఫ్‌ను అపాయింట్ చేసారు. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. కానీ రైతులకు ఈనాటికీ పాస్‌బుక్‌లు ఇవ్వలేదు. ఆ పాస్‌బుక్‌లు చట్ట ప్రకారం రైతుల పాలిట మంగళసూత్రంలా ఉంది. రైతు పాస్‌బుక్ లేకుండా అప్పు తీసుకున్నా అతను శిక్షార్హుడు. పీనల్ కోడ్ ప్రొవిజన్ కూడా ఆపాస్ బుక్‌లో పెట్టారు.. ఆ పాస్ బుక్ లేకుండా రైతు తన భూమిని అమ్మడం కాని, వేరే భూమిని కొనడం కానీ చేయలేదు. ఇటువంటి అంశాలు ఆ పాస్ బుక్‌లో పెట్టి, రాష్ట్ర

వ్యాప్తంగా స్టాఫ్‌ని పెట్టి వాళ్లతో పని చేయించాము. అటు వంటిది రైతులకు పాస్‌బుక్ ఇచ్చే ఆలోచన మీరు మర్చిపోయారు. నీటి తీరువా విషయం రాఘవరెడ్డి గారు చెప్పారు. ముఖ్యంగా రుణాల మాఫీ గురించి మొత్తం యావత్‌భారత దేశంలో రైతులు, రైతు కూలీలు ఉద్యమాలు చేసారు. దానికి స్పందించి కేంద్ర ప్రభుత్వం కానీ, మిగతా రాష్ట్రాలలో కానీ ఈ రుణాలు మాఫీ చేసారు. కేంద్ర ప్రభుత్వ ఎన్నికల ప్రణాళికలలో 50 శాతం, 50 శాతం అనలేదు. రాష్ట్ర సగం, కేంద్ర ప్రభుత్వం సంగం భరించుకోవాలని, ఈ విధంగా ఉంటే ఆ విధంగా ఉందనీ, ఆ విధంగా ఉంటే ఈ విధంగా ఉందనీ కొన్ని అంక్షలు విధించారు. కానీ కాంగ్రెసు పరిపాలనలో ఉన్న కొన్ని రాష్ట్రాలు మాఫీ చేసాయి. తిరిగి ఈ ప్రభుత్వం కూడా సూత్ర ప్రాయంగా రుణాలు మాఫీ చేయడానికి ఒప్పుకున్నారు. కానీ ఇందులో అది మెన్షన్ చేయలేదు. సూటికేసుల బాపతు చరిత్ర పెట్టారు కాని అది ప్రెజెంట్ కాంటెక్ట్ కాదు. ఈనాడు కో ఆపరేటివ్స్ అన్నవి ఎక్కడా లేవు. మీరు స్పెషల్ ఆఫీసర్లను తీసి వేసారు. కాంగ్రెసు పార్టీ కార్యకర్తలను కో ఆపరేటివ్ అధ్యక్షులుగా, జిల్లా అధ్యక్షులుగా పెట్టడానికి సమాయత్తమవుతున్నారు. లిస్ట్‌లు ప్రిపేరవుతున్నాయి. ఇటువంటి పరిస్థితులలో రైతుల రుణాలు మాఫీ చేయ బోతున్నారు? ఈ రు. 10 వేల రుణం మాఫీ చేయడం కోసం అసలు మీ వద్ద ఉన్న బ్లూప్రింట్ ఏమిటి? ఫైనాన్షియల్ ఇంప్లికేషన్ ఏమి ఉంది? ఎన్ని కోట్ల రూపాయలు మీ ప్రభుత్వం నుండి ఖర్చు పెట్ట వలసి అవసరం ఉంది అన్న లెక్కలు తీయలేదు. ఇది ఎవరు తీయాలి? ఎవరు తీయాలి అని గతంలో వచ్చినప్పుడు రైతులు తీయాలని, రైతు కట్టవలసిన రుణం ఎంతా? కేంద్ర ప్రభుత్వ రాయితీ ఎంత ఉంటుందీ, ఎక్కడ రాయితీ ఎంత ఉంటుందీ అవన్నీ మినహాయించుకుని ప్రతి ఒక్క రైతూ తానే నిర్ణయం చేసుకుని ఆ అప్పును మాత్రం కట్టాల్సిన అంశం ఒక సందర్భంలో దివాకర రెడ్డిగారు చెప్పారు. ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నది మిగతా రాష్ట్రాలలో మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర , రాజస్థాన్ అవన్నీ మా ప్రభుత్వాలు ఉన్నాయని చెప్పడం లేదు. కాని నేను చాలా గర్వంగా చెపుతున్నాను. వారు రు. 500, 600, 700 కోట్లు పూర్తిగా మాఫీ చేసారు. రైతులనే కాదు అక్కడున్నటువంటి ఆర్టిన్స్ చేతి వృత్తుల వాళ్లను కూడా పూర్తిగా రుణ విముక్తులను చేసారు. అసలు సూత్రప్రాయంగా ఈ ప్రభుత్వం అంగీకరించింది కానీ ఇన్ని మాసాలు ఎందుకు తీసుకున్నారు.

శ్రీ కె. రోశయ్య :- ఒక చిన్న సబ్మిషన్ సార్. బహుశా వారి పార్టీ ప్రభుత్వాలు ఉన్న చోట అంత చక్కగా చేసారూ అంటున్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రిగారు పోయిన ఎన్.డిసి సమావేశంలో చేసిన ప్రసంగాన్ని తమరు ఒకసారి చదువుకుని రేపు, మా వాళ్ళు ఇలాగే చేసారని చెబితే నేను చాలా సంతోష పడతాను.

శ్రీ పి.హెచ్. విద్యాసాగర రావు :- నేను చూసాను. ఆ బుక్ కావాలంటే రేపు మీకు పంపిస్తాను. రాజస్థాన్ ముఖ్యమంత్రిగారిని భూపాల్‌లో కలిసినప్పుడు రాజస్థాన్ ముఖ్యమంత్రి గారూ మేమూ, మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రిగారూ హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగారూ వీరందరూ ఉన్నప్పుడు మేము వివరంగా అడిగాము. అయ్యా మా రోశయ్య గారికి మేము సమాధానం చెప్పవలసి ఉంటుంది. కాబట్టి తమరు ఏవిధంగా మాఫీ చేసారూ అని స్పష్టంగా

అడిగాము. మేము ఆ పుస్తకాలు కూడా తెచ్చాము. అవన్నీ మీకు అంద చేస్తాము. అందు కోసమే గర్వంగా చెప్పుకుంటున్నాము. వారు కొంత డిఫికల్టీ ఉందని చెప్పారు. ఖచ్చితంగా వాళ్ళు బాగానే చేసారు. నిన్న గాక మొన్న ఈనాడు పేపర్లో ఫ్రంట్ పేజీలో వచ్చింది. మధ్య ప్రదేశ్‌లో ఏ విధంగా రుణాలు మాఫీ చేసారు. ఏవిధంగా రుణాలు ఇచ్చారు. ఆర్టిసాన్స్‌ను వారు ఏవిధంగా రుణ విముక్తులను చేసారు అన్నది ఫ్రంట్ పేజీలో క్యారీ ఆన్ అయింది. మీకు ధైర్యం ఉంటే దానిని చేయండి. యాక్సప్ట్‌చేసి ఈ రాష్ట్ర ప్రజలకు సహాయం చేయండి.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, నేను వారు హైకోర్టులో వాదించడం చూడలేదు కానీ ఇక్కడ మాత్రం ఎడ కావాలంటే ఎడా, పెడ కావాలంటే పెడా ఎటు కావాలంటే అటు చక్కగా వాదించగలిగిన సామర్థ్యం కలిగిన న్యాయవాది.

శ్రీ సిహెచ్ విద్యాసాగర రావు :- పోతే శాంతిభద్రతల పరిస్థితి. మధ్యాహ్నం క్లారిఫికేషన్ అడుగుదామంటే స్పీకర్‌గారు మాకు పర్మిషన్ ఇవ్వలేదు. ముఖ్యమంత్రిగారు జవాబు చెబుతూ రైలు దుర్ఘటన ఏదయితే జరిగిందో దానికి అసలు బాధ్యులయిన వారు ఎవరూ అన్న అంశాన్ని చెప్పలేకపోతున్నారు. నక్సలైట్లకు వాళ్ళకు బాహాటంగా సంబంధం ఉంటే చెప్పకోమనండి. మాకేమీ అభ్యంతరం లేదు. ప్రభుత్వాన్ని నడపడానికి రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ చేయాలన్నా మీ యొక్క స్పష్టమయిన వైఖరి కనీసం ఈ శాసన సభకయినా పరిమితం కావాలి. ఇటువంటి సంఘటన జరిగిన తరువాత దుండగులు ఈ విధంగానే కర పత్రాలు పారేసి పోతారు. దానిని బట్టి ఎవరియాన అట్రిబ్యూట్ చేసుకోవడానికి నక్సలైట్ల మీద ఉన్న అంశం అని చెప్పారు. అంతేకాకుండా ఈ రైలు యాక్సిడెంటు గతంలో కూడా జరిగిందని రజాబ్ ఆలీ గారు మెన్షన్ చేసారు. దానిని అడ్వాంటేజ్‌గా తీసుకుని ముఖ్యమంత్రిగారు ఇటువంటి యాక్సిడెంట్లు ఎన్నో అయ్యాయని చెప్పడం చాలా బాధాకరమయినదిగా అనిపించింది. అంటే లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఈ రాష్ట్రంలో దానికి ఉన్న అవగాహన మన ముఖ్యమంత్రిగారికి ఈ విధంగా ఉంది. వారు ఏమన్నారంటే గతంలో ఎన్నో యాక్సిడెంట్లయ్యాయి అన్నారు. ఇది రైలు యాక్సిడెంటు కాదు. పెట్రోలు పోసి సజీవంగా చాలా మందిని దహనం చేసారు. నక్సలైట్లూ ఎవరూ అన్నది పైగా ఉదయం చెప్పలేదు.

ఈనాడు శాంతి భద్రతల పరిరక్షణ పేరిట సివిల్ లిబర్టీస్ ఆర్గనైజేషన్ కోసం మీరు వాళ్ళకు స్వేచ్ఛ ఇచ్చారు. స్వేచ్ఛ ఇవ్వడంలో ఎలాంటి తప్పు లేదు. మీరు స్వేచ్ఛ ఇస్తే ఇవ్వండి కాని You have facilitated the nexalites to collect crores of rupees, What is your answer ?

రోశయ్య గారిని అడుగుతున్నాను అధ్యక్షా, తమరిద్వారా - మీకు ఇంటిలిజెన్సు ఉంది. పోలీసు యంత్రాంగం ఉంది. ఇది మాత్రం స్పష్టం. వాళ్లు మాత్రం డినై చేయలేరు. ముఖ్యమంత్రి గారు అమెరికాలో ఉన్నప్పుడు కానీ, ఇక్కడ ఉన్నప్పుడు కానీ కొన్ని గ్రామాలలో నక్సలైట్లు గానీ, నక్సలైట్ల పేరిట ఇంకెవరయినా కానీ కాంగ్రెసు కార్యకర్తలే చేసారో, ఎవరయినా కానీ కోట్లాది రూపాయలు కలక్టు చేసారు. అధ్యక్షా, హిందూ పేపర్లో ఫ్రంట్ పేజీలో వచ్చింది. నిజామాబాద్ ట్రేడర్సు అంటున్నారు. రు 21 లక్షలు నక్సలైట్లు అడిగారు. మాదగ్గరకు అసలు నక్సలైట్లు

రండి. చాలా మంది నకిలీ నక్సలైట్లు కూడా వస్తున్నారు. అసలు నక్సలైట్లు వస్తే మేము ఇస్తామని వాళ్ళు బాహాటంగా ప్రకటన చేసారు. ప్రభుత్వం దానిపైన ఏమి చర్య తీసుకుంది? కనీసం బ్రేడర్స్ దగ్గరకు పోయి మీరు ఇవ్వడానికి వీలు లేదని ఫార్మల్ కేసయినా పెట్టలేదు. ఈ విధంగా కోట్లాది రూపాయలు తీసుకున్నారు. ఆకోట్ల రూపాయలతో వాళ్ళు ఆయుధాలు కొన్నారు. ఆ ఆయుధాలతో మరిన్ని కోట్ల రూపాయాలు వసూలు చేసుకోవచ్చు. ఈ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పాటు భీభత్సం సృష్టించడం కోసం వారు సిద్ధంగా ఉన్నారు. దానికి కారణ భూతులు ఎవరు? దానికన్నా ముందు మీరు చెప్పండి. మీ పోలీసు ఇంటిలెజెన్సు ప్రకారం ఎన్నికోట్ల రూపాయలు వాళ్ళు వసూలు చేసారు? అధ్యక్షా, నక్సలైట్ల లీడర్లు చాలా ఫ్రాంక్‌గా చెప్పారు. కొన్ని కోట్ల రూపాయలు వసూలు చేసుకొన్నారు. దానిని విపరాలన్ని రాష్ట్ర ప్రజలకు చెప్పాలంటే దే ఆర్ వెరీఫ్రాంక్ నకిలీ నక్సలైట్లు కాంగ్రెసు వాళ్ళే అన్నట్లుగా ఉంది. మీరు చెప్పండి . అధ్యక్షా, రోశయ్య గారు ఖచ్చితంగా చెబుతారని భావిస్తున్నాను. ఎన్ని కోట్లు వసూలయ్యాయో చెబుతారని ఆశిస్తున్నాను. 5 సంవత్సరాల పాటు నైతికంగా పరిపాలించే హక్కును ప్రజలు మీకు ఇచ్చారు. సార్వభౌమాధికారాన్ని ఇచ్చారు. 5 సంవత్సరాలు నడుపుకోండి. కానీ మేము రోజూ అసెంబ్లీకి రావాలంటే అసలు మాకు త్రోవ ఉండడం లేదు. అసమ్మతి వాదులూ, సమ్మతి వాదులూ వారి వెంట వందలాది మంది జనం. శాసన సభ్యులు ఎక్కడికి పోయినా ఇదే చర్చలు జరగుతున్నాయి. అసమ్మతి శాసన సభ్యులను మేము అంగీకరించము. పార్టీ పరంగా చెప్పాలంటే ఏ పార్టీ అయినా క్రమశిక్షణ ఉండాలి. గాంధీ భవన్‌లో కానీ ఇంకెక్కడయినా చేసుకోండి. అసమ్మతి ఉంటే ముఖ్యమంత్రిని మార్చుకోండి కానీ ఇటువంటి పద్ధతులు ఏమాత్రం ఉండడానికి వీలు లేదు. మీ అసమ్మతిని నగ్నంగా ప్రదర్శించుకున్నా ఈ సప్లిమెంటరీ బడ్జెటు ముందు పెట్టకున్నా కూడా ప్రజలు ఎలాంటి నమ్మకం ఉండదు. అభివృద్ధి కార్యక్రమాలు చేపడదామంటే పాపం ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు ఏ విధంగా ధైర్యంగా ఉంటారు ? రోశయ్య గారు ఏమి చేస్తారు? ముఖ్యమంత్రి ఉండేదే డౌటు. ప్రతి రోజూ ఉండడం, ఎం.ఎల్.ఏలు సమావేశం పెట్టుకోవడం ఒక ఎం..ఎల్.ఏ బంజారా హిల్స్‌లో, ఇంకో ఎం.ఎల్.ఏ ఇంకెక్కడో ఒకరికి జ్యూస్ అట. ఇంకోరికి బటర్ మిల్క్ వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్ ఈ విధంగా డిన్నర్లు ఇచ్చుకుంటున్నారని ప్రజలు మొత్తుకుంటున్నారు. ఆ పద్ధతి మంచిది కాదు. ఇటీజ్ అప్రోప్రియేషన్ బిల్ దానికీ.దీనికీ ముడిపడి ఉంది. అసలు మీకు 24 గంటలూ అసమ్మతితోనే సరిపోయే. బాపి రాజు గారు తిరుపతి లడ్డూలు అందరికీ పంచి పెట్టారు. కొందరనుకున్నారు ముఖ్యమంత్రిగారికి తిరుపతి లడ్డూలతో వీడ్కోలు కాబోలనుకున్నారు. ఇటువంటి పరిస్థితులు రాష్ట్రంలో ఉంటే మీరు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేరు. మీ యొక్క సమ్మతి ఏమిటో మొదలే రుజువు చేసుకోవలసిన అవసరం ఉంది.

5.20 సా॥ 1989 అధ్యక్షా, మొదటి సారిగా యీ కళ్యాణ మండపానికి. లా అండ్ ఆర్డర్స్‌కు గ్రాంటు ఇస్ ఎయిడ్స్‌కు.. రూరల్ ఏరియాలలో వాటర్ సప్లయికి. మైనర్ ఇరిగేషన్ స్కీములకు, సైక్లోను ఎఫెక్టెడ్ ఏరియాలలో అనగా తెలంగాణాలో రాయలసీమలో సంవత్సరంలో వచ్చిన ఫ్లడ్ విషయంలో అన్ని జిల్లాలో వాటికొరకు డబ్బు

కేటాయించడం జరిగింది. రోడ్ల రిపైర్స్‌కు పాడైపోయిన ఇళ్ల రిపైర్స్‌కు, పంటపొలాల నష్ట పరిహారానికి గాను 350 కోట్ల రూపాలయలు కావాలని కోరడం జరిగింది. ఆ విషయం గురించి ఇక్కడ ఆర్థిక మంత్రిగారు ఏమీ ప్రకటన చేయలేదు. ప్రపంచ బ్యాంకు నుంచి నిధులు తెస్తారో భారత ప్రభుత్వం నుంచి నిధులు తెస్తారో ఎక్కడి నుంచితెస్తారో అన్న విషయం మంత్రిగారు ఈ సభలో ప్రకటన చేయలేదు. ఇకపోతే మైనర్ ఇరిగేషన్ కొరకు కొత్త ప్రాజెక్టులు తీసుకుంటామన్నారు. తెలంగాణా, రాయలసీమ, కోస్తా ప్రాంతాలలో మైనర్ ఇరిగేషన్ పనులకు రోడ్ల మరమ్మత్తులకు 3 కోట్ల రూపాయలు రెండు సంవత్సరాలలో పూర్తి చేయడానికి అంచనాలు వేసుకున్నారు. ఎందుకంటే ఫారిన్ ఎయిడ్ తీసుకున్నది ఈ మైనర్ ఇరిగేషన్ టాంకులు మరమత్తుకు చూపెడుతున్నారు. కాని ఈ మైనర్ ఇరిగేషన్ టాంకులు ఉన్నవాటినే రిపైర్స్ చేస్తూ ఒకటికి 10 సార్లు వాటి రిపైర్స్‌కే ఎస్టిమేజం వేస్తూ 10 సంవత్సరాల నుంచి వాటిమీద లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఇపుడు ఎన్నో టాంకుల రిపైర్స్, ప్రాజెక్టుల ప్రారంభం విషయంలో ప్రభుత్వం వద్ద కంప్యూటరైజ్ అయి ఉన్నాయి. ఇపుడు ఈ విధంగా లక్షలాది రూపాయలు ఈ కుంటాల రిపైర్స్‌కు వాడుతూ పోతూ ఉంటే ఆ డబ్బు దుర్వినియోగం అవుతూ ఉన్నందువల్లనే ఇపుడు రాష్ట్రం మొత్తం మీద వాటి రిపైర్స్‌కు ఈనాడు 350 కోట్ల రూపాయలు కావలసి వస్తున్నది. కాబట్టి నేను క్లారిపై చేయమన్న అన్ని విషయాల మీద ఆర్థిక మంత్రిగారు సమాధానాలు ఇస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య :- గౌరవనీయులైన విద్యాసాగర రావు గారు ఇపుడు తిరుపతి దేవుని ప్రసాదం బాపిరాజుగారు ఎండోమెంటు మినిష్టరుగా ఉంటూ పంపినారని చెప్పారు. ఆప్రసాదం ముఖ్యమంత్రిగారి వీడ్కోలుకు ఇచ్చిన ప్రసాదం వర్ణించారు. కాని తిరుపతి దేవుని ప్రసాదం తిన్న తరువాత అయినా విద్యాసాగరరావుగారు మంచిగా ఇక్కడ మాట్లాడతారని బాపిరాజుగారు భావించి ఉంటారు. కాని ఆప్రసాదం తిని ఇక్కడ బాపిరాజు గారిని శాపనార్థాలు పెడతారని అనుకొని ఉండరు. పాపం విద్యాసాగరరావుగారు ముఖ్యమంత్రిగారు వెళ్ళిపోతున్నారని జోస్యం చెబుతున్నారు. వారు ఎన్నో సార్లు పదవుల్లోకి రావాలని ఎన్నో పార్టీలు 10 సంవత్సరాలు కాదు పదిరోజులకొకసారి పెట్టారు, అయినా వారు ఏ మీ సాధించలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- నేనను అధికారంలోకి రావాలని ఆశ ఎపుడూ లేదు. కాని అధికారంలో ఉండే పార్టీవారు 10 ఏళ్ళపాటు మంచిగా రాష్ట్రాన్ని పాలించాలని కోరుకునేవారలలో మేము ఉన్నాము.

శ్రీ కె. అప్పలనాయుడు (ఉత్తర పల్లి) :- అధ్యక్షా తిరుపతి దేవస్థానం ప్రసాదం అయితే ఊరికే తెచ్చి పంపకూడదు. మంత్రిగారు దానిని ఊరికే తెచ్చారా? లేక కొని తెచ్చారో చెప్పలేదు.

శ్రీ కె. రోశయ్య :-అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు అమెరికా వెళ్లినపుడు తీసికొని వెళ్లిన ప్రసాదం ఇక్కడకు పంచిన ప్రసాదం కొన్నదో లేక దేవస్థానం వారు ఊరికే పంచమని ఇచ్చారో తెలుసుకుని సభవారికి తరువాత చెబుతాను

(నవ్వులు)

శ్రీ సి. నర్సిరెడ్డి :- అధ్యక్షా, ఇపుడు మన ఆర్థిక మంత్రిగారు గౌరవ నీయులైన రామారావుగారి మాదిరిగా తమ చేతులు ఇటు త్రిప్పి, అటు త్రిప్పి వారితో పాటీపడి యాక్షన్ చేస్తూ సమాధానం చెబుతున్నారు. అంటే వారు కూడా సినిమా యాక్టరులో ఎన్.టి ఆర్. గారితో పోటీ పడదల్చుకున్నారా?

శ్రీ. కె. రోశయ్య :- అధ్యక్షా. యాక్షన్ లో ఎన్.టి.ఆర్ గారితో నన్ను పోల్చడమంటే నక్కకూ నాగలోకానికి ముడిపెట్టినట్లు ఉంటుంది. యాక్షన్‌లో వారు ఎక్కడ నేను ఎక్కడ ? నాకు ఎన్. టి. ఆర్. లాగా యాక్షన్‌లో పోటీ పడాలని లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :- నేను చెప్పేది ఏమిటంటే రోశయ్యగారు మంచి రాజకీయవేత కావాలి కాని ఇట్లా యాక్షన్ చేయకూడదు. ఇపుడు అసలు విషయానికి వస్తే ఈ ఆంధ్రప్రదేశ్ అప్రాప్రియేషన్ బిల్లు ఏది అయితే ఉందో దాని కొరకు 1.99.29.340.00 రూపాయలు మించకుండా అధికంగా ఇదివరకు కేటాయించిన డబ్బు కాకుండా కోరినట్లు అర్థం అవుతున్నది. కానీ ఈ బిల్లులో ఈ ప్రభుత్వం కనిపించడం లేదు. ఈ తెలుగుదేశం ప్రభుత్వం నుంచి మీరు అధికారాన్ని హస్తగతం చేసుకున్నతరువాత మీరు చేసినది ఏమీ లేదు. మీరు మంచి పనులు చేస్తారేమోనని ఎదురు చూశాము. రోశయ్యగారు అన్నట్లు మేము ఎపుడూ అధికారంలోకి రావాలని కోరుకోలేదు. మాకు తెలుసు మేము అధికారంలోకి రాలేమని. కాని పరిపాలనలోనికి వచ్చినవారు ఈ రాష్ట్రానికి మేలు చేయాలి. ఈ రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలని ఈ కాంగ్రెసువారికి మంచి పేరు రావాలని మేము కూడా కోరుకుంటాము.

5.30 కాని మరి కాంగ్రెస్‌వారు అధికారంలోకి వచ్చి దాదాపు 10. 11 నెలలు గడుస్తూ ఉంది.

సా॥ అధ్యక్షా, రోశయ్య గారు ఈ బిల్లుని ప్రవేశ పెట్టినపుడు మేము ఫలానా మంచి పని చేశాము. ఇదుగో ఈ మంచి పని చేశాము. ఈ మంచి పని చేశాము. ఈ మంచి పని చేశాము అని ఒక్క మాట కూడ చెప్పలేదు. అధ్యక్షా, మాకూ కనబడటం లేదు. అధ్యక్షా, వారు చెప్పకపోయినా కనీసం వారు ఏమైనా మంచి పనులు ఈ రోజు కాంగ్రెసు ప్రభుత్వము వారు వచ్చిన తరువాత ఏమైనా చేస్తున్నారా చూద్దాము అని అనుకున్నా మచ్చు కైనా కనబడడం లేదు. ఈ 11నెలల లోనే మీరు ఆడిన మాటలు. మీరు చెప్పిన మాటలు. చేసిన వాగ్దానాలు అన్ని మరచి పోయినారేమో అనే అనుమానం నాకు ఈ సందర్భంలో కనిపిస్తున్నది. ఈ సంవత్సరం జరగుతున్నటువంటి కష్ట నష్టాలు ఏ విధంగా ఉన్నాయి ప్రజలు ఏవిధంగా బాధ పడుతున్నారు అనే విషయం ప్రభుత్వానికి తమరి ద్వారా మనవి చేస్తున్నాను. మొట్ట మొదటిగా రోడ్ల విషయం తీసుకుంటే హైదరాబాదు పట్టణంలో ఉండేటటువంటి రోడ్లు అయితే నేమి లేక రాష్ట్రంలో ఉండే రోడ్లు అయితేనేమి పూర్తిగా చెడిపోయినాయి. అసలు రోడ్లు ఉన్నాయా లేదా అనేటటువంటి అనుమానం కూడ వస్తున్నది. మనం బస్సులలో గాని కార్లలో గాని ప్రయాణం చేస్తూ ఎక్కడికి వెళ్లినా గాని అసలు మళ్ళీ తిరిగి ఆ వాహనం సురక్షితంగా వస్తుందా అనే అనుమానం కూడ ఈ రోజు ఈ రోడ్ల పరిస్థితిని చూస్తే కలుగుతుంది.

ఎక్కడా రోడ్లకు మెయిన్‌టెనెన్స్ లేదు. డబ్బు కేటాయింపు లేదు. ఇంజనీర్లు ఎవరిని అడిగినా కూడ, ఈ దుస్థితి నుంచి ఎట్లా బయట పడతాము అని ఏ జిల్లా ప్రణాళికా కమిటీలలో జిల్లా పరిషత్తులలో ఎక్కడ అడిగినా ఎక్కడా డబ్బులు లేవు. చేయలేము అనడమే జరగుతూ ఉంది అటువంటప్పుడు ఈ రోడ్లు నిజంగా బాగు పడతాయా లేదా అన్న విషయాన్ని తమరు చెప్పాలి. చాల ముఖ్యమైన విషయం. రాష్ట్రములో మనకు రోడ్లు కనుక సక్రమంగా లేకపోతే మనకు ప్రయాణంలో ఎంతో ఇబ్బంది కలుగుతుంది. ఆర్.టి.సి. బస్సులు కూడా రోజూ చెడిపోయి రోజూ నష్టానికి గురి అయి స్పేరు పార్ట్స్ పోయి బస్సులు పూర్తిగా నాశనము అయి పోయి ఆ డిపార్టుమెంటు కూడా భరించలేనటువంటి నష్టాన్ని ఎదుర్కోవలసినటువంటి కష్టము ఏర్పడుతోంది. ఈ రోడ్లను తొందరగా బాగు పరచవలసిన అవసరం ప్రభుత్వం ఏమాత్రము కూడ లెక్క చేయడం లేదు. అది చాల విచారకరంగా ఉంది. ఇప్పుడైనా గాని మీరు దీన్ని గమనించి ఏమైనా చేయడానికి సిద్ధముగా ఉన్నారా? మీరు ఏమైనా డబ్బులు ప్రోగు చేసి ఈ కార్యక్రమాన్ని చేపట్టడానికి సిద్ధముగా ఉన్నారా? వీలు అవుతుందా లేదా అనే విషయాన్ని ఖచ్చితముగా చెప్పాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఈ హవుసింగు స్కీము ఉంది మీకు తెలుసు. తెలుగుదేశం వారు ఉండేప్పుడు హవుసింగు స్కీము వారు చాల ఇళ్ళు కట్టారు కాబట్టి భారత దేశంలోని ఆంధ్ర రాష్ట్రం మొట్టమొదటి రాష్ట్రంగా పేరు పొందినట్లు మహాఘనంగా పేరు సంపాదించామని అన్నారు. మేమూ కూడ నిజమే అనుకున్నాము. కాని దానిని తప్పు అని మీరు నిరూపించలేకపోతున్నారు. కట్టే ఇళ్లని ఆపేశారు. అంతకంటే ఏమైన ఎక్కువ కట్టించి మేము మీకంటే బాగా చేశాము అని ప్రజల మెప్పు పొందుతారేమో మా అందరి యొక్క సహకారాన్ని పొందుతారేమో రేపు వచ్చే ఎన్నికలలో మీకు మీరే వోట్లు సంపాదించుకుంటారేమో అని అనుకుంటే ఆ కట్టబడే ఇళ్లు ఏవైతే ఉన్నాయో వాటిని కూడా ఎక్కడికక్కడే ఆపివేయడం జరిగింది. ఆ కార్యక్రమము కూడ కుంటుపడడం జరిగిందని చెప్పి చాల విచారిస్తున్నాను. ఎందుకని ఆ కార్యక్రమాన్ని ఆపినారు? బీదలకు గ్రామాలలో ఉండేటటువంటి పేద వారికి అట్టడుగున్నటువంటి వారికి ఏదో తలదాచుకోడానికి మనం సహకరించి పేద ప్రజానీకానికి చిన్న చిన్న ఇళ్ళు కట్టించాలి అనేటటువంటి కార్యక్రమాన్ని చేపట్టి అది సవ్యంగా సాగిపోతుండే సమయంలో అకస్మాత్తుగా ఈ 10,11 నెలల నుంచి ఆపేయడం జరిగింది. ఎందుకు ఆపినారు, ఏమిటి కారణం? ఈరోజు మేము గ్రామాలకు పోతే ప్రజలు అడుగు తున్నారు. కొత్తగా మంజూరు అయినటువంటి ఇళ్లను ప్రారంభించడంలేదు. కాంగ్రెస్‌వారు ప్రభుత్వంలోకి వస్తే చాలా బాగా చేస్తారని అనుకున్నాము. ఇంత తొందరగా మమ్మల్ని ఇంత నిరుత్సాహ పరుస్తారా అని వాళ్లలో ఒకవిధమైనటువంటి నిరుత్సాహం రేకెత్తుతూ ఉంది. అన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఏమీ ఆలోచన చేయకుండ మాకు పదవులు వచ్చినవి కదా, మంత్రి పదవులు వచ్చినవి, టి.ఏ., డి.ఏలు వస్తున్నాయి మాకు కారులు వచ్చినాయి. అని అనుకుంటూ ఉంటే తరువాత చాల కష్టము అవుతుందనే విషయాన్ని మీరు ఒకసారి గుర్తు చేసుకోవాలని తమరి ద్వారా నేను మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఎలక్ట్రిసిటీ రంగాన్ని తీసుకుందాము అధ్యక్ష గతంలో ఎన్.టి.ఆర్. గారి ప్రభుత్వం ఉన్నప్పుడు కూడ ఎలక్ట్రిసిటీ పరిపడినంత లేదు. రైతులకు చాల ఇబ్బంది ఉండేది.

పంటలు ఎండి పోయినాయి. మరి ఇప్పుడు ఎలక్ట్రిసిటి కోత విధించడం జరిగింది. ఈ 11 మాసాలలో కొద్దిగా అయినా కూడ మీరు పైకి రావడానికి ప్రయత్నం చేసినట్లు కనబడడంలేదు. స్కూలు బిల్డింగ్సు విషయానికి వస్తే స్కూల్సులో కంటిన్‌జెన్సీ విషయానికి వస్తే రోజు రోజుకు పీటన్నిటిలో మనం వెనుకబడిపోతూ ఉన్నాము. మండలాలలోను జిల్లా పరిషత్తులలోను స్వీపర్సు గాని, బ్లాక్ బోర్డుగాని. చాకోపీస్ గాని పీటన్నిటికి డబ్బు అవసరం ఉంటుంది. టీచర్సు శాలరీస్‌లో 6 శాతం డబ్బు పీటికి రిలీజ్ చేయవలసి ఉంటుంది. మొత్తం రిలీజ్ చేసే డబ్బు రిలీజు కాలేదు. చిన్న ఉద్యోగులు స్వీపర్సు మొదలైన వారి జీతాలు కూడ 6నెలలు పది నెలలు అయినా కూడ చెల్లించలేని పరిస్థితి ఈ రోజు మండలప్రజా పరిషత్తులలో ఏర్పడింది. మండల ప్రజా పరిషత్తు మీటింగులకు వెళ్లాలంటే భయపడాల్సి వస్తోంది. మా జీతాలు ఏమి చేశారు అని అక్కడ అడుగుతున్నారు. ఇక పీ. డ్బ్లు స్కీము ఆంధ్ర ప్రాంతంలో శాన్‌క్షన్ అయినవి పూర్తి అవుతున్నాయి. కాని తెలంగాణా ప్రాంతంలో 75 శాతం వరకు నిలిచి పోయాయి. డామ్సుకట్టడం లేదు. కంట్రాక్టర్సు పని చేయడం లేదు. పీటి అన్నిటికి కారణం ఏమిటి? ఎన్నో సార్లు ఇవి పంచాయతీరాజ్ మినిష్టరుగారి దృష్టికి తేవడం జరిగింది. ఇంజనీర్లతో కూడా సమావేశం పెట్టడం జరిగింది. కాని ప్రగతి ఏమీ జరగలేదు. ఉన్నచోటనే ఉండి మనం ఏ వైపుకి ప్రయాణిస్తున్నాము? ప్రగతి వైపుకి ప్రయాణిస్తున్నామా? లేక ప్రగతిని తప్పివేరే వైపుకి పోతున్నామా అని అనుమానం కలుగుతుంది. అని నేను మనవి చేస్తున్నాను. ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉన్నాయి. పెద్ద పెద్ద ప్రాజెక్టులు ఉన్నాయి. జూరాల ప్రాజెక్టు ఉంది. తెలుగు గంగ ప్రాజెక్టు ఉంది. శ్రీశైలము లెఫ్టకెనాల్ ఉంది. శ్రీరామసాగర్ ప్రాజెక్టు ఉంది. ఈ ప్రాజెక్టులలో కూడ పని చాల కుంటు పడి నడుస్తూ ఉంది. పని ఎంత తొందరగా అయితే మనం ముందుకు సాగిపోవాలని అనుకున్నామో రైతాంగానికి ఎంత తొందరగా నీళ్ళు ఇవ్వాలని అను కున్నామో అంత తొందరగా పీటికి డబ్బు ఇవ్వడం లేదు. ఒక వేళ డబ్బు ఇచ్చినా అది ఖర్చు కావడంలేదు. పనులు కావడం లేదు.ప్రత్యేకంగా మహబూబ్‌నగర్‌లో జూరాల ప్రాజెక్టు పని సరిగా జరగడం లేదు. ప్రతి రోజు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూనే ఉన్నాను.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, తమ ద్వారా సభ అనుమతిని కోరుతున్నారు. స్పీకరు గారు ఇందాక ఈపేనల్ టీచర్సు సమస్యను గురించి పేనల్ టీచర్సుతో మాట్లాడదాము అన్నారు. ఇక్కడ మిత్రులు నోట్ చేసుకుంటారు. ఒకసారి నేను వెళ్ళి వస్తాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :- రోశయ్యగారు లేకపోతే ఇక ఎందుకు?

5.40 మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- అలాగే.
సా॥

శ్రీ సి. నర్సిరెడ్డి :- అధ్యక్షా, శ్రీ రోశయ్యగారు వెళ్లిన తరువాత నేను చెబితే ఆనకు ఎవరూ సమాధానం చెప్పరు. వారికి హక్కు ఉంది. వారుతప్పకుండా కూర్చోవాలని నేను కోరను.

శ్రీ కె. రోశయ్య :- నేను హక్కుగా క్లెయిం చేయడం లేదు. వారు రెండవ సారి కూడా కబరు పంపించారు.

శ్రీ సి. నర్సిరెడ్డి :- నాకు ఏమీ అభ్యంతరం లేదు. అదేవిధంగా ఈ మైనర్ ఇరిగేషను సోర్సెస్ ఉన్నాయి. గ్రామాలలో ఉన్నటువంటి చిన్న చిన్న చెరువులు ఉన్నాయి. 100 ఎకరాలకు లోబడిన చెరువులు ఉన్నాయి. ఈ చెరువులన్నీ పంచాయతీ రాజ్ సంస్థలకు అప్పగించడం జరిగింది. మండల్ ప్రజా పరిషత్‌కో జిల్లా ప్రజాపరిషత్‌కో ఈ చెరువులను అప్పగించడం జరిగింది. కాని వీటిమెయిన్‌టెనెన్సు గ్రాంటు సక్రమంగా రిలీజు కావడం లేదు. ఈ మెయిన్‌టెనెన్సు సక్రమంగా జరగడం లేదు. ఎక్కడైనా తెగిపోయిన చెరువులు ఉంటే మండలానికి 5 వేలు, 10 వేలు ఇస్తే - ఆ మండలంలో 80, 90 చెరువులు ఉంటే ఏ ఒకటి, రెండు చెరువులకు అతి కష్టం మీద రిపేర్లు చేయగలుగుతాము. తెగిపోతే ఆకట్ట వేయగలుగుతాము కాని ఆ మండలంలో ఉన్నటువంటి చెరువులన్నింటికీ మెయినెటెయిన్ చేయడానికి సరిపోయినంత డబ్బు ఈనాడు ప్రభుత్వం రిలీజు చేయడం లేదు. ఎన్నో ఇబ్బందులకు ఈనాడున్నటువంటి పంచాయతీ మండలాలు గురి అవుతున్నాయి. ఆ రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. పంటలు పండించ లేకపోతున్నారు. చెరువులు మెయిన్‌టెయిన్ చేయలేక పోతున్నారు రైతాంగం చాలా ఇబ్బంది పడుతున్నదనే విషయాన్ని తమద్వారా ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను.

అదేవిధంగా నిరుద్యోగ సమస్య ఉన్నచోటనే ఉంది. అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో ఉద్యోగాలు కలుగచేస్తామని చెప్పారు. మీరు కొత్తగా ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు. ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగం ఇచ్చి వారిని తృప్తి పరిచారు. మీరు యువకులను ప్రోత్సహించి పనికల్పించి వారు నక్సలైట్లు కాకుండా, ఇతరత్రా బందిపోటు దొంగలు కాకుండా, వారు తప్పుత్రోవ పట్టకుండా వారిని సక్రమమైన మార్గంలో ఉంచడానికి మీరేమైనా భృతి కల్పించారా? వారిని ఆ విధంగా ఏమైనా సక్రమమైన దారిలో పెట్టారా? ఈ విషయంలో మీరు ఒక్క మాట అయినా చెప్పగలరా అని నేను ఈ ప్రభుత్వాన్ని నిలదీసి అడుగుతున్నాను.

ఈ సందర్భంలో రైతుల గురించి ఒక ముఖ్యమైన విషయం మనవి చేస్తాను. ఒక సంవత్సరం నుంచి రైతులకు కావలసినటువంటి ప్రతిపత్తి, వారికి కావలసినటువంటి డబ్బు, వారికి పెట్టుబడికి అవసరమైన డబ్బు బాంకులు కాని కో ఆపరేటివ్ సొసైటీలు కాని ఇవ్వకపోవడం వల్ల వారు పంటలు పండిచడంలో చాలా దెబ్బతింటున్నారు. ఒక రైతాంగమే బాధ పడడం కాదు. ఈ రైతాంగం పంట పండించక పోతే ఈ రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. ఆర్థిక పరిస్థితి దిగజారే సమస్య ఉత్పన్నం అవుతుంది. ఆర్థిక పరిస్థితి తప్పకుండా దిగజారుతుందనే విషయాన్ని ఈ ప్రభుత్వం గమనించాలి. ఎంతవరకైతే రైతులకు మనం ఆర్థిక సహాయం చేయమో, పరపతిని అందించమో, వారి పెట్టుబడికి తగినటువంటి డబ్బును మనం సమీకరించమో అంతవరకు రైతాంగం ఎప్పుడూ మనకు తగినటువంటి పంట పండించి వాడి ఆర్థిక పరిస్థితి బాగుపరచుకొని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు పరచే అవకాశం లేనేలేదు.

ఈనాడు కోఆపరేటివ్ సొసైటీలు అసలే పని చేయడం లేదంటే- వారికి కొద్దో గొప్పో ఏలైనంతవరకు పని చేసేటటువంటి అవకాశం ఉన్నటువంటి ఆ ప్రెసిడెంట్సు కాని చైర్మన్‌లు కాని ప్రయత్నం చేస్తూ ఉంటే - వారు రైతాంగం యొక్కఇబ్బందులు అర్థం చేసుకొనే వారు అక్కడ ఉంటే వారు కూడా ఉండవద్దని తొలగించి వేయడం చాలా విచారకరం. ఈనాడు వారిస్థానే గవర్నమెంటు ఉద్యోగులను పర్సన్ ఇన్‌ఛార్జిగా వేసి ఉన్నటువంటి సొసైటీలను కూడా నిద్రపోయే విధంగా చేసారు. అప్పు మాఫీ ఏదైతే ఉందో అది సెంట్రల్ గవర్నమెంటు వారు 10 వేల రూపాయల వరకు మాఫీ ఇస్తామని ఎప్పుడో ప్రకటించారు. కాని మీరు ముందుకు రాక దినదినానికి వెనుకంజ వేసి దినదినానికి వెనుకకు పోయి రైతుకు ఉత్సాహం ఇవ్వక. రైతుకు ప్రోత్సాహం ఇవ్వక, అప్పుడప్పుడు మేము ఇచ్చేది లేదు . మేము ఈ మాఫీ ఇవ్వమని చెప్పి చివరకు 10 మాసాలు గడిచిన తరువాత సరే మేము కూడ ఇస్తామని ఒప్పుకున్నారు. ఈ 10 మాసాలు కాలం వృధాగా పోయింది. మనం రైతాంగానికి ఏ ఆర్థిక స్థోమత అయితే అందించవలసిన అవసరం ఉందో అది వారికి అందించలేక వారికి చాలా నష్టం చేసాము. పంటలు పండించలేక పోయాము. దానివల్ల రాష్ట్రానికి తీరని నష్టం జరిగిందని ఈ సందర్భంలో తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. నేను ఎన్నో సందర్భాలలో ఈ ప్రభుత్వాన్ని తమ ద్వారా రిక్వెస్టు చేసాను. మీరు ఎంతవరకైతే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి వెనుకబడిన ప్రాంతాలను గుర్తించరో ఆ ప్రాంతాలను గుర్తించి ప్రత్యేకమైన డబ్బు కేటాయించి ఆ ప్రాంతాలను ఇతర ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చెందేటటువంటి అవకాశం కల్పించరో అంత వరకు సమగ్రత అనేదానిని మనం కాపాడలేమనే విషయాన్నిప్రభుత్వం గమనించాలని తమద్వారా మళ్ళీమళ్ళీ ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. అవసరమైతే అభివృద్ధి చెందినటువంటి ప్రాంతాలకు డబ్బు ఆపి అక్కడ అభివృద్ధిని ఆపి ఏ ప్రాంతం అయితే వెనుకబడి ఉందో ఆ ప్రాంతం అభివృద్ధి కోసం ఆ డబ్బును మళ్లించి ఈ ప్రాంతం సమానంగా అయిన తరువాత అన్నిప్రాంతాలను దృష్టిలోఉంచుకొని మనం అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తే బాగుంటుంది. కాని ఎక్కడ ఉన్నది అక్కడనే వదిలిపెట్టి అభివృద్ధి చెందిన ప్రాంతాలు ఇంకా అభివృద్ధి చెందుతూ ఉంటే అది న్యాయం కాదు. ఇది ప్రభుత్వం యొక్క కర్తవ్యం కూడా కాదు. అనేటటువంటి విషయాన్ని ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను.

శాంతిభద్రతల విషయం గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. చాలామంది స్నేహితులు చెప్పారు. ఈ రోజు ఎవరికీ భద్రత లేదు. ఎవరికి ఈ రోజు శాంతం అనేది ఈ రాష్ట్రంలో లేదు. చాలా ఇబ్బందులలో ఉన్నాము. వాటిని ఏ విధంగా అధిగమిస్తామో ప్రభత్వం ఆలోచించి ఒక సముచితమైన నిర్ణయం తీసుకొని ముందుకు రావాలని కోరుతూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చించినందుకు తమకు నా కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ. ఎమ్. ఓంకార్ :- అధ్యక్షా, ఈ సప్లిమెంటరీ గ్రాంట్సు. ఎప్రోప్రియేషను బిల్లుల సందర్భంలో సహజంగా 185 కోట్ల 45 లక్షల 90 వేల రూపాయలు అడుగుతూ ఉన్నప్పుడు కొంచెము ప్రభుత్వ కార్యకలాపాలు సమీక్ష చేసుకోవలసిన అవసరం కూడా మాకు ఉంటుంది. ఈ ప్రభుత్వం వచ్చి 10 నెలలు దాటుతున్నది. అయితే ఈ 10 నెలల కాలంలో మొత్తంగా

చూసినప్పుడు నెట్ రిజల్టు ఏమిటంటే ఆర్థికరంగంలో బడ్జెటు శాంక్షను అయినప్పటికి ఇంతవరకు ఒక్క పైసా కూడా విడుదల కాలేదు, ఒక్క అభివృద్ధి కార్యక్రమం నడవడం లేదు. రోడ్లు కాని ఇరిగేషను వర్కు కాని, మంచినీటి పథకాలు కాని గృహ నిర్మాణాలు కాని - అన్ని ఎక్కడికక్కడ స్తంభించిపోయాయి. ఈరోజువరకూ ఎక్కడా కూడా లేదు. జిల్లా ప్రజాపరిషత్ సమావేశంలో కాని జిల్లా ప్రణాళికాభివృద్ధి సమీక్షా మండలి సమావేశంలో కాని ఏమీ లేదు. సమీక్షా సమావేశంలో కేవలం కూర్చోవడం లేచిపోవడం తప్ప ఒక్క పైసా బడ్జెటు లేదు. కరంటుకు కొత్తగా ఒక్క కనెక్షను ఇవ్వడానికి కూడా వీలులేకుండా ఉంది ఈ రోజు వరకు. ఏమండలానికి ఎన్ని ఇస్తున్నారు అనేది కూడా తెలియని పరిస్థితి ఉంది. అంతేగాకుండా పరిపాలనా రంగంలో చూస్తే ఈరాష్ట్రంలో పరిపాలన లేదని చెప్పవలసి వస్తుంది. అది రెండు రకాలుగా చూడాలి. మొత్తం రాష్ట్రాన్ని నడిపేది మంత్రివర్గం. మొన్న శాసనసభ సమావేశాలు ప్రారంభం అయ్యేదాకా కూడా మంత్రివర్గం విస్తరణ జరుగలేదు. కొంతమంది మంత్రులే ఉన్నారు. 60% ముఖ్యమంత్రిగారే పెట్టుకున్నారు. ఏమి నడుస్తుంది పరిపాలన ? ఉన్న ఫైల్సు అన్ని కుప్పలుగా పెరిగిపోయాయి. ఆ తరువాత మంత్రివర్గ విస్తరణ జరిగినప్పటికి అన్ని శాఖలకు తల మాత్రం ముఖ్యమంత్రిగారు పెట్టుకున్నారు. ఇక నడుము, కాళ్ళుమాత్రం మిగిలిన మంత్రులకు వదిలేసారు. ఏ నిర్ణయం తీసుకొనడానికి స్వతంత్రంగా వ్యవహరించడానికి వీలులేనటువంటి పరిస్థితి ఉంది. మాకు వారి ఆంతరంగిక వ్యవహారాలలో వ్రేలు పెట్టవలసిన అవసరం లేదు లేకపోతే మాకు ఆ ప్రయోజనం కూడా లేదు. కాని రాష్ట్రంలో పరిపాలన దెబ్బతిని పోతున్నది. మొత్తం స్తంభించి పోయిందనే విషయం చెప్పడానికి నేను ఈ విషయం ఉదాహరణగా ఎత్తుకోవలసి వస్తున్నది. అధికారులను తరచు మార్చడం జరగుతున్నది. ఐఎఎస్ ఆఫీసర్సును కాని ఇతర ఉన్నతాధికారులను కాని ఈ 10 నెలలలో 3 సార్లు, 4 సార్లు మార్చడం జరిగింది. వారానికి ఒకసారి, వారానికి రెండు సార్లు ట్రాన్స్‌ఫర్ వేసిన ఉదాహరణలు ఉన్నాయి. ఈవిధంగా అస్థిరత్వం ఒక వైపున సాగుతూ ఉంటే ఇక పరిపాలన అనేది ఎవరైనా తమంతట తాముగా బుద్ధిపుట్టి పని చేస్తే తప్ప ఏదో ఒక నిర్ణయం ఉంది. ఆ నిర్ణయానికి అనుగుణంగా పని చేయవలసి ఉంటుంది అనేది ఎవరి దగ్గర లేకుండా పోయింది. ఆ విధంగా పాలసీ నిర్ణయించే ప్రభుత్వ వ్యవస్థే మొత్తం తలక్రిందులై పోయిందని నేను మీకు విన్నవించుకొంటున్నాను. మండలాల విషయానికి వచ్చేటప్పటికి మండల లెవెల్‌లో డబ్బు లేకపోతే ఇంకొక వైపున మండలాలు రద్దు అవుతున్నాయని ఎవరికి పట్టింపు లేని విధంగా అక్కడ వారు వ్యవహరిస్తున్నారు అని చెప్పారు. పైగా రికార్డు అన్నీ పాత సమితి హెడ్‌క్వార్టర్సుకు చేర్చుతున్నట్లు మాకు వార్తలు వస్తున్నాయి. ఈ మండలాలు రద్దు అనేది ఎప్పుడు మొదలు పెట్టారో అప్పటి నుంచి క్రింది స్థాయిలో పని చేయవలసిన వారు ఎవరూ కూడా పని చేయకుండా పోయారు.చివరకు ఎవరికి వారే యమునా తీరేగా వ్యవహరిస్తున్నారు. నిజంగా ఒక మాటలో చెప్పాలంటే ఈ రాష్ట్రంలో పరిపాలన అనేది లేదు. ఒకరకంగా ఎవరికివారే యమునా తీరేగా వ్యవహరిస్తున్నటువంటి పరిస్థితులలో క్రింది నుంచి మీది వరకు

ఉంది. ఇది చాలా బాధాకరమైన విషయం అని చెప్పవలసి ఉంటుంది. శాంతిభద్రతల విషయానికి వస్తే దానిలోరెండు అంశాలు ఉన్నాయి. శాంతిభద్రతల సమస్యను చర్చించినప్పుడు నా ఆరోగ్యం బాగుండక పోవడం వల్ల నేను ఆ చర్చలలో పాల్గొనలేక పోయాను, నేను రాలేకపోయాను. సంఘ వ్యతిరేక శక్తులు. గుండాలు విచ్చలవిడిగా విజృంభించారు. ఇది ఒక వాస్తవం ఈ రోజున నక్సలైట్సు పరిస్థితి ఏమిటి? ఒక విధంగా చెప్పాలంటే పారలల్ గవర్నమెంటు ఈ రోజుకు కూడా సాగుతున్నది. కాదని మీరు అధికారయుతంగా ఖండించవచ్చు. నిజం చెప్పాలంటే నిజామాబాదు ఎస్.పి శ్రీ మీనాగారు ఆయన తనంతట తానుగా తీసుకున్నటువంటి చొరవ వల్ల ఈ ప్రభుత్వానికి ఒక ప్రభుత్వం అనేది ఉన్నది అనే ఇమేజ్ మిగిలింది. నిజామాబాద్ ఎస్.పి కనుక ఆచర్య తీసుకోకపోతే ఈ రోజుకు పరిస్థితి మరింత అధ్వాన్నమయ్యేది.

5.50 నా॥ అయన చర్యలు తీసుకొనకపోతే ఈ రోజు నాటికి పరిస్థితి మరింత అధ్వాన్నంగా అయ్యింది. యిప్పటికైనా మెరుగు కాలేదు. ఏమీ మెరుగు కాలేదు. అక్కడ ప్రజా కోర్టులు పేరుతో నడుపుతున్నారు. హరిజనులను పట్టుకుని చంపేస్తున్నారు. చితకబాదుతున్నారు. వారు ఎవరి దగ్గరకు పోయి గాని, మీ దగ్గరకు గాని పోయి చెప్పుకునే పరిస్థితులు లేవు అక్కడ. అక్కడ ప్రజలలో ఒక భాయనక వాతావరణం ఏర్పడింది. డబ్బును విచ్చలవిడిగా వసూలు చేస్తున్నారు. ఆర్.టి.సివారు భయపడుతున్నారు. పోలీసు వారు కూడా భయపడుతున్నారు. వారు చేస్తున్నటువంటి దుర్మార్గాలను గురించి చెప్పుకునే నాధుడు లేడు. అఖరికి ఐ.పి.యస్ ఆఫీసర్సు కూడా ఈ కాలంలో వీరితో బ్రతికేది లేదు. ఏదో జీతం తీసుకుని కాలం వెళ్ళ బుచ్చుకుని బయట పడదాము అనే ఆలోచనతో ఉన్నారు. డి.యస్పి లెవలు వారితో మీరు మీ జోలికి రాకుండా ఉండండి. మేము మీ జోలికి రాకుండా ఉంటాము అని ఒప్పందాలు చేసుకుని బ్రతకవలసిన దుర్గతి ఈ క్రింది తెగలు వారికి పట్టింది. ఈ పద్ధతులు సాగుతూ ఉంటే ఈ ప్రభుత్వ కాలములో శాంతిభద్రతలు మంచిగా ఉన్నాయని విశ్వసించడానికి వీలు ఉంటుందని ఎట్లాగు నమ్ముతాము. పైగా ఒక విషయం ఆలోచించండి. నక్సలైట్లు ఊరికే కిడ్నాప్ చేస్తున్నారు. వారిని కిడ్నాప్ చేస్తూ ఉంటే ప్రభుత్వము వారిని ఏమి చేస్తున్నది. ? వారిని బ్రతిమాలుతున్నది . విన్నవించుకుంటున్నది? విజ్ఞప్తి చేస్తున్నది. రాయబారాలు నడుపుతున్నది ఇదే కనుక అయిటనట్లయితే ప్రభుత్వాన్ని ఒక విషయం అడగదలుచుకున్నాను. ప్రభుత్వము మీరా ? వారా? వారంటే వారి దగ్గరకు పోతాము. మీరంటే మీ దగ్గరకు పోతాము. అంతేగాని మీరు ఈవిధంగా వారిని బ్రతిమాలడం అధికారులను వారి దగ్గరకు పంపి రాజీ పడమని చెప్పడం వారి కాళ్ళు పట్టుకోమని చెప్పడం - ఏమిటి అధ్యక్షా, ఇదంతా. ఇట్లాగయితే ప్రభుత్వము ఉన్నట్లా? ప్రభుత్వము లేనట్లే అని అందరికి తెలిసిపోయింది. కాంగ్రెసు వారిని ఎన్నుకోవడం - దొంగను దించి దరాలమును ఎత్తుకున్నట్లుగా ఉందని వాపోతున్నారు. శాంతిభద్రతలు చాలా తీవ్రంగా క్షీణించాయి. ముఖ్యమంత్రి గారు మొన్న ఒక ప్రకటన చేస్తూ శాసనసభ్యులు వారి నాయకులు సలహాలు

ఇవ్వడానికి ఒక సలహా మండలిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎందుకండి సలహామండలి? దేనికండి సలహా మండలి? శాంతిభద్రతలు నిర్వహించడానికి సలహాలు దేనికండి? ఇది ప్రభుత్వ పాలసీ కాదా ? ప్రభుత్వము తీసుకోవలసిన నిర్ణయం తీసుకోవాలి. ఇప్పటికే చేయి దాటిపోయింది. మాలాంటి రాజకీయ నాయకులకు, రాజకీయ పార్టీలకు ఆ గ్రామాలలో పని చేసే పరిస్థితి లేదు. నక్సలైట్ల తుపాకులకు ఎదురు తీర్చే వారు లేరు. రాజకీయాలకు సంబంధించినటువంటిది కాబట్టి ఆ పార్టీని నిషేధించండి. అట్లాంటి ఆర్గనైజేషను నిషేధించండి. వారి మీద కఠినమైన చర్యలు తీసుకోండ. పోలీసు డిపార్టుమెంటును క్రింది నుంచి పై దాకా ప్రక్షాళన చేయండి. మీరు నక్సలైట్ల జోలికి పోరు. మీ పోలీసు వారు అయిన వాడిని, కాని వాడిని తీసుకుని వచ్చి డబ్బులు వసూలు చేసే విధానం సాగుతున్నది. అమాయక ప్రజలను తీసుకుని వచ్చి లాకప్‌లోపెట్టి వారిని హత్య చేస్తున్నారు. ఇట్లాంటి దురవస్థ లేకుండా చేసుకోవాలి. ట్రైబల్స్‌కు ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ట్రైబల్స్‌కు ప్రత్యేక జిల్లాలు ఏర్పాటు చేస్తే వారి వెల్‌ఫేర్ కార్యక్రమాలు పూర్తి కావు. షెడ్యూల్డ్ ఏరియాలలో ఉన్న గిరిజనులకు ప్రాంతీయ పరిపాలన యివ్వండి, వారికి రీజనల్ ఎటానమీ ఇవ్వండి. అదిస్టేట్ గవర్నమెంటు క్రిందనే నడుస్తుంది. అంతవరకు వారి పరిస్థితులు మెరుగు పడవు. రిజర్వేషన్సు గురించి మండల్ కమీషను సిఫారసుల ననుసరించి ఆర్థికంగా సాంఘికంగా విద్యావిషయకంగా వెనుకబడిన కులాల వారికి 27 శాతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం చేసినది. దానిని వ్యతిరేకిస్తున్న వారు ఉన్నారు. వ్యతిరేకిస్తున్న వారు ఏరకంగా వ్యవహరిస్తున్నారంటే చీపుళ్లు పట్టుకుని బజార్లలో ఊడ్చుతూ ప్రచారం చేస్తున్నారు. కొంతమంది గడ్డము చేస్తున్నారు. ఒకాయన కటింగు చేస్తున్నాడు. శ్రామిక శ్రమను అగౌరవపరిచే నీచానికి దిగుతున్న ఈ సమాజంలో కొంతమంది అగ్రవర్ణములు వారు ఎప్పటికి కుర్చీలోనే కూర్చోవాలి. మీతో పాటు ఇంకొక కులంవారు మీతో పాటు కుర్చీలలో కూర్చోకూడదు. అనే భావన ఎంతవరకు సమంజసము హిందూమతం అనే దురహంకారంలో పోతున్నారే? హిందూమతమని అంటున్నారు ఒక వర్ణ వ్యవస్థను స్థిరపరిచే హిందూ మతమా? భారతీయులందరిని ఒక త్రాటి మీద నిలబెట్టేది? ఏమండి కులవ్యవస్థను స్థిరపరిచే ఈ హిందూ మతమేనా ఈరోజున దేశాన్ని సమైక్యంగా ఉంచగలిగేది. వాస్తవం చెప్పాలంటే హిందూమతం పేరుతో అగ్రవర్ణాల అధికారాన్ని దురహంకారాన్ని పెత్తనాన్ని చలాయించడానికి నిలబెట్టడానికి నిర్వహించడానికి చేస్తున్నామా? ఏ మి కొంపలు మునిగిపోతాయని ప్రభుత్వ ఆస్థులు ధ్వంసం చేస్తున్నారు. నేను ఈ సందర్భంలో ఒక విషయం చెబుతున్నాను. వర్ణ ఈర్ష్య కులగజ్జి, కుల వ్యతిరేకతతో చేస్తున్నటువంటి తోటి ఎదుటవాడు పైకి రాకూడదనే ఈర్ష్య ఉద్దేశ్యము తప్పమరేమీ కాదని నేను మనవి చేస్తున్నాను. అగ్రవర్ణాలకు సంబంధించిన యువకులు రోడ్డు మీద పోయే వందల బస్సులను అవుతూ ఉంటే అడిగే దిక్కు లేదు. ప్రభుత్వములో ఉన్నటువంటి ఉన్నతాధికారులకు సంబంధించిన అగ్రవర్ణాల వారు పట్టణాలలో ఉన్న అగ్రవర్ణములు వారు వారి వారి పిల్లవాడిని

ప్రోత్సహించి వారి చేత చేయించుతున్నారు. అదే పేదవాడు ఒక బస్సును తగుల బెడితే ఊరుకుంటారా? అదే బజారులో ధనికవాడు బస్సులను తగుటబెడితే ఉంటే ప్రోత్సహిస్తున్నారు. అదే పేదవాడు తగులబెడితే ఊరుకుంటారా? ఈ రోజున ప్రభుత్వ ఆస్థులకు రిజర్వేషన్ల పేరుతో ఇంత విధ్వంసం జరుగుతూ ఉందంటే ఎవరైతే ఈ ప్రభుత్వములో ఉన్నారో . ఉద్యోగాలలో ఉన్నారో రాజకీయంగా ఉన్నారో వారు నూటికి నూరు పాళ్లు దీనికి బాధ్యత వహించవలసి ఉంటుంది. వారి ప్రోత్సాహంతోను వారి బలంతోను ఇది జరిగిందని నేను ఖచ్చితంగా ఆరోపిస్తున్నాను. వాస్తవాలు అన్నీ ప్రజలకు తెలుసు. అదే పేదవాడు కనుక ఈపని కనుక వేసినట్లయితే వారి పెండ్లా, పిల్లలను ఎప్పుడో నిలబెట్టి చంపేశేవారు. అగ్రవర్ణాల వారి దురంహకారంతో ఇవ్వన్నీ జరగుతున్నాయి. ఈ సందర్భంలో రాష్ట్రములో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించడానికి డబ్బు చాలా అవసరం. డబ్బు విషయంలో వనర్లు ఏవిధంగా సమకూర్చుతారో ప్రభుత్వము నిర్దుష్టముగా ముందుకు రావడం లేదు. వచ్చే వనర్లకు తూట్లు పడుతున్నాయి. బ్రాంది విస్కీల మీద అమ్మకం పన్ను తీసి వేసి ఎక్సైజు పన్ను వేయాలని తయారు చేస్తున్నారు. దీనివలన ప్రభుత్వానికి నష్టము వస్తుంది. దీనిని ఒకప్పకోవడానికి వీలులేదు. మేక్‌డోల్, మిగ్‌నీర్ కంపెనీల ప్రభావంలో పడి వారు మన రాష్ట్ర ఆదాయాన్ని దెబ్బ తీయవచ్చు. సేల్సు టాక్సు ఎక్సైజుల టాక్సు కలపవద్దని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలోని అసమానతలు కలిగినవి. నేను ప్రభుత్వానికి ఆలోచన చేస్తున్నాను. ఇప్పటికైనా ఒక కమిటీని వేయండి. వరదల నుంచి. కరువు నుంచి తట్టుకోవడానికి డబ్బు కావాలి. అట్లాగే ప్రాంతీయ అసమానతలు పూరించుకోవడానికి ఏ రకమైన స్కీమ్సు అవసరమో అవి వేయాలి. వనర్లు ఎట్లాగు సమీకరించాలను విషయంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీని ఒక ఏడాది లోపల రిపోర్టు ఇవ్వ వలసిందిగా కోరండి. ప్రభుత్వము ప్రకృత్తి విపత్తులను తట్టుకోవడానికి సంపన్నుల మీద ప్రకృతి పన్ను అని వేయండి. ఇప్పుడు అమలులో ఉన్న అమ్మకం పన్నును ధిక్కరించి కోట్ల రూపాయలు వరకు ఎగవేత వేస్తున్నారు. 2400 కోట్ల రూపాయల వరకు సంవత్సరానికి ఎగవేత వేస్తున్నారు. ఎగవేత విషయంలో వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ మీరు సమయం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతూ ఇంతటితో శలవు తీసుకొంటున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ (చంద్రగిరి) :– జనాబ్ డిప్టీ స్పీకర్ సాహబ్ آج جو تصرف بل پیش کیا گیا ہے یہ گورنمنٹ آکر بھی ۱۰ مہینہ کا عرصہ ہو رہا ہے جس وقت اقتدار پر آئی اس وقت ایک (white paper) جاری کیا گیا تھا۔ اسمیں یہ کہا گیا تھا کہ گذشتہ ۷ سال کے عرصہ میں آندھرا پردیش ریاست میں دیوالیہ کی نوبت آچکی

تھی لیکن آپ اقتدار پر آکر بھی ۱۰ مہینہ کا عرصہ ہوچکا ہے ریاست کے وہی حالات ہیں۔ ہر طرف یہی کہا جارہا ہے کہ بجٹ نہیں ہونیکی وجہ سے چاہے وہ میڈیم اریگیشن ہو یا مائینر اریگیشن ہو یا ڈیم کے معاملات ہوں۔ دیہاتوں میں سڑکوں کی مرمت اور بلدیات کے مسائل ہوں ہر جگہ یہی لفظ مل رہا ہے کہ بجٹ نہیں ہے۔ ریاست میں جس کی وجہ سے ترقیاتی کام نہیں ہورہے ہیں۔ گذشتہ ۱۰ مہینوں سے آندھراپردیش ریاست میں کچھ بھی کام نہیں ہورہے ہیں۔ حکومت کو چاہیئے کہ کچھ تو کام ہو۔ سارے آندھراپردیش میں بلدیات کے حالات تو بد سے بدتر ہوچکے ہیں۔ حیدرآباد میونسپل کارپوریشن آج ایسا ہوگیا ہے کہ دو چار ہزار روپیہ کا کام بھی نہیں ہورہا ہے۔ شہر حیدرآباد کے حالات تو آپ کے سامنے ہیں۔ میں بارہا توجہ دلایا کہ بجٹ جلد سے جلد اجراء کیا جائے تاکہ شہر حیدرآباد کے اندر جو سڑکیں خراب ہوگئی ہیں اسکی درستگی ہوسکے۔ لیکن آج تک یہ مسئلہ حل نہیں ہوا۔ ہمارے سابق میونسپل منسٹر مسٹر رنگا راؤ اور انکے بعد مسٹر چنگاریڈی صاحب کے زمانے میں ایک میٹنگ ہوئی تھی اسکے باوجود آجتک کوئی نتیجہ برآمد نہیں ہوا۔ میں آپ کے ذریعہ وزیر اعلیٰ مسٹر ایم چنا ریڈی صاحب سے درخواست کرتا ہوں کہ شہر حیدرآباد میونسپل کارپوریشن کو زیادہ سے زیادہ فنڈ الاٹ کریں۔ شہر حیدرآباد میں جو ڈرینیج سسٹم ہے وہ بالکل خراب ہوگیا ہے۔ سڑکیں خراب ہوگئی ہیں۔ الکٹریسٹی کا برا حال ہوچکا ہے۔ اگر ہم سابق حکومت پر رونا روتے رہیں گے تو کچھ حاصل ہونے والا نہیں ہے۔ حکومت کا اس انداز میں سوچنے کا طریقہ ہو تو عوام اس سے ناراض ہورہی ہے۔ میں حکومت سے یہ کہوں گا کہ وہ کچھ نہ کچھ کام کریں۔ لا اینڈ آرڈر کا مسئلہ بھی بہت ہی خراب ہوگیا ہے۔ کل ہی اس سیشن میں ریل کے بوگیوں کو جلا دینے پر ایک تحریک التواء پر بحث ہوئی۔ یہ جو نوجوان گڑبڑی کر

رہے ہیں ہم ان کی معاشی بنیاد پر بھی غور کریں کیونکہ ان نوجوانوں کے ذہن دہشت پسندی کی طرف جارہے ہیں۔ آج اسکی ذمہ داری صرف آندھرا پردیش پر ہے۔

کو دہشت پسندی کی طرف لے جارہے ہیں۔ اسکی وجہ سے میں یہ کہونگا کہ دہشت پسندی اور لا اینڈ آرڈر کا مسئلہ ایک شہری کے لئے مسئلہ بنا ہوا ہے۔ آپ کو معلوم ہونا چاہئے کہ شہر میں ایک بڑا مسئلہ تھا سردار کا۔ سردار کا قتل ہوا اسمبلی میں کوئی تذکرہ نہیں ہوا۔ باہر شہر میں قتل اور بوڑن پلی میں معصوم مسلمانوں کو گرفتار کیا جارہا ہے جبکہ اسمبلی چل رہی ہے۔ کمشنر پولیس کانفرنس رکھیں۔ سردار کے قتل کی وجہ سے غریب مسلمانوں کو گرفتار کیا جارہا ہے۔ ساری بوڑن پلی کے اندر اور اولڈ سٹی میں ایک ہنگامہ برپا ہے۔ میں وزیر اعلیٰ سے یہ کہنا چاہتا ہوں کہ بعض لوگ حیدرآباد میں لا اینڈ آرڈر کا مسئلہ پیدا کرنیکی کوشش کررہے ہیں یہ پیش نظر رکھنا چاہیئے۔ پولیس ڈپارٹمنٹ کے لوگ آپ کی حکومت کے تعلق سے خرابیاں پیدا کرنا چاہ رہے ہیں۔ پولیس عہدہ داروں میں ایک سازش ہورہی ہے۔ حکومت کو چاہیئے کہ پولیس ڈپارٹمنٹ پر سخت نظر رکھیں۔ پولیس عہدہ دار بظاہر آپ سے تعاون کررہے ہیں لیکن اندرونی طور پر سازش کرتے ہوئے آپ کی حکومت کو بدنام کرنیکی کوشش کی جارہی ہے۔ سارے ہندوستان میں ایک برننگ (issue) ہے وہ ہے بابری مسجد اور

رام جنم بھومی۔ لیکن یہ مسئلہ زیادہ تر شمالی ہندوستان میں ہے یہ جنوبی ہندوستان میں نہیں ہے لیکن یہاں پر پولیس انتظامیہ کے ساتھ اندرونی سازباز کرتے ہوئے فرقہ پرست تنظیمیں وشوا ہندو پریشد اور دوسری فرقہ پرست تنظیمیں لا اینڈ آرڈر کا مسئلہ پیدا کرنیکی کوشش کررہے ہیں۔ کل ہی مشیرآباد

میں ایک ہنگامہ ہوا۔ دیواروں پر پوسٹرس چسپاں کئے جارہے تھے۔ اس لحاظ سے آپ دیکھیں تو معلوم ہوگا کہ شہر حیدرآباد کے اندر فرقہ پرست تنظیمیں زہر گھول رہی ہیں اور یہ ثابت کرنا چاہتے ہیں کہ سابق ۷ سالہ این ٹی راما راؤ حکومت کے اندر کوئی فرقہ وارانہ فساد نہیں ہوا۔ چنا ریڈی صاحب اور کانگریس پارٹی برسراقتدار آتے ہی فسادات ہورہے ہیں۔ آپ کی جو ( ) ہے وہ سابق حکومت کے ساتھ ہمدردی رکھتی ہے۔

پولیس شہر حیدرآباد میں فرقہ پرستی کا زہر گھول رہی ہے۔ شہر حیدرآباد سے لیکر مشیرآباد اور بوئن پلی تک یہی حال ہورہا ہے کئی مساجد پر حملے ہورہے ہیں ہم نے جاکر فرقہ پرستی کو دبا دیا۔ حکومت کا کام ہے کہ فرقہ پرستی کو پھیلنے کا موقع نہیں دینا چاہیئے۔ آپ کو معلوم ہونا چاہیئے کہ جب رامنتاپور میں ایک مسجد پر حملہ کیا گیا تو مجلس اتحادالمسلمین نے وہاں پر ایک اچھا رول ادا کیا لیکن چند فرقہ پرست لوگ گڑبڑی کرنیکی کوشش کررہے تھے۔ وہ پولیس کے ساتھ سازش کررہے تھے۔ ہم نے حتی المقدور کوشش کرکے وہاں پر گڑبڑی ہونے نہیں دیئے۔ لیکن ایک ہاتھ سے تالی بجنے والی نہیں ہے۔ پولیس ڈپارٹمنٹ میں فرقہ پرست لوگ جمع ہوگئے ہیں۔ ان پر نظر رکھنا چاہیئے۔ حکومت کو چاہیئے کہ کچھ اچھا کام کریں۔ میونسپل کارپوریشن کو فنڈ دیں۔ کیونکہ شہر کی سڑکوں کی حالت بالکل خراب ہوچکی ہے۔ آپ

پرانے شہر کو جاکر دیکھیں تو معلوم ہوگا وہاں پر سڑکوں اور ڈرینیج کا کیا حال ہے۔ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی برائے نام ہے۔ اسکے لئے کوئی فنڈ اجرا نہیں کیا گیا۔ ۸ سال سے چارمینار سے چندرائن گٹہ کی روڈ چوڑی ہورہی ہے لیکن آجتک وہ تکمیل نہیں ہوسکی۔ سڑکیں چوڑی کرنیکا کام نہیں ہورہا ہے کیونکہ قلی قطب

شاہ کے پاس کوئی فنڈ نہیں ہے ۔ اس اتھارٹی کو دو، چار کروڑ روپیہ اجراء کئے جاتے ہیں وہ پیسے تو وہاں کے اسٹاف کی تنخواہوں پر خرچ ہو جاتے ہیں۔ جو بھی تھوڑی سی رقم بچ جاتی ہے اس سے تھوڑا بہت کام ہوتا ہے ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اس تصرف بل کے اندر شامل کرتے ہوئے اس اتھارٹی کو سالانہ ۱۰ کروڑ روپیئے دیں تاکہ پرانے شہر کو بھی ترقی کرنیکا موقع مل سکے ۔ اخبارات میں آیا کہ شہر کی سڑکوں کا کام پی ڈبلیو ڈی کے تحت ہونیوالا ہے ۔ حیدرآباد میونسپل میں ایک منتخبہ باڈی ہے اسکے ذریعہ یہاں کا کام ہونا چاہیئے ۔ راشی عہدہ دار ہر جگہ ہیں۔ رشوت ہر محکمہ میں چل رہی ہے ۔ پی ڈبلیو ڈی کے تحت سنتوش نگر سے چندرائن گٹہ تک روڈ بنائی جارہی ہے وہاں پر لاکھوں روپیوں کا کرپشن چل رہا ہے ۔ شہر حیدرآباد کی طرف زیادہ سے زیادہ توجہ دیں اور یہاں کے بنیادی مسائل ہیں اسکو حل کرنیکی کوشش کریں ۔ یہاں پر اقلیتوں خاص کر مسلمانوں کے کئی مسائل ہیں ان کو حل کرنیکی کوشش کریں ۔ آپ نے گذشتہ ۱۰ مہینہ سے کچھ تو کام کر رہے ہیں۔ لیکن کرنیکی رفتار بہت ہی دھیمی ہے ۔ میں آپ سے یہ کہونگا کہ شہر حیدرآباد کے مسائل کے تعلق سے یہاں کے عوامی منتخبہ نمائندوں کو بلوا کر ان سے مشورہ کریں ۔ یہاں کے دواخانوں کا حال دیکھیں تو معلوم ہوگا کہ آندھرا پردیش کا سب سے بڑا عثمانیہ دواخانہ ہے ۔ گذشتہ حکومت نے اس دواخانے کو کچھ نہیں کیا ۔ وہاں پر بنیادی ضرورت کی دوائیں نہیں ہیں ۔

وہاں پر زندگی کو بچانے والی معمولی دوائیں نہیں ہیں ۔ نظامیہ انسٹیٹیوٹ آف میڈیکل سائنس میں جس طریقہ سے کام ہو رہا ہے اسی بنیاد پر یہاں پر بھی کام ہونا چاہیئے ۔ آنکھوں کا جو سروجنی آئی ہاسپٹل ہے وہاں جو سپرنٹنڈنٹ ہے وہ بہت اچھا کام کر

రహే హైం ۔ లేకిన్ ఇస్ హాస్పిటల్ కో కోయీ బరాబర్ ఫండ్ నహీం దియా జారహా హై వహాం పర్ లైట్ నహీం హై ۔ జనరేటర్ నహీం హై ۔ ఆపరేషన్ కరనే కే లియే బహుత్ హీ తకలీఫ్ హోరహీ హై ۔ మైం హకూమత్ సే మతాలిబా కర్తా హూం కి హాస్పిటల్స్ కో జ్యాదా సే జ్యాదా ఫండ్ దీజియే ۔ ఇసీ తరీకే సే మదారిస్ కే మసాయిల్ హైం ۔ షహర్ హైదరాబాద్ కే అందర్ పురానే బిల్డింగ్ గిరనే కే ఖరీబ్ ఆగయే హైం ۔ కిరాయే కే బిల్డింగ్స్ మైం స్కూల్ చల్ రహే హైం ۔ బిల్డింగ్స్ బనానే కే లియే జ్యాదా సే జ్యాదా రఖం అలాట్ కీజియే ۔ గరీబ్ బచ్చే భీ సర్కారీ స్కూలోం మైం పఢ్ లిఖ్ కర్ హిందుస్తాన్ కే అచ్ఛే షహరీ బనేం ۔ తాలీమ్ కా మసలా భీ బునియాదీ జరూరత్ హో చుకా హై ۔ మైం ఆప్ సే యహీ కహూంగా కి యే తమామ్ మసాయిల్ ఆప్ కే సామనే హైం ఆప్ ఇస్ పర్ గౌర్ కరేం ۔ డిప్టీ స్పీకర్ సాహబ్ మైం ఆప్ కా షుక్రియా అదా కర్తా హూం ఆప్ నే ఇన్ మసాయిల్ కో ఉఠానే కా మౌఖా దియా ۔

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :- అధ్యక్షా, గత ఏప్రిల్‌లో బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. తరువాత నిన్నటి రోజున మనం సప్లిమెంటరీ బడ్జెట్‌ను కూడా శాంక్షన్ చేసుకోవడం జరిగింది. ఈ వేళ ఎప్రాప్రియేషన్ బిల్లుమీద మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినందుకు నాకు చాల సంతోషంగా ఉందని చెప్పినేను మనవి చేస్తున్నాను. అయితే ఈ బడ్జెట్ ఈ సప్లిమెంటరీ బడ్జెట్ అదే విధంగా ఆ ఈవేళ ఎప్రాప్రియేషన్ బిల్లుని చూసిన తరువాత ఒక విధమైనటువంటి పద్ధతిని ప్రభుత్వం అవగాహన చేసుకోవాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. సాధారణంగా బడ్జెట్‌లో గాని సప్లిమెంటరీ బడ్జెట్‌లో గాని లేకపోతే ఈ ఎప్రాప్రియేషన్ బిల్లులో గాని ఏదైనా సరే అమౌంట్సు మనం ఫిక్సు చేసిన తరువాత ఈ ఎమవుంట్సుకి రిలీజ్‌కి అదే విధంగా ఎక్సువల్ ఎక్స్‌పెండిచరు ఏ విధంగా జరుగుతున్నది అనేటటువంటి ఈమూడు విషయాలలో పరిశీలన చేయవలసిన అవసరం ఉన్నది. ఎందుకంటే. ఈ పరిశీలన లేనప్పుడు ప్రభుత్వం ఏయే కార్యక్రమాలకు ప్రయారిటీ ఇస్తున్నది ఏయే కార్యక్రమాలకు ప్రయారిటీ ఇవ్వలేదు అనేటటువంటి విషయంలో అవగాహన చేసుకోవడం చాల కష్టమైనటువంటి విషయం అని చెప్పి మీ ద్వారా సభకు నేను తెలియచేస్తున్నాను. ఎందుకంటే మొన్న శ్రీకాకుళానికి అప్పటి రెవిన్యూ మినిష్టరుగారు వచ్చినప్పుడు మాతో చెప్పినాడు. ఉగాది కానుకగా లాండు ఎక్విజిషన్ గురించి బాన్ తీసివేశాము. అందుకోసం ప్రతి పూరర్ సెక్షనుకి ఈవేళ మేము ప్రభుత్వ పరంగా ఈ పట్టాల ఇష్యూ కార్యక్రమం లేదు అని తెలియపరచడం జరిగింది.. ఈనాడు పది మాసాలు గమనించిన తరువాత ఈ రాష్ట్రంలో ఇంతవరకు ప్రభుత్వపరంగా ఇంతవరకు ఎక్విజిషన్ అనేటటువంటి కార్యక్రమం జరగలేదు అన్న విషయం మీకు తెలిసిన విషయమే. అటువంటి పరిస్థితుల్లో ఈవేళ లాండు ఎక్విజిషన్ గురించి బాన్ చేయడం వల్ల ఈనాడు ఈ పేద ప్రజానీకానికి ఏవిధంగా ఉపయుక్తమయింది

అనేటటువంటి అవగాహన కావడం లేదు అని చెప్పి మీ ద్వారానేను తెలియచేస్తున్నాను. అదేవిధంగా ఇళ్ళకార్యక్రమం గురించి మనం ఆలోచన చేసేప్పుడు గత ప్రభుత్వం ప్రతి సంవత్సరం లక్షన్నర ఇల్లు కడితే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత సుమారు 75 వేల ఇళ్ల వరకు కడతాము. అని చెప్పి ఆనాడు బడ్జెట్‌లో ప్రసంగించేప్పుడు మన ఫైనాన్సు మినిష్టరు గారు చెప్పడం జరిగింది. అయితే ఈవేళ రోజు ఏ జిల్లాలో అయినా సరే ఈ 75 వేల ఇళ్ళకోసం అని కార్యక్రమం గురించి డిస్ట్రిక్టు ప్లానింగు బోర్డులో గాని లేకపోతే ఇంకా ఏవైనా వ్యవస్థ ద్వారా గాని డిస్కషన్ చేయడం గాని ఈ ఇల్ల కార్యక్రమం చేపట్టడం గాని జరగింది. అని అడుగుతున్నాను. అదేవిధంగా ఈనాడు మనం ఈ రెండు రూపాయలు కె.జి. బియ్యం కారక్రమం గురించి ఆలోచించినపుడు అది ప్రీవియస్ గవర్నమెంటు యొక్క ఇన్‌హెరిటెన్సు అని చెప్పి తెలియచేయడం జరిగింది. అంతేకాకుండా లాస్టు బడ్జెట్‌లో సుమారు 338 కోట్లు దానికోసమని ఇచ్చేప్పుడు ఆవేళ సివిల్ సప్లయిస్ మినిష్టరుగారు చెప్పినారు. సాధారణంగా ఒక కె.జి బియ్యము యిస్తే రూపాయలు 55 పైసలు ఖర్చు అవుతుంది. సుమారు ఒక లక్షల కార్డులు అయినా మనం తీయగలిగాము అంటే ఇంచుమించు మనకు ఒక పదికోట్ల రూపాయలు అయిన మిగలుతుంది. ఎందుకంటె ఒక్కొక్క కార్డుకు సుమారు 350 రూపాయలు వరకు మనం ఖర్చు పెడుతున్నాము. అని విషయాన్ని తెలియచెప్పిన తరూత మొన్న బడ్జెట్‌లో కేవలం రు. 388 కోట్లు పెట్టి ఈ సప్లిమెంటరీ బడ్జెట్‌లో ఈ సంవత్సరం ఈ సివిల్ సప్లయిస్ విషయంలో ఎటువంటి ప్రస్తావన చెయనప్పుడు ఈ రెండు రూపాయల కార్యక్రమం ఈ రాష్ట్రంలో జరుగుతుందా? జరగదా అన్నదే కాకుండా ఈ ప్రభుత్వం ప్రయారిటీ ఇస్తున్నదా లేదా అనే అనుమానం వస్తుంది. ఎందుకంటే ఈ ప్రభుత్వం వచ్చి 10 నెలలు అయింది. ఈ విషయంలో, చర్చించిన తరువాత ఈ రెండు రూపాయలు కే.జి.ని మూడు రూపాయలు కె.జి క్రింద చేయడమో లేకపోతే రెండున్నర రూపాయలు చేయడమో లేకపోతే రెండున్నర రూపాయలు చేయడమె లేకపోతే ఏదైనా కొంత తగ్గించడమో మళ్లీ డిస్కస్ చేసి చీఫ్ మినిష్టరుగారు ఈ విషయంలో ఒక అభిప్రాయాన్ని వ్యక్తం చేయాలని వాళ్ళ పార్టీ వారే చెప్పారు. ఇంతవరకు ఈ ప్రభుత్వంలో రు 338 కోట్లే ఇవ్వడం వల్ల ఈ రెండు రూపాయల కె.జి కార్యక్రమంలో ఈ ప్రభుత్వం ప్రయారిటీ ఇస్తున్నదా ఇవ్వడం లేదా అనేటటువంటిది మాకు అనుమానంగా మిగలి ఉంది. పెన్షన్ విషయానికి వచ్చేప్పుడు, సోషల్ వెల్ఫేర్ డిపార్టమెంట గత ప్రభుత్వం ఏమి చేసిందో మీకు తెలిసిందే లేబరుకి. అగ్రికల్చరల్ లేబర్ ఉండేవారికి పెన్షన్ ఇవ్వడం , విడోస్ పెన్షన్ ఇవ్వడం ఒల్డేజి వాళ్ళకి పెన్షన్ ఇవ్వడం అనేది తీసుకురావడం జరిగింది. ఈ బడ్జెట్ రిలీజు అయిన తరువాత ఇంతవరకు ఈ ప్రభుత్వం పెన్షన్సుని ఎన్‌హేన్సు వేయలేదు. అనేటటువంటిది మీకు తెలిసినటువంటి విషయమే. గత ప్రభుత్వము ఈహరిజనుల కోసము బ్యాక్‌వర్డ కమ్యూనిటీ కోసము ఆశ్రమ స్కూల్సు పెడితే బాగుంటుంది. అని ఒక నోబల్ ఐడియాతో అనాడు 68 రెసిడెన్షియల్ స్కూల్సుపెట్టడం రెసిడెన్షియల్ స్కూల్సులో చదువుకున్న వారికి యింటర్ మీడియేట్ రెసిడెనియల్ కాలేజస్‌లో పెడతాము అని బడ్జెట్‌లో ప్రసంగించిన తరువాత ఇంత వరకు ఏ మాత్రం యింటర్‌మీడియేట్ కోసం అని చెప్పి ఎక్కడా చర్యలు తీసుకున్నట్లు కనబడలేదు. బి.సిల కోసం ఈ 6 రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టడం జరిగింది. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత దానిని ఎన్‌హేన్స్ చేస్తు ఒక బిల్డుకి ఒకటైనా సరే ఈ బి.సిలకు సంబంధించి ఒక సెంట్రల్ స్కూల్ ఇస్తే చాలా బాగుంటుంది. ఎందుకంటే దాని వల్ల మంచి రిజల్ట్స్ రావడము జరిగింది. నూటికి నూరు పాస్ అవుతున్నారు.

కొన్ని స్కూల్స్‌లో 60% పాస్ అవుతున్నారు. అటువంటి పరిస్థితులలో క్వాలిటేటివ్ ఎడ్యుకేషన్స్ ఇవ్వాలి. హరిజనులకు వెనుకబడిన వారికి అనే ఉద్దేశంతో ఆ కార్యక్రమం చేపట్టబడింది కాబట్టి ఈ వేళ ఈ రెసిడెన్షియల్ స్కూల్సు గురించి సరిఅయిన నిర్ణయం చేయవలసి ఉంటుంది అని తెలియజేస్తున్నాను. మొన్న ఎడ్యుకేషన్ బడ్జెట్ పెట్టేప్పుడు సుమారు ఎడ్యుకేషన్ కోసము అదే విధంగా క్రీడల కోసము అనేక కార్యక్రమాల కోసము వెయ్యికోట్ల వరకు ఇచ్చాము. అని చెప్పి తెలియజేసిన తరువాత ఈనాడు అనేకమంది సభ్యులు మాకు కాలేజి కావాలి అన్నా టెక్నికల్ కాలేజి కావాలి అన్నా ఏదైనా డిగ్రీ కాలేజి కావాలి అన్నప్పుడు మీరు ప్రయివేటు పరంగా చేసుకోండి గాని మేము ఇవ్వము వెయ్యికోట్ల రూపాయలు ఆ వేళ ఎలాట్‌మెంట్ ఇచ్చేప్పుడు ఉన్న ప్రభుత్వ ఉద్దేశంతో ఈ వేళ ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అని చెప్పి మీకు నేను సభా ముఖంగా మనవి చేస్తున్నాను. ఇక రైతుల గురించి మనం ఆలోచనచేసేప్పుడు మీకు తెలుసు 80 పర్సంటు రైతాంగం వ్యవసాయదారులే అన్నది ఈనాడు మెట్ట ప్రాంతం సుమారు 67 పర్సంటు ఉంది కాబట్టి ఈ మెట్ట ప్రాంతాలలో ఉన్న రైతాంగానికి సహకరించాలనే ఉద్దేశంతో హెచ్.పి 50 రూపాయలు అని ఇచ్చిన తరువాత ఈ మెట్ట ప్రాంతాలలో ఉన్నటువంటి ఇది ఈనాడు 150కి పెంచాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరికీ తెలుసు. అటువంటి రాయితీ ఇవ్వడం వల్ల సుమారు ఈనాడు మన రాష్ట్రంలో 12 లక్షల పైన పని చేస్తున్నాయి. అవే కాకుండా, ఈనాడు మహారాష్ట్ర, తమళనాడు , మన రాష్ట్రం వచ్చింది ఈనాడు ఏమాత్రం ఎన్‌హాన్సుమెంటులు మనం చేశాము అంటే చాలా మందికి అవకాశం ఉంటుంది. ఎందుకంటే మెట్ట ప్రాంతాల వారు చాలా మంది ఈ మెట్ట ప్రాంతంలో ఉన్నటువంటి వారు ఈ పంపు సెట్ ఉపయోగించుకుంటారు. వారికి సరి అయిన కరెంటు ఇచ్చే ప్రతిపాదనలు ఆ 50 రూపాయల స్లాబ్ పెంచకుండా ప్రయత్నం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పిమీ ద్వారా తెలియచేస్తున్నాను. అది ఈవేళ ఆలోచన చేసినప్పుడు కేవలం ఈ రాష్ట్రంలో 40 కోట్లు కోపరేటివ్‌లోన్సు ఇవ్వడం జరిగింది. ఈ రాష్ట్రంలో 250 కోట్ల రూపాయలు రుణ సదుపాయము కలిగించాలి అని అనుకున్నప్పుడు. కోపరేటివ్ బ్యాంకులు కేవలం 40 కోట్లు ఇవ్వడం జరిగింది కాబట్టి ఈనాడు నేషనల్ కేలామిటీక్రింద నాబార్డు గుర్తించింది. అడుగుతున్నారు. సుమారు 125 కోట్లు ఇస్తాము. మీరు ఏమైనా మార్జిన్ ఏమౌంటు ఇస్తారా అని కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వము 17 పర్సంటు కోపరేటివ్ లోన్సు గురించి మేము ఇస్తాము అని చెప్పి ముందుకు వస్తే వారికి వీరికి ఒక నిష్పత్తి ఏర్పడితే అటువంటి

6.20 పరిస్థితి ఉంటుందిని చెప్పి మనవి చేస్తున్నాను. ఈరోజు జిల్లా ప్రజాపరిషత్తు, సా॥ మండల్, మునిసిపల్ కౌన్సిల్స్‌లో జరుగుతున్న కార్యక్రమాలు ఎవరికో తెలియనటు వంటివి కావు. వారికి ప్రభుత్వం వారు అందచేస్తున్న గ్రాంట్సు రిలీజ్ కావడం లేదు. అటువంటి పరిస్థితులలో నేను మీ దృష్టికి తీసుకువస్తున్నది ఏమిటంటే ఏదైనా ఒక కార్యక్రమం గురించి మాట్లాడితే దానివిషయంలో ప్రభుత్వం వెంటనే పట్టించుకోవాలి. ఇక్కడ చెబుతున్నారు. కాని ఇంప్లిమెంటేషనల్ ఏమీ జరగడం లేదు. ఉదాహరణకు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్సును. పోలీసు కానిస్టేబుల్సుని జిల్లాలలో అదనంగా యిచ్చామని ప్రభుత్వం తరపు నుంచి మంత్రులు ఇక్కడ చెబుతున్నారు. 7,500 మంది కానిస్టేబుల్స్‌ను యిచ్చామని అంటున్నారు. ఈ మద్య ఉన్నత అధికారులు చాలామంది సలహాలమేరకు మండలాలలో పోలీసు కానిస్టేబుల్స్‌ను ఎక్కువ చేస్తే మంచిదని అందువల్ల లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ బాగు పడుతుందని దానికిగాను తగు చర్యలు తీసుకోవడం జరిగింది. కాని ఇక్కడ మండలాలలో శాంతిభద్రల పరిరక్షణకు గాను

ఇంకా ఎక్కువమంది అధికారులను పోలీసు బలగాన్ని ఇవ్వాలని ప్రభుత్వం వారిని కోరుతున్నాను. ఇపుడు మండలాలలో ఈ వరల్డు బ్యాంకు వారు ఇస్తున్న ఫండ్స్ సరిగా ఖర్చు కావడం లేదు. మొన్న వచ్చిన ఫ్లడ్‌లో అన్ని నారమ్స్ కండిషన్స్ ప్రకారం ఈ సైక్లోన్. ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఏరియాస్ డెవలప్‌మెంటు కోసము ఫండ్స్ ఇవ్వడం జరిగింది. కాని ఆ ఫండ్స్ సరిగా యుటిలైజేషన్ కావడంలేదు. ఈ వరల్డు బాంకు లోన్స్ ప్రజానీకానికి వారి అవసరాలను తీర్చడానికి యు టిలైజేషన్ కావడం విషయంలో సరైన రిపోర్టు ప్రభుత్వం వద్ద లేదని మనవి చేస్తున్నాను. ఈరోజు ఎడ్మినిస్ట్రేషన్ ఎక్కడైనా తప్పుగా నడిచినపుడు దానిని సరిచిద్దడానికి గాను ఇక్కడ సభ్యుచేహవుస్ కమిటీని అడిగితే దానికి స్పీకరుగారు ఒప్పుకున్నాగాని హవుస్ కమిటీలు వేయడానికి ప్రభుత్వం తరపున నుంచి ముందుకు రావడం లేదు. స్పీకరుగారు ,చెప్పినాకాని హవుస్ కమిటీ వేయడానికిమంత్రిగారు ఏమీ ఒబ్లయిజ్ చేయడం లేదు. ఈవిషయంలో ఇదివరకు తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్.టి.ఆర్.గారు చొరవచేసి అనేక నిర్ణయాలు వెనువెంటనే తీసుకొని హవుస్ కమిటీలను వేయడానికి వెనుకాడలేదు. అలాగే ఇపుడు ముఖ్యమంత్రిగారు కూడా హవుస్ కమిటీలను వేయడానికి ముందుకు రావాలని ఆ విధంగా హవుస్ కమిటీవారిచే ప్రభుత్వ అధికారులు గాని కో ఆపరేటివ్ బాడీస్‌లో జరిగే అవకతవకలను ఇక్కడ సభ్యులు సూచించినపుడు వాటిని వెంటనే దర్యాప్తు జరిపించడానికి హవుస్ కమిటీలను వేయడానికి వెనుకాడకూడదని ముఖ్యమంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎన్. రాజకుమారి (వినుకొండ) :- అధ్యక్షా, అప్రాప్రాయేషన్ బిల్లుమీద ఈ రోజు చాలా మంది సభ్యులు సభ్యులు ఈ సభలో పద్దులను సమర్థిస్తూ మాట్లాడినారు. నాకు కూడా దీనిమీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు స్పీకరుగారికి నేను ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఇక్కడ చర్చలు జరుగుతున్నపుడు వాస్తవాలు ఏమిటో ఫ్లస్ వాస్తవాలు కానివి ఏమిటో ముందుగా సభ్యులు చూసుకొని సభలో చర్చలలో పాల్గొంటూ చెప్పవలసి ఉంటుంది. ఏదైనా ఒక ఉద్యోగి కొత్తగా ఉద్యోగంలోకి చేరినపుడు అతని ఇంటిలో వస్తువులను ఒక్కక్కటే అమర్చుకుంటారు. కాని ఆ ఇల్లు దోపిడీ జరిగినపుడు వాటిని మరల సమకూర్చుకోవాలంటే అతను ఎంతో బాధపడవలసి ఉంటుంది. అదేవిధంగా ఈ తెలుగుదేశం ప్రభుత్వంవారు రాష్ట్రములోని ఖజానాను దోపిడీ చేసి దీవాళాతీయించి వెళ్లినారు. అటువంటి ఖజానాను మరల పూరించాలంటే ఎన్నో సంవత్సరాలు పట్టవచ్చును. ఇపుడు తుఫానులు, ఉప్పెనలు, అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, రైలు ప్రమాదాలు.శాంతి భద్రతలలో దానికి కాపాడంలో ప్రాణనష్టం ఎంతో ఆస్తి నష్టం జరుగుతున్నది. అటువంటి పరిస్థితులలో వాటిని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకోవాలంటే ఎంతో కష్టపడవలసి వస్తున్నది కాళీ చేయబడిన ఖజానాను పూరించడానికి ఏ విధంగా గుడిసెను యింటిని బాగు చేసుకొనుటకు రైతులు ఏ విధంగా బాధ పడుతారో అదే విధంగా యిఖజానాను పూరించడానికి ఇపుడు రాష్ట్రంలో ఫ్లడ్స్‌తో పాడై పోయిన రోడ్లు, భవనాలు, కాలువగట్లు, కుంటలు చెరువులు వీటిక్రింద ఉండే భూమాలను బాగుచేయించాలంటే 10 మాసాలు క్రితం వచ్చిన ప్రభుత్వం వారు ఒక్కసారిగా ఏమీ చేయలేరు. 7 సంత్సరాలుగా పరిపాలించిన తెలుగుదేశం ప్రభుత్వం వారు తీసుకున్నచర్యల విషయంలో ఆలోచన చేస్తే వారు ఖాళీ చేసి ఇచ్చిన ఖజానా తప్ప మరేమీ లేదు. ఇకపోతే నాగార్జున సాగర్ రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ ఈ నీరును సక్రమంగా

ప్రవహించేట్లు చేసి వాటిక్రింద ఉన్న మేజర్ కాలువలను బాగుచేయించవలసిన అవసరం చాలాకాలం నుంచి పెండింగులో ఉంది. మాకు ఎంత బాధ్యత ఉందో ఈ ప్రభుత్వమునకు ఎంత బాధ్యత ఉందో ఈ రిపేర్స్ కొరకు డబ్బు గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి వరల్డ్ బాంకు నుంచి తీసుకురావలసిన బాధ్యత ఇక్కడ ప్రతిపక్షాలవారి మీద కూడా ఉంది. ఈ ప్రభుత్వం ఎన్నికై వచ్చిన 10 మాసాలలో ఎన్ని రోజులు శాసనసభా సమావేశములు జరిగాయో గత ప్రభుత్వం పాలించిన సంవత్సరాలలో ఎన్ని ఎసెంబ్లీ సమావేశములు జరగాయో చూసుకుంటే గత 10 మాసాలుగా ఈ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఇక్కడ చర్చించడానికి ఆలోచన చేయడానికిగాను వెనువెంటనే సమావేశములు ఏర్పాటు చేయడం జరిగింది. లక్షలాది మంది ప్రాణాలను కాపాడటానికి గాను ఈ ప్రభుత్వంవారు ఫ్లడ్ వచ్చినపుడు సైక్లోన్స్ వచ్చినపుడు ఏమి కార్యక్రమాలు చేసినది పత్రికలవారు కూడా శ్లాఘించారు. రాత్రింబవళ్లు నిద్రాహారాలు లేకుండా ప్రాణాలను కాపాడుకుంటూ వచ్చిన అధికారులు, అనధికారులను మనం అభినందించక తప్పదు. అంతేకాకుండా మన ముఖ్యమంత్రిగారు మంత్రులూ కూడా తమ కార్యక్రమాలను రద్దు చేసుకొని సైక్లోన్ ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఏరియాస్ సందర్శించారు. ముందు జాగ్రత్త చర్యగా ప్రజలను భయ పెట్టి కూడా లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను కూడా కాపాడడం జరిగింది. ముఖ్యమంత్రిగారు తమ అమెరికా ప్రయాణం మానుకొని కూడా ఈ ప్రాంతాలను విమానంలో సందర్శించి తగు కార్యక్రమాలు చేసిన విషయం అందరికీ తెలుసు. ఈ సైక్లోన్స్‌లో, ఫ్లడ్స్‌లో రిలీఫ్ కార్యక్రమాలు చేసారు. ఫ్లడ్ రిలీఫ్ ఫండ్స్ వసూలు చేశారు. మంత్రులు తమ ప్రాంతాలలోని ప్రజలను సందర్శించి రిపోర్టులను ముఖ్యమత్రిగారికి సమర్పించారు. మా ఏరియాలో అనేక గ్రామాలకు ఈ సైక్లోన్‌లో చాలా ఆస్థి నష్టం జరిగింది. ప్రకృతి విలయతాండవం చేసిన విషయం ఇక్కడ సభ్యులు అందరికి తెలుసు. అటువంటి పరిస్థితులలో ఈ ప్రభుత్వం ప్రజల ఆస్థులను ప్రాణాలను కాపాడినందుకు ప్రభుత్వంలోని అధికారులను మంత్రులను అభినందిస్తున్నాను. ఇక పోతే రాష్ట్రంలోని శాంతిభద్రతల విషయం పరిశీలించినపుడు రాష్ట్రంలో అనేక హత్యలు దోపిడీలు బ్యాంకుల దోపిడీలు, రైలు దోపిడీలు ప్రమాదాలు జరిగినపుడు ఈ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్న విషయం ఇక్కడ సభ్యులందరికీ తెలుసు. ఐ.ఏ.ఎస్ అధికారులు కూడా అనేక విధాలుగా సహాయ కార్యక్రమాలు చాకచక్యంతో నిర్వహించారు. ఇపుడు నక్సలైట్లు శాంతిబద్రతలను విచ్ఛిన్నం చేసే కార్యక్రమంలో ఉన్నపుడు ఈ ప్రభుత్వం రక్తపాతం లేకుండా వారిని అణచి వేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అరాచక శక్తులను అణచివేయడానికి గాను అనేకమైన కార్యక్రమాలను రూపొందించుకున్నారు. ఈహత్యలు, దోపిడీలు కూడా ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం కూడా ప్రభుత్వం పోలీసు డిపార్టుమెంటును పటిష్టం చేసేందుకుగాను కానిస్టేబుల్స్‌ను నియమించడం జరుగుతున్నది. అదే విధానంలో. రాష్ట్రంలో 7,000 మంది కానిస్టేబుల్స్‌ను రిక్రూట్‌మెంటు చేసుకున్నారు. గత ప్రభుత్వంలో ఏ ఒక్కరినీ కూడా రిక్రూట్‌చేయక బేన్ పెట్టారు. ఈరోజున నేర పరిశోధన విషయంలో కూడా ప్రమాదాలు తగ్గించడానికి తీసుకుంటున్న చర్యల విషయంలో పరిశీలన చేస్తే రాత్రింబవళ్లు కష్టించి అధికారులు అనేకమైన ఉప్పెనలవలె వచ్చిన నక్సలైటు ఉద్యమాలను అణచి వేయగలిగారు. ఫ్లడ్ లో, సైక్లోన్సులో ముఖ్యమంత్రిగారు కూడా తగు శ్రద్ధ వహించి వెంటనే సహాయ కార్యక్రమాలు తీసుకొన్నారు. ఇపుడు కేంద్ర ప్రభుత్వం వారు రాష్ట్ర ప్రభుత్వంమీద కక్ష సాధింపు విధానాలు లవలంభిస్తున్నదనడానికి అనేక ఉదాహరణలు నేను చెబుతాను. గృహ నిర్మాణం విషయంలో ఈ రోజు సభలో చలామంది సభ్యులు తమ సూచనలు ఇచ్చారు.

గృహ నిర్మాణం ఆగిపోయింది అన్నారు. అలాగే కార్డుల ఏరివేత అన్నారు. కార్డుల ఏరివేత అని అనడం లేదు. బోగస్ కార్డుల ఏరివేత అంటున్నారు. ఈ బోగస్ అని చెపుతూ ఒక ప్రక్కన బోగస్ కార్డుల ఏరివేత అని చెబితే నాకు అర్థం కావడం లేదు దొంగతనం చేసిన వారిని పట్టుకున్నారు అంటే ఎలా ఉంటుందో బోగస్ కార్డ్ ఏరేస్తే అన్యాయమని అంటే ఎలాగ ఉంటుందో మీరు ఒకసారి అర్థంచేసుకోండి. మీరు పేపర్స్ చూడండి. స్టేట్‌మెంట్స్ చూడండి బోగస్ కార్డుల ఏరివేత అంటారు. బోగస్ కార్డులు ఏరివేయక పోతే ఏమి చేయాలి? బిల్డింగ్స్ ఉన్నవారు కార్డులు తీసుకుంటే బీదవాడు ఏమై పోతాడు? కాబట్టి..

(ఇంటరప్షన్స్)

మేము కూడా మా నియోజక వర్గాలకు వెళుతున్నాము. మాకు ఎక్కడా వ్యతిరేకత కానరాలేదు. ఎవరైనా కార్డ్ తీసుకునానరు అంటే అక్కడికక్కడే ఎమ్.ఆర్.ఓ.ను పిలిపించి నిజముగా అతనికి అన్యాయం జరిగిందా, న్యాయం జరిగిందా, చూడమని చెపుతున్నాము తప్ప అది ఏమీ కాదు. ఇకపోతే బేస్‌మెంట్ మీద ఇళ్ల నిర్మాణం ఆగిపోయింది అన్నారు. పరిస్థితులను చూస్తున్నారు. స్వంతముగా నిర్ణయం తీసుకోవడం కాదు. మరి ప్రతిపక్ష నాయకులను పిలిచే ఒక మంచి ఆనవాయితీ ఈ ప్రభుత్వానికి ఉంది. ఏది జరిగినా, తుఫానే కాదు, కార్డుల ఏరివేతే కాదు, హవుసింగ్ కాదు, వరల్డ్ బ్యాంకు విషయమే కాదు. ఏదైనా ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకులతో సంప్రదించి డెసిషన్స్, లీడర్స్‌ను పిలిపించి ప్రతిసారి మీటింగు పెడుతున్నారు. వారు కూడా మాట్లాడుతున్నారు. వారు కూడా సూచనలు చేస్తున్నారు. వాటిని కూడా పరిశీలనలోకి తీసుకుంటున్నారు. ఈ విధంగా పరిశీలించి ఆలోచన చేస్తున్నారు. కాని అర్ధరాత్రి కలవస్తే ఆలోచన, తెల్లవారు ఝామున ఆలోచన ఉంటే ఆలోచన లేకపోతే ఈవిధంగా చేయడం లేదు. కాబట్టి ఆలోచన తోటి మందు చూపు తోటి మనకు ఉన్న బడ్జెట్ ఎంత, కేంద్రము ఎంత ఇస్తుంది ఎలా జరుగుతుంది అనే ఆలోచన చేస్తున్నారు. ఒకసారి ఇళ్లు కడుతున్నామని చెప్పి మీరంతా ముందుకు రండి అని పిలిచేది ఆ తరువాత డబ్బుల లేవని చేతులు ఎత్తి వేస్తే ఎలా ఉంటుందో చూడండి ఏదో ఎలక్షన్స్ పేరుతో ప్రజలకు వాగ్దానం పేరుతో అక్కడ ఓటర్స్‌ను మభ్య పెట్టడం కోసం వారికి వాగ్దానాలు చేసి ఇళ్ళు కట్టకుండా క్రమశిక్షణ లేకుండా ఒక పద్ధతి లేకుండా ఎక్కడ పడితే అ క్కడ ,అ క్కడో 10 అక్కడో 20 ఏల్లు ఇచ్చేసి చేస్తే మరి కాలనీ అందే అక్కడ చక్కగా చెట్లు. గేదెలు కట్టుకోడానికి వీలుగా ఇలాంటివి ఏమీ లేకుండా ఏదో హడావిడిగా చేస్తే పరిశీలించి ఆ విధంగా ఉందా లేదా అన్నది ఆలోచించాలా లేదా అన్నది మిమ్ములను అడుగుతున్నాను. ఆవిధంగా మరి ప్రభుత్వం ఎంతో ఆలోచన చేస్తే ఆపరేషన్‌కి తొందరగా ఉన్నప్పటికీ కూడా మరి తనకుమారుడే కిడ్నీ ఇవ్వడం ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారికి కిడ్నీ మార్చడం జరిగినప్పటికీ మరి అక్కడ ఆయన అనారోగ్యంతో ఉంటే ఆపరిస్థితులలో కూడా వరల్డ్ బ్యాంకు వారితో మాట్లాడటం పత్రికలు అన్నీ వ్రాయడం, ముఖ్యమంత్రి గారు మాట్లాడిన విధానం వారికి నచ్చడం, ఆ తరువాత వారంతా అనుకున్నదానికన్నా పెద్ద మొత్తం ఇవ్వడం. వారు ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రిగారికిఒక లెటర్ వ్రాశారు ఎంతో చక్కగా. మరి ఆ విధంగా

వారి ప్రశంసలు అందుకొని ఈ విధంగా అనుకోని సహాయం ఏనాడూ జరగలేదు. ఈవిపత్తు సంభవిస్తే అనేక మంది దాతలు ముందుకు వచ్చారు. అనేకమంది ఆదుకున్నారు. దీనితో పాటు వరల్డ్ బ్యాంకు సహాయం ఎంతో గొప్పగా అందింది. ఆ సహాయాన్ని కూడా తన ఇష్టం వచ్చినట్లుగాచేయాలని ఈ ప్రభుత్వం అనుకోలేదు. ప్రతిపక్ష నాయకులతో సంప్రదించి. శాసనసభ్యులతో మీటింగులు జరిపి నిన్న మొన్న కూడా మీరు చూశారు. అధికారులతో, జిల్లా ప్రజాపరిషత్తు ఛైర్మన్‌లతో అనేక పార్టీల సభ్యులు అంతా కూడా వచ్చారు. వారితో కూడా మాట్లాడారు. ఏమి చేయాలి ఇరిగేషన్ ప్రాబ్లమ్స్ ఏమిటి: ఎక్కడ మనము దీనిని చేస్తే బాగుంటుంది పల్లె ప్రాంతాలలో చేస్తే బాగుంటుందా, గిరిజన ప్రాంతాలలో చేస్తే బాగుంటుందీ. లేకపోతే శాశ్వత పరిష్కారం చేస్తే బాగుంటుందా అన్న ఆలోచన చేశారు. కేంద్రముతో సఖ్యతగా ఉంటుంది ఈప్రభుత్వం,. కేంద్రం మిధ్య. కేంద్రముతో దీనికి సంబంధము లేదని తగాదా పెట్టుకోలేదు. అక్కడ ఏ ప్రభుత్వం ఉన్నప్పటికి కూడా కేంద్రము చక్కగా పరిపాలన సాగిస్తుంది. ఈ ప్రభుత్వం చక్కగా పరిపాలన సాగిస్తుంది. అంతేకాదు. గవర్నర్‌ను ఇష్టం వచ్చినట్లు తిట్టలేదు. ఈప్రభుత్వం. గవర్నర్ ముఖ్యమంత్రిగారిని అభినందించారు. ఒక సభలో మీరుచూసే ఉంటారు. నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. గవర్నర్‌తోనే కాదు. కేంద్రముతోనే కాదు మనము సఖ్యతగా ఉండాలి సామరస్య భావముతో ఉండాలి. ముందు మనం భారతీయులం ఆతరువాతే ఆంధ్రులము.అక్కడ భారతదేశములో ఏ ప్రభుత్వం అయినా సక్రమంగా పరిపాలన చేయాలి. మనమయినా సక్రమంగా పరిపాలన చేయాలి. వారి సహాయాన్ని తీసుకోవాలి. ఈ ప్రజలకు అందించాలనే చూస్తోంది. కేంద్ర సహాయం ఎంత ఎక్కువగా వస్తే అంత ఎక్కువ సహాయం చేయడానికి అవకాశం ఉంది. ఎందుకంటే ఖజానా ఖాలీ అయింది అన్న సంగతి మీకు తెలుసు. దానిలో బూడిద తప్ప ఏమీలేదు. ఆవిధంగ ఆ ఖజానా ఖాళీ అయిన ప్రభుత్వాన్ని అప్పచెపితే ఒక్కసారిగా 10 మాసాల్లో ఇంత హృదయవిదారకమైన సంఘటనలు. తుఫాను ఇలాంటివి అన్నీ వస్తే, మళ్ళీ గోదావరి వరదలు వస్తే ఈ విధంగా ప్రమాదాలు ఒకేసారి 10 మాసాలలో వస్తే అన్నీ చేయమంటే ఎలాగ అధ్యక్షా, ఇంకా నాలుగు సంవత్సరాల టైము ప్రజలు ఇచ్చారు. ప్రజలు చూస్తున్నారు. ప్రజలు ఈ ప్రభుత్వం ఏమిచేస్తుందని గమనిస్తున్నారు. తప్పు చేస్తే ఈ ప్రభుత్వాన్ని ప్రజలే శిక్షిస్తారు. మీరు కూడా అడగవచ్చు. తప్పులేదు. అడగవలసిందే. అడిగేటప్పుడు మనము ఏమి చేశాము, ఈ ప్రభుత్వం ఎంతవరకు చేయగలుగుతుంది. ఖజానా మనము ఎంత డబ్బుతో ఇచ్చాము లేకపోతే కేంద్రము నుంచి ఎంత సబ్సిడీ వస్తుంది. ఎలా చేయగలుగుతుంది. అనే ఆలోచన చేయాలి. కాబట్టి, మనకు ఉన్న టైమ్ ఎంత, మనకు ఉన్న ఆర్థిక విధానం ఎంత. ఇవన్నీకూడా ఆలోచన చేసుకొని ప్రతిపక్ష నాయకులు సహకరించాలి. ఏవిధంగా సభకు వస్తున్నారు. ఏవిధంగా వారు ముఖ్యమంత్రిగారి పిలుపును అందుకొని సూచనలు చేస్తున్నారు. అదే విధంగా సభలో కూడా సూచనలు చేయాలి కాని అధికారమే లేదు. లేకపోతే ఈ ప్రభుత్వం లేదు అని మాట్లాడితే అధికారం ప్రభుత్వం లేకపోతే మనం సభలో ఎందుకు ఉంటాము అధ్యక్షా. మనకు కూర్చునే హక్కు ఎక్కడ ఉంది?: అధికారం ఉంది కాబట్టే పరిపాలనలో ఉన్నాము. కనుకనే మీరు మేము అంత కూర్చు న్నాము. ఇది సహృదయముతో అర్థంచేసుకోవవాని చెప్పి

నేను మీ ద్వారా వారికి చెపుతున్నాను. అంతేకాకుండా శాసనసభ సమావేశాలను సక్రమంగా జరుపుకోవాలి. మనము అంత కూడా ప్రజల గురించి ఆలోచన చేయాలని అనుకుంటున్నాము.

(సభాపతి అధ్యక్ష స్థానమలో ఉన్నారు.)

పార్టీ తరపు నేనే మొదలు పెట్టాను. దయచేసి రెండువిషయాలు చెప్పనివ్వండి. నేను ప్రజా ప్రతినిధిని, ప్రజల తరపున చెప్పుకోవలసి ఉంది.

(ఇంటరప్షన్)

(కొందరు ప్రతిపక్ష సభ్యులు 'ఓ' అని అరిచారు.)

మీ ద్వారా చెపుతున్నాను. ఎదుటి సభ్యులు మాట్లాడుతూ ఉన్నప్పుడు కామ్‌గా ఉన్నాము. కాని పిచ్చి కేకలు వేయడం ఒక శాసనసభ్యురాలు మాట్లాడుతూ ఉన్నప్పుడు పిచ్చి కేకలు వేయవద్దని చెప్పేసి మీ ద్వారా మనవి చేస్తున్నారు. నేను ప్రజా ప్రతినిదిగా మాట్లాడుతున్నానని చెబితే 'ఓ" అని చెప్పి అరవవలసిన అవసరం ఏమిటండీ నాకు తెలియక అడుగుతాను.

మిస్టర్ స్పీకర్ :- ఆర్డర్, ఆర్డర్ - ఏడు గంటల తరువాత మాత్రం అసెంబ్లీని నడపను. 'I will put to vote exactly by 7.00 p.m.

శ్రీమతి ఎన్ రాజకుమారి :- రెండు నిమిషాలు అధ్యక్షా. మరి శాంతి భద్రతల విషయం ముఖ్యమంత్రిగారు వెళ్లలేదని ఉదయం గగ్గోలు పెట్టారు కారంచేడులో హత్యలు జరిగినప్పుడు ఎప్పుడు వెళ్లి చూశారు . విజయవాడలో రంగ హత్య జరిగినప్పుడు ఎప్పుడు వెళ్ళి చూసారు?

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :- అప్రోప్రియేషన్ బిల్లండి.

శ్రీమతి ఎన్. రాజకుమారి :- ఇవన్నీ, గతం గుర్తు తెచ్చుకుంటే మా ముఖ్యమంత్రిగారు వెంటనే అధికారులను పంపిస్తున్నారు. మంత్రులను పంపిస్తున్నారు. ముఖ్యమంత్రి గారుకూడా వెళ్లి వచ్చారు. కనీసం బాధ్యత ఈ ముఖ్యమంత్రిగారికి తెలుసు మా ముఖ్యమంత్రిగారు పిరికి వారు కాదు. నటనలు చేసేవారు కాదు. ఈ ప్రభుత్వం తప్పనిసరిగా న్యాయం చేస్తుందని మీ ద్వారా వారికి తెలియచేస్తున్నాను. అంతేకాకుండా మహిళా శాసనసభ్యురాలిని గౌరవించడం నేర్చుకోమనండి. పిచ్చికేకలు మానమనండి వారు మాట్లాడినప్పుడు మేము ఏమీ మాట్లాడనప్పుడు ఇటు మాట్లాడేటప్పుడుకూడా నిశ్శబ్దముగా వినమనండి. ఓర్పు వహించమనండి. వేదిక మీద రాజకుమారి అంటే భయపడవచ్చు కాని అసెంబ్లీలో భయపడాల్సిన అవసరం లేదని మాత్రం మీ ద్వారా మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ డి. చిన్నమల్లయ్య :- అధ్యక్షా ఈ సప్లిమెంటరీ అప్రాప్రియేషన్ బిల్లు విషయంలో మరి ఇప్పుడు పరిపాలనా సౌలభ్యం కొరకు మనము ఇటువంటివి చేస్తూ ఉంటాము. చేయవలసిన అవసరం కూడా ఉంటుంది. కాని ఇప్పుడు తీరా చూస్తే అప్రాప్రియేషన్ బిల్లు ఎందుకొరకు దానిని మనము అడుగుతున్నాము. ఎందుకు వేస్తున్నాము అనేది పరిశీలించినప్పుడు నిజంగానే పరిపాలన సౌలభ్యం కొరకు, ఈ రాష్ట్రం అభివృద్ధి కొరకు అవసరమైనటువంటి కార్యక్రమలు చేయడములో మీకు డబ్బు అవసరం ఉంది. దానికొరకు అడగవలసిన అవసరం ఉంది. అంటే దానికి ఏమాత్రం మేము ఆక్షేపణ చేయవలసిన అవసరం లేదు. అయితే ఇప్పుడు నిజంగా దేనికొరకు ఖర్చు పెడుతున్నారు డబ్బు, ఎక్కడ మిగిలింది , ఎటు వెడుతున్నారు అనే విషయం నా ముందు మాట్లాడిన మిత్రులు అంతా చెప్పారు. నేను వాటి గురించి మరీ మరీ చెప్పవలసిన అవసరం లేదు. రాష్ట్ర అభివృద్ధి అంటే ప్రాజక్టుల యొక్క అభివృద్ధి కావాలి. కుంటలు, చెరువుల, తదితర వాటిని అభివృద్ధి చేసినందువల్ల రాష్ట్రభివృద్ధి జరుగుతుంది. అటువంటి అభివృద్ధి కుంటుపడుతోంది అంటే ఏమైనా అదనపు డబ్బులు లేదా మార్పు చేసుకొని డబ్బులు ప్రోగుచేసి వాటిని డెవలప్ చేయడం ప్రభుత్వ కర్తవ్యంగా అవసరం ఉంటుంది. కాని ఇక్కడ తీరా చూస్తే ప్రాజక్టుల కొరకు ఉపయోగపడే డబ్బును ఖర్చు చేయకుండా మిగిల్చిన డబ్బును మరో దిక్కుకు మార్చడం అభివృద్ధి నిరోధకమైన చర్య అవుతుంది. అభివృద్ధికి ఆటంకము కలిగించేది అవుతుంది కాని అభివృద్ధిని సాధించేదిగా ఉండదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

6.40 సా॥ అభివృద్ధి కావాలనుకుంటె. భూముల పంపకం కావాలి. భూముల పంపకం జరిగి, లేనివారి చేతికి భూమిపోయి, కష్టపడే వారి చేతి లో ఉండడం వల్ల ఆ భూమికి నీరు ఇచ్చి తగిన ఆర్థిక సహాయం చేయడం వల్ల పంటలు ఎక్కువ పండిచడం వల్ల దేశం రాష్ట్రం సమృద్ధిగా ఉంటుంది. మనం ఎక్కడైనా ఏ చరిత్రలో అయినా చేయవలసింది ఉంటుంది అది జరుగుతుందా? సప్లిమెంటరీ బడ్జెట్ చూసినా లేదు. ఇప్పుడు జరుగుతున్న పరిపాలన తీరు తెన్నులు చూసినా అది జరుగుతుందా అంటే అంతంతమాత్రంగానే జరుగుతున్నది. దాన్ని ఇంకా వేగంగా పెంచేట్లు చేయకపోతే ఇటువంటి అరాచకాలు, నైరాశ్యాలు అనేకంగా పెరిగి అభివృద్ధి కుంటుపడుతుంది. కాబట్టి ఈ ప్రభుత్వం జాగరూకతతో ఆలోచించి ఈ డబ్బులు వినియోగించాలి. డబ్బులు అడిగితే అభ్యంతరం లేదు. దీనికి మేము హెచ్చరిక చేయవలసి ఉంటుంది. పరిపాలన అంటే ప్రజల యొక్క వినతి పత్రాలనుతీసుకుని వెంటనే స్పందించి ప్రజలయొక్క కార్యక్రమాలు చేయాలి. నేనుగా చెప్పడం కాదు - ఒక ప్రజాప్రతినిధిగా చెప్పుతున్నాను. ఈ పది మాసాల కాలంలో కావలసిన అభివృద్ధి కోరి, పేదల సమస్యల పరిష్కారం కోసం వ్రాసి వ్రాసి చేయి అరిగి అప్లికేషన్స్ ఇచ్చినా వాటికి స్పందన లేదు. ఇంతవరకు తీర్పు లేదు. మాకు కావలసిన న్యాయం జరగలేదు. అప్పుడు ప్రభుత్వం ప్రజలకు ఏవిధంగా న్యాయం చేస్తుందవే విషయం పరిశీలించాలి. ప్రజల సమస్యలు ఇంతవరకు చెప్పినా కాలేదు, కుంటలు, చెరువులు, జూరాల ప్రాజెక్టు భీమా ప్రాజెక్టు ఇచ్చంపల్లి, శ్రీశైలం రైటు కెనాల్ సోమశిల అభివృద్ధి కార్యక్రమం కొరకు తక్కువ పడ్డది ఇమ్మీడియేట్‌గా అవసరం పడ్డది అని లేదా అప్పు తీసుకుందాం ఈ పద్దు నుంచి ఆ పద్దుకు

తీసుకుందాం అని పెడితే నేను సంతోషించేవాన్ని, తమరు కూడా గుర్తించేవారు. తప్పకుండా అంగీకరించాలి. అది చాలా తక్కువగా ఉన్నందువల్ల నిజంగానే వీటిని సరైన పద్ధతిలో మార్పులు చేపట్టవలసి ఉంటుంది. అనేక చేతివృత్తుల వారు మలమల మాడుతున్నారు గ్రామాలలో. పరిపాలనా పద్ధతి స్థంబించి పోయింది. నా నియోజక వర్గములో ఒక కోటి రూపాయల పన్నులు మంచినీటి కార్యక్రమాలు రిపేర్ల కార్యక్రమం కుంటల కార్యక్రమం చేపడితే అటువంటి కార్యక్రమాలకు వినియోగించవల్సిన డబ్బులు దుర్వినియోగం చేస్తున్నారు. మొన్నటి ప్రణాళికా అభివృద్ధి సమీక్షా మండలిలో ఇంజనీర్లు డబ్బును అక్కరకురాకుండా చేస్తున్నారు. 14 కోట్ల రూపాయలు కృష్ణం వాగు వంతెనకు మంజూరు ఇచ్చారు. దాని ప్లాను ఎప్రూవ్ చేసింది. పనిచేసింది కూడా ఇంజనీరింగు సెక్షనే. దానిపైన ఒక అప్లికేషన్ ఇస్తే, ఎంక్వయిరీ ఇటీవల చేస్తే అక్కడ తేలింది ఏమిటంటే ఈ ప్లాను తప్పుగా ఉంది. తప్పు అని కొట్టివేయడం జరిగింది. రు. 14 కోట్లది రు. 36 కోట్లకు పోయింది. 6 లక్షల రూపాయలు నేలలో పోశారు. ఇంజినీర్లు బాధ్యత వహించవలసి ఉంటుంది. అటువంటి అనర్థాలకు సెక్షన్ పని చేస్తున్నది. మంచినీరు కొరకు కోటి రూపాయలు మంజూరు చేస్తే మంచినీరుకు గతి లేదు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. కొత్తపల్లి టు హుస్నాబాద్ వరకు రోడ్డు ఉన్నది అటువంటి రోడ్డు అక్కరకు రాకుండా పోయింది. ఆ రోడ్డును బాగుచేయాలని గత 7 సంవత్సరాలుగా ఇప్పుడు ఈ సంవత్సరం అనేక విధాలుగా పోరాడినా గాని ఆ రోడ్డు బాగుఅయ్యేది లేదు. అంటే ఏమిఅన్నట్లు ? ఎంఎల్ ఏ ఒక ప్రజాప్రతినిధి దానిపైన వ్రాసి వ్రాసి ఇచ్చి ఇచ్చి విసిగి వేసారి పోయిన్నా దాన్ని పట్టించుకోకపోతే అసలు ప్రభుత్వం ఉందా లేదా అని అనకపోతే ఏమి అనాలి? ఏమి అనడం కాదు ? స్పందించాలి. పనులు చేయాలి? ప్రజలకు అందుబాటు కావాలి. మనం ఇచ్చిన డబ్బు ఉపయోగపడాలి. ఉపయోగపడకపోతే నిజంగా తప్పు చేస్తే ఎలా బాధ పడతారో ఒకవిధంగా పరిశీలించాలి. ఇంజనీరింగు సెక్షన్ నిస్తబ్దతో కూర్చున్నది. నిద్రాణ వ్యవస్థనుంచి మేలుకొల్పవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందా లేదా అని క్వచ్చన్ మార్కు వేయాలి? అందుకు నేనుదిగిపామ్మనను, లేచి పామ్మనను. ఇంప్లిమెంటేషన్ స్టేజీలో చాలా జాగ్రత్త వహించవలసి ఉంది. చేతివృత్తుల వారు అయోమయ పరిస్థితుల్లో పడ్డారు. రాష్ట్రంలో గీత కార్మికులు ఉన్నారు. వారికి పూర్తిగా చదువురాని నిరుద్యోగులు అయిన కార్మికులు ఉన్నారు. డి ఆర్.డి.ఏ, ఐఆర్‌డిపి ఇస్తున్నాం. గ్రామోదయ సౌకర్యాలు బ్యాంకులు ఇంప్లిమెంటు చేస్తు ్నయా? అడుగున ఉన్నవారికి డబ్బు దొరకదు. లేనివాడిగతి అధోగతి కానున్నది ఏమి కానున్నది ? అరాచకం కానున్నది? దిక్కులేకపోతే పనీ లేకుండా పొట్ట మల మలమాడి అరాచకాల వైపు వెళ్ళకుండా ఎక్కడికి పోతారు? దీనికి ఎవరు బాధ్యత వహించాలి? ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుంది. కాబట్టి, చేతి వృత్తుల వారు నీవు ఎట్లాగూ ఉద్యోగం ఇవ్వలేవు కాబట్టి, ఆ వృత్తుల వారిని అభివృద్ధి చేయాలి. ఎక్కడ అభివృద్ధి అవుతుంది. ఇప్పుడు చేనేత అన్నది లక్షలాది మందిని మనం చూసాము. ఆంధ్రలో ఆకలి చావులు వార్తవిన్నాం. కళ్ళారా చూశాము. అవృత్తిని బాగు చేయడానికి ప్రభుత్వాలు తీసుకున్న చర్య ఏమిటి? నూలు దొరికినా, బట్ట నేస్తే దానికి గిరాకి ఉండదు. ప్రభుత్వం దానికి బాధ్యత వహించదు. వారు మలమల మాడి చనిపోయే పరిస్థితి ఉన్నది. గీతకార్మికులు,

వడ్డెర, కమ్మర, కుమ్మర చేతి వృత్తుల వారు అనేకంగా నష్ట పోతున్నారు. ఇటువంట నష్టాలను దూరం చేయడానికి పకడ్బందీగా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ఈ కార్యక్రమాలకు డబ్బులు ఉపయోగించాలి. బాధ్యతను గుర్తెరిగియెతే ప్రభుత్వముగా మనగలరని మనవి చేస్తూ సెలవు తీసుకున్నాను.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య :- అధ్యక్షా, 199 కోట్ల 29 లక్షల 34 వేల రూపాయలకు ఎప్రోప్రియేషన్ బిల్లును ప్రతిపాదించడం జరిగింది. అధ్యక్షా. నేనువివరాలలోకి వెళ్ల దలచు కోలేదు. వాస్తవంగా ఈ 43 సంవత్సరాలలో పార్లమెంటరీ వ్యవస్థ ప్రారంభమై 8 అసెంబ్లీలు అయ్యాయి. 9వ అసెంబ్లీ లో కూడా ప్రభుత్వాలు, పాలకపక్షాలు, అయినా దాని ఓరియెంటేషన్‌ను మార్చకుండా ఉన్నాయి. ఈ సమస్యలు పరిష్కారం అవుతాయా అని అడుగుతున్నాను. విద్యా విషయానికి వచ్చినప్పుడు నూటికి 29 మందికి మాత్రమే విద్య చెప్పడం జరిగింది నిరుద్యోగ సమస్య - 35 లక్షల మంది డిగ్రీవారు ఆంధ్ర దేశంలో నిరుద్యోగంతో కుమిలి కృషించి పోతున్నారు. భూమి విషయానికి వచ్చినప్పుడు దున్నేవాడికి భూమి దొరకలేదు. నూటికి 36 మంది ఇంకా భూమిలేని పెద వారు ఉన్నారని మన లెక్కలే చెపుతున్నాయి. అంతేకాదు. ఈరోజు నూటికి 56 మంది దారిద్ర్య రేఖకు క్రింద ఉన్నారని ఈ లెక్కలు సూచిస్తున్నాయి. స్వతంత్ర్యం అంటున్నారు ఈ కాలంలో 41 సంవత్సరాల పరిపాలనా రంగంలో ఈ అసెంబ్లీ ద్వారా ఏదైనా ఓరియంటేషన్ మార్పు రాకపోతే ఈ సమస్యలు ఎట్లా పరిష్కారం అవుతాయి. 35 లక్షల మంది చదువుకున్నవారు ఉంటే అందులో చదివిన హరిజనులు నూటికి 8 మంది మాత్రమే దాదాపు 99 .9 పర్సెంటు ఉంటే అగ్రకులాలు, సంపన్న వర్గాలు చదువుకున్నవారు తప్ప ఈ పరిపాలన ఎటు ప్రయాణం చేస్తున్నది? ఎప్రోప్రియేషన్ బిల్లు చూస్తే అధ్యక్షా, పోలీసు యంత్రాంగానికి ఎంత కేటాయించాము? దాదాపు 3కోట్లు 16 లక్షలు, పబ్లిక్ వర్క్సు ఎంత కేటాయించాము. మూడు కోట్ల 43 లక్షల, మెడికల్ అండ్ హెల్తుకు 69 కోట్లు అదేరకంగా విద్యకు ఎంత ఇంకా చాలా తక్కువ అంటే సగం మాత్రమే కేటాయించడం. ఈ రకంగా కేటాయింపులు జరిగితే ఈ దేశం ఎట్లా బాగుపడుతుంది. మాటిమాటికి శాంతి భద్రతలు. శాంతిభద్రతలు అంటూన్నరు. ఈ శాంతిభద్రతలు 1990 సంవత్సరంలో రెట్టింపు అయ్యాయి. పాలక వర్గాలు చేసిన పాపం, దుర్మార్గపు విధానం వల్ల ఇవి వచ్చాయా? ప్రత్యేకంగా శాంతి భద్రతలను విడదీసి ఆర్థిక, రాజకీయ,సాంఘిక సమస్యలను విడదీసి చూస్తే శాంతిభద్రతలను మనం పరిష్కరించగలమా? కొన్ని పోలీసు స్టేషన్లు పోలీసులు, ఎంఎల్ఏలకు మనం ఏదో తుపాకులు ఇచ్చినంతమాత్రాన శాంతిభద్రతల సమస్య పరిష్కారం అవుతుందా? అధ్యక్షా, అందరు చెప్పుతున్నారు - భూ సంస్కరణలు అమలు జరగలేదని మనం చెప్పడం కాదు -సుప్రీంకోర్టు - ఉన్నత న్యాయస్థానం చెప్పుతున్నది. వీటికి ప్రాముఖ్యం ఇవ్వకుండా ఏదైనాచేస్తే సమస్య పరిష్కారం అవుతుందా? అందుకని ఓరియంటెషన్‌లో మార్పు రావాలి. అందుకు పాలక వర్గం 6.50 ఆ రకంగా అటువంటి దానికి పోతాయా? అట్లా పోతే నూటికి 84 మంది ఇంకా సా॥ దారిద్ర్య రేఖకు క్రింద ఉన్నారు. ఈ మధ్యకాలంలో సంపన్న వర్గాలు జూబిలి హిల్స్ బంజారా హిల్స్ లో పెద్ద పెద్ద మేడలు కోటానుకోట్ల రూపాయలతో కడుతున్నారు. ఒకసారి

పోయి చూస్తే తెలుస్తుంది. ఈ రాష్ట్రంలో తినడానికి తిండి లేదు. ఉండడానికి ఇల్లు లేదు. త్రాగడానికి మంచి నీరు లేదు. పని చేసుకుందామంటే పని లేదు. అటువంటి పరిస్థితుల్లో మనం ఈ రకంగా ఉంటే ఈ ప్రయాణం సాగిస్తే అధ్యక్షా, తిరుగుబాటు గాక ఏమి అవుతుంది. ఈ తిరుగుబాటుకు మూలం ఎవరు ? పాలకవపక్షం కాదా? పాలకవర్గం విధానాలు కాదా? అందుకని ఈ ఎప్రాప్రియేషనుబిల్లులో కూడా ఏమిటంటే కేటాయింపులు కూడా అదేరకంగా ఉన్నాయి. 43 సంవత్సరాలుగా ఏవిధంగా కేటాయించారో 8 అసెంబ్లీలలో ఏవిధంగా కేటాయించారో ఈ 9వ అసెంబ్లీలో కూడా ఈ ఎప్రాప్రియేషన్ బిల్లులో అదేరకంగా ఉన్నది. కాబట్టి ఈరూపంలో భారతదేశం గాని ఆంధ్రదేశంలోగాని శాంతిభద్రతలు రక్షించలేరు. అందుకని పరిపాలన మూలంలో తలకాయలోనే మార్పు కోరుతూ నేను శలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. వీరభద్రరావు : అధ్యక్షా,

మయుండెవ్వడంట మన మంత్రివర్యులనుండు
రాధేయుడెవ్వడు మన గాంధేయుడు ఉండగా
కలం హలంగామార్చి
తలకిందులుగా ఉత్పత్తి పెంచాలి అంటూ
పై పంచలు ఎగరవేసి
పరవళ్లు తొక్కేరా ?
అవినీతి ఉత్పత్తి తెగవేసి పెంచెరా !
రాష్ట్రాన్ని కుదిపేసి తొక్కేరా ! అంటూ

మల్లారెడ్డి గారు అన్నటుంటి కవితకు ఇంపార్టెన్సు ఉన్నది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి :- స్పీకర్‌సార్, కవితలు చదువ పచ్చా.....

మిస్టర్ స్పీకర్ :- ఆర్డర్ ...ఆర్డర్..

శ్రీ డి. వీరభద్రరావు :- తప్పకుండా.. 8వ పంచవర్ష ప్రణాళికా మొదటి సంవత్సరం అయినటువంటి 1990-91 లో బడ్జెటు ను ప్రవేశ పెడుతూ మన ముఖ్యమంత్రిగారు. ఆర్థిక శాఖామంత్రిగారు..

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా ఒక చిన్న క్లారిఫికేషను..మల్లారెడ్డిగారి కవితను చదివి వినిపించారు. మల్లారెడ్డి గారు కొన్ని ఏళ్ళ నుంచి. రాస్తున్నారు. అది ఎప్పుడు ? రెండు ఏళ్ళనాడు వ్రాసిందా మూడు ఏళ్ళనాడు వ్రాసిందా...? ఎప్పుడు. అని సెలవు ఇస్తే మంచిది

శ్రీ డి. వీరభద్రరావు :- ప్రస్తుతం కవిత మీకు అన్వయిస్తున్నాదా లేదా యనేది ప్రశ్న. అదే బడ్జెట్‌ను ఆరోజు ప్రవేశ పెడుతూ చాలా ప్రధానమైన చర్యలు తీసుకుంటాం - సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తాం - ప్రజల శ్రేయస్సును రాష్ట్ర ప్రగతిని దృష్టిలోపెట్టుకొని అనేక అభ్యుదయ పథకాలు అచిరకాలంలో అమలు పరచడానికి రంగాన్ని సిద్ధం చేస్తున్నామని చెప్పడం జరిగింది. ఎటువంటి రంగాన్ని సిద్ధం చేశారనేది యీ 10 నెలల కాలంలో చాలా స్పష్టంగా తెలుస్తున్నది. ఇవాళ ఈ బిల్లు చూస్తే ప్రస్తుతం ఎడిషనల్ ఎక్స్‌పెండిచర్ అయిన రు. 199. కోట్ల 34 వేల రూపాయల అనుమతి కోరారు. సభ ఎంత డబ్బు ఇవ్వడానికి అయినా ఎప్పుడూ కూడా సిద్ధంగా ఉన్నది. అయితే. ఈ ఎడిషనల్ ఎక్సిపెండిచరు ఎందులో రాబట్టుదలచుకున్నారు ? ఎలా రాబట్టదలుచుకున్నారు. దీన్ని రాబట్టడానికి ఎడిషనల్ టాక్సు వెయ్యడానికి ఆలోచన చేస్తున్నారా? గతంలో అయితే, ప్రస్తుతానికి మేము తెలియ పరుస్తున్నాం. ఈ సంవత్సరంలో ఎడిషినల్ టాక్సు వెయ్యమని చాలా స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు మీ తాలూకు ఉద్దేశ్యం ఏమిటి అనేది స్పష్టంగా చెప్పాలి. ఇటీవల ఆర్థిక శాఖామంత్రిగారు ఒకచోట మాట్లాడుతూ ఎడిషినల్ టాక్సును వెంటనే వేస్తేనే తప్ప రాష్ట్రాన్ని నడిపే పరిస్థితులు లేవని చెప్పారు. మధ్య కాలానికి, ఈకాలానికి, మరో కాలానికి, కలకాలానికి. కాలక్రమేణ మార్పులు చెందుతాయి - ఒక్క మాటకు కూడా నిలకడ లేకుండా ఆర్థిక మంత్రి నిలకడైన సమాధానాన్ని ఇస్తారా అని అప్పుడు ఆశగా అడగడం జరుగుతున్నది. అయితే, ఇక్కడ ప్రధానమైంది ఏమిటంటే, రాష్ట్రం ఈ 10 నెలల కాలంలో - ఓటు వేసేటప్పుడు ఈ కాంగ్రెసు ప్రభుత్వం వస్తుంది. ఏదో చేస్తుంది మనకు, సుఖపడతామని వారు భావించారు. అందుకే అధికారంలోకి రావడం జరిగింది. కాని, వారి ఆశలు నిరాశలుగా చేయడం జరుగుతుంది. ఎక్కడ చూసినా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏరోజు, ఏ ప్రతికలో ఏ ప్రకటన వస్తుందో, ఏ స్కీమ్ ఎప్పటికి క్యాన్సిల్ అవుతుందో. ఏ ప్రణాళిక ఎప్పుడు రద్దు అవుతుందో ఈ కాంగ్రెసు ప్రభుత్వం మనకు హానికరంగా పనులు చేస్తుందో అనేటువంటి ఆందోళన ఎప్పటికి కూడా కనిపిస్తూనే ఉన్నది. ఉదా : మనిషికి కావలసిన రెండు రూపాయలకు కిలో బియ్యం చూస్తే - రమారమి కోటి ఆకుపచ్చ కార్డులు, 33 వేల పసుపు పచ్చ కార్డులు తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చింది. వాటిని ఏమి చేస్తున్నారు ? 20 లక్షలకార్డులను రద్దు చేయడం జరిగింది. ఎప్పటికప్పుడు అనేక రకాలైన స్టేటుమెంట్సు ఇస్తున్నారు. ఇది అంతా దండగ అంటారా మరి? రెండు రూపాయల కిలో బియ్యం. మూడు రూపాయలు చేస్తే ఎలా ఉంటుంది. 20 కోట్లకు తగ్గుతుందని ఒకమంత్రిగారు మాట్లాడితే . 25కిలోల నుంచి 20 కిలోలు చేసే 304 కోట్లు తగ్గుతుందని ఒక మంత్రిగారు చెప్పుతుంటే. ముఖ్యమంత్రిగారు ఏమో పుడ్ కార్పరేషన్ వారు 20 లక్షల టన్నులు ఇస్తున్నారు కాబట్టి మంత్రి 1. 95 లక్షల టన్నులు కావలసి ఉంటుందని పుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సరిపోయేట్లుగా రైసును ఇస్తే కొన్ని కార్డులను క్యాన్సిల్ చేయవలసిన అవసరం ఉండదని ప్రకటన ఇస్తే మరొకనాడు ఒక లక్ష టన్నులు హాస్టల్‌కు ఇచ్చే రైసును రద్దు చేస్తే బాగుంటుందని ఒకనాడు, ఇంకొకనాడు 20 పర్సెంటు గోధుమలు ఇచ్చి రైసును రద్దు చేస్తే బాగుంటుందని మరొకనాడు - ఇంకొకనాడు 300 కోట్ల రూపాయలను డైవర్టు చేస్తే ఈ స్కీము నుంచి 32 లక్షల జాబ్స్‌ను యువకులకు

ఇవ్వవచ్చునని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఒక లక్ష ఉద్యోగాలు ఈ సంవత్సరం ఇస్తామని కూడా చెప్పడం జరిగింది. రు. 100 కోట్లు కేటాయించాలి చాలకుంటె, మరో 25 కోట్లు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పడం జరిగింది. ఏమి అయింది? ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు ? ఎన్ని కోట్లను కేటాయించారు? ఇవన్ని కూడా గ్రాంట్లును ఎవరికి ఎంత ఖర్చు చేస్తున్నారో అన్ని వివరాలు ఎప్పుడు ఇస్తారు ? ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నారా? అంతేకాకుండా , 6 వేల రూపాయలు రాబడి దాటిన వారికి ఇది వర్తించదని మరొకసారి చెప్పడం జరిగింది. అది కూడా, ఇంటర్‌నేషనల్ సర్వే ఇన్‌స్టిట్యూట్ 1984 లో సర్వే చేసినప్పుడు పావర్టిలైన్ రూరల్ ఏరియాలో రు. 6,400 డిక్లేర్ చేయడం.అర్బన్ ఏరియాలో 7,200 డిక్లేర్ చేయడం జరిగింది. 1989 లో పావర్టిలైన్ ఇప్పుడు దాన్ని సర్వే చేస్తే రు. 9.400 రూరల్ ఏరియాలో, అర్బన్ ఏరియాలో 10.700 డిక్లేర్ చేయడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో మూడు వేలు దాటితే మేము వారికి ఇళ్ళు ఇవ్వం, వారికి కార్డు ఇవ్వం రైసు ఇవ్వం అని ప్రభుత్వ ప్రకటనలు చేయడం చాలా ఘోరంగా ఉన్నది. బెగ్గర్స్ బ్రతుకుతున్నారు. బెగ్గర్స్‌కు అయిన కొంత ఇన్‌కం ఉంటుంది. అటువంటి వారికి ఈ కార్డులు ప్రభుత్వ పథకాలు అమలు పరచే అభిప్రాయం లేకుండా ప్రకటనలు చేస్తూ రుత్‌లెన్‌గా ఏడింగ్ చేయడానికి కలక్టర్సుకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఏమైంది మీ ఎలక్షన్ మానిఫెస్టో ? ఎలక్షన్స్‌కు ముందు మీరు కూడా చెప్పారు ఓట్లుకోసం అంత చేశారు. ఆ ఓట్లు పొందిన తరువాత ప్రజలు అక్కర లేదు. ఆ రెండు రూపాయల కిలో బియ్యం అవసరం లేదు. వారిని, ప్రజలందరి తాలూకు దౌర్భాగ్యానికి వదిలి పెట్టారు. ప్రజా సదస్సులు ఏమిటి? ప్రజల అభిప్రాయం తీసుకోవడం ఏమిటి? ఏనాడు అయితే ఎన్నికలో మ్యానిఫెస్టోలో ఈ పనిని ఎప్పుడు అయితే పెట్టుకున్నారో, ఈ పనికి వారు అంగీకరించి రెండు రూపాయల కిలోబియ్యం ఇస్తారని ఆశించి ఓటు చేశారు. మళ్లీ ప్రజాబిప్రాయాలను తెలుసుకోవడంలో అర్థం లేదని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా అనేక కలక్టర్ల ఆఫీసుల ముందు, అనేక ఎంఆర్ఓ ఆఫీసుల ముందు ప్రజలు దండయాత్రలు చేస్తున్నారు. ఆడవారు ముందుకు వస్తున్నారు. వీరంతా కూడా రెండు రూపాయాల కిలో బియ్యం తక్కువచేయడానికి వీలు లేదని చెప్పుతున్నారు. మరోమాట మాట్లాడకుండా, మరో ఆలోచన లేకుండా దయచేసి, కార్డులను అన్నిటిని కూడా కొనసాగించండి. అంతేకాకుండా కొత్తగా అర్హులైన వారికి కూడా కార్డులు ఇవ్వడానికి సహాయం చేయండని చెప్పి ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ మధ్య, ఇటీవల ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆరోగ్య భీమా పథకం అమలు పరిచే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. 2,000 ఎం.డి. నాటికి అందరికి ఆరోగ్యం ఇస్తామని ఫైనాన్సు మినిష్టరు గారు గతంలో బడ్జెట్‌లో చెప్పారు. కాని ఇక్కడ చూస్తే అది మార్పు కనిపిస్తుందా ?: టిడిపి వైద్య విజ్ఞాన పరిషత్తులో 148 హాస్పిటల్స్‌లో రెండున్నర కోట్ల మందికి 10 లక్షల రూపాయలతో భీమా పథకాన్ని గవర్నమెంటు ప్రపోజ్ చేయడం జరిగింది. జపాన్‌లో 90 శాతం ప్రభుత్వమే భరిస్తుంది. అమెరికాలో 70 శాత ప్రభుత్వమే భరిస్తుంది. ఇక్కడ కూడా మన రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా ప్రజలకు ఉచితంగా వైద్య సదుపాయం చేసే ఆలోచన మీరు చేయవలసి ఉంటుంది.

7.00 కానీ 30 వేల జనాభాకు ఒక పి.హెచ్ సి అన్నారు ఈ సంవత్సరం 65 పి. హెచ్.సిలు రా॥ పెడతామన్నారు. 30 బెడెడ్ పి.హెచ్. సిలు ఇస్తామన్నారు. ఎక్కడ పెట్టారు? మీరేమయినా చెప్పగలుగుతారా? అంతే కాకుండా జూన్ 30 లోగా డాక్టర్ల తాలూకు వేకెన్సీస్ అన్నీ ఫిలప్ చేస్తామని ఆర్థిక శాఖామంత్రిగారు చెప్పారు. ఏమయింది? ఇవన్నీ చెప్పడమే కానీ చెప్పినవి చేయడం అన్నది లేదా ? అందుకని ఈ సభను మయ సభ క్రింద చిత్రీకరిస్తున్నారు. ప్రజలను మోసం చేయడానికి సభ్యులను మోసం చేయడానికి తప్ప న్యాయం చేయడానికి జరిగేటువంటి కార్యక్రమాలను నెరవేర్చడానికి మీరు ఏమాత్రం ప్రయత్నం చేయడం లేదు. అంతే గాక ఉన్న హాస్పిటల్స్‌ను మూసి వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. నిజాంను ఒకఅటానమస్ సంస్థగా మేము ఏర్పాటు చేసి అమెరికాలో ఉన్న డాక్టర్ కాకర్ల సుబ్బారావుగారిని ఇక్కడకు తీసుకు రావడం జరిగింది. నెలకు ఒక్క రూపాయి జీతం మీద ఇక్కడ హాస్పిటల్‌చాలా చక్కగా నడుపుతున్న పరిస్థితులలో అనేక కార్యక్రమాలు జరుపుతోంది. దానికి రు. 4 కోట్లు డ్యూస్ ఉన్నాయి. ప్రజలకు అందుబాట్లో హాస్పిటల్ నడుస్తుంది. దీనికి ఇవ్వవలసిన డ్యూస్ ఇవ్వకుండా ఆపుచేసారు. మైసూరు ఇతర రాష్ట్రాలలో ఉన్నటువంటి వారిని ముఖ్యమంత్రి గారి బంధువులను అనురాధ రెడ్డి, మరి ఇద్దరు వ్యక్తులను ప్రైవేటు మెడికల్ కళాశాలలో ఉన్న వారిని ఇతర రాష్ట్రాల నుంచీ తీసుకు వచ్చి ఈ సిమ్స్‌లో అడ్మిషన్స్‌కి అడ్డదారిన దానిని తీసుకు వచ్చారు. ఇంకా ఎన్ని అడ్మిషన్స్‌కు కాకర్ల సుబ్బారావుగారు అంగీకరించలేదని చెప్పి వారిని అగౌరవ పరచి బయటకు ఉడ్చే పరిస్థితి తీసుకు వచ్చారు. దయచేసి సంస్థలు మూసి వేసే పరిస్థితి లేకుండా సంస్థలను నిలబెట్టే పరిస్థితి చేయండి. ఇవ్వాళ హైదరాబాదులో చక్కగా నడుస్తున్న హాస్పిటల్ ఉందీ అంటే అది కేవలం సిమ్స్ మాత్రమే. హైదరాబాదులో ఉన్న ప్రైవేటు హాస్పిటల్స్‌ను పోషించాలి అనేటువంటి దురుద్దేశ్యంతోనే నిజాం హాస్పిటల్‌ను మూసి వేసే ఆలోచన చేస్తున్నారు. అంతే కాకుండా మరి ప్రభుత్వం చేసే కార్యక్రమం ఏమిటి? ఖమ్మంలో మలేరియా వచ్చి 400 మంది మరణిస్తే ఏం చేసారు? ఒక్క చోట 400 మంది చనిపోతే మలేరియా వల్ల ప్రభుత్వానికి ఏమీ పట్టినట్లు లేదు. ఈ ఆరోగ్య శాఖ ఏం చేస్తున్నది? వైద్య శాఖ ఏంచేస్తున్నది? ఖమ్మం నల్గొండ. ఆదిలాబాదు. కరీం నగర్. మెదక్‌లలో విష జ్వరాలు వస్తున్నాయి. అతిసార వ్యాధులు వస్తున్నాయి. మనకు ఏమీ అక్కరలేదా మన ఆరోగ్యమే కానీ ప్రజల ఆరోగ్యం మనకు అక్కర లేదా ? ప్రజల గురించి మనం ఆలోచించే ప్రసక్తి లేదా? కనీస సేవ చేసే ఆలోచన ఈ ప్రభుత్వం చేయదలచుకోలేదా? అంతే కాకుండా ఈ సమయంలో మిమ్ములను అడగడం అన్నది టెటాఫ్ టాపిక్ అని భావించడం లేదు. ముఖ్యమంత్రిగారు ఇటీవలే అమెరికా ప్రయాణం చేసారు. దానికి ఎంత ఖర్చు అయిందీ ఒక్కసారీ చెప్పలేదు. ఎంత ఖర్చు చేసారు ? దాని గురించి వివరాలు ఇచ్చారా? వెళుతున్న సమయంలో వారి ఆరోగ్యం గురించి అప్పుడు కోరుకున్నామే. అప్పుడు వరదలూ. తుఫానులూ. రాజకీయ హత్యలూ. బందిపోటు దొంగతనాలు ఇటువంటి వాటితో రాష్ట్ర ప్రభుత్వం బాధ పడుతున్న సమయంలో నేను ప్రపంచ బ్యాంకుతో సంప్రదింపులు చేయడానికి వెళుతున్నానూ. ప్రవాసాంధ్రుల పెట్టుబడి గురించి నేను ఆలోచన చేయడానికి వెళుతున్నానూ , సంప్రదింపులు చేస్తానూ అన్నటువంటి రెండు క్లాజులను చెప్పి అమెరికా

వెళ్లారు. ప్రజలను మోసం చేసి వెళ్లారు. నా ఆరోగ్యం బాగులేదు అందుచేత నేను వెళుతున్నాను అని చెప్పినట్లయితే సుఖంగా తిరిగి రమ్మని వారిని పంపించి ఉండేవారే. ఎందుకు అబద్ధాలు చెప్పవలసిన పరిస్థితి ? ఆఫీసు తాలూకూ డిగ్నిటీని పాడుచేసిన వారయ్యారని మా అభిప్రాయం. అది సీక్రెట్‌గా ఉండవలసిన అభిప్రాయం ఏమిటి? 50రోజుల పాటు అమెరికాలో ఉండి పోయారే అప్పుడు రాష్ట్రంలో ఎటువంటి పరిస్థితి ? ముఖ్యమంత్రి లేకుండా ఇక్కడ పరిపాలన 50 రోజుల పాటు సాగిందంటే దాని అర్థం ఏమిటి? 5 రోజుల పాటు అనారోగ్యంతో ఉన్నటువంటి వీరేంద్రపాటిల్‌ను తీసి పారేయడానికి సంసిద్ధ పడ్డారు. ఇక్కడ 50రోజుల పాటు ముఖ్యమంత్రి లేకుండా ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన ఈ వ్యవస్థని ఏమనుకోవాలి ? అర్థం కాని పరిస్థితి. అక్కడున్నటువంటి ఫాక్స్ ద్వారా ఆర్డర్సు రావడం, ఫోన్సు ద్వారా ఆర్డర్సు రావడం జరిగింది. అంతే కాకుండా మరొకటి కూడా తెలుస్తున్నది. అంతకుముందుకూడా జరిగేదని తెలుస్తున్నది. ముఖ్యమంత్రి గారి నుంచి వచ్చే ఫైల్స్ మీద సి.ఎం. అప్రూవ్డ్ అని పి.ఏ లు వ్రాసి ఫైల్సును డిస్‌పోజ్ చేస్తున్నారు. ముఖ్యమం త్రిగారు అప్రూవ్డ్ అని తాను సంతకం పెట్టవలసిన దానిలో వారికి బదులు పి.ఏలు వ్రాసి సంతకం పెట్టడం అన్నది ఎక్కడా కూడా జరగని పని. గతంలో దాని డైరెక్టర్: సెక్రటరీ, కన్సరన్డ్ మినిస్టరు తరువాత సి.ఎం సంతకం పెట్టవలసింది పోయి సి.ఎం. సంతకం పెట్టే స్థానంలో సి.ఎం అప్రూవ్డ్ సి.ఎం అగ్రీడ్ , సి.ఎం. డిజలవ్డ్ అన్నటువంటివి వ్రాసి పి.ఏ లు సంతకాలు పెడుతున్నారంటే నిజంగా ఆఫైల్సుకు వాలిడిటీ ఉందా ? ఆ జి.ఓ లకు ఏమి వాలిడిటీ ఉంది? హౌసు కమిటీ వేసి ఈ10 నెలల కాలంలో ముఖ్యమంత్రి గారికి సంతకం కోసం వెళ్లిన ఫైల్సన్నిటి మీదా వెరిఫై చేయడానికి ఒక హౌసు కమిటీని వేయవలసినటువంటి అవసరం ఉంది. ఈ చేసినటువంటి తీర్మానాలూ, ఆర్డర్సు అన్నీ కూడా చెల్లకపోయే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను.

అంతే కాకుండా మన రాష్ట్రానికి మరొక విపత్తు కూడా రావడం జరిగింది. ఆ విపత్తు ఏమంటే రాష్ట్రానికి సన్ స్ట్రోక్ వచ్చింది. సన్ స్ట్రోక్ అంటే ఎండా కాలంలో వస్తుంది. వర్షాకాలంలో ఎక్కడ వస్తుందీ అని మీరనవచ్చు.. అది సి.ఎం. సన్ స్ట్రోక్. ఈ సన్ స్ట్రోక్ వల్ల ఇవ్వాళ రాష్ట్రంలో ఇక్కడ ఉన్నటువంటి అసెంబ్లీ పరిస్థితిని కూడా అసెంబ్లి మెంబర్లను కూడా సప్పెండు చేయడానికి తగిన ప్రయత్నాలు, ఇతరులు వచ్చి సభ్యులు కాని వారు వచ్చి ప్రయత్నం చేస్తున్నారంటే శాసనసభ వ్యవహారాలు ఏ విధంగాదిగజారి పోయాయో తెలుసు కోవలసిన అవసరం ఉంది.

అంతే కాకుండా అవినీతి అధికారులను పునర్నియామకం చేయడం జరిగింది. ఇదెక్కడి అరాచకం ? ప్రభుత్వం అన్నది ఒక కంటిన్యుయస్ ఇన్‌స్టిట్యూషన్. ఇందులో వారు చేసారా? వీరు చేసారా అన్నటువంటి ఆలోచన చేయడానికి ఎట్టి పరిస్థితులలో వీలు లేదు. మీనయ్య అన్న సూపరింటెండెంటును ఏ.సి.బి. వాళ్ళు పట్టుకుని డిస్‌మిస్ చేసి కోర్టు కూడా కన్‌ఫర్మ్ చేస్తే అతను కూరగాయలు అమ్ముకుంటున్నాడు. అందుచేత కంపాషినేట్ గ్రౌండ్సులో అతనిని అపాయింట్ చేసామని అనడం ఎంతవరకూ సబబు?

ఎందుకోసం? చంద్రశేఖర రెడ్డి సి.ఐని కూడా సస్పెండు చేస్తే అతనిని రీ ఇన్‌స్టేట్ చేసారే? ఇంద్రసేనా రెడ్డి ఎక్సయిజ్ సూపరింటెండెంటును ఏ.సి.బి సస్పెండు చేసి ప్రాసిక్యూషన్ ఆర్డర్సు కూడా ఇస్తే అతనికి డబుల్ ప్రమోషన్ ఇచ్చారే. ఏ.సి. డి.సి కూడా చేసారు. అతనికి కంటిన్యూ చేస్తున్నారు. ఇది సరయిన పద్ధతా? అవినీతిని ప్రోత్సహించడానికి చేస్తున్న కార్యక్రమమా? అవినీతిని అరికట్టడానికి చేస్తున్న కార్యక్రమమా? శ్రీ డి.కె. రావ్. జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్‌ను సస్పెండు చేస్తే అతనిని రీఇన్‌స్టేట్ చేశారు. నారాయణరెడ్డి. ఇరిగేషన్ యస్.ఐ.ని సస్పెండ్ చేస్తే అతనిని కూడా రీ ఇన్‌స్టేట్ చేయడం జరిగింది. ఇక్కడ ఖమ్మంలో ఉన్నటువంటి డి.సి.సి.పి మేనేజర్ నరసింహారెడ్డిని సస్పెండు చేస్తే రీ ఇన్‌స్టేట్ చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ ఆఫీసులో సబ్ రిజిస్ట్రార్ అయిన ప్రభాకర రావుకు ప్రాసిక్యూషన్ ఆర్డర్సు ఇస్తే అటువంటి వారిని రీఇన్‌స్టేట్ చేయడం జరిగింది. అతనిని ఓల్డ్‌ప్లేస్‌లోనే విజయవాడలోనే పోస్టింగు చేయడం జరిగింది. ఇటువంటి వాళ్లను తిరిగి పట్టుకున్నట్లయితే మళ్ళీ అక్కడే ఉద్యోగాలు ఇస్తామని స్వయంగా డైరెక్టుగా చెప్పినట్లుగా రుజువు అవుతున్నది. సంజీవరెడ్డి గారి వ్యవహారం ఇటీవల చూసినట్లయితే ఇది జగద్విదితం దీనిని గురించి మళ్ళీ మాట్లాడవలసిన అవసరం ఏమీ అక్కరలేదని నేను భావిస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఆరోజు సభను తప్పు ద్రోవ పట్టించారు. నేను ఇచ్చింది ఎక్స్‌టెన్షన్ ఆఫ్ సస్పెన్షన్ మాత్రమే అన్నారు. అసలు సర్వీసెస్ ఎక్స్‌టెండ్ కాకుండా సస్పెన్షన్ ఎక్స్‌టెండ్ అవుతుందా? ఇది ఇంప్లైడ్ . సర్వీసెస్‌ని ఎక్స్‌టెండ్ చేస్తూ సస్పెన్షన్ ఎక్స్‌టెండ్ చేయడజరిగింది. ఆవిధంగా చెప్పకుండా సర్వీసెస్‌ని గురించి మాట్లాడకుండా నేను సర్వీస్ ఎక్సెటెండు చేయలేదు. నేను కేవలం సస్పెన్షన్ మాత్రమే ఎక్స్‌టెన్షన్ చేసాను. అతనిని నేను నియమించడం లేదని చెప్పడం జరిగింది. కానీ కార్పోరేషన్ ఫెడరేషన్ వాళ్ళు వారిని నియమించడం జరిగింది. ఇటీవల వారు 7.10 రాజీనామా ఇవ్వడం జరిగింది. మరొక విషయం కూడా మీదృష్టికి తీసుకు రా॥ వస్తున్నాను. రేపు 11వ తేదీన బోర్డు మీటింగు జరగబోతుంది. ఆ బోర్డు మీటింగులో సంజీవరెడ్డి పైన ఉన్న క్రిమినల్ కేసులన్నీ విత్‌డ్రా చేసే సబ్జక్టు ఎజెండాలో చేర్చడం జరిగింది, అది ఇంకా సమసి పోలేదు. ఈ విధంగా డిస్‌మిస్ అయిన వాళ్లనందరినీ ప్రోత్సహిస్తూ వాళ్ళను ఉద్యోగాలలోకి తీసుకువస్తుంటే నిజంగా ఉచితంగా, దయాదాక్షిణ్యాల మీద జరుగవు. దాని వెనకాల ఎన్నో లక్షల రూపాయలు తారుమారయ్యాయన్న అనుమానం మాకుంది.

అంతేకాకుండా ఇక్కడ ఇంకో విషయం తేల్చవలసిన విషయం ఉంది. ఏ.సి.బి. వాళ్ళు పెడుతున్న కేసులన్నీ మాఫీ చేస్తున్నారు. సి.బి.సి.ఐ.డి. వి మాఫీ చేస్తున్నారు. ఈ విధంగా ఉన్నప్పుడు ఈ డిపార్టుమెంటు ఎందుకు ఉండాలి? ఇప్పుడు దీనిలో రు. 190 కోట్లు చిల్లర అడుగుతున్నారు; గతంలో కొన్ని వేల కోట్ల రూపాయలు అడిగారు. ఈ డబ్బులన్నీ దేని కోసం? ఈ ట్రాన్స్‌ఫర్ అంతా దేనికోసం? ఈ డిపార్టుమెంట్సును పెంచి పోషించడానికా? మీకు అటువంటి ఉద్దేశ్యం లేనప్పుడు -అవినీతిని మేము పెంచుతామా, దానిని పెంచడమే మా తాలూకూ ధ్యేయం కాంగ్రెసు ప్రభుత్వం ఆశయం అని మీరు నిర్ణయం చేసుకున్నట్లయితే స్పష్టమయిన ఆదేశాలతో రండి నిర్ణయం చేసుకున్నట్లయితే స్పష్టమయిన ఆదేశాలతో రండి.

నిర్ణయం తీసుకుని ఏ.సి.బి డిపార్టుమెంటును మీరు ఇమీడియేట్‌గా రద్దుచేయండి. ఇంకా ఎ.సి.బి. డిపార్ట్‌మెంట్ ఎందుకు? అది ఉండవలసిన అవసరం ఏమిటి? విజిలెన్స్ ఎండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను రద్దు చేయండి. సి.బి.సి.,ఐ.డిని కూడా రద్దు చేయండి. వారికి ఇచ్చే జీతాలు దండగ, వాళ్ళు చేసే కార్యక్రమాలు దండగ వాళ్ళను శ్రమ పెట్టి నేరాలు కనుగొని. వాళ్లతో పనిచేయించి అవన్నీ కూడా వచ్చిన తరువాత మీ స్వప్రయోజనాల కోసం వినియోగించుకుని వాటిని మాఫీ చేయడానికి డిపార్టుమెంటును ఉపయోగించడం అన్నది చాలా అన్యాయం. అందుచేత ఆ డిపార్టుమెంటును తీసేసి మీరు పి.సి.బి.ని పెట్టండి. ఏ.సి.బి తీసేది పి.సి.బి పెట్టండి పి.సి.బి అంటే ప్రో కరప్షన్ బ్యూరో మీరు పెట్టినట్లయితే దాని ద్వారా ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఉంటుంది. మీరు ఈ కార్యక్రమాన్ని చేయండి కాగితాలు ఎలా వచ్చాయి, ఫలానా ఆఫీసరు ఈ కాగితాలు తెచ్చేసి ప్రతిపక్షాల వారికి ఇచ్చేస్తున్నారనీ, ఇది చాలా ఘోరం అనీ ఒక సీనియర్ ఆఫీసర్‌ను ఒక ఉత్తముడిని పిలిచి నీవు ఈ రకంగా కాగితాలు పట్టుకుని వెళ్లి ఇస్తావా, నీవు ఉద్యోగం చేయదలచుకున్నావా, ఊడగొట్టుకోదలచుకున్నావా? అని అతనికి వార్నింగ్ ఇవ్వడం సరయినదా అని అడుగుతున్నాను.. ఏదీ కూడా ప్రభుత్వంలో ఉన్నవి రహస్యాలు కాపు ఉంచాలు ఇవ్వాళ ప్రభుత్వంలో సీక్రెట్స్ తెలుసుకునే హక్కును రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ కూడా కలిగి ఉండాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్న సమయంలో ఇవ్వాళ లెజిస్లేటర్లకు తెలియ చేయకూడదూ అన్న ఆంక్షలు పెట్టి అధికారులను ఇబ్బంది పెట్టే పరిస్థితులకు వచ్చారు. స్వప్రయోజనాల కోసం ఐ.ఏ. ఎస్ ఐ.పి.ఎస్ ఆఫీసర్‌లను ఎన్నోసార్లు ట్రాన్స్‌ఫర్ చేసారు. ఎన్నికలలో గెలవడానికి ఉపయోగించుకున్న ఎన్‌జిఓలకు మీరు చేస్తున్న కార్యక్రమం ఏమిటి? అనేక మంది సర్వీసులో ఉన్న ఉద్యోగస్తులు ఇవ్వాళ సెక్రటేరియట్ వద్ద నిరాహార దీక్షలుచేస్తూ, టెంట్స్ వేసుకుని ఉన్నారు. మా సమస్యలు పరిష్కరించమని అడుగుతున్నారు. వారి గురించిన శ్రద్ధ ఏమి తీసుకున్నారు ?వారి గురించిన ఆలోచన చేస్తున్నారా? అసలు ఈ ప్రభుత్వం ఉన్నదా , లేదా అని అడుగుతున్నాను.

అనకాపల్లిలో ఒక బాలికల హాస్టల్ ఉంది. దానిలో అవినీతి జరుగుతున్నదని ఆ హాస్టల్ వార్డెన్ మీద స్టూడెంట్సు కంప్లెయింటిస్తే ఎం.ఆర్.ఓ రెయిడ్ చేసారు. రెయిడ్ చేసి అక్కడున్న అవినీతిని కనుగొని బయటకు వస్తే ఆ జిల్లా కలక్టరు నీవు అవినీతిని అరికట్టేవాడివా? నీవు ఎం. ఆర్.ఓ. వి.నీ ఉద్యోగం ఏమిటి ? నీ శక్తి ఏమిటి? హాస్టల్‌కు వెళ్ళి అక్కడున్న అవినీతిని అరికడతావా అని ప్రశ్నించారు. అతను అనకాపల్లి వచ్చి 3 నెలలు అయింది. నాకు చెప్పకుండా చెకింగ్‌కు వెళతావా అని అతనిని ట్రాన్స్‌ఫర్ చేసారు. ఇలా ఉంది పరిపాలన. అవినీతిని అరికట్టే వారికి ఏమాత్రం స్థానం ఇవ్వకుండా వాళ్లు ఉద్యోగాలు చేసుకోవడానికి అవకాశం ఇవ్వకుండా అవినీతిని ప్రోత్సహించడమే ధ్యేయంగా పెట్టుకుని ఆఖరికి వాళ్లు లాంగ్ లీవ్‌లో వెళ్లిపోయే పరిస్థితిని మీరు సృష్టిస్తున్నారు. దీనికి ప్రభుత్వం ఏమి సమాధానం చెబుతుంది?

అంతేకాకుండా తుఫాను, వరదలూ అనేక రకాలయిన నష్టాలు జరిగాయి. ఈ 114 సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో 327 తుఫానులు కోస్తా తీరంలో వచ్చాయి. కోస్తా తీరంలో ఎప్పుడూ తుఫానుకు బలయ్యే పరిస్థితి అవుతోంది. ఈ తుఫానులలో సుమారు 1000 మంది

చనిపోయారు. వారికి చేసిన కార్యక్రమాలు ఏమిటి అని ప్రశ్నిస్తున్నాను. కేవలం దానికి వచ్చే నిధులను కూడా స్వాహా చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నారు. గుంటూరు జిల్లాలో, కృష్ణా జిల్లాలో ఆడవాళ్లు అనేకమంది వచ్చి మాకు అన్యాయం జరిగింది మాకు రిలీఫ్ అందలేదని చెబితే కనగాలలో ప్యారిజా అనే అమ్మాయిని పోలీసులు చంపారు.అప్పాపురంలో పోలీసు కాల్పులు చేసారు. గుంటూరులో ముఖ్యంగా మంగళగిరిలో సెక్షన్ 307 క్రింద కేసులు పెట్టారు ఇప్పటికి కూడా వీళ్లందర్నీ హింసించడం జరుగుతోంది. ఇది న్యాయమా? మాకు అన్యాయం జరుగుతోందీ, మాకు తిండి పెట్టండి. మేము వరదలలో చిక్కుకుపోయాము అనాధులమై పోయాము అని అర్థిస్తుంటే వారిని తీసుకుపోయి జైళ్లలో పెడతారా? గతంలో ఒక్క జీవో తో కొన్ని వేల క్రిమినల్‌కేసులను రూపు మాపేసారే? రద్దు చేసారే? ఇవ్వాళ కొత్తగా కేసులు దిక్కు లేని వాళ్లపైనా మీకు వోట్లు వేసిన వారిని కూడా లెక్క చేయక వారిపైన కేసులు పెట్టదలచుకున్నారా అని ప్రశ్నిస్తున్నాను వారిని ఈ విధంగా అన్యాయం చేయదలుచుకున్నారా?

వరల్డ్ బ్యాంకు నిధులుకూడా మీరు తీసుకు రావడం జరుగుతోంది. దానికి మిమ్ములను అభినందిస్తున్నాను. కానీ ఈ వరల్డ్ బ్యాంకు నిధులను రు. 713 కోట్లను స్వాహా చేయడానికి మాత్రమే ఒక ప్రత్యేకమయిన సెల్ పెట్టడం జరుగుతున్నది.

అంతే కాకుండా ఈ ఎక్సయిజ్ లో అనేక రకాలయిన అవకతవకలు జరిగాయి. గతంలో మేము ప్రతి సంవత్సరం కూడా రు. 100 కోట్లు రాబడి పెరిగే విధంగా ఎక్సయిజు ప్రణాళికను సిద్ధంచేయడం జరిగింది. దానిని డిపోల వారీగా పెట్టినప్పుడు 17 వేల మందికి స్వయం ఉపాధి కలిగింది. 20 శాతం పర్ ఇయర్ ఇన్‌కమ్ పెరిగేలా గతంలో చేయడం జరిగింది.ఇవ్వాళ మీ ప్రభుత్వం చేసింది ఏమిటి? సిండికేట్స్‌ను ఎంకరేజ్ చేయడం కోసం మొత్తం అంతా రూపు మాపి కేవలం ఈ షాపులు అన్నీకూడా తీసేసి ఈ 17 వేల మందిని నిరుద్యోగులుగా చేసి వారికి ఉద్యోగాలు ఇస్తామనడం ఏమిటి? స్వయంఉపాధిని పడగొట్టి కేవలం పెద్దవాళ్లకూ, డబ్బున్న వాళ్లకూ, క్యాపిటలిస్టులకూ సేవ చేసే అభిప్రాయంతో మీరు ఈ సిండికేట్సును పెట్టారు. మీ ఇంటిలిజెన్సు డిపార్టుమెంటును ఒకసారి మీరు వాడుకోండి. ఈ సిండికేట్సులో ఉన్న వారందరూ కూడా ప్రతి గ్రామంలో కూడా తిరిగి గ్రామాల వారీగా. వార్డుల వారిగా ఈ రీ ఆక్షన్ వేస్తున్నారు. ఈ రీ ఆక్షన్‌లోనే వాళ్ళు తిరిగి వ్యాపారం చేయాల్సిన అవసరం లేకుండా డబుల్ ది ఎమౌంటు ప్రాఫిట్స్ సంపాదిస్తున్నారు. కోట్ల రూపాయలు ఆక్షన్‌లో పాడి ఒక్క నెలలోనే సంపాదించుకుంటున్నారు. ఇదటండీ కాంగ్రెసు ప్రభుత్వం యొక్క ధ్యేయ్యం ? ఇదా మీరు ప్రజలకు చేసే సహాయం? ఇదా క్యాపిటలిస్టులకు చేసే సేవ ? అంతేకాకుండా మోలాసిస్ ఉన్నట్టయితే 15 వేల టన్నులు మీరు ఇర్రెగ్యులర్‌గా అలాట్ చేసారే? గతంలో ఎన్నడూ లేని కార్యక్రమం మెక్‌డాల్ అనే కంపెనీ ఇంకా మూడు కంపెనీలకు డిస్టలరీస్ లేని వాటికి పైవేటు కంపెనీలకు మొత్తం మొలాసిస్ అలాట్ చేసారు. రు. 5 కోట్ల నష్టాన్ని ఈ రాష్ట్రానికి మీరు ప్రసాదించారు. ఇది మీ తాలూకు బడ్జెటు? దీని కోసమా ఈ శాంక్షన్స్ అన్నీ కూ- చేసి అప్పచెప్పడం అని మిమ్ములను ప్రశ్నిస్తున్నాను.

అంతేకాకుండా కమర్షియల్ టాక్సెస్ డిపార్టుమెంట్ దీనిలో గతంలో కూడా కాశయ్య గారు ఆర్థిక శాఖా మంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ కమర్షియల్ టాక్సెస్ డిపార్టుమెంటులో ఉన్న ఎరియర్స్ అన్నిటిని వసూలు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని వారు చెప్పడం జరిగింది. కానీ ఏమి చర్యలు తీసుకొన్నారు? ఇదివరకు ఈ విధమయిన చర్యలే తీసుకున్నారా? కనీసం గవర్నమెంటు ప్లీడరయినా ఎక్సయిజుకూ, కమర్షియల టాక్సెస్‌కు సపరేట్‌గా లేరు. రెండిటికీ ఒక్కరే ఉంటున్నారు. ఈ ఎరియర్స్ ఉన్నవారూ, ఆడ్వకేట్సూ కలిసి పైరవీలు చేసి టాక్స్ ఎగగొట్టడానికి ప్రయత్నం జరుగుతోంది. అందుకని ఈ డిపార్టుమెంటులకు పర్టిక్యులర్‌గా ఎక్సయిజ్ అండ్ కమర్షియల్ టాక్సెస్ డిపార్టు మెంటులకు మీరు ఫ్యానల్ ఆఫ్ అడ్వకేట్స్‌ను పెట్టవలసిన అవసరం ఉందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

అనకాపల్లిలో ఒక పెద్ద వ్యాపారస్తుడు. రు 3 కోట్లు టాక్స్ బకాయి ఉంటే ఆ టాక్స్ కట్టవలసిన అవసరం లేకుండా ఈ ప్రభుత్వం స్టే ఆర్డరు ఇచ్చింది. ఇది ఎక్కడి న్యాయం ? రు 3 కోట్లు టాక్స్ కట్టకుండా ఆ వ్యాపారికి ప్రభుత్వం స్టే ఆర్డర్సు మంజూరు చేయడం అన్నది చాలా విచిత్రంగా ఉంది. చెప్పేది ఒకటి. చేసేది ఒకటి. ఏమి చెబితే చేయండి. చేయదలచుకోకపోతే చెప్పకండి. అంతే కాని చెప్పేది ఒకటి చేసేది మరొకటి ఇది చాలా అన్యాయం. ఇది చండికా. ఉద్దాలకుడి కథలాగా ఉంది. ఉద్దాలకుడు ఏది చెబితే అతని భార్య చండిక దానికి వ్యతిరేకంగా చేయడమే ధ్యేయంగా పెట్టుకుందట. ఆ విధంగా ఉంది.

మిస్టర్ స్పీకర్ :- కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ. డి. వీరభద్రరావు :- గ్రామాధికార్ల వ్యవస్థను రద్దు మేము చేస్తే ఆ వ్యవస్థను తిరిగి ప్రవేశ పెడుతున్నారు. మండల వ్యవస్థను పెట్టి ప్రజలకు అనుకూలంగా వారి దగ్గరకు తీసుకు వెళ్లే దానికి ప్రయత్నం చేస్తే దానిని మార్చడానికి సిద్ద పడ్డారు. కర్షక పరిషత్తు రైతులకు ప్రాధాన్యత ఇచ్చేలా , వారికి అందుబాటులో ఉండటానికి కర్షక పరిషత్తు పెడితే దానిని రద్దు చేయడం అన్నది జరిగింది. వైద్య విధాన పరిషత్తు , యోగాధ్యాయన పరిషత్తూ వేమన వ్యాయామ పరిషత్తు ఈ మూడింటిని రద్దుచేసి ముఖ్యమంత్రిగారికి గురువు గారైన ఒక స్వామీజికి ఈ మూడు పరిషత్తులనూ అప్పచెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇదా ప్రభుత్వం? ట్రస్టు బోర్డులను రద్దు చేసారు. కోఆపరేటివ్ సొసైటీలను రద్దు చేసారు. లైబ్రరీ సంస్థలను రద్దు చేసారు. జిల్లా పరిషత్తు మండల చైర్మన్ల అధికారాలను మీరు రద్దు చేసారు ఇదా మీరు చేసే పరిపాలనా? ఈ ప్రజా స్వామ్యంలో మీరు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోండి. మీకు మంచి అవకాశం వచ్చింది. దానిని మీరు సద్వినియోగం చేసుకోండి. ముఖ్యమంత్రి గారు అమెరికా నుంచి తిరిగి ఇక్కడకు రావడం జరిగింది. వచ్చేటప్పుడు ప్యాంటూ షర్టూ వేసుకుని వచ్చారంటే వారు చాలా మార్పు చెందారు రాష్ట్రం బాగుపడుతుందీ అనుకున్నాము. కాని ఇవ్వాళ టోపీ పెట్టుకుని ఈ రాష్ట్రానికి టోపీ వేయడానికి చూడకండీ అని మిమ్ములను అర్థిస్తున్నాను.

(అంతరాయం) (షౌటింగ్స్)

మిస్టర్ స్పీకర్ :- నో షౌటింగ్స్ ప్లీజ్ ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. డోంట్ డిస్టర్బ్.

శ్రీమతి ఇ.సీతారావమ్మ (కూచిన పూడి) :- అధ్యక్షా, గుంటూరు జిల్లాలో మహిళలకు జరిగిన అన్యాయం చెప్పుకోవానికి మాకు కాస్తం టైం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :- వైండింగ్ అప్ అయిపోయింది. ఇంకో సందర్భంలో మీరు మాట్లాడదం. ఇప్పుడు రోశయ్య గారు సమాధానం ఇస్తారు.

7.20 రా॥ శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, ఎప్రొప్రియేషన్ బిల్లును సభ ముందు వుంచినప్పుడు గౌరవ సభ్యులు 11 మంది వరకు అనేక సూచనలు చేసిన పెద్దలు వున్నారు. వారి ప్రసంగాలలో కొన్ని ప్రత్యేకమైన విషయాల గురించి కూడా ప్రస్తావన చేయడం జరిగింది. అయితే ఇప్పటికిప్పుడే నేను వారు రెయిజ్ చేసిన ప్రత్యేక మైన విషయాలకు సమాధానము చెప్పడం సాధ్యముకాదు. . వ్యవధి ఉంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరి ఆలోచనలకు కూడా సమాధానము చెప్పించడానికి ప్రయత్నము చేసేవాణ్ణి. ముఖ్యంగా పెద్దలు రాఘవరెడ్డి గారు చాలా మాట్లాడినా లేదా వైండప్ చేసి గౌరవనీయ వీరభద్రరావు గారు మాట్లాడినా మధ్యలో 1-2 మాట్లాడినప్పటికి కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వ విధానాల గురించి. మీకు ఒక స్థిరమైన అభిప్రాయం లేదు. మీరు రోజొక రకంగా మాట్లాడుతున్నారు. ఒకసారి ఇది ఆలోచన చేస్తున్నామని అంటున్నారు మరలా ఇంకో మంత్రి ఇంకో ఆలోచన చేస్తున్నామని అంటున్నారు. అనే మాట ప్రత్యేకంగా గౌరవనీయ వీరభద్రరావు గారు అన్నారు. వారు ఇంకొక మాట కూడా చెప్పారు. రోశయ్యగారు మొట్టమొదట్లో పన్నులు లేవని అన్నారు. మధ్యలో పన్నులు తప్పవనే పరిస్థితి కనబడుతున్నదనే మాట అన్నారు. ఈ విధంగా పలురకాల మాటలు చెబుతున్నారనే మాట అన్నారు. నిజమే. పరిస్థితులను అర్థము చేసుకొని ఆకలింపు చేసుకొని పరిపాలనా సౌలభ్యము కోసము ఆలోచన చేస్తున్నప్పుడు వాటిల్లో తప్పేమీ లేదు. కానీ వీరభద్రరావు గారుచెప్పినటువంటి మాట చూచినప్పుడు నాకు ఒక విషయం గుర్తుకు వచ్చింది. వారిలాగా ఒకాయన కోర్టుకు వెళ్లాడు. కోర్టులో జడ్జిగారు చూచి మీ వయస్సెంత అని అన్నారు. నా వయస్సు 26 సంవత్సరములని అన్నారు. నాకు గర్తున్నంతవరకు 10 ఏండ్ల నాడు మీరు కోర్టుకు వచ్చారు. ఇప్పుడు కూడా 26 సంవత్సరాలు అని చెప్పినావే అని అంటే అప్పుడు అతను " నేను ఎప్పుడూ కూడా మాట తప్పనండి. అప్పుడు కూడా 26 సంవత్సరములే చెప్పాను ఇప్పుడు కూడా 26 సంవత్సములే చెప్పాను అని అన్నాడు. ఇపుడు ఆ రకమైన సామెత నాకు గుర్తుకు వచ్చింది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :- విద్యాధరరావు గారు నో ఇంటరప్షన్.

శ్రీ కె. విద్యాధరరావు : రోశయ్య గారు కథలు చెప్పడంలో చాలా పరదాగా.....

Mr. Speaker :- I am very sorry. No interruptions. Mr. K.Vidyadhara Rao, you must hear patiently. I cannot tolerate any interruptions. I cannot also tolerate shouting. We are doing more than bonded labour since morning. Please realise the time. Press is there. My employees are there. Assembly duty people are there. Let us wind up as early as possible. Do not interrupt when Minister is speaking. You note down if anything is there. One of the clarifications can be done. If you go on interrupting like this, it will be very difficult.

Sri K.Vidyadhara Rao:- We have the same privilege as much as he has.

Mr. Speaker:- If you want, I will adjourn the House and go away. Since morning we are working.

(Interruptions)

I cannot tolerate any further.

మీరే చెబుతారా? చైర్ నుండి వినేది లేదా? ఎపుడు నేర్చుకుంటారు మీరు? మీ జోక్స్ మీ సర్కాజిమ్‌కు - ఇపుడు 7.30 గంటలు అవుతున్నది. నో సర్కాజిమ్, జోక్స్ ఎట్లాండి? ఎక్కడ టైం వుంది? జోక్స్ ఏమిటండి?

శ్రీ కె. రోశయ్య :- వారు మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. అధికారులను తరచుగా మారుస్తున్నారు. ఎన్నో బదిలీలు చేశారు. ఏమిటి అనే మాట చెప్పారు. నేను గౌరవనీయ సభ్యుడికి మనవి చేస్తున్నాను. ఈవాళ రాష్ట్ర ప్రభుత్వము యంత్రాంగానికి ఉన్న అవగాహన మధ్యకాలములో లేదు. ఇప్పుడు ఒక అవగాహనతో ఒక్కొకరు అర్థం చేసుకొని కార్యక్రమాలు నడుస్తున్నాయి. ప్రభుత్వ యంత్రాంగము చాలా తృప్తిగా వుందని నేను మనవి చేస్తున్నాను. దానికొకటే తార్కాణము గత 6-7 సంవత్సరాల నుండి ఈ రాష్ట్రమునుంచి ఎంచరో శక్తివంతులైన ఐ.ఏ. ఎస్ . అధికారులు "మేము ఇక్కడ బ్రతకలేము, వారి మాటలు వినకపోతే మా ఇండ్లపైన దాడులు జరుగుతున్నాయి బాబోయ్ అనిచెప్పి మేము ఢిల్లీ వెల్లుతాము" అని దరఖాస్తులు పెట్టుకొన్నారు. ఇపుడు ఆ ఢిల్లీకి వెళ్లే వరుగులు ఆగిపోయాయోలేవో దయచేసి ఒకసారి అంకెల ద్వారా తేల్చుకొమ్మని కోరుతున్నాను. ఎ.సి.బి ఎంక్వయిరలో ఉన్న వారి ఎపాయింట్ చేశారని రియిన్‌స్టేట్ చేశారని కొన్ని వివరాలు చెప్పారు. నేను ఆర్థిక మంత్రిగా ఎన్నో ఫయిల్స్‌ను ఏ.సి.బి. ఎంక్వయిరీ కండక్ట్ చేస్తూ వుంటే, ఆరు మాసాలు చాల లేదు. మరొక మూడు మాసాలు ఇమ్మనో, ఆరు మాసాలు ఇమ్మనో, ఏడాది ఇమ్మనో విచారణ పూర్తి కాలేదని ఇవన్ని ఫయిల్స్ పరిశీలనకు వస్తున్నప్పుడు వాటి మీద నేను నోట్ చేశాను. ఇది ఎంతకాలము కొనసాగించాలి. దీనికి ఫయినాల్టి వుండాలి. ఎక్స్‌పిడయిట్ చేసే దానికిప్రయత్నము చేయాలనే మాట చెబుతున్నాను. రీయిన్‌స్టేట్ అనే మాట కాదు. కంటిన్యూ అయ్యేవి చాలా

వున్నాయి. ఏ ప్రభుత్వము అయినప్పటికి కూడా మంచి చెడూ రెండు ఉంటాయి. పొరపాటు వున్నప్పుడు ఆరోపణలున్నప్పుడు జాగ్రత్తగా పరిశీలన చేయవలసిందే. ఆ పరిశీలనలో కూడా అవసరమయితే ఏ.సి.బి. రైడ్స్ కూడా తప్పని సరయితే చేయవలసిందే. కక్షతోనో, కార్పణ్యంతోనో లేదు. మీరు ఫలానా వారని ఫలాని వారికి సంబంధించిన వారనో లేకపతే ఫలాని కులానికి సంబంధించిన వారనో ఎంచుకొని రైడ్స్ చేసే మనస్తత్వము ఏ ప్రభుత్వానికి కూడా వుండకూడదు. మా ప్రభుత్వానికి అలాంటి ధోరణి లేదు. కాబట్టి ఈ ఉద్యోగులు సుఖంగా, సంతోషంగా, హాయిగా ఉన్నారని వారు సదవగాహనతో వున్నారనే మాట చెబుతున్నాను. వారు ఇంకో మాట చెప్పారు ఎవరినో తీసుకొని వస్తే ఒక రూపాయి జీతము తీసుకుంటావా అంటే ఆయన వద్దని అన్నారని. బహుశా మిత్రులకు తెలియదేమో.. ఈ రాష్ట్రప్రజలందరు మూకుమ్మడిగా ఒక నినాదము చేశారు. " ఒకరూపాయి జీతగాడు మాకు ఒద్దు బాబోనని కన్యాకుమారి నుండి కాశ్మీరు వరకు వినిపించేటట్లు రాష్ట్ర ప్రజలు కేక వేస్తే. ఆ ఒకరూపాయి జీతముమనకెందుకండీ ఆయన సంగతి తరువాత ఆలోచన చేద్దాం. ఇది సందర్భం కాదు.

ప్రత్యేకంగా పెద్దలు రాఘవరెడ్డి గారు చాలా వివరంగా మాట్లాడారు . ఒకటి ప్రధానమైన సూచన చేశారు. రెండు రూపాయల బియ్యం పథకం పోయిందని కొందరు వుందని కొందరు మార్చుతున్నారని మరికొందరు అంటున్నారు ఏమిటి? మాకేమీ అర్థం కాలేదని అన్నారు. గౌరవ ప్రథమైన పెద్దలందరకూ మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత. ఈరెండు రూపాయలు కిలో బియ్యం పథకాన్నిగురించి ఇది ఏ రకంగా నడుస్తున్నదో స్టాటిస్టికల్ డాటా. ఈ సభలో వున్నగౌరవ ప్రతిపక్ష నాయకులందరిని 1-2 సార్లు పిలిచి, వారి ముందుంచడం జరిగింది. అలాగే అధికార పార్టీకి సంబంధించిన లెజిస్టేచర్ పార్టీకి కూడా అనేక సందర్భములలో ఈ వివరాలు వారి ముందు పెట్టి ఆలోచన చేయమని కోరుతున్నాను. అలాగే ప్రజల దగ్గరకు పోయినప్పుడు 1983 వ సంవత్సరములో ఈ రు. 2 కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించినప్పుడు అంతకు ముందున్న ప్రభుత్వము 195' పైసలకు కిలో బ్యిం సప్లయి చేసిన సంగతి లోకి వెళ్లడం లేదు. రెడు రూపాయలకు కి లో బియ్యం పథకం ప్రవేశపెట్టినప్పుడు ఈ నాటి రెండు కేంద్ర ప్రబుత్వము రు. 208 పైసలకు కిలో బియ్యం చొప్పున బియ్యం సరఫరా చేస్తూ వచ్చింది. 8 పైసలు ట్రాన్స్ పోర్ట్ చార్జెస్ రాష్ట్రము భరించడమే కాకుండా, స్టోరేజి చార్జెస్ హమాలి డిస్ట్రిబ్యూషన్ చార్జెస్ ఇవన్నీ కూడా కలిపి రమారమి 1983-84 సంవత్సరములో బియ్యంపైన 78 కోట్ల రూపాయలు మనము సబ్సిడీగా భరించవలసి వచ్చింది. ఆనాడున్న పరిస్థితులలో మంచిదే. 78 కోట్ల రూపాయలలో పేద ప్రజానికానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టామనే భావనతో ఆ ప్రభుత్వముంది. తమరికి తెలుసు. మన రాష్ట్ర ప్రభుత్వము నుండి కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతూ రావడం జరిగింది. దాన్యోత్పత్తును పెంచాలని గోధుమ ఉత్పత్తులను పెంచాలని - ధాన్యము దరలను పెంచాలని అడిగితే కేంద్ర ప్రభుత్వము ధరలను ధపాల వారిగా పెంచుతూ వచ్చింది. ధాన్యము నుండి తయారయ్యే బియ్యానికి కూడా పెంచడం జరిగింది. బియ్యం రు. 2.08 లకు 1983 లో సరఫరా చేస్తూ, కేంద్ర ప్రభత్వము

ఎప్. సి.ఐ. ఇస్యూ ప్రైస్ ఈవాళ రు. 3.70 లకు పెరిగింది. అలాగే ఆనాడు సబ్సిడీ 73 కోట్లు సరిపోతే ఈవాళ వచ్చేసరికి ఈ సభకు తెలుసు నేను ఆర్థిక మంత్రిగా సభముందు బడ్జెటును ప్రవేశ పెట్టి ముందు సివిల్ సప్లయిస్ డిపార్టుమెంట్ నుండి నాకు వచ్చిన నోటులో ఈ సంవత్సరం ఈ స్కీమును జయప్రదంగా అమలు చేయడానికి అదనంగా కొన్ని కార్డులు ఇంకా అర్హులైనవారు మిగిలినారు. వారికి ఇవ్వడానికి రు. 450 కోట్లు కావలెనని నోటు వచ్చింది. ఆర్థికపరమైన చిక్కులు తమరికి తెలియనివి కావు. అలాంటి పరిస్థితులలో వారి కోరిక రు. 450 కోట్ల రూపాయలు కావాలని అయినప్పటికి కూడా అలాగే మిగిలిన డిపార్టుమెంట్సులో వారు కోరినంత మేరకు ప్రావయిడ్ చేకలేక పోయాయు. బడ్జెటులో తమద్వరా ఈ సభ ఆమెదించిన బడ్జెటులో 338.50 కోట్ల రూపాయలను ప్రావయిడ్ చేశాము. అంటే అవసరం అయితే 450 కోట్ల రూపాయలలో మిగిలిన డబ్బును ఈవాళ కాకపోతే రేప్ సప్లిమెంటరీ డిమాండ్సు ద్వారా నైనా ఆమెదించవలసిన అవసరం వుంటుందనే భయం ఒకవైపు వున్నప్పటికి కూడా. ఆ డిపార్టుమెంటులో వున్నటువంటి వారికి వర్కు పరమైన పరిస్థితులను చూడండి. సర్దుబాటు చేయండి. మీరు ఇంకా వత్తిడి తీసుకొని రాకండు అని ఒకవైపు చెబుతూ వచ్చాము. ఇటీవల కేంద్ర ప్రభుత్వము ధాన్యము ధర పెంచి బియ్యం ధర కూడా పెంచి తరువాత, మనకు సరఫరా చేసే ఇస్యూ ప్రైసు క్వింటాల్ కు 7.30 రు. 40 లు పెరిగింది. మనము అమలు పరుస్తున్నటువంటి ఈ పథకానికి 112 కోట్ల రూ॥ 50 లక్షల రూపాయలు ఈ ఒక్క పెరుదగుదల వల్ల అదనమైనటువంటి భారం పడుతోంది. అంతేగాదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వంలో వున్నటువంటి మిత్రులతో ఒక సందర్భములో మాట్లాడుతున్నప్పుడు మాటల మధ్యలో ఒక మాట చెప్పారు. రోశయ్య 45 అనుకుంటున్నావు. అతి త్వరలో 15 రోజుల్లోనో 20 రోజుల్లోనో క్వింటాల్‌కు మరొక 31 రూపాయలు పెంచబోతున్నామనే మాట వారు తెలియ పరిచారు. ఇలా పెరిగినప్పుడు ఏమి చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వస్తే మేము నలుగురం మంత్రులము కదా ప్రజలు అధికారం ఇచ్చారు గదా. మీరందరు కూడ ఆమోదించే వారే గద. మాదే పెత్తనం గద. మేము ఎవరిని సంప్రదించనక్కర లేదు. మాకు ఏ సలహాలు అక్కరలేదు. ఆరుకొట్ల ప్రజానీకానికి మేము ఏకైక ప్రతినిధులము, మాకు తెలియనిది ఏమిటీ అనే బావనతో గాకుండా అయ్యా. ఏమి చేయమంటారు ఇలా వున్నది అని ప్రతిపక్ష నాయకులను పిలిచి ముఖ్యమంత్రిగారు చెప్పారు చెప్పినప్పుడు నాకు బాగా గుర్తు. తెలుగు దేశం మిత్రులు గాని మార్క్సిస్ట్ మిత్రులు గాని సహేమిరా ఏది ఏమైనప్పటికీ ఈ రెండు రూపాయల బియ్యంపథకము ఇలా కొనసాగవలసిందే ఎన్ని వందల కోట్లు అవుతాయనే సంగతి మాకు అక్కరలేదు. అనే మాట చెప్పారు పెద్దలు కమ్యూనిస్టు పార్టీ నాయకులైనటువంటి వారు. మీరు ఆలోచన చేయండి అలా కాదు, రాష్ట్రములో శాశ్వతమైనటువంటి కార్యక్రమాలు కూడా కొనసాగవలసిందే. ఇది రద్దు చేయడం కాదు, అవసరమనటువంటి మేరకు సవరణ చేసుకుంటూ దీనిని కొనసాగిస్తూ మరొక వైపు ప్రజలకు పది కాలాల పాటు పనికి వచ్చే కార్యక్రమాలు కూడా చేపట్టాలనే మాట చెప్పారు. అలగే మజ్లిస్ పెద్దలుచెప్పారు. అలాగే ఇండిపెండెంటు గ్రూప్ పెద్దలు చెప్పారు. అలాగే బయట కూడ ఎన్నో సలహాలు వస్తున్నాయి. మేము ఆలోచన చేయకుండా వుంటే.

సంప్రదించకుండా వుంటే అనాగరికంగా వుండవచ్చునేమో గాని నిరంకుశత్వముగా పాతున్నారనవచ్చునేమో గాని ఒంటి ఎద్దు పోకడ అనవచ్చు ఏమో గాని మేము ఎలాంటినిర్ణయానికి రాకుండా మా పార్టీలో గాని పార్టీ వెలుపల గాని, శాసనసభలో బయటా కూడా ప్రజల నుండి వచ్చే ఫీలింగ్సును మీ ముందు వుంచి ఏమిచేయమంటారు అని అడగడం కూడ తప్పు అంటే నేను ఏమీ చేయలేను. ఒకటి మనవి చేస్తున్నాను. సి.పి వి గాని మిగిలిన స్నేహితులు ప్రతిపక్షములో వున్నవారు కూడ రాష్ట్ర శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఆలోచన చేస్తూ ఆ సలహాలు చెప్పారు. ఏ సలహా ఏమి వున్నప్పటికి , ఇప్పటికి కూడా ముఖ్యమంత్రిగారు ఒకటికి రెండు సార్లు చెప్పారు. మేము ఏమి నిర్ణయం తీసుకోలేదు. ఆలోచన చేస్తున్నాము. సలహాలు తీసుకుంటూన్నమనే మాట మనవి చేస్తున్నాను.అలాగే భోగస్ కార్డు ఏరివేత విషయాన్ని కూడా ఒక సమస్యగా చెబుతున్నారు. ఈ రాష్ట్రములో రమారమి 35, 449 మంది పుడ్‌గ్రేన్స్‌డీలర్సు వుంటే, అంటే పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో ఈ బియ్యాన్ని సరఫర చేసే వారు ఉంటే వారిని ఎపాయింటు చేసే రోజున ఏ ప్రాతిపదిక పైన ఏరకంగా ఎపాయింటు చేశారనే మాట ఇవాళ చెప్పవలసి వస్తే కొంతమందికి బాధ కలగ వచ్చు. చర్వితచరణం కావచ్చు. ఆజోలికి వెళ్లను. అందరు అనను కాని చాలా మంది దగ్గర బోగస్ కార్డు వున్నవి. మొన్న ఒక మిత్రుడు చెప్పాడు. ఒక ప్రాజక్టు క్రింద 250 మంది పనిచేస్తూ వుంటే ఆ ప్రాజెక్టులో పనిచేసేరోజుల్లో కార్డు ఇస్తే వారు అక్కడ కొంతకాలము పని చేసిన తరువాత వెళ్లిపోతే ఆ 250 మంది కార్డును కూడా ఆ డీలర్ అక్కడ ఉన్నటువంటి స్థానిక నాయకులు , అతి చుట్టూ ఉన్న స్నేహితులు అందరు కలసి ప్రతి నెలా బియ్యాన్ని డ్రా చేసుకొని పంచుకుంటూ వున్నారు. సంపన్నమైనటువంటి జిల్లాల్లో కూడా నేను ఇపుడు పేరు చెప్పి ఎవరి మనసును కష్ట పెట్టడం యిష్టం లేదు. ఈరాష్ట్రంలో అత్యున్నతమైనటువంటి సంపన్న గ్రామాలలోని ఒక గ్రామములో 97.24 పర్సంటు పచ్చ కార్డున్ ఉంటాయా? అలాగే తూర్పుగోదావరి జిల్లాలో 83 పర్సంటు పై చిలకుకార్డు వుంటాయా? ఇది సబబు కాదని పరిశీలన చేయాలి లేకపోతే ప్రభుత్వం కండ్లు మూసుకుని చెవుల్లో దూది పెట్టుకొని కూర్చోవడం కాదు. మేము ఎవరి మాట వినము, ఏ మీ చూడము,. ఏది పరిశీలన చేయము. మా ఇష్టం వచ్చినట్లు చేస్తాము అనే మాట గాకుండా ఈకార్డు పేదవారిక ఇస్తే ఆ పేదవారి పేరుతో సంపన్నులైన వారు దోపిడీ చేస్తూ వుంటే డబ్బు కాజేస్తూ ఉంటే పాలకపక్షములో ఆరోజు వున్నటువంటి వారు, వారి స్నేహితులు పంచుకుంటుంటే మీరు మాట్లాడ కూడదు అనే విధానము ఎవరైనా చెబితే ఈ ప్రభుత్వం వినడానికి తయారుగా లేదని మనవి చేస్తున్నాను. మేము ప్రయత్నం చేసింది. భోగస్ కార్డును జాగ్రత్తగా పరిశీలన చేయమన్నాము. ఆ పరిశీలనలో కూడ ఎక్కడైనా క్రింద వున్న అధికార యంత్రాంగం పొరపాటు చేస్తే లేకపోతే వారు ఏదో లాలూచిపడి నిజమైనటువంటి బోగస్‌కార్డును తీసివేయకుండా బీరవాలైనటటువంటి అర్హులైనటటువంటి వాళ్ళని, నీకు పైకిలు వుంది, నీఇంట్లో గచ్చు వుంది. నీ కు రేడియో వుందని తీసివేశారు కార్డు అక్కడక్కడ అనే మాట ప్రభుత్వ దృష్టికి వచ్చిన్నాడు ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పారు అధికారానికి సంబంధించినంతవరకు మేము ఎవరము కూడ దీనిలో జోక్యం చేసుకోము. ఏ జిల్లాలో అయితే కార్డుఏరివేత జరుగుతుందో, ఆ జిల్లాలో ఉన్నటువంటి శాసన సభ్యులు

పార్లమెంటు సభ్యులు మీరు, కూర్చుని చూసి మీదృష్టికి వచ్చినప్పుడు ఏ పేదవాడికి అయినా అన్యాయం జరిగిందనుకుంటే మీరే కార్డును రెస్టోర్ చేయండి. మేము జోక్యం చేసుకోము అని చెప్పడం జరిగింది. అంతేకాదు, మరొక అడుగు ముందుకు వేసి. అవసరమైతే ఎక్కడైనా వివాదం ఉంటే మండల లెవలులో అన్ని పార్టీల వారు కూర్చుని ఆలోచన చేయండి. ఎక్కడైనా ఎవరికైనా అన్యాయం జరిగితే రెస్టోర్ చేయండి అనే మాట కూడ చెప్పాము. మా వుద్దేశ్యము, ఏ నిరుపేదకు కూడా అన్యాయం జరుగ కూడదు ఒక వేళ పది మంది మధ్య రకం వారు ఈ నిరుపేదల పేరుతో అనుభవిస్తున్నా పర్వాలేదు. కాని కోటీశ్వరులైనటువంటి వారు అర్హులు కానటువంటి వారు అధికార ప్రాపకం వుందనే పేరుతో పేదవారి పేరుతొ ఈదోపిడీ సాగించడాన్ని అరికట్టాలనుకున్నాము. అది మాత్రమే గాకుండా సైమల్టేనియస్‌గా రాష్ట్రములో కొన్ని ఏండ్లుగా పేదవారై వుండి అర్హత కలిగిన వారై వుండి ఈ బియ్యానికి ఎదురు చూస్తున్న వారు. ఏదో కాంగ్రెస్‌పార్టీ వారు అనో, ఆ పార్టీ సానుభూతి పరులు అనో, గతములో కార్డు ఇవ్వకుండా వుంటే, వారిని కూడా మళ్ళీ ఎన్యూమరేట్ చేయమని వారికి కూడా ఐడెంటిపై చేయమని చెప్పాము. క్లుప్తంగా చెప్పవలసి వస్తే, ఈ బోగస్ కార్డు పేరుతొ రమారమి 12 లక్షల పైచిలుకు కార్డు ఐడెంటిపై చేయడం జరిగితే తిరిగి వాటి స్థానములో తొమ్మిది లక్షల వరకు కొత్త కార్డు ఇచ్చే దానికి అర్హులైన వారిని ఐడెంటిపై చేయడం జరిగింది. ఈప్రయత్నంలో ఎక్కడైనా , అధికారులు తప్పు చేస్తే, పొరపాటు చేస్తే మానవ మాత్రులం - మేము అంతా కూడ సక్రమంగా జరిగిందని బల్ల గుద్ది చెప్పడానికి తయారుగా లేము. ఎక్కడైనా పొరపాటు వుంటే సరిదిద్దుకుంటాము. అంటున్నాము ఏదైనా నోటీసుకు వస్తే కొరెక్టు చేసుకుంటాము అంటున్నాము. అలాగే ప్రజా ప్రతినిధుల ప్రమేయం పెట్టుకుని చేసుకోవాలనే మాట కూడ ఆలోచన చేస్తున్నాము. అంతకు మించి మేము ఎవరిని కూడా అన్యాయం చేయడం గాని తొందరపాటుతో నిర్ణయం చేయడం గాని జరుగలేదు. బారం అయినప్పటికీ కూడా కష్టం అయినప్పటికీ కూడా ఆ భారాన్నితలపై పెట్టుకొని మోస్తూ మెల్లమెల్లగా ఉరకలు, పరుగులు లేకుండా, నడక సాగిస్తున్నాము. దయచేసి ఆలోచన చేయండి. ఇవాళ కాకపోతే భవిష్యత్తులో ఎప్పుడైనా మీకు ఉచితమని తోస్తే మీరు సలహా ఇవ్వండి. మేము సలహా ఇవ్వము. మాకు సంబంధంలేదంటే చేయగలిగింది ఏమీ లేదు. అంతకు మించి వత్తిడి చేయగలిగిందేమీ లేదని మనవి చేస్తున్నాను. మరొక మాట చెప్పారు. ఇటీవల ఈ రాష్ట్రంలో ఏడు సన్‌స్ట్రోక్ వచ్చిందనే మాటచెప్పారు. సన్ ఎప్పుడూ ఉంటాడు. ఇక్కడా కొన్నాళ్ళు ఉంటాడు అక్కడ కొన్నాళ్ళు ఉంటాడు. అంతేతేడా. కాని సన్ యిన్- లా -స్ట్రోక్ అంతేగాకుండా సన్ యిన్‌లా ను లా,లో పెట్టి చేయడం మాత్రము లేదనే మాట మనవి చేస్తున్నాను. ఆవినీతి గురించి ఎంతచెప్పారో నేను మరలా తిరిగి చెబితే తమకు కూడా ఇబ్బంది కలుగుతుంది. ఆగ్రహం వస్తుంది. ఎందుకంటే, మేమంతా కూడా ప్రశాంతంగా ఎన్నిఆరోపణలు చేసినా, ఏమి మాట్లాడినా సహనంతో వినే ఓపిక వుంది. గాబట్టి వింటూ కూర్చున్నాము. నేను ఆది సత్యాన్ని చెప్పినా కూడ వినే ఓపిక లేదు మిత్రులకు అందువల్ల ఇబ్బంది కలుగుతుంది. మా ముఖ్యమంత్రిగారు తిరుపతి వెళ్ళివస్తే సాంప్రదాయ ప్రకారము తల నీలాలు దేముడికి ఇచ్చి టోపీ పెట్టుకుంటే అయ్యా, నీవు పెట్టుకుంటే పెట్టుకున్నావు. ఆంధ్ర దేశానికి పెట్టవద్దు. అని

హితవు చెప్పారు. వారికి దన్యవాదాలు. కాని ఒకటి గుర్తుపెట్టుకోవాలి. మా ముఖ్యమంత్రిగారు లాగు వేసినా, లేదు ప్యాంట్ షర్టు వేసినా, పంచకట్టినా అదొక రకం. గాని గతములో చూశాము. సిటీలో ఎన్నికలు వచ్చిన కుర్మీ టోపీ, షర్వానీ ఆ డ్రెస్ పేరు తెలియదు. క్షమించాలి - ఆ డ్రెస్ వేసి ఎక్కడో లక్నో నుండిచెప్పులు తీసుకువచ్చి బొట్లు అవి అన్నీ పోయినవి - ఆ పూట ఒల్డ్‌సిటీలో చార్మినార్ దాకా వెళ్ళి వచ్చినటువంటి మహానుభావులు ఒక వూరుకు వెళ్ళినప్పుడు పలుగు, పార తీసుకొని తలకు గుడ్డ చుట్టి క్రింద పాడుస్తూ ఒక ఫోటో తీయించుకున్నటువంటి పెద్ద మనుష్యులు.

(నవ్వులు)

7.40 మీకు వినేటటువంటి ఓపిక ఉండాలి మీరు అన్నప్పుడు నేను అన్ని విన్నాను. నేను
రా॥ ఏమీ తప్పు అనడం లేదు. నేను చెప్పిన దానిలో పొరపాటు ఉంటే చెప్పండి. విత్‌డ్రా చేసుకుంటాను. ఇవి కొంత మంది ఎన్నికల కోసం చేసే ఎత్తుగడలు ఉంటాయి. అధ్యక్షా, ఎన్నిక సందర్భంలో ఏ వేషంవచేస్తే ఓట్లు వస్తాయి అనే ప్రయత్నం చేసేవారు కొంతమంది ఉంటారు. అలాగేదేవుడి మీదవిశ్వాసంతో దేవుడి దగ్గరకు వెళ్లి తల నీలాలు ఇచ్చి వచ్చిన తరువాత నాలాంటి వాడికి టోపీ పెట్టుకున్నా పెట్టుకోకపోయిన ఆ రోజూ అలవాటు అయిపోయింది. ఇప్పుడు విద్యాసాగర రావుగారు ఉన్నారు. నల్లటి నిగనిగలలాడే వెంట్రుకలతో కావలసినంత జుట్టు ఉంది. ఆయన తిరపతి వెళ్ళి వచ్చాడనుకోండి. కొంచెము ఇన్‌కన్వీనియన్సు ఫీల్ అవుతడు, నాలాగ కూర్చోలేడు. అందుచేత ఆయన ఆ టోపీ కాకపోతే ఎర్రటోపీ పెట్టుకుంటారు. ఏ టోపీ పెట్టుకున్నప్పటికీ దానికి కూడా తప్పు అంటే ఎలాగ? అదిసబబైన మాట కాదు.

సేల్సు టాక్సుకు సంబంధించినంతవరకు ఒక మాట చెప్పారు. ఎరియర్సు కలెక్టు చేస్తామని చెప్పి కలెక్టు చేయలేదని చెప్పారు. గతంలో ఈ రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం ఉన్నప్పుడు మీరు ఒక మంచి చట్టాన్ని చేసారు. ఒక స్పెషల్ ఎపలేట్ ట్రిబ్యునల్ క్రియేట్ చేయడం కోసం చట్టం తీసుకొని వచ్చారు. నేను స్నేహతునిగా అడుగు తున్నాను. శాసనసభ చేత ఆమెదింప చేసుకున్న తరువాత ఇంతకాలం మీరు అధికారంలో ఉండి దాని పేజీలు కూడా త్రిప్పకుండా, ఇంప్లిమెంటు చేయకుండా ఎందుకు ఉన్నారో ఆ కారణం చెబితే అర్థం అవుతుంది. వారు చేసారు కదా, మేము చేయకూడదని కాని తాకకూడదని కానివారు చెప్పిన మాట వినకూడదని కాని, ప్రతిపక్షం వారు చెబితే చెవిలో దూది పెట్టుకుందామనే స్వభావం కలిగిన వారం కాదు. కనుకనే చట్టం ఎవరు చేసినా ఆ చట్టం ప్రయోజనం ఉంటుందని ఆలోచన చేసి ఈనాడు ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. అటువంటి స్పెషల్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేసి మీరు ఆమోదించినటువంటి చట్టం ప్రకారంగానే టాక్సు చాలాపెచ్చుగా పెట్టారని అన్నారు. అవసరమైతే మనం సవరణచేసి వాటిని తగ్గించి - దానిని ఏర్పాటు చేసుకుంటే సేల్సు టాక్సు కేసులను సాధారణమైన కోర్టుల ద్వారా జాప్యం జరగకుండా నివారించుకొనడానికి కేవలం సేల్సు టాక్సు మాటర్సే కాకుండా లాండు ఎక్విజిషను కేసు కాని మరికొన్ని కేసులు కాని ఆ స్పెషల్ ఎపెలేట్ ట్రిబ్యునలుకు మనం బదలాయించవచ్చా

పనులు త్వరితంగా అయ్యేట్లు కేసులు త్వరగా పరిష్కారం అయ్యే మార్గం మేము సీరియస్‌గా అలోచిస్తున్నాము. దానికి కూడా ఒక స్వరూపం ఇవ్వాలని ఆలోచిస్తున్నామని మనవి చేస్తున్నాను.

తుఫాను నిధుల గురించి కూడా చెప్పారు. బహుశా నేను మంత్రిగా ఉండి చెబితే ఏమిటి ఇంత గర్వపడుతున్నారు అని అనుకోవచ్చు. అంతర్‌సాక్షిగా వారు కూడ అంగీకరిస్తారు. మే 9, 10 వ తేదీలలో వచ్చినటువంటి తీవ్రమైన తుఫాను తాకిడివల్ల - బహుశా గత 100 సంవత్సరాల చరిత్రలో ఆంధ్రప్రదేశ్‌లో జరగనటువంటి బీభత్సకాండ జరిగి నష్టం జరిగితే వారిని ఆదుకోవడం లో కాని అసలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో కాని నివారణ కార్యక్రమాలు సాగించడంలో కాని ప్రభుత్వం శక్తివంతంగా, చురుకుగా పనిచేసిందనే మాట నేను మనవి చేస్తున్నాను ఎక్కడో కొన్ని గ్రామాల్లో అన్యాయం జరిగిందనే మాట వారు చెప్పారు. నేను ఆ ఊరు మాట చెప్పను. ఒక ఊరుగుండా డబ్బు పంపిణీ చేసేదానికి అధికారులు వెళుతున్నప్పుడు ఆ ఊరిలో ఉన్నటువంటి పెద్దలు ప్రొద్దుట నుంచి సాయంత్రంవరకు వారిని బందీలుగా పెట్టారు. అదంతా జరిగిపోయింది, ఆ వివరాలలోకి నేను వెళ్లడం లేదు. ఆ ఊరు పేరు కూడానేను చెప్పను. ముఖ్యమంత్రిగారికి ఆ సంఘటన తెలిసిన తరువాత ఆ ఊరిలో అర్హులైనటువంటి వారికి ఎవరికి డబ్బు ఇవ్వకుండా అపారు. ఏమిటి అనేమాట ఎంక్వయిరీ చేయడాని - 462 మందికి ఇంకా డుబ్బు ఇవ్వాలని నడిరోడ్డు మీద అధికారులను నిలవేసినటువంటి ఆగ్రామంలో ఆల్‌పార్టీ కమిటీ అధ్వర్యంలో పరిశీలన చేయమని అన్నారు. ఆ కమిటీలో తెలుగు దేశం వారు ఉన్నారు మార్క్సిస్టు పార్టీ వారు ఉన్నారు. సి.పి.ఐ వారు బి.జె.పి వారు ఉన్నారు. అక్కడ జనతాదళ్ మిత్రులు ఉన్నారో లేదో - వేరే కాదు. సారీ ఆ ఊరిలో లేకపోతే ఇక్కడ లేరని కాదు. వారందరితో అఖిల పక్ష కమిటీ వేసి పరిశీలన చేయమని అన్నారు.

Mr. Speaker :- Shall we continue it tomorrow Neither I had the breakfast nor the lunch.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, రెండు నిమిషములలో పూర్తి చేస్తాను. కరుణించాలి. ఎక్కువ సమయం అక్కరలేదు. ఆ గ్రామంలో 462 మందికి ఇవ్వాలని అంటే అఖిలపక్ష కమిటి పరిశీలన చేసిన తరువాత ఇవన్నీ బోగస్ క్లెయిమ్సు ఒక తొమ్మిది తప్పమిగిలని 453 అనర్హులైనటువంటి వారు వీరికి ఇవ్వనక్కరలేదనీ అఖిల పక్ష కమిటీ వారు తీర్పు చెప్పారు. ఇంతకన్నాఏమి చెప్పాలి. గోరంతలు కొండంతలు చేసి ఆ ఊరిలో అన్యాయం జరిగింది. ఆ ఊరిలో ఆడవారు నిలవేసారు, మగవారు నిలవేసారు అని అంటే నిలవేస్తారు పాలిటికల్ రీజన్సు వల్ల, ఏమైనా వారు చెప్పినటువంటి సలహాలను తీసుకొంటూ పరిశీలించతగిన అంశాలను తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇస్తూ ఇండివిడ్యువల్‌గా చెప్పినటువంటి ఇస్యూలను కూడా జాగ్రత్తగా చూస్తామని మనవిచేస్తూ ఈఎప్రొప్రియేషను బిల్లును ఆమోదించవలసిందిగా తమద్వారా సభకు మనవిచేస్తున్నాను.

Mr. Speaker:- I now request the Hon'ble Members to dispense with clarifications.

The question is:

"The Andhra pradesh Appropriation (No.5) Bill,1990 be taken into consideration."

The Motion was adopted and the Bill was considered.

CAUSES 2,3, SCHEDULE, CLAUSE1, ENACTING FORMULA AND LONG TITLE

Mr.Speaker:- The question is:

"That Clauses 2,3. Schedule, Clause1, Enacting Formula and Long Title do stand part of the bill."

The Motion was adopted and Clauses 2,3, Schedule,

Clause 1, Enacting Formula and Long Title were added to teh Bill.

Sri.K.Rosaiah :- Sir, I beg to move:

"The Andhra Pradesh Appropriation(No.5) Bill,1990 be passed."

Mr. Speaker:- Motion moved.

The question is:

"The Andhra Pradesh Appropriation (No.5) Bill,1990 be passed."

The Motion was adopted and the Bill was passed.

The house is adjourned to meet tomorrow at 8-30 A.M.

(The House then adjourned at 7.45 P.M. to meet again at 8-30 A.M. on 11th October, 1990)